అపరాధ పరిశోధన

రు.3 డిసెంబరు'77

Blank Page

సంపుటి: 24
సంచిక: 5

ఫోన్ నెం.
36959

అపరాధ పరిశోధన

డిటెక్టివ్ కథల మాస పత్రిక

సంవత్సరాది చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 39 రూపాయలు
జీవిత చందా (పత్రిక లేదా సప్లిమెంట్) 250 రూపాయలు.

డిసెంబరు, 1977

మేనేజింగ్ ఎడిటర్ :
శ్యామ దామోదర్ రెడ్డి

అసిస్టెంట్ ఎడిటర్ :
మిస్. మంజుల

సీనియర్ ఎడిటర్స్ :
వి. ఎస్. చెన్నూరి
వాసవదత్త
సుజనశ్రీ
కంచర్ల రమణ
ఏ. వీ. మోహన్రావ్

నన్ను చంపేయండి !

యం. జి. యం.

సుందర్రావ్ సుందరిని చూశాడు. గాఢ నిద్రలో వుందామె. కారు కుదుపులకి అటూ ఇటూ తూలు తోంది.

"నాన్సెన్స్! ఏమిటీ నిద్ర!" విసుక్కున్నాడతడు.

సుందరి చిన్నగా కళ్ళు తెరిచింది.

"ఆరు గంటలసేపు బస్సులో నిద్రపోయావు. మళ్ళీ టాక్సీలోనా?" అన్నాడు సుందర్రావ్ చిరాకుగా.

ఇరుకుల వీధుల గతుకుల రోడ్లపైన స్వైర విహారం చేస్తోంది టాక్సీ. సుందరి మాట్లాడలేదు.

"ఇల్లు దగ్గర పడింది, ఇక నిద్రపోక!" కిటికీలోంచి బయటికి చూస్తూ అన్నాడు సుందర్రావ్.

ఆ వీధిలో అన్నీ పాత ఇళ్ళే. కొన్ని కూలిపోయిన కొంపలు కూడా వున్నాయి. హైదరాబాదులాంటి నగరంలో

కూడా ఈలాటి కొంపలుంటాయా, అనుకుని ముక్కుమీద వేలేసుకుంది సుందరి.

ఇలాటి కొంపల్లో తమదో కొంపైతే?

గుండెలమీద చెయ్యి వేసుకుంది సుందరి.

గతుకులో పైరుపడి ఠక్కున ఆగిపోయింది కారు. డ్రైవర్ మళ్ళీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నించలేదు.

"ఇదే యిల్లు!" సుందర్రావ్ అర్చాడు.

సుందరి గుండె కొట్టుకోడం మానేసింది. ఈ పాడుబడ్డ మేడా తాము కాపురముండాల్సింది? తన అభిప్రాయాల్ని సుందర్రావ్‌కి వ్యక్తంచేసే ధైర్యం ఆమెకి లేదు.

భూత భవనంలా వుందా మేడ.

"దిగవేం?" రెండవసారి గద్దించాడు సుందర్రావ్. సుందరి తేరుకుని చూసింది. అప్పటికే డ్రైవర్ సామాన్లన్నీ యింట్లో పెట్టేశాడు. బాగా చీకటి పడిపోయింది.

ఆ చీకట్లో టాక్సీ అదృశ్యమైంది.

"ఇక యింట్లో కెళదామా?" అడిగాడు సుందర్రావ్.

సుందరి తలాడించింది.

ఇద్దరూ ఇంట్లో కడుగుపెట్టారు. లోపల దీపాల్లేవు. సుందర్రావ్ ఇలాటి యిల్లు ఎందుకు తీసుకున్నాడో అంతు బట్టలేదు సుందరికి.

"సుందరీ!!!"

ఉలిక్కిపడిందామె.

"నీ గుండె బలహీనమైనది. నీ మనసు అమాయకమైనది. ఈ పరిసరాలు నీకు భయం పుట్టించవచ్చు. కానీ, తప్పదు. మనకు సొంత కొంప కట్టుకునే స్తోమత, ఎక్కువ అద్దె ఇచ్చే శక్తిలేదు. ఎప్పుడే వాళ్ళో వుంటామో తెలి

యని ఉద్యోగం నాది. కాబట్టి మనం దేనికైనా అలవాటు పడిపోవాలి. అర్థమైందా?" సుందర్రావ్ అన్నాడు.

తలాడించింది సుందరి.

"ఈ మేడలో ఎవరూ లేరు. వుండరు కూడా. ఎందుకో తెలుసా?"

తెలియదన్నట్టు తలూపిందామె.

"ఇది ఇవాళో రేపో కూలిపోయేలాగుంది."

సుందరి గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి.

"ఇలాటి మాటలకే తట్టుకోలేని నీ గుండె, ఈ ఇంట్లో తిరగడానికెలా అంగీకరిస్తుంది? భయపడే సమయాల్లో భయపడాలి. అస్తమానూ భయపడుతోంటే భయపెట్టే వాళ్ళు ఎక్కువవుతారు....ఇల్లు సర్దుకుందాం పద!"

కానీ సుందరి అలాగే నిలబడిపోయింది.

"నా మాట విను, మరో మంచి ఇల్లు వెతుకుతాను. అందాక ఇక్కడ వుంటాం. అంతేగానీ చచ్చేవరకూ వుండం. ఆ మూటలు విప్పి లాంతరు ఎక్కడుందో చూడు. నేను వెళ్ళి కిరసనాయిలు తీసుకవస్తాను" అన్నాడు సుందర్రావ్ ఆమెకి టార్చినందిస్తూ.

సుందరి శరీరం ఝల్లుమంది.

"ఏం?" అన్నాడు సుందర్రావ్.

పాలిపోయిన ముఖంతో అతడ్ని చూసింది. సుందర్రావ్ గంభీరంగా మారాడు, "చూడు, నిన్ను పెళ్ళిచేసుకున్నది నాతో సహకరించడానికే గానీ అనుక్షణమూ నాకూ బరువుగా తోచడానిక్కాదు."

మరుక్షణం సుందర్రావ్ కిరసనాయలు తేవడానికి వెళ్ళాడు.

నిశ్శబ్దంగా ఏడ్వసాగిందామె. ఇలాటి భయంకర ప్రదేశాల్లో తానెన్నడూ వుండలేదు. సుందర్రావ్ ఉద్దేశ్యం ఆమెకి అంతుపట్టకుండా వుంది. అనుక్షణం ఆమె మనసులో అనుమానపు గాలులు వీస్తోన్నాయి.

సుందర్రావ్ ఎందుకిలా ప్రవర్తిస్తోన్నాడు? తనంటే అతనికి ఇష్టంలేదా?

సృష్టి అంతా సర్వనాశనమైనట్టు అత్యంత భయంకర నిశ్శబ్దం ఆవరించుకుందా ప్రదేశంలో.

సుందర్రావ్ వెళ్ళి అయిదు నిముషాలైనా ఇంకా తిరిగి రాలేదు. సుందరికి మతిపోతూంది.

ఛళ్ళున తలుపులు తెరుచుకున్నాయ్.

వీపుమీద ఛెళ్ళున చరచినట్టయింది సుందరికి. మసక చీకట్లో ద్వారంవద్ద ఓ మానవాకారం అవలీలగా గోచరిస్తోంది. ఆమె రక్తనాళాలు చిట్లిపోయినంత పనైంది.

"ఇంట్లో ఎవరూ లేరా?" ఆ మానవాకారం ప్రశ్నించింది. మేడంతా ప్రతిధ్వనించింది. ఈ సమయంలో ఏంజేయాలో తోచలేదు సుందరికి.

ఆగంతకుని ప్రశ్నకి సమాధాన మీయడమా, మౌనం వహించడమా?

ఆగంతకు డెవరు?

"ఇందాక టాక్సీ వచ్చి వెళ్ళినట్టు గుర్తు. ఇంట్లో ఎవరూ లేరా?" మళ్ళీ అరిచిందా ఆకారం.

సుందరి కూర్చున్న స్థలంలోనే చప్పుడు కాకుండా లేచి నిలబడింది. ఉచ్ఛ్వాస, నిశ్వాసలతో ఊపిరి ఉక్కిరి బిక్కిరవుతోంది. ఆమె ఆయాసం ఆమెకే ఆశ్చర్యం గొలుపుతోంది.

"తలుపు తెరిచిపెట్టి ఎక్కడికి కెళ్ళినట్టు?"
మూడోసారి పలికిందా గొంతు.

సుందరి చేతిలోని టార్చి ఛటుక్కున వెలిగింది. ఆ ఆకారం గబగబ నడుచుకుంటూ ఆమె దగ్గరికి వచ్చేసింది. సుందరి నోట మాట రాలేదు.

"ఏమిటమ్మాయ్. ఎవరూ పలకరేం? సుందర్రావ్ ఏడీ?"

ఆ మనిషిని పరీక్షగా చూసిందామె. టార్చి వెలుగులో ఆ వయసు మళ్ళిన మనిషి ముఖంలో ముడతలు స్పష్టంగా అవుపిస్తోన్నాయి. తల తెల్లగా మెరుస్తోంది.

"మీ....రూ....?" ఏదో అన్నది సుందరి.

ఆ మనిషి నవ్వి. "ఈ కొంప మనదే. అన్నీ పోగొట్టుకుని దీన్ని మిగుల్చుకున్నాను....కానీ...." అని ఆగిపోయాడు.

అతడి మాటలు ఆమెకి భయం పుట్టించాయ్.

"—ఇక్కడుండడం నీకు భయంగా లేదూ?" మళ్ళీ అన్నాడతను, ఆమె ముఖంలోకి గుచ్చి గుచ్చి చూస్తూ.

ఒక్క అడుగు వెనక్కి వేసింది సుందరి. "ఎందుకు?"

ఆ మనిషి ఏదో గొణుక్కుని "ఎందుకూ లేదు. తర్వాత వస్తాను" అంటూ వెళ్ళిపోయాడు.

సుందరి కిదేమీ అర్థంగాలేదు. ఇప్పుడామె భయం రెట్టింపయింది. మళ్ళీ నేలమీద కూర్చొని విలపించ సాగింది.

సుందర్రావ్ జాడలేదు. ఇంట్లో చీకటి. లాంతరు వెలగాలంటే సుందర్రావ్ రావాలి.

వెళ్ళి వీధిలో నిలబడితే?

జన సమ్మర్దంలో మనసులోని భయాలు తొలగి పోతాయి.

రెండంతస్తుల ఆ పాత మేడలో ప్రతీది ఆమెకి భయం పుట్టిస్తోన్నాయి. సున్నం రాలిపోయి పెచ్చులూడిన పై కప్పు, బీటలువారి కూలడానికి సిద్ధంగా వున్న గోడలూ, ముట్టుకుంటే విరిగిపోయే తలుపులూ....

ఓ మహావృక్షం విరిగి నేలకూలినట్టు శబ్దంచేసుకుంటూ మళ్ళీ తెరుచుకున్నాయి తలుపులు.

సుందరి కెవ్వుమని అరిచింది. క్రిరు కిర్రుమంటూ చెప్పుల శబ్దం దగ్గరవుతోంది. సుందరి నోరు గట్టిగా మూసుకుని అవాక్కయిపోయి నిలబడిపోయింది.

"సార్!"

పరిచయమున్న గొంతే అది.

ఆమెకి తెలియకుండానే మనసులోని భయాలు తొలగి పోయాయి. మంత్రముగ్ధలా ముందుకు అడుగులేసి నడి చింది. ఎదురుగావున్న ఆకారాన్ని చూసి ఛటుక్కున ఆగి పోయింది.

"భయపడ్డారా?" అందా కంఠం.

"నువ్వెందు కొచ్చావిక్కడికి?" ఎదురుప్రశ్న వేసింది సుందరి, ఎంతో ధైర్యం తెచ్చుకుని.

"ఇందాక టాక్సీలో మీ హేండ్‌బ్యాగ్ మరిచారు" అన్నాడా వ్యక్తి.

ఆమె అనుమానంగా అతడ్ని చూసి "ఏదీ?" అంది. అతడు సమాధానమీయక యింటి నంతటినీ కలియ జూశాడు.

"డ్రైవర్. ఏమిటలా చూస్తున్నావ్?" వెనక్కి జరిగి అడిగిందామె.

"ఈ యింట్లోనా మీరుండేది?" ముందుకు జరిగి అన్నాడతను.

సుందరి మరింత వెనక్కి జరిగింది.

"ఈ బ్యాగ్ నందుకోండి."

"ఇలా యివ్వు" సుందరి చేయి జాపింది. అతడు ఆమె చేతికి బ్యాగు ఇచ్చి, "నా మాట విని వెంటనే ఇల్లు ఖాళీ చేసేయండి!" అన్నాడు. అతని గొంతులో హెచ్చరిక వుంది.

ఉలిక్కిపడి అన్నది సుందరి, "ఏం?"

"ఇది ఓ దెయ్యాలకొంప! ఇందులో చాలా మంది చచ్చారు!!"

ఆమె ఆ మాటలకి పూర్తిగా స్థంభించింది.

డ్రైవర్ వెళ్ళిపోయాడు.

"ఏయ్!"

సుందరి ప్రాణాలెగిరిపోయాయి. ఆ అరుపు ఆమె గుండెల్లోకి దూసుకపోయి తొలిచివేసింది. అరిచిందెవరో అర్థంకాలేదు.

"ఎక్కడికెళ్ళా వింతసేపూ?"

ఎవరు ఎవర్ని అంటున్నారో అంతుబట్టడంలేదు.

"మాటాడవేం?" ఖంగుమంది ఆ గొంతు మళ్ళీ. ఆకాశం విరిగి నెత్తిమీద పడినట్లయింది సుందరికి.

'కెవ్వు'మని అరుస్తూ తెలివితప్పి తూలి నేలమీద పడింది.

2

సుందర్రావ్ గుండెలు బేజారెత్తిపోయాయ్.

గంటసేపైనా సుందరికి స్పృహరాలేదు. డాక్టర్ కాయ

శక్తులా ప్రయత్నిస్తోన్నాడు. సుందర్రావ్ మాటిమాటికీ ఆమె నాడీ చూస్తున్నాడు.

డాక్టర్ ఏదో ఇంజెక్షన్ ఆమె శరీరంలోకి గుచ్చి. పిచ్చిగా తల విదిల్చి. స్టెతస్కోపు చేతిలో వూపుకుంటూ లేచి నిలబడి. గట్టిగా నిట్టూర్చి. "ఫరవాలేదు" అన్నాడు.

"ఎవరికి. మీకా?" అన్నాడు సుందర్రావ్.

"మీ భార్యకి!" డాక్టరన్నాడు. "కొన్ని నిముషాల్లో తెలివిరాగలదు, ఓపిక పట్టండి."

"దేవుడెరుగు! మీకు ఓపిక లేనట్టుంది, ఇక మీరు వెళ్ళవచ్చు" కసిగా అన్నాడు సుందర్రావ్.

"థాంక్యూ. గుడ్‌నైట్" డాక్టరు వెళ్ళిపోయాడు. వెనకనుంచి అతడు వినకుండా తిట్టుకున్నాడు సుందర్రావ్.

కాలం బరువుగా తోచింది. గదిలో లాంతర వెలుగు సరిపోవడంలేదు. అందువల్ల సుందరి ముఖం స్పష్టంగా చూళ్ళేక పోతున్నాడతను.

కిటికీ వద్దకొచ్చి చువ్వలు పట్టుకుని నిలబడ్డాడు. సిగరెట్ పొగ బయటికి వూదుతూ ఆలోచనల్లో నిమగ్నుడైయాడు. సుందరెందుకు స్పృహ తప్పిందో సులువుగా గ్రహించాడు సుందర్రావ్.

ఆమె దెలాటి గుండెయో అతనికి తెలుసు.

ఈ పరిసరాలూ, వాతావరణమూ ఆమెని అదరగొట్టి తెలివి తప్పించాయ్. డాక్టర్‌కి తెలివి తెప్పించడం చాతగాలేదు.

గాజులు గలగల మన్నాయి....

సిగరెట్ విసిరేసి వెనక్కి తిరిగాడు. సుందరి కళ్ళు తెరచి చూస్తోంది. అతను గబగబ ఆమెని చేరుకున్నాడు.

తన వొడిలో ఆమె తలవుంచి, "నీకేం భయంలేదు" అన్నాడు.

ఆమెకి చిత్రంగా వుంది. ఇంత ఆప్యాయంగా అత డెప్పుడూ మాటాడలేదు.

"ఈ యిల్లు మనకొద్దు!" అంది సుందరి. అతని చెయ్యి పట్టుకుని.

"కొన్ని రోజులు ఓపికపట్టు" ఆమె తల నిమురుతూ అన్నాడు.

"ఎన్ని రోజులు?" కావాలని అడిగిందామె.

"కొద్దిరోజులు."

సుందరి అతని చెయ్యి గట్టిగా పట్టుకుంది.

"మీరాఫీసుకెళితే నేనొంటరిగా ఇక్కడ వుండలేను" అంది.

సుందర్రావ్ ఏదో అనబోయి నోరుతెరిచాడు. కానీ యింతలో ఒక అరుపు వినిపించింది.

"ఒరేయ్!"

ఉలిక్కిపడింది సుందరి. అతడామెని పట్టుకుని వూపుతూ, "ఏమయ్యింది?" అనడిగాడు.

"ఆ అరుపే ఇందాక నన్ను భయపెట్టింది."

సుందర్రావ్ చటుక్కున కిటికీ దగ్గరికి వురికాడు.

కిటికీలోంచి వెనక వీధిలో వున్న యిల్లు స్పష్టంగా కన బడుతోంది. సుందరి యింకా వణుకుతూ కూర్చునివుంది.

పంచ కట్టుకున్న ఒక పెద్దమనిషి, రుమాలు చేతబట్టు కుని కాలభైరవుడిలా నిలబడి వుండడం చూశాడు సుంద ర్రావ్, ఆ ఎదురింట్లో. ఆ యింట్లో విద్యుద్దీపాలు వుండడం వల్ల అంతా స్పష్టంగా కన్పిస్తోంది.

"సుందరీ!" ఆమె వైపు అడుగులేస్తూ అన్నాడు సుందర్రావ్. "ఆ పెద్దమనిషి సంగతి చూసి వస్తాను."

సుందరి చటుక్కున నిలబడి, "పదండి." అంది. వణుకుతోన్న చేతులతో సుందర్రావ్ ఆమె ముఖంలోకి చూసి అదోలా నవ్వాడు.

గది తలుపు తెరుచుకుని ఎక్కడానికీ, దిగడానికీ అసౌకర్యంగా వున్న మెట్లద్వారా కిందకి వచ్చారు. ఇద్దరూ పెరటి తలుపు తెరుచుకుని వెనక వీధిలో కొచ్చారు. ఆ వీధిలో ఒకే ఒక్క స్ట్రీట్ లైటు వెలుగుతోంది.

వడివడిగా అడుగులేసుకుంటూ ఎదురుగా వున్న ఆ 'భయపెట్టే మనిషి' యిల్లు చేరుకున్నారు. సుందరి గుండెలు సరిగా పనిచేయడం మానేశాయి.

"వద్దులెండి" అంది.

"ఏమిటీ?" అన్నాడు సుందర్రావ్.

సుందరి అంది, "ఆ భయపెట్టే గొంతు మనిషిదని తెలిశాక భయం పోయింది. ఇక వాడితో వైరంఎందుకు?"

"మనం వూరుకుంటే రాత్రంతా నిద్ర లేకుండా చేస్తాడు." అన్నాడు సుందర్రావ్. "వాడికి మనమెందుకు భయపడాలి?"

నెమ్మదిగా తలుపు తట్టాడు. అవతల్నుంచి సమాధానం లేదు. సుందర్రావ్ మరోసారి తట్టి "ఏమండీ?" అన్నాడు.

"ఎవరదీ!" పిడుగులు కురిశాయ్.

"మీ యింటికెదురింటి వాళ్ళం" అన్నాడు సుందర్రావ్.

"అలాగా! అయితే దెయ్యం మనుషులన్న మాట!"

"మీది భూతం గొంతులా వుందండీ!"

"ఓహో! అయితే మనిద్దరిదీ ఒకే జాతి అన్నమాట!"

"అంతే!"

"అలా బయట నిలబడకపోతే లోనికి రాకూడదూ?"

"మీరు తలుపు తెరువకూడదూ?" అన్నాడు సుందర్రావ్

"మేం నీతో మాట్లాడ్డానికే వచ్చాం."

కాస్సేపు నిశ్శబ్దం. ఆ తర్వాత అవతల్నుంచి వినబడింది:

"మేం అంటున్నావు. నీవెంట ఎవరున్నారు?"

"నా భార్య."

తలుపులు తెరుచుకున్నాయి.

సుందరితోబాటు సుందర్రావ్ కూడ అదిరిపడ్డాడు.

ఆ మనిషి ఫక్కున నవ్వి. "మీరు మనుషల్లా లేరు," అన్నాడు.

"ఎందుకు?" అన్నాడు సుందర్రావ్.

"లేకపోతే మనిషిని చూస్తే మనిషి భయపడతాడా?"

"దేవుడెరుగు! నిన్ను చూస్తే దేవుడే భయపడతాడు."

ఆ మనిషి కళ్ళు చిట్లించి, "సంగతేమిటి?" అన్నాడు.

"నీ అరుపులు" సుందర్రావ్ అన్నాడు. "సాయంత్రం నుంచీ ఈ వీధిని అదరగొట్టేస్తున్నావు."

"సాయంత్రంనుంచికాదు, కొన్ని సంవత్సరాలనుంచీ."

"సరే, ఆ విషయమలా వుంచు. నీ గొంతువిని సుందరి భయపడుతోంది."

"సుందరెవరు?"

"నా భార్య."

"ఓహ్, నా గొంతు విని భయపడే ఆడదైతే ఆ భూతాల భవనంలో ఎలా వుంటోంది!"

"భూతాల భవనం?" సుందర్రావ్ ముఖంలో రంగులు మారాయి.

"అవును" అన్నాడా మనిషి." బెట్టుసరిచేస్తే బేరమాడకుండా నరకాని కెళ్ళిపోతావ్. నా మాట విని ఆ యింట్లోంచి వెళ్ళిపో! లేదా—నీకు అంత ధైర్యం వుంటే నీ భార్యని పంపించేసి వుండు. విషయమేమిటో తెలిశాక ఉడాయించు! అంతవరకెందుకూ యిప్పుడే వెళ్ళిపోతానంటే చాలా సంతోషం!"

ఆ మనిషిని ఎగాదిగా చూశాడు సుందర్రావ్. అంత భారీ విగ్రహాన్ని ఎన్నడూ చూడలేదు. తెల్లటి పంచలో గుమ్మడికాయలాంటి శరీరం. గుబురు మీసాలు, చిన్న నోరు. గొంతు ఎంత భయంకరంగా వున్నా కళ్ళలో ఆప్యాయత వుంది.

ఆ తర్వాత సుందర్రావ్ కళ్ళు పరిసరాల్ని పరికించాయి. పెరట్లో పాలిచ్చేగేదే, ఆ పక్కనే చల్లటి గాలులు వీచే వేపచెట్టూ, దాని పక్కనే నుయ్యి, నూతి దగ్గర రెండు ఇత్తడి బిందెలూ, చెంబులూ, ఓ సబ్బుపెట్టే, వేపచెట్టు నుంచి యింటి గోడకి కొట్టిన మేకువరకూ లాగి బిగించిన తీగపైన ఆరుతోన్న బట్టలూ, గుమ్మంలో బోర్లాపడ్డ చెక్క కుర్చీ, వరండాలో కోళ్ళు సరిగాలేని నవారు మంచమూను.

"సాహసానికి మారుపేరు మగవాడు" అన్నాడు సుందర్రావ్. "ఆ ఇంట్లో దెయ్యముందని అందరూ గోలపెడుతోన్నారు. కానీ నేను దెయ్యానికి భయపడను. దెయ్యాలకంటే మనుషులే ఎక్కువ భయపెడతారు. సరే, నువ్వెందుకలా గొంతు వీధిలో పారేసుకుంటోన్నావు?"

సుందరి వూపిరి పీల్చడం మరిచిపోయింది. ఆమె వెన్నులోంచి చలి పుట్టుకవచ్చింది.

"అబ్బాయ్, నీకు ఆవేశం ఎక్కువ. పెద్దవాళ్ళ పలు

కులు పెడచెవిన బెడితే పెంటకుప్పల పాలవుతావు. ఈ విషయం ఆ మంచం విరగ్గొట్టి మరీ చెబుతాను! గ్యారంటీ! ఆపైన నీ యిష్టం!" అనేశాడా మనిషి.

"దెయ్యం?" అదోలా నవ్వాడు సుందర్రావ్. అతడి ముఖం ఎర్రబడింది. "దయ్యాలున్నాయని నమ్మేవాళ్ళకే ఆ భయం. నాకు నమ్మకం లేదు. నిర్భయంగా వున్నాను. ఏ దెయ్యమూ నా దరికి రాదు. నువ్వు బెంగపడనవసరంలేదు. నా గురించి."

"ముందూ వెనకా చూడకుండా మృత్యువుని కౌగలించుకోవడమే!"

"కౌగిలించుకోడానికి నాకు భార్య వుంది. ఇక నీ అరుపులు చాలించి నిద్రపో!" అని సుందరితో బయటికి వచ్చాడు సుందర్రావ్.

సుందరి అడుగులు తడబడుతోన్నాయి. ఎదురుగా మేడ భూతంలా కనబడుతోంది. ఆమె భయాన్ని పసిగట్టి సుందర్రావ్ అన్నాడు. "నన్ను నమ్ముతావా?"

"నమ్ముతాను."

"అయితే నాతో రా!" ఆమె చెయ్యి పట్టుకుని లాక్కెళ్ళాడు.

"కానీ...." ఏదో గొణిగిందామె.

"తెలుసు," సుందర్రావ్ అన్నాడు. "దెయ్యాలున్నా మనల్నేం చేయవు. అసలు వాటికి మనమీద పగ వుంటేగా! ఆట పట్టించడానికి కవ్విస్తాయి. తమాషా చేస్తాయి. పరాచికాలాడతాయి. అంతే! ఒక విషయం గుర్తుంచుకో! మనం ఒకరికి అపకారం చేయనంతవరకు ఎవరూ మనల్ని ఏమీ చేయలేరు.

"ఇదంతా చెబుతోంది నీ తృప్తికోసం.... మనసులోని భయాన్ని తొలగించు. వేరే విషయంపైన మనసుని మరల్చు. ఆలోచన లేని మనసులో దెయ్యాలు కాపుర ముంటాయి" అని వాచీ చూసుకుని మళ్ళీ అన్నాడు. "పదకొండయింది. పద!"

3

సుందరి బలవంతంమీద తలుపులూ, కిటికీలూ మూసే శాడు సుందర్రావ్.

సుందర్రావ్‌కో సమస్య అయింది—చీమ చిటుక్కు మన్నా ఛటుక్కున లేస్తోంది సుందరి. సుందర్రావ్‌కు విసుగుపుట్టి చివాట్లు పెడుతోన్నాడు. అయినా ఆమె ధోర ణిలో మార్పులేదు.

"ఏమండీ!"

"ఊఁ!"

"అంతా నిశ్శబ్దంగా వుంది కదూ?"

"అవును."

"భరించలేను, రేడియో పెట్టండి."

"నీకోసం ఏ స్టేషనూ ఇప్పుడు తెరిచి వుండదు."

"ఏమైనా కబుర్లు చెప్పండీ!"

"ఇవి కబుర్లు కాకపోతే ఏమిటి, నా ముఖం?"

"రేపే ఈ యిల్లు ఖాళీ చేసేద్దాం."

"అలాగే!"

"అసలీ యిల్లు ఎందుకు తీసుకున్నారండీ?"

"నువ్వు నన్ను వేధించడానికి."

సుందరి నోరు మూతబడింది. పది నిముషాలు నిశ్శబ్దం.

"ఏమండీ!" మళ్ళీ అంది.

"…………"

"నిద్రపోతున్నారా?"

"….అవును."

"నాకు నిద్ర రావడం లేదండీ!"

"కళ్ళు మూసుకో!"

"పీడకల లొస్తున్నాయండీ!"

"నోర్మూసుకో!"

అంతే! ఆమె "కెవ్వు"మని అరిచింది.

సుందర్రావ్ తిట్టుకుంటూ లేచాడు. ఆమె భుజాల్ని పట్టుకుని, "ఏం జరిగిందో చెప్పు" అన్నాడు.

"—తలుపు!" ఆమె కళ్ళలో ఆశ్చర్యం, భయం వ్యక్తమయ్యాయి.

సుందర్రావ్ అదిరిపడ్డాడు. తలుపు పూర్తిగా తెరిచేసి వుంది.

ఇదెలా సంభవం? అర్థం గాలేదతనికి. ఏవో పాత తలుపులు అని సమాధానపడ్డాడు. తలుపు అవతలంతా అంధకారం అలుముకునుంది.

ఏదో అలికిడైంది.

సుందర్రావ్ స్థంభించిపోయాడు. మాట పెగల్లేదు. ఇలా చేస్తోందెవరు? రివ్వుమని గదిలోకి గాలి దూసుకు వచ్చి వణుకు పుట్టించింది.

"నువ్విక్కడే వుండు" సుందర్రావ్ ఆమెకి ధైర్యం చెప్పాడు.

ఆమె వేగంగా వూపిరి పీలుస్తోంది. ఏమనడానికీ నోరు పెగల్లేదు. సుందర్రావ్ లేచి అడుగు లేశాడు….ఆమె ఆపడానికి ప్రయత్నం చేయలేదు. నిశ్చేష్టురాలై విగ్రహంలా

కూర్చుండిపోయింది.

సుందర్రావ్ టార్చి వెలిగించి బయటికి వెలుగుని ప్రసరింపజేశాడు. కిందకి దారి తీస్తోన్న మెట్ల వరస తప్ప మరేమీ కనిపించలేదు. కీచురాళ్ళ ధ్వని ఆ మేడలో ప్రతి ధ్వనిస్తూ చెవుల్ని చిల్లులు చేస్తోంది.

సుందరికి ప్రతి క్షణం బరువుగా గడుస్తోంది. ఆమె నెవరో పట్టుకుని కుదేసినట్టు కూర్చుని వుంది. సుందర్రావ్ కిందకి వెళ్ళాక ఆమెలో చలనం లేకుండాపోయింది.

ఎవరో దగ్గినట్టు విన్పించింది. సుందర్రావ్ అనుకుంది. కానీ ఆ గొంతు స్త్రీది. అంతే! వళ్ళంతా చలి పుట్టుకవచ్చి విపరీతంగా కంపించసాగిందామె.

గుమ్మంలో ఓ స్త్రీ!

తెల్లటి దుస్తుల్లో ధగధగా మెరిసిపోతూ అత్యంత సౌందర్యంగా వున్న ఆ స్త్రీని చూడగానే సుందరి ప్రాణాలు ఎగిరిపోయాయ్.

ఆమె నవ్వింది....

"నేను కళ్యాణిని!" అంది ఒక అడుగు లోపలికేసి. "నన్ను నమ్మండి. నేను చావలేదు! దెయ్యంగా మారనూ లేదు. నేనూ మీలాటి మనిషినే!"

ఆమె చరచర నడుచుకుంటూ వచ్చి సుందరి పక్కన కూచుంది.

ఎప్పుడో ఇంద్రియజ్ఞానం కోల్పోయింది సుందరి. ఆమె కళ్ళతో చూస్తోంది గానీ ఏం చూస్తోందో తెలియదు. చెవులతో వింటోందిగానీ ఏం వింటోందో తెలియదు.

ఆ స్త్రీ ఆకారం నవ్వింది.

"ఈ చీర బాగుందికదూ!"

సుందరి తల వూపింది.

"ఈ చేతులు బాగున్నాయి కదూ, మృదువుగా?"

మళ్ళీ తలూపింది సుందరి.

"ఈ జడ?"

ఈసారి కూడ తలూపింది సుందరి.

ఆ స్త్రీ ఫక్కున నవ్వింది, గర్వంగా.

"మీ ముఖమేమిటి అలా పాలిపోయింది? ఈ జుత్తు ఏమిటి అలా రేగిపోయింది? ఈ బట్టలేమిటి అలా నలిగి పోయాయి?....ఓహో! అర్థమైంది!...."

సుందరి పరిస్థితి అలాగేవుంది.

"అలాకాదు, జడ ఇలావుండాలి; ఈ వెంట్రుకలు...."

ఆ స్త్రీ సుందరి శరీరాన్ని తాకింది. ఝల్లుమంది సుందరి గుండె. జుత్తుని సవరిస్తున్నదల్లా ఆమె చేతివేళ్ళు సుందరి కంఠం మీదకి పాకాయి. పొడవాటి ఆమె వేళ్ళకి మొన దేలిన గోళ్ళు తెల్లగా మెరుస్తోన్నాయి.

సుందరి కంఠంలోకి ఆ గోళ్ళు దిగబడటానికి సిద్ధంగా వున్నాయి. అప్పుడు తేరుకుంది సుందరి.

'కెవ్వు'న అరిచింది.

మెట్లదగ్గర అడుగుల శబ్దమైంది.

ఆ స్త్రీ ఆకారం క్షణంలో మాయమైంది.

గాభరాగా లోనికి ప్రవేశించాడు సుందర్రావ్. నేలమీద బొమ్మలా కూర్చునుంది సుందరి. సుందర్రావ్ గుండె వేగంగా కొట్టుకుంటోంది.

"ఏం జరిగింది?" ఆమెని కదిల్చివేస్తూ వణుకుతోన్న గొంతుకతో ఆత్రుతగా అడిగాడు సుందర్రావ్.

ఆమె ఉలిక్కిపడింది. "మీరు....మీరేనా?"

"నేనే! ఏం జరిగింది, చెప్పు త్వరగా!"

"ఆమె....కాదు, ఆ దెయ్యం వచ్చింది!"

సుందర్రావ్ ముందు ఉలిక్కిపడ్డా తర్వాత తేరు కున్నాడు.

"ఏం చేసింది, వచ్చి?"

సుందరి పూర్తిగా చెమటలో తడిసివుంది. ఆమె ముఖంమీది చెమట బిందువుల్ని తుడుస్తోన్నాడో సుందర్రావ్.

"నన్ను....చంపడానికి...."

భోరుమని ఏడ్వడం ప్రారంభించిందామె.

సుందర్రావ్ చివాల్న లేచాడు. అతడు తలుపు దగ్గరికి వెళ్ళేసరికి కింద అడుగుల శబ్దం విన్పించింది. గబగబ మెట్లుదిగి కిందకి వచ్చాడు. టార్చి వెలుగులో ఎవరూ కనిపించలేదు.

తిరిగివచ్చిన సుందర్రావ్ తలుపులు మూసి సుందరి పక్కన కూలబడ్డాడు. సుందరి అతడి వొడిలో వాలిపోయి ఏడ్వసాగింది.

"భ్రమ చెందావా?" సుందర్రావ్ అడిగాడు.

"లేదు. నిజం!"

"ఎలా వుందామె?"

"మనిషిలాగేవుంది. మామూలుగానే నడిచివచ్చింది. ఆమెని చూస్తూనే నేను భయపడిపోయి రాయిలా కూచుండి పోయాను. ఏదో మాట్లాడింది. ఏం మాట్లాడిందో నాకు తెలియదు...."

"నీకు తెలియద్దూ?"

"తెలియదు. ఆ తర్వాత ఆమె చేతివేళ్ళు నా మెడని

చుట్టేశాయి. నేను కేకపెట్టాను. ఆ తర్వాత ఏమైందో నాకు తెలీదు."

"ఎటు వెళ్ళింది?"

"ఏమో!"

ఈ గదికి వున్నదే ఒక్క తలుపు. సుందరి అరిచిన వెంటనే తాను కిందినుంచి మెట్లెక్కాడు. గదిలో ఆ దెయ్యం వుంటే తలుపుద్వారా కిందికి రావాలి. అలా రాలేదు. మరి ఎటు వెళ్ళినట్టు?

దెయ్యాలు అదృశ్యమవడానికి దారులు అవసరంలేదని అతని అంతరాత్మ ఘోష పెట్టింది.

4

డిటెక్టివ్ లాల్ ఇలా అన్నాడు: "ఆపదలతో ఆడుకోడం అంత మంచిదికాదు. అందునా చేతిలో ఏ ఆయుధమూ లేకుండా ప్రాణాలకి ముప్పుతెచ్చే ప్రదేశాల్లో వుండటం చాలా తెలివితక్కువ పని. మిస్టర్ సుందర్రావ్' ధైర్యం మీకుండవచ్చు. కానీ మగవాళ్ళ కున్నంత ధైర్యం ఆడవాళ్ళకుండదు కదా! మీతో వున్నది ఎవరోకాదు. మీ భార్య! ఇలాటి మొండి పట్టుదలకి పోతే తర్వాత మోడు బారిన జీవితం గడపాల్సి వస్తుంది!"

సుందర్రావ్ నవ్వి. "ఇప్పుడేం ప్రమాదం జరగలేదు" అన్నాడు.

"మీ భార్య మృత్యువు ఓ అరంగుళం దూరంనుంచి తప్పుకుంది. సరే, ఇన్‌స్పెక్టర్, మీరు అతడి స్టేట్‌మెంట్ తీసుకోండి" లాల్ అన్నాడు.

"ఇంతవరకు ఏడుగురి హత్యలు ఈ మేడలో జరిగాయి. సుందరిగారు అదృష్టవంతులు" అన్నాడు అసిస్టెంట్ జాన్.

"ఇది మానవాతీత శక్తులకి సంబంధించిన కేసు. జరిగిన మర్డర్స్ అన్నీ దెయ్యం చేసినవి. హత్య చేసిన మనుషుల్ని పట్టుకోగలంగానీ దెయ్యాల్ని పట్టుకోలేమని మీకు తెలుసు" ఇన్‌స్పెక్టర్ అన్నాడు.

సుందర్రావ్ గట్టిగా వూపిరిపీల్చి లాల్ ఏమంటాడోనని చూశాడు.

"సుందర్రావ్. ఈ విషయం మీకు తెలియదా?" లాల్ అడిగాడు.

"తెలుసు. ఈ మేడ యజమాని అభ్యంతరం చెప్పినా అద్దె తక్కువని తీసుకున్నాను" సుందర్రావ్ అన్నాడు.

"ఆల్‌రైట్. మీ రిక్కడే వుండండి. సుందరిగారితో కొన్ని విషయాలు పైన గదిలో మాట్లాడతాను. పదండి సుందరీ!"

సుందరి, సుందర్రావ్‌ని చూసింది. సుందర్రావ్ నోరు విప్పాడు. కానీ ఆమెని లాక్కుని మెట్లెక్కసాగాడు లాల్.

గదిలో కొచ్చాక తలుపుమూసి ఆమెని నవ్వుతూ చూశాడు.

"సుందరిగారూ, ఒక ప్రశ్న!"

ఏమిటన్నట్టు చూపింది సుందరి.

"మీ పెళ్ళి ఏ ప్రాతిపదికపైన జరిగింది?" అడిగాడు లాల్.

విస్తుపోయిందామె. ఏమిటీ ప్రశ్న?

"లాల్‌గారూ, నేను నా ప్రాణాల గురించి ఆలోచిస్తోన్నాను" అంది అయోమయంగా.

"నా ప్రశ్న మీ ప్రాణాలకి ముడిపడి వుంది. చెప్పండి.

మీ పెళ్ళి ఏ ప్రాతిపదికపైన నిశ్చయమైంది?" ఆమె కళ్ళలోకి సూటిగా చూస్తూ అడిగాడు లాల్.

"నా కర్థంగాని ప్రశ్నకి సమాధాన మీయడమెలా?"

"అర్థమయేలా చెబుతాను. నా అభిప్రాయాల్ని వెలిబుచ్చితే మీకు తట్టుకునే శక్తి వుందా!"

"డిటెక్టివ్ గారూ, మీ మాటలలో నన్ను భయపెడుతున్నారు!" ఆమె గొంతు విపరీతంగా వణుకుతోంది.

"సుందరిగారూ, మీ భర్త మిమ్మల్ని కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నారు కదూ?"

అమితమైన ఆశ్చర్యం కల్గించాయ్ లాల్ మాటలు ఆమెకి.

"అ-వు-ను!" అంది. "మీ కెలా తెలుసు?"

"మీ ఇద్దరిమధ్య సహజమైన ప్రేమానురాగాలు లేవు కదూ?" లాల్ మరో ప్రశ్న వేశాడు.

"లాల్ గారూ, ఏమిటిదంతా?" ఆవేశంతో అరిచింది సుందరి.

"ష్‌ష్!...." ఆమె నోరు మూశాడు లాల్. "మనం మాటాడే మాటలు ఈ గోడలు దాటకూడదు. మీరంటే సుందర్రావ్‌కి అంత ఇష్టం లేదు, అవునా?"

"అవును."

"సుందరిగారూ, మీరింకా ప్రాణాలతో వుండటం నాకాశ్చర్యంగా వుంది. మీ కింకో విషయం తెలుసా?"

"ఏమిటది?"

"మీభర్త మీ ప్రాణాలు తీయడానికి ప్రయత్నించాడు."

గాభరాగా లాల్ చెయ్యి పట్టుకుందామె.

"నా ప్రాణాలు తీయడానికి ప్రయత్నించింది ఆ దెయ్యం." ఆవేశంగా అంది.

"ఆ దెయ్యాన్ని ఉపయోగించుకున్నది మీ భర్త."

సుందరి కళ్ళు చీకట్లు కమ్మాయి. లాల్ ఆమె భుజం తట్టి, "భయపడకండి." అన్నాడు. "నా సమక్షంలో మీ ప్రాణాలకి మోసం లేదు."

సుందరి, లాల్ రెండుచేతుల్నీ పట్టుకుని, "నా తల తిరిగిపోతోంది, దయచేసి విడమర్చి చెప్పండి" అంది.

లాల్ తలుపు తెరిచి బయటకి చూశాడు. జాన్, ఇన్‌స్పెక్టర్, సుందర్రావ్ కింద కనిపించారు. తలుపు మూసి వెనక్కి తిరిగాడు.

"మీరు కట్నం తేలేదన్న క్రోధంతో మీరంటే మీ భర్తకి కసి పెరిగింది" అన్నాడు లాల్. "మీతో సరిగా మాట్లాడడు. మీకు అతనితో మాట్లాడ్డానికి ధైర్యం లేదు. అతనెందుకలా వుంటున్నాడో మీరెప్పుడేనా గ్రహించారా?"

"లేదు."

"గ్రహించి వుంటే బాగుండేది. నేను చెప్పిన ఈ కారణాల వలన మిమ్మల్ని ఏదో విధంగా అంతం చేయాలనుకున్నాడు. మీరంటే ఇష్టంలేనప్పుడు విడాకులు కోరవచ్చు. కానీ అతడికి ఇష్టం లేకపోవడమేగాక పగ, కసికూడా పెరిగాయి. అయితే మీ భర్త కట్నం తీసుకోకుండా పెళ్ళెందుకు చేసుకున్నాడో చెబుతారా?"

"తలిదండ్రుల బలవంతంవల్ల."

"మంచిది." లాల్ అన్నాడు. "అయితే ఇన్నాళ్ళూ మీరు అత్తవారింట్లో వున్నారు కాబట్టి మిమ్మల్ని అంతం చేయడానికి అతనికి అనువైన అవకాశం కలసిరాలేదు. ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ అవడం మిమ్మల్ని చంపడానికి మంచి అవకాశం యిచ్చింది. కానీ తన స్వహస్తాలతో ఆ

పని చేయాలనుకోలేదు. ఈ దెయ్యంలాటి మనిషితో చేయించాలనుకున్నాడు. కాబట్టి మీ చావు ఎవరిలోనూ అనుమానాలు రేకెత్తించదు. ఎందుకంటే, ఇంతకుముందే ఇక్కడ హత్యలు జరిగాయి, అది దెయ్యం పని అని పోలీసులుకూడా నమ్ముతున్నారు."

"కానీ, ఆమె దెయ్యంలా వుంది."

"మనసులో అలాంటి ఆలోచనలుంటే మనుషులేకాదు, ప్రతీది దెయ్యంలాగానే కనబడుతుంది."

"డిటెక్టివ్‌గారూ," అన్నది సుందరి. "ఇదంతా మీరెలా వూహించారు?"

"చాలా కారణాలున్నాయి. ఇంతకుముందు ఈ ఇంట్లో 7 హత్యలు జరిగాయి. ఆ సంగతి అందరికీ తెలుసు. సుందర్రావ్‌కికూడా తెలుసు. ఇంటి యజమాని వారించినా వినకుండా ఈ యింట్లో అద్దెకి దిగాడు. ఇది నా కనుమానం కలిగించింది. అంతేకాదు, ఆ స్త్రీ మిమ్మల్ని చంపడానికుపక్రమించినప్పుడు మీరు వేసిన కేక విని రిపోర్టిచ్చింది ఈ యింటి యజమాని, మీ భర్త కాదు!"

సుందరి ఏమీ అనలేకపోయింది. లాల్ తలుపు తెరిచి బయటికొచ్చి మెట్లద్వారా కిందకి వెళ్ళాడు.

"సంభాషణ ముగిసిందా?" ఇన్‌స్పెక్టర్ అడిగాడు.

"సుందర్రావ్‌గారూ, మీ భార్యకేం ప్రమాదం లేదు" అన్నాడు లాల్. "వెంటనే రేపుదయం ఈ ఇల్లు ఖాళీ చేసేయండి. ఇన్‌స్పెక్టర్, ఇక్కడ మనకిక పనిలేదు, వెళదాం" అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ ఏదో చెప్పడానికి నోరు తెరిచాడు. లాల్ కళ్ళతో వారించాడు.

లాల్ ఇలాటి నిర్ణయం ఎందుకు తీసుకున్నాడో, గదిలో తలుపు వేసుకుని సుందరితో మాట్లాడిందేమిటో అర్థం గాలేదు జాన్‌కి.

5

దెయ్యాల మేడకి వెనక వీధిలోవున్న 'భయపెట్టే మనిషి' యింటి అరుగుమీద మారు వేషంలో ముసుగు దన్ని. దొంగ చూపులు చూస్తూ నిద్ర నటిస్తోన్నాడు డిటెక్టివ్ అసిస్టెంట్ జాన్.

డిటెక్టివ్ లాల్ తన కారుని వీధి మొదట్లో ఆపి ఇన్‌స్పెక్టర్‌తో అన్నాడు. "మీరు మేడముందు కాపలా కాస్తూ కనిపెట్టి వుండండి. నేను మేడమీద డాబా చేరుకుంటాను."

"డాబామీద?"

"అవును," లాల్ అన్నాడు."మీరు త్వరగా వెళ్ళండి. ఆలస్యం ప్రమాదకరం. తనమీద అనుమానం కలిగిందని తెలిసిన మరుక్షణం ఆమె ప్రాణాలు తీయగలడు అతడు."

ఇన్‌స్పెక్టర్ కారు దిగి వెళ్ళిపోయాడు.

మేడ పెరటి తలుపు చేరుకున్నాడు లాల్. వెనకనుంచి దగ్గా రెవరో, గొంతు గుర్తుపట్టి అటువేపు నడిచాడు

ముసుగుతన్ని పడుకున్న జాన్ దగ్గరికివచ్చి. "వేషం బాగానే వుంది. కుక్కలు మీదపడకుండా జాగ్రత్త పడు."

అందుకు జవాబుగా దగ్గాడు జాన్. లాల్ తిరిగివచ్చి గుమ్మందగ్గర నిలబడ్డాడు. తలుపు లోపల్నుంచి గడియవేసి వుంది. గోడలు ఎత్తుగా వున్నాయి. దూకడం అసాధ్యం.

మళ్ళీ జాన్ దగ్గరికి వచ్చాడు లాల్. "లే!" అన్నాడు

దుప్పటి లాగుతూ. జాన్ లేచికూచుని ఏమిటన్నట్టు చూశాడు.

"పద!" అతడి రెక్క పుచ్చుకున్నాడు లాల్.

జాన్ మాటాడకుండా లాల్ వెంట నడిచాడు. ఇద్దరూ మేడ పెరటి తలుపు దగ్గరికొచ్చారు.

"వంగు!" లాల్ మళ్ళీ అన్నాడు. తగ్గు స్వరంతో.

జాన్ వంగి నిలబడ్డాడు. లాల్ అతని వీపు ఎక్కి గోడ అంచుల్ని గట్టిగా పట్టుకుని పైకి పాకుతూ వెళ్ళాడు.

జాన్ తిరిగి వెళ్ళి పడుకున్నాడు.

గోడమీద జాగ్రత్తగా నడుస్తూ డాబా చేరుకున్నాడు లాల్. చడీ చప్పుడూ లేదు. ఇప్పుడేం చేయాలి? మళ్ళీ ఆ దెయ్యం వస్తుందా? సుందర్రావ్ స్వయంగా హత్య చేయడు. అది అతడి క్షేమానికి మంచిదికాదు. కాబట్టి ఆ దెయ్యంకోసం ఎదురు చూస్తూంటాడు.

"నా ఆత్మకులేదు శాంతి
నా జీవితానికిలేదు కాంతి...."

అదిరిపడి లేచి కూచున్నాడు జాన్. చెవులు రిక్కించాడు. వీధంతా చీకటి. మసక వెలుతురులో లైటు స్థంభాలూ, గోడలు తప్ప మరేమీ కన్పించడంలేదు.

"—రాత్రి రంపపు కోత
ఇది నా జీవిత గాథ!"

పాడే దెవరో కన్పించడంలేదు. కానీ గొంతు స్త్రీది. ఆ స్త్రీ ఎవరో జాన్‌కి తెలుసు. జేబులోంచి గుళ్ళున్న రివాల్వర్ తీసి పడుకున్నాడు.

"గతించిన నా జీవితం
మతిచలించె భయంకర స్వప్నం...."

ఈ దెయ్యం మామూలు దెయ్యంకాదు. దీనికి సాహిత్యంతో పరిచయం వుంది. జాన్ లేచి కూచున్నాడు.

లాల్ డాబామీద కాలుకాలిన పిల్లిలా తిరుగుతోన్నాడు. ఆ పాట అతడి చెవుల్లోకి దూరి ఆరాటం కలిగిస్తోంది

మేడముందు కూచున్న ఇన్స్పెక్టర్ మాత్రం ప్రపంచంతో సంబంధం తెంచుకున్నట్టే వున్నాడు. గుర్రు పెడుతున్నాడు.

'నా ఆత్మకు లేదు శాంతి

నా జీవితానికి లేదు కాంతి"

మళ్ళీ పల్లవి అందుకుందా గొంతు.

జాన్ ఠక్కున తల ఎత్తాడు. వెన్నులోంచి చలిపుట్టుక వచ్చింది. అంత ఎత్తు గోడమీద ఆ స్త్రీ నిలబడి చేతులూపుతూ పాటపాడుతోంది. తెల్లటి చీరకొంగు వీస్తోన్న గాలికి రేపరెపలాడుతోంది.

పాట పూర్తయింది.

అనుభవజ్ఞురాలిలా, అలవాటు అయినట్టు చకచక నడుస్తోన్న ఆ స్త్రీ లాల్ కంటపడింది. లాల్ రివాల్వర్ గురిపెట్టాడు. కానీ మరుక్షణం ఆ ప్రయత్నంనుంచి విరమించుకున్నాడు. ఆమె అలా నడిచి వచ్చి డాబా చేరుకుంటుందని ముందే వూహించిన లాల్, ఛటుక్కున పిట్టగోడ నానుకుని పడుకున్నాడు శవంలా.

గాజుల మోత గలగలమంటోంది. ఏదో కూనిరాగం లయబద్ధంగా అడుగులేస్తూ వస్తోందామె.

రక్తం చుక్కలేని ముఖంతో చూస్తూండిపోయాడు జాన్.

ఆ స్త్రీ డాబా పిట్టగోడ ఎక్కి ధభీమని డాబామీద దూకింది. అక్కడంతా చీకటిగా వుంది కాబట్టి ఆమె కంట పిట్టగోడ నానుకుని పడుకున్న లాల్ పడలేదు.

ఆమె మెట్లవైపుకు నడిచి కిందకి దిగుతోంది.

లాల్ లేచి నిలబడ్డాడు. అప్పటికే ఆమె కిందవుంది.

గోడమీద మరో ఆకారం నడుస్తోంది. లాల్‌కేమీ తోచ లేదు. ఎవర్ని వదిలి ఎవర్ని వెంటాడాలో తేల్చుకోలేక పోయాడు. చివరికి గోడమీద నడుస్తోన్న ఆకారాన్ని గోడ నానుకుని వెంబడించాడు. ఆ ఆకారం డాబా చేరుకుని, అక్కడ్నుంచి కాలుజారి మెట్లమీంచి దొర్లుకుంటూ నేలమీద వచ్చి పడింది.

లాల్ రివాల్వర్ పేల్చాలనుకున్నాడు. కానీ పిట్టలెగిరి పోగలవు. ఆ ఆకారం కాస్సేపయాక లేచి నిలబడి బట్టలు దులుపుకుంటోంది.

లాల్ ఉలిక్కిపడి "జాన్?" అన్నాడు రహస్యంగా.

"అవును—దొర్లి పడ్డాను."

"నిన్నెవడు రమ్మన్నాడు?"

"ఆఫ్టరాల్ ఓ స్త్రీ గోడమీద అలా చకచక నడుస్తోంటే నేనుకూడా—"

జాన్ మాటలు పూర్తికాక ముందే లాల్ ముందుకి వురికాడు.

గదిలో పెద్ద కేక. గది తలుపులు వేసున్నాయి.

జాన్ తల విదిలించి, ఆంబోతులా పరుగెత్తుకొచ్చి భుజంతో తలుపుని గుద్దాడు. లోపలి గడియ వూడింది. రెక్కలు పక్కలకి కొట్టుకున్నాయి.

లోపల సుందరి, ఆ స్త్రీ పెనుగులాడుకుంటున్నారు. సుందర్రావు స్పృహతప్పి వున్నాడు. తలుపు హఠాత్తుగా తెరుచుకోడంతో ఆ స్త్రీ బెదిరిపోయి బయటికి పరుగు తీసింది.

జాన్ ఆ స్త్రీ వెంటపడ్డాడు.

లాల్, సుందరి - సుందర్రావులకు తెలివి తెప్పించటానికి తంటాలు పడసాగాడు.

జాన్‌కీ ఆ స్త్రీకీ డాబామీద తీవ్రస్థాయిలో పోరాటం సాగుతోంది. సజీవంగా ఆమెని బంధించడానికి విశ్వప్రయత్నం చేస్తున్నాడు జాన్, కానీ ఆమె భయంకరమైన కేకలు వేస్తూ చిందులేస్తోంది. పొడవాటి గోళ్ళతో రక్కుతోంది.

ఉద్రేకంతో జాన్ ఆమె చంపల్ని వాయించేశాడు. చేతులు విరిచి వెనుకనుంచి గట్టిగా పట్టుకున్నాడు.

ఆమె ఆయాసంతో వగరుస్తోంది.

"నన్ను చంపేయండి!" కర్కశంగా వుందామె గొంతు.

లాల్, ఇన్‌స్పెక్టర్ పైకివచ్చి ఆమెని చేరుకున్నారు. సుందరి, సుందర్రావు తలుపు తెరిచి బాల్కనీలో కొచ్చారు.

"ఎందుకు?" ఆ స్త్రీని అడిగాడు జాన్.

"నేను పట్టుబడ్డాను."

"పట్టుబడతావని నీకు తెలియదా?"

"దాహం వేసినప్పుడు నాకేదీ తెలియదు."

"ఏమిటా దాహం?"

"రక్తదాహం."

లాల్ ఆమెనే గమనిస్తోన్నాడు. "ఇక్కడ ఏడుగురిని చంపింది నువ్వేనా?"

"అవును, సుందరినీ చంపాలనుకున్నాను. కానీ నా కోరిక తీరలేదు. నాకు దాహం వేస్తోంది, నన్ను చంపే యండి!" ఆమెని బంధించిన జాన్ చేతుల్ని విదిల్చి కొట్టింది. వెంటనే లాల్ ఆమెని పట్టుకున్నాడు.

ఆమె శూన్యంలోకి చూస్తోంది.

"నువ్వెవరు?" లాల్ అడిగాడు.

"అందరూ అనుకునే దెయ్యాన్ని కాను. రక్తం రుచి మరిగిన మనిషిని. యవ్వనం ప్రవేశించాక .... నాలో ఒక వింత కోరిక చెలరేగింది. ఆ రాత్రి ఎన్నో పీడకల లొచ్చాయి. అనాధాశ్రమంలో పెరుగుతూ కాలేజిలో చది వాను. ఆ రాత్రి నిద్రలేచి పక్కన పడుకున్న స్నేహితు రాలి రక్తం తాగేశాను. రుచి మరిగాను. వేట ప్రారంభిం చాను.

పగలు నేను మామూలు మనిషినే. కానీ రాత్రి రంపపు కోత ప్రారంభమవుతుంది. మానవత్వం మాయమై పిశా చత్వం ప్రవేశిస్తుంది. కొన్నిసార్లు నిగ్రహం చూపిస్తాను. కొన్నిసార్లు సాధ్యంకాదు. మొదటిసారిగా ఈ యింట్లో ప్రవేశించి ఒకరి రక్తం తాగేశాను. అప్పుడు కొందరి కంట బడ్డాను. అందరూ నన్ను చూపి దెయ్యమనుకున్నారు. అయినా ఈ యింట్లో కొందరు అద్దెకి దిగారు. వారందర్నీ అంతం చేశాను. కాని ఈ రోజు మీకు పట్టుబడ్డాను" అంది ఏడుస్తూ.

ఇన్‌స్పెక్టర్ ఆమె చేతులకు బేడీలు వేశాడు. □□□

తప్పు చేయను!

వసుంధర

అసలు తప్పులో ఒక పెద్ద ఆకర్షణ ఉన్నదేమో అనుకుంటూంటాను నేను.

డబ్బుపెట్టి పేకాడడం తప్పని చాలామంది అభిప్రాయం-అయితే ఒకసారి అలా ఆడి మానిన వాడెవడూ తప్పని పైకి ఒప్పుకున్నా-మళ్ళీ ఆడకుండా ఉండలేడని-స్వానుభవంమీద నా కేర్పడిన అభిప్రాయం.

ఆలాగే ఆకర్షించే తప్పులు చాలా ఉన్నాయి-దొంగతనం, మద్యపానం, వ్యభిచారం.... మొదలైనవి.

ఎవరూ చూడకుండా ఉంటే దొంగతనం చేయాలనే అనిపిస్తుంది నాకు.

దొంగతనం చేయడంలో ఒక విధమైన థ్రిల్ ఉంది. ఎవరైనా వస్తున్నారేమో నన్న భయం ఓమూల పీడిస్తూంటే - చేతులు తనకు కావలసిన వస్తువువైపు పోతూంటే-అప్పుడు కలిగే శారీరక, మానసిక సంచల

నాలు అపూర్వం-వీటన్నిటి అనంతరం మనం పట్టుబడ కుండా బయట పడ్డామంటే కలిగే ఆనందం చెప్పనలవి కాదు. ఒక చిత్రకారుడు గంటలకొద్దీ ఏకాగ్రతతో గీసిన చిత్రం చక్కగా వచ్చినపుడు కలిగే ఆనందానికి ఈ ఆనందం ఏమీ తీసిపోదు.

అంతేకాదు చిత్రం పాడయిపోతే-మళ్ళీ చిత్రాన్ని గీయడంలో విజయం సాధించేవరకూ చిత్రకారుడికి మనస్సు స్థిమితం ఎలా ఉండదో—దొంగకూ అంతే— అందుకే కాబోలు—మన పూర్వీకులు దొంగతనం ఒక కళ అన్నారు.

అసలు నేను తప్పులు చేయడం దొంగతనంతో ఆరంభమయింది. నా కప్పుడు పధ్నాలుగేళ్ళనుకుంటాను. ఫోర్తుఫారం చదువుతున్నాను. మా క్లాసులోనే చదువు తున్న గోపీ అనే అబ్బాయి క్లాసుకి మంచి రంగుల పుస్తకం తీసుకొచ్చాడు. అది వాళ్ళ బాబాయి అమెరికా నుంచి తీసుకొచ్చాడుట. ఆ బొమ్మలు చూస్తుంటే నాకూ అలాంటి ఓ పుస్తకం ఉంటే ఎంత బాగుండును అనిపిం చింది. కానీ దొంగతనం చేయాలనే అభిప్రాయం మాత్రం కలగలేదు.

మెల్లగా గోపీ దగ్గరకెళ్ళి "మీ బాబాయి నీకింకా ఇలాంటి పుస్తకాలేమైనా తెచ్చిపెడితే నాక్కూడా ఒకటిస్తావా?" అనడిగాను.

"అమ్మయ్యో! ఈ పుస్తకమే ఇవ్వడం—బాబాయింకా రెండు పుస్తకాలు తెచ్చాడు గానీ నేనివ్వను బాబూ!" అన్నాడు గోపీ. నిరుత్సాహపడి ఊరుకున్నాను.

అయితే మధ్యాహ్నం ఇంటర్వల్‌లో గోపీ పుస్తకం

మాయమైపోయింది. ఎవరో ఆ పుస్తకాన్ని దొంగిలించారు. అందరినీ సోదాచేశాడు గోపీ—ఎవరి దగ్గరాలేదు. నాకేసి వాడు రెండు మూడుసార్లు అనుమానంగా చూశాడు గానీ ఏమీ అనలేకపోయాడు.

గోపీ హెడ్‌మాష్టరికి రిపోర్టిచ్చి-ఏడుస్తూ మధ్యాహ్నం బడిమానేసి యింటి కెళ్ళిపోయాడు.

గోపీ అంతగా ఏడుస్తూంటే నాకెంతో బాధ కలిగింది. ఆ పుస్తకం కాజేసినవాడి నెలాగైనా పట్టుకుని—అతని పుస్తకం అతని కిప్పించాలనిపించింది. అయితే రెండు మూడు రోజులు గడచిపోయినా ఆ పుస్తకం దొరకలేదు. కానీ గోపీ మాత్రం మళ్ళీ మామూలుగానే తిరుగుతున్నాడు.

అప్పుడే నాలో చిన్న భావం లేచింది. ఆ పుస్తకం గోపీ నా కెలాగూ ఇవ్వలేదు. అలా అని అది అతనికీ దక్కలేదు. ఎవడో ధైర్యవంతుడు అది చేజిక్కించుకున్నాడు. ఆ ధైర్యం నేనే చేసివుంటే ఆ పుస్తకం నాకే దక్కివుండేది—

దొంగతనం జరిగినంత మాత్రాన—వస్తువు పోగొట్టుకున్న వ్యక్తి దాని గురించి కలకాలం విచారిస్తూ కూర్చోడు. ఆ విచారం త్వరలోనే మరచిపోతాడు. ప్రస్తుతం గోపీ ఎక్కువగా బాధపడడమూ లేదు-ఆ కుర్రాడెవడో పుస్తకాన్నీ చేజిక్కించుకున్నాడు.

అంతేకాదు-మంచిగా అడిగిన నాకు పుస్తకాన్ని ఇవ్వలేని గోపీ-పుస్తకంపోతే నోరుమూసుకుని ఊరుకున్నాడు. మనకేదైనా కోరిక ఉన్నప్పుడు బలవంతంగా తీర్చుకోవాలి తప్ప. సౌమ్యంగా ఉండి లాభంలేదు. ఈ ఆలోచనే నన్ను దొంగతనంపట్ల ఆకర్షితుణ్ణి చేసింది.

ఒక వ్యక్తి దొంగగా మారడానికి ఈమాత్రం సంఘటన చాలునని నేను చెప్పబోవడంలేదు. కానీ—నా విషయంలో మాత్రం ఈ సంఘటన సరిపోయిందని మాత్రమే చెబుతున్నాను.

దేనికైనా ఇంటగెలిచి రచ్చగెలవమన్నారు. అందుకే నేను దొంగతనాలు ఇంట్లో మొదలుపెట్టాను. పావలా, అర్ధరూపాయలతో మొదలైన దొంగతనాలు—అయిదు రూపాయలవరకూ పెరిగేసరికి నేను స్కూల్ ఫైనల్ పరీక్షలు వ్రాసేశాను.

అయితే నా విషయంలో పెద్దవాళ్ళకి అనుమానం రాక పోలేదు. పావలా, అర్ధా పోతూంటే మా అమ్మకు తెలిసేది కాదు. దేనికో ఖర్చు పెట్టేశాను కాబోలనుకునేది. అలాగే నాన్నగారు కూడా ఒకటీ, రెండూ పోతూంటే గుర్తించేవారుకారు. ఆయన అంతగా డబ్బు లెక్క వేసుకునే మనిషికారు. మాకు పుష్కలంగా డబ్బుంది. లక్షాధికారులం కాకపోయినా ఉన్నవాళ్ళమనే చెప్పుకోవాలి.

కానీ అప్పుడప్పుడు నాన్నగారికీ, అమ్మకీ కూడా అనుమానం వస్తూండేది. అయితే అనుమానం ఎప్పుడు దాసీ వాళ్ళమీదకే పోయేది. నేను చేసిన నేరానికి నా ఎదురుగా మరొకరు చివాట్లు తింటూంటే నాకు అదోకలా, సరదాగా ఉండేది.

నేను దొంగతనం చేసేవాడినే కానీ—ఆ డబ్బు ఖర్చు పెట్టడ మెలాగో నాకు తెలిసేదికాదు. అప్పుడు నాకు ఏవిధమైన అవసరాలూ ఉండేవికాదు. అవసరమే—దొంగతనానికి మూలకారణమని కొంతమంది అనేది ఎంతవరకూ నిజమో-నేను చెప్పలేను.

ఎదురుగా ఒక పావలా కాసు కనిపిస్తే అది తీసి జేబులో వేసుకుంటే గానీ నాకు నిద్రపట్టదు. తీసి జేబులో వేసుకునేవాణ్ని. అయితే ఒక పావలా ఖర్చు పెట్టాలంటే మా ఊళ్ళో కొంచెం కష్టమే. అదీకాక మా నాన్నగారు నాకు రోజూ ఒక పావలా ఇచ్చేవారు బడికి వెళ్ళేముందు. ఏవో తినుబండారాలు కొని తినేవాణ్ని. కానీ డబ్బులు బాగా మిగిలేవి. అవి వేరే నా పెట్టిలో దాచేవాణ్ని.

సిగరెట్లు—మొదలైన దురలవాట్లు అలవాటు చేసుకునే అదృష్టం మా ఊళ్ళో నాకు కలగలేదు. మరీ అంత పల్లెటూరు కాకపోయినా మా ఊరికి పల్లెటూరి లక్షణాలు లేక పోలేదు.

దానికి తోడు చాలా బుద్ధిమంతుడని పేరెన్నికగన్న పక్కింటివాళ్ళబ్బాయి ఒకడున్నాడు. వాడూ నేనూ కలిసి బడికి వెళ్ళి కలిసి వచ్చేస్తూంటాం. వాడు స్కూలు వదిలాక అరక్షణంకూడా ఉండేవాడు కాదు—వాడితోపాటే నేనూ వెంటనే ఇంటికి బయల్దేరవలసి వచ్చేది. కాలేజీకి వెళ్ళాక బాధపడ్డాను కానీ అప్పట్లో వాడితో స్నేహం బాగానే ఉండేది.

పట్నంపోయి కాలేజీలో చదువుకోవాలనే వాంఛ నన్ను పరీక్షలకి బాగా చదివించింది. స్వతహాగా తెలివైనవాడిని- చాలా సులువుగా ప్యాసయాను. నా మార్కులు చూసి నాన్నగారు చాలా సంతోషించి — వీణ్ణి తప్పక కాలేజీకి పంపించాలన్నారు. చేరాను రాజమండ్రీ ఆర్ట్సు కాలేజీ హాస్టలులో.

జీవితం అంటే నాకు తెలియడం ఇక్కడే ప్రారంభించింది. ఉన్న డబ్బు ఖర్చుపెట్టడానికి డబ్బు చాలదే! ఎలా?

అనే సమస్య ఇక్కడే కలిగింది.

గాయకుడు నిద్రలో కూడా కూనిరాగాలు తీస్తాడట. చిత్రకారుడు సుద్దముక్క కనిపిస్తే చాలు—నేలమీదైనా చిత్రం గీసేస్తాడట — అలాగే నాకు అలవాటైపోయిన దొంగతనం హాస్టల్లో తన ప్రభావం చూపించసాగింది.

నేను పుష్కలంగా డబ్బున్న వాడినని తెలుసు—అందు వల్ల ఎవరి అనుమానం నామీదకు తిరగలేదు. అయినా హాస్టల్లో విద్యార్థులు తగు జాగ్రత్తలో ఉండసాగారు.

నా దొంగతనం చాలా చిత్రంగా ఉండేది. హోటలుకు వెడితే ఇడ్లీ సాంబారు చెప్పి—రెండు స్పూనులు జేబులో వేసుకువచ్చేవాడిని. ఏ షాపుకి వెళ్ళినా ఎలాగో అలా ఏదో ఒక వస్తువుని కాజేసేవాణ్ని. నాకదొక వ్యసనంగా పరిణ మించింది.

అవకాశం దొరికితే తప్పులు చేయాలని నాకేకాదు, చాలామందికి ఉంటుంది.

డబ్బు ఖర్చుపెట్టడం ఇప్పుడు నాకొక సమస్యకాదు. సిగరెట్లు బాగా అలవాటయ్యాయి. పేకాట బాగా జోరుగా ఆడుతున్నాను. ఇవన్నీ నాకు అలవాటు అవడం పెద్ద కష్ట మేమీ కాదు. స్వతహాగా తప్పు అంటే నాకు ఒక పెద్ద ఆకర్షణ ఉంది.

ఏదెలాగున్నా పరీక్షలు వచ్చేసరికి నేను చాలా జాగ్రత్త పడేవాడిని. పరీక్షల్లో పైకిపోతేనేతప్ప—ఈ విధమైన ఆనందానికి అవకాశం ఉండదని నా భయం. ప్రీ యూని వర్సిటీ పరీక్షలు బాగానే రాసి ఇంటికి వెళ్ళాను.

మా ఊరు నిజంగా ఎంత పల్లెటూరో నాకప్పు డర్థ మైంది. ఆ ఊళ్ళో నాలుగు నెలలెలా గడపాలో నా కర్థం

కాలేదు. పరీక్షపోతే మళ్ళీ ఏడాది అక్కడే గడపాలి— నాకు చాలా బెంగపట్టుకుంది.

ముఖ్యంగా సిగరెట్ల విషయంలో పెద్ద సమస్య పట్టుకుంది. ఊళ్ళో ఉన్న కొట్లు చాలా తక్కువ. అంతా నన్ను బాగా ఎరుగున్నవారే—వాళ్ళ దగ్గర సిగరెట్లు కొంటే నాన్నగారికి తెలిసిపోతుంది. సిగరెట్లు తాగకపోవడంవల్ల అదోకలా ఉండేది నాకు. మొదట్లో కొంచెం పిచ్చెక్కినట్లుండేది కానీ తరువాత మామూలుగానే ఉండేది. క్రమంగా సిగరెట్లు లేకుండా గడపడానికి అలవాటుపడి పోయాను. ఎప్పుడైనా రాజమండ్రీ వెళ్ళినప్పుడు మాత్రం సిగరెట్ పెట్టెలు పదో పదిహేనో కొని తెచ్చుకుని పొదుపుగా వాడుకునేవాడిని.

నా ఫలితాలు వచ్చాయి. సెకండ్ క్లాసులో ప్యాసయాను. నాన్నగారు నన్ను బీ.యస్సీ చదివిస్తా నన్నారు. అయితే నేను ఆనర్స్ చదువుతా నన్నాను.

అలా అనడంలో ఒక ఉద్దేశ్యం ఉంది నాకు. మా ఊరికి విశాఖపట్నం చాలా దూరం. చటుక్కున అనుకున్నప్పుడల్లా నాన్నగారు నా దగ్గరకు రాలేరు.

మా అమ్మ నన్నంత దూరం పంపించడానికి మొదట ఇష్టపడలేదు. కానీ నేను మంచి మాటలతో నచ్చచెపితే ఊరుకుంది. నాకు కెమిస్ట్రీ ఆనర్స్‌లో సీటు వచ్చింది.

విశాఖపట్నంలో బయట వేరే రూమ్ తీసుకున్నాను.

ఇంతవరకూ నేను తెలుసుకున్నది చాలా తక్కువ అనీ జీవితం అంటే ఇంతమాత్రమే కాదనీ చాలా ఉందనీ ఇక్కడే తెలిసింది. విశాఖపట్నం విశాలమైన నగరం. తప్పులు చేయడానికి ఎక్కడో ఒకచోట చోటు దొరక్కపోదు.

మొదటి రెండు సంవత్సరాలూ మామూలుగానే గడిచి పోయాయి. నాలో యౌవనం పూర్తిగా సంతరించుకుంది. ఏదో తెలియని ఆవేశమూ, వింత వింత కోరికలూ కలగ సాగాయి.

నాకు సెక్స్ నవలలంటే చాలా ఇష్టం. చాలా ఎక్కువగా చదివేవాడిని. ఎక్కువగా "బలవంతం" అంటే నాకు ఇష్టం. కథల్లోకానీ—సినిమాల్లోగానీ బలవంతం చేయడం గురించి వచ్చినప్పుడు నాలో కలిగే ఉత్సుకత చెప్పనలవి కాదు. ఎవరో వచ్చి రక్షించినట్లు చూపిస్తే నాకు ఒళ్ళు మండిపోయేది. నా మటుక్కు నాకు ఎవరినైనా అమ్మాయిని బలవంతం చేయాలని కోరిక ఉంది.

అటువంటి అవకాశం నాకు వచ్చింది ఒకరోజు.

పాంబీచి దగ్గర ఒక రోజు నేను చాలాసేపు కూర్చున్నాను. క్రమక్రమంగా చీకటి పడేసరికి అంతా వెళ్ళిపోయారు, ఒక అమ్మాయి తప్ప.

టైము పావు తక్కువ ఏడయింది. ఇంకా ఆ అమ్మాయి లేవలేదు. నన్ను ఏదో శక్తి ఆవహించింది. నెమ్మదిగా లేచాను. చుట్టూ చూశాను. ఎక్కడా జనం ఉన్నట్లు లేరు. ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళాను.

ఎటో చూస్తున్న దల్లా అలికిడికి ఉలిక్కిపడి—లేచి నిలబడింది—

"హలో!" అన్నాను. ఆ అమ్మాయి మాట్లాడకుండా వెనక్కి తిరిగింది. కంగారుపడుతోందని గ్రహించాను. చటుక్కున చేయి పట్టుకున్నాను.

ఆ అమ్మాయి గట్టిగా చేయి విదిలించుకుని-"గెటౌట్-అరుస్తాను!" అంది.

అంతే! నేను ముందుకు ఒక్కదూకుదూకి ఆ అమ్మాయి నోరు మూశాను. ఎన్నడూ ఎరగని ఆడదాని స్పర్శ— ఒళ్ళు వేడెక్కిపోయింది. కథల్లో చదివినవీ, సినిమాల్లో చూపినవీ దృశ్యాలు గుర్తుకు రాసాగాయి. కథల్లో చదవనివీ, సినిమాల్లో చూడనివీ అయిన దృశ్యాలు చూసే అవకాశం వచ్చిందని గ్రహించాను. ఆమె పెనుగులాడింది. విఫలురాలయింది. లొంగిపోయింది. ఏం మాట్లాడలేదు.

నిజంగా బలవంతం చేయడంలో గొప్ప థ్రిల్ ఉంది, అని ఆ రాత్రే గ్రహించాను. తీయని ఆ అనుభవాన్ని తలచుకుంటూ ఏడుస్తున్న ఆ అమ్మాయిని అక్కడే వది లేసి వచ్చేశాను. ఇంటికి వచ్చి ఫాంటు జేబులో చేయి పెడితే పర్సులేదు. "అరే!" అనుకున్నాను. అయితే— ఆ అమ్మాయి-ఒక....

ఇదొక కొత్త రకమయిన వ్యభిచారమన్నమాట-నేను డబ్బుపోయిందని బాధ పడలేదు. ఆ అనుభవపుటాన్నం దాన్ని అందించిన ఆమెకు నా జోహారు లర్పించాను. కానీ అప్పట్నించీ ఆడవాళ్ళమీద ఒక విధమైన చులకన భావ మేర్పడిపోయింది.

అప్పట్నించీ మనస్సు కొత్త కొత్త అనుభవాలకై ప్రాకులాడ సాగింది. అందుకే నా స్నేహితుడు బ్రాందీ విషయంలో కదిపినందుకు చాలా సంతోషించాను. అతను చెప్పిందిది—

"అప్పలస్వామి బాటిల్సు సప్లయి చేస్తానన్నాడు. ఒకోటి పద్నాలుగు రూపాయలు. రాత్రి తలో బాటిలూ వేసుకుని - మస్తుగా తినేసి సెకండు షోకి వెళ్ళాలను కుంటున్నాం-నీ కిష్టమయితే...."

"ఇష్టంలేక పోవడమేమిటి?"

ఆ రాత్రి ఎనిమిది గంటలకి-మా స్నేహితుడి రూమ్‌లో బ్రాందీ మొదటిసారిగా తాగాను. స్నేహితుడు బాటిల్ విప్పి సగం ఓ గ్లాసులోపోసి-ఒక సోడా కొట్టి అందులో పోశాడు. గటగటా తాగేశాను. పెద్ద ఘాటుగా లేదు కానీ కొంచెం చేదుగా ఉంది.

"అలా గటగటా తాగేస్తే కిక్ ఇస్తుంది. స్లోగా సిప్ చేయాలి___" అన్నాడు నా స్నేహితుడు. నవ్వాను. కిక్ ఇస్తుందేమోనని భయంగా ఉంది. "ఆ సగం కూడా పోసేయ్" అన్నాను. అదికూడా తాగేశాను.

ఒళ్ళంతా ఏదో విద్యుత్ పాకినట్లయింది. అసలు చలి అనేది తెలియడంలేదు. ఒళ్ళంతా వెచ్చగా హుషారుగా ఉంది. ఎదురుగా ఉన్న మనుష్యులందరూ గుర్తు తెలుస్తున్నారు.

ప్రత్యేకంగా తెప్పించిన నాన్ వెజిటేరియన్ కారియర్ప విప్పి భోంచేశాము. నామటుక్కు ఎంత తిన్నానో లెక్క లేదు. ఎంత తిన్నా కడుపు నిండినట్లు లేదు. ఏదో తిమ్మి రెక్కినట్లుగా ఉంది. ఇంక విసుగొచ్చేక, ఉన్నదంతా అయిపోయేక తినడం మానేశాము.

దేవదాసులో నాగేశ్వర్రావు గుర్తుకొచ్చాడు. సరదాకి నా స్నేహితు లిద్దరు అలా నటించేరు కానీ అంతా "ఫుల్ సెన్సెస్"లో ఉన్నాము. ఉన్నట్లుండి ఒక స్నేహితు డన్నాడు "సెకండ్ షోకి బదులు-ఆ వీధికి పోతే రంజుగా ఉంటుందేమో___"

నేను ఒప్పుకోలేదు. నాకది ఇష్టంలేదు. నేను స్వార్థ పరుణ్ని. సుఖాన్ని ఆశించి ఆరోగ్యాన్ని పాడుచేసుకోను.

నేను నా రూమ్‌కి పోయి పడుకున్నాను. ఎందు కంటే

సినిమా చూసే ఓపికలేదు. కాళ్ళు తేలిపోతున్నాయి. మత్తు ఆవహిస్తోంది.

ఆ రాత్రి హాయిగా ఒళ్ళు తెలియకుండా పడుకున్నాను.

మర్నాడు నిద్రలేచాక అనుకున్నాను—రాత్రి నేను నిజంగా తాగేనా అని? నిజంగా నేను తాగివుంటే తాగడం పెద్ద తప్పుకాదు—అని కూడా నాకు అనిపించింది.

కాస్సేపు హుషారుగా ఉందన్న మాటేకానీ బ్రాండీలో రుచి ఏమీలేదు. దానికోసం జనం మరీ అంతగా పిచ్చెక్కి-పోవడ మెందుకో నా కర్థంకాలేదు. మళ్ళీ ఇంకెప్పుడూ తాగకూడదని గట్టిగా అనుకున్నాను.

నేను అద్దెకుంటున్న ఇంటి వాళ్ళమ్మాయి చాలా బాగుంటుంది.నిజం చెప్పాలంటే ఆమెను నేను ప్రేమించా నేమోనని నా అనుమానం. ఆ అమ్మాయికూడా అప్పు డప్పుడు నాకేసీ నా రూమ్‌కేసీ చూస్తూంటుంది. చాల్లా కథలు చదివానేమో ఆ అమ్మాయి కూడా నన్ను ప్రేమి స్తోందేమో ననిపించింది. ఓరోజు అవకాశం చూసి అడిగేయాలనుకున్నాను.

ఆ రోజు....

మళ్ళీ ఆ రోజులాంటి పాంబీచి అవకాశం. మా ఇంటి వాళ్ళమ్మాయి సీత-అంతా వెళ్ళిపోయినా ఇంకా బీచి దగ్గర కూర్చునేవుంది. బీచి నిర్జనంగా ఉంది-సీతా-నేనూ తప్ప ఇంకెవరూ లేరు. నేను మళ్ళీ లేచాను. నన్ను మళ్ళీ ఆవేశం ఆవహించింది. సీతకూడా ఆ రోజు ఆ అమ్మాయి లాగే-అదే ఉద్దేశ్యంతో కూర్చుందా?

కొంచెం ధైర్యంచేసి ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళి—"నమస్కారమండీ!" అన్నాను. సీత తలెత్తి బెదురు కళ్ళతో నన్ను చూసి లేచి నిలబడి—"నమస్కారం!"

అంది. నవ్వాను—"మిమ్మల్నొక విషయం అడగాలని వచ్చాను!" అన్నాను.

ఆమె అనుమానంగా నా కళ్ళలోకి చూసింది కానీ వెనక్కు తిరగలేదు. "అడగండి!" అంది.

నాకు సూటిగా మాట్లాడడం తప్ప డొంక తిరుగుడుగా మాట్లాడ్డం అలవాటులేదు. అందుకే వెంటనే అన్నాను—"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను సీతా!" అని.

ఉలిక్కిపడి వెనక్కు తిరిగి నడవడం మొదలుపెట్టి—"నాకు వివాహమయిపోయింది-ఆయన ఫారిన్‌లో ఉన్నారు. వచ్చే నెలలో వస్తారు—" అంది.

తల తిరిగింది. సీతను పెళ్ళి చేసుకోవడం కుదరదన్న మాట-కానీ ఆమెమీద నా కోరిక ఎలా తీరుతుంది! అప లామెను నేను నిజంగా ప్రేమించానో లేదో నాకే తెలి యదు. ఇప్పుడు ఇష్టపడితే మాత్రం వెంటనే పెళ్ళి చేసు కుని ఉందును.

నిర్జన ప్రాంతం—ఒంటరిగా ఓ అమ్మాయి ఉంది. చక్కని వాతావరణం-బలవంతమంటే నాకెంతో ఇష్టం—అన్నీ కలిసిరాగా నా చేతుల్తో బలంగా ఆమెను చేయి పట్టుకుని లాగాను.

ఆమెకు నోటమాట రాలేదు. భయం భయంగా నాకేసి చూస్తూ వణికిపోతోంది. ఆమెను అలా చూస్తూంటే నాలోని పిశాచం విజృంభిస్తోంది. ఇలాంటి అమ్మాయినే అనుభవించాలి. ఆలోచిస్తే మళ్ళీ అవకాశం రాదు.

అంతలోనే నా చెంప ఛెళ్ళుమంది. ఉలిక్కిపడి ఆమెను వదిలేశాను. పరుగెట్టింది రోడ్డుకేసి-పరుగులో చీర అడ్డు వచ్చి-కంగారులో క్రింద పడిపోయింది. నేను ఆమెను సమీపించేలోగానే ఆమె మళ్ళీ లేచి పరుగెట్టింది. పైట

తగులుకొంది ముళ్ళదొంకకి - చాలా బలంగా-ఉలిక్కిపడి వెనక్కి తిరిగి గట్టిగా లాగింది. చిరిగి ముక్కలై బయటకు వచ్చింది. అదేసమయానికి ఆమెను నేను పట్టుకున్నాను.

ఆమెకు నోటమాట రాలేదు. కళ్ళలో నీళ్ళు తిరుగుతున్నాయి. ఏదో చెప్పడానికి పెదవులు కదులుతున్నాయి. అవన్నీ నాలో జాలి కలిగించడానికి బదులు నన్నింకా రెచ్చగొట్టాయి.

ఫలితంగా ఆ అమ్మాయి నా చేతుల్లో నలిగిపోయింది. ఆమెను అక్కడే వదిలేసి నేను నా రూమ్‌కి వచ్చేశాను.

సుఖ సుఖాల నిద్ర రాలేదు. మాటి మాటికి ఆ అమ్మాయి రూపమే నా కళ్ళముందు మెదుల్తోంది. చేసింది పొరబాటేమోనని నాకు అనిపించింది. కానీ అంతలోనే అంతకు పూర్వపుఅనుభవం గుర్తుకొచ్చింది.

సమయం కాని సమయంలో బీచివద్ద సీత ఉందంటే— బహుశా ఆమెకూడా ఇటువంటి అనుభవానికే ఎదురు చూస్తుందేమో? ఏమో—ఎవరు చెప్పగలరు? ఈ రోజుల్లో ఎవరిలో ఎటువంటి ఆలోచనలు దాగున్నాయో ఏమీ చెప్పలేము. అంతా నటనే! మోసం. దగా....

తరువాత నాకు నిద్ర పట్టేసింది.

ఉదయం ఇంటివాళ్ళేదో కలవరపడుతున్నట్లు గ్రహించాను. ఏమిటోనని కనుక్కునేందుకు వెళ్ళాను.

సీత బీచికి వెడతానని వెళ్ళి ఇంటికి రాలేదట!

ఉలిక్కిపడ్డాను. ఏమయింది సీత!

సీత ఏమయిందో నాకా సాయంత్రమే తెలిసింది— సముద్రంలో కలిసిపోయింది. ఆత్మహత్య చేసుకుంది!

ఆత్మహత్య?

ఎవరో నవ్వినట్లయింది. సీత ఆత్మహత్య చేసుకో లేదు. నేనే ఆమెను హత్య చేశాను.

నా ఒంటిమీద పట్టాలు వేసినట్లూ ఆ పట్టాలమీద నుంచి ఒకదాని వెనుకగా ఒకటి రైలుబళ్ళు పోతున్నట్లూ అని పించింది.

"సీతా!" అంటూ ఆమె తల్లి భోరుమని ఏడుస్తోంది. ఆ కన్నీటి ప్రవాహంలో నే నెక్కడికో కొట్టుకుపోతున్నాను.

ఒక్కసారి నా జీవితమంతా పునశ్చరణ చేసుకున్నాను. చేసిన మంచిపని ఒక్కటీ కనిపించలేదు. కానీ మంచిపని చేయకపోవడంవల్ల నష్టం ఉండకపోవచ్చు. కానీ చెడ్డ పని చేయడంవల్ల మాత్రం నష్టం ఉండితీరుతుందని ఈరోజే గ్రహించాను.

సీత చాలా అందంగా ఉంటుంది. ఆమె అందమైన శరీరం తిరుగుతూ ఉంటే ఇల్లంతా కళకళలాడుతూ ఉండేది. అటువంటి ఆమె హఠాత్తుగా మరణించింది. కేవలం నా కారణంగా—

అసలు సీత ఎందుకు చనిపోవాల్సివచ్చిందో నాకు అర్థం కాలేదు. మానభంగం పొందిన స్త్రీలు ఆత్మహత్య చేసు కోవడం కథల్లోనూ, పేపర్లలోనూ చూడ్డమేకానీ ఇలా నా అనుభవంలోకి వస్తుందనుకోలేదు. అంటే అందులో ఏదో తప్పు ఉందన్నమాట—ఏమిటి ఆ తప్పు!

అది నాకు అర్థంకాలేదు. స్త్రీ పురుషుల ఆనందాన్ని వివాహ రూపేణా సంఘమే చట్టబద్ధం చేసింది. అయితే అదే ఆనందాన్ని సీతా, నేనూ పంచుకోవడం ఎందుకు తప్పు అయింది?

తప్పులోని తప్పు గురించి నే నెప్పుడూ ఆలోచించ లేదు. మనకు సరదాగా ఉన్నప్పుడు తప్పయితేనేం చేయ

డానికి—అనుకునేవాడిని. అయితే ఇప్పుడు సీత నా మెద డుకి పని చెప్పింది.

ఆలోచిస్తూంటే నాకు అర్థమవుతోంది. సంఘం వివాహాన్ని చట్టబద్ధం చేసిన మాట నిజమే! అయితే సీతకూ, నాకూ వివాహం కాలేదు. మా ఇద్దరి ఆనందం వ్యభిచారం కింద వస్తుంది. కానీ వ్యభిచారం చట్టవిరుద్ధం. కాబట్టి సంఘం దృష్ట్యా మేము చేసింది తప్పు పనే!

అయితే మేము తప్పు చేసిన మాట వాస్తవం. ఈ రోజుల్లో అనేకమంది తప్పు చేస్తున్నారు. అది రహశ్యంగా జరిగినన్నాళ్ళూ ఫరవాలేదు. దర్జాగానే తిరగొచ్చును. ఎటొచ్చీ బయటపడినప్పుడే సిగ్గు పడాలి. అయితే సీత తప్పు చేసిందని ఎవరికీ తెలియదు. అటువంటప్పుడు ఆమె ఎందుకు ఆత్మహత్య చేసుకుంది?

చూపిన సినిమాలూ, చదివిన కథలూ, విన్న అనుభవాలూ కలిసి నాకిలా చెప్పాయి. "సీత మహత్తర వ్యక్తి. ఆమెకు ప్రాణంకంటె శీలం ముఖ్యం. నువ్వొక దుర్మార్గుడివి. నీవల్ల పాడైన శీలంతో ఆమె బ్రతకలేక మరణించింది."

నాకు ఆశ్చర్యం వేసింది. ఒక ఆదర్శంకోసం ప్రాణాలు బలిపెట్టేవారు కథల్లోనే కాకుండా ప్రపంచంలో కూడా ఉంటారా?

ఎందుకు ఉండరు? నేతాజీ, టంగుటూరి ప్రకాశం, తిలక్, గాంధీజీ — వీళ్ళంతా ఎవరు? మన భారతీయులు.... ఇలాంటివాళ్ళు చాలామంది జ్ఞాపకం రావడంతో నాకు తల తిరిగిపోయింది.

ఆ రాత్రి సీత నాకు కలలో కొచ్చింది. జుట్టు విరబోసుకుని—నాలిక వెళ్ళబెట్టి నామీద పడి నన్ను రక్కే-

సింది. చంపేస్తానంది. నాకు చాలా భయం వేసింది. లైటు వేసుకుని పుస్తకం చదువుతూ కూర్చున్నాను.

మర్నాడే రూమ్ ఖాళీ చేశాను.

నా మెదడు ఇప్పుడు కొత్తపంథాలో ఆలోచించడం మొదలుపెట్టింది.

అలవాటుపడ్డ ప్రాణమేమో—రోజు గడిచేకొద్దీ—మళ్ళీ నా దృష్టి దురలవాట్ల మీదకు సాగింది. కానీ సిగరెట్టు కాల్చాలనిపించినా, అమ్మాయిని చూసినా, బ్రాందీని చూసినా ఏం చూసినా సీత నా మనస్సులో మెదుల్తుంది. వెంటనే భయం వేస్తుంది. ఆ పని మానేస్తాను.

ఏమాత్రం చెడ్డ తలపు నా మనసులో ప్రవేశించినా వెంటనే సీత గుర్తుకొచ్చి నేను ఆపాదమస్తకం వణికి పోతాను. విచ్చలవిడిగా పరుగెత్తే నా మనస్సు హఠాత్తుగా మారిపోయి ఆదర్శాలను అనుసరిస్తోంది.

సీతకు నేను సర్వదా కృతజ్ఞుణ్ణి.

నలుగురి దృష్టిలో మంచిది కానిదే తప్పని, నలుగురి అభిప్రాయాలతో ఏకీభవించసాగాను. ఇప్పుడు నేను బాగా మారిపోయానని నా స్నేహితులందరూ అంటారు. అది నిజమే—కానీ నాలో ఈ మార్పుకి కారణమయిన ఆమెకు నేను మారకుణ్ణి.

కానీ ఒక్క విషయం మాత్రం నిజం—సీత మరణించి ఉండకపోతే నేను మారి ఉండేవాణ్ణి కాదు.

నేను మనిషిని కాదు. నన్ను మనిషిగా చేసింది సీత. నన్ను మనిషిగా చేయడంకోసం తను దేవతగా మారిపోయింది. నాలాంటి వారిని మనుషులుగా మార్చడానికి మరి కొందరు సీతలు దేవతలుగా మారకుండా ఆపడానికైనా ఈ నా కథ పనికి వస్తుందని నా ఆశ। □□□

దుష్టుడి సాహవాసం?

యస్. యస్. శాస్త్రి

చేస్తున్నపని ఆపి, తలెత్తిచూశాను నిర్మలమయిన నీలాకాశంలోకి.

తెల్లని కొంగలగుంపు ఒకటి ఎగురుకుంటూ పోతోంది.

జైలుగోడ దాటేంతవరకూ ఆ పక్షులగుంపును అలాగే చూస్తూండిపోయాను. జైలుగోడ దాటింతర్వాత మరి కన్పించలేదు అవి.

నిట్టూర్చాను. స్వేచ్ఛా విహంగాలవి. వాటి ఆనందాన్ని, స్వేచ్ఛను అడ్డేశక్తి ప్రపంచంలో లేదనిపించింది.

మరి నాకో స్వేచ్ఛ? నాకూ వుండేది స్వేచ్ఛ. కాని ఆ స్వేచ్ఛకుచుట్టూ అడ్డుగోడలు కట్టబడ్డాయి. వాటిని దాటిపోలేను. ఒకవేళ పోయినా స్వేచ్ఛలేనట్లే. అజ్ఞాతంగా బ్రతకాల్సిందే.

చుట్టూ చూశాను.

నాలాటి మిగతా ఖయిదీలు ఎవరి పనుల్లో వారు వున్నారు.

"తాతా! ఏవిఁటాలోచిస్తున్నావ్?"

ఉలిక్కిపడి తిరిగి చూశాను. పోలీసు రంగస్వామి నిల్చునున్నాడు నవ్వుతూ.

"ఏమీలేదు బాబూ!" అని తిరిగి పనిలో బడ్డాను.

రంగస్వామి నన్ను 'తాతా' అని పిల్చినందుకు నాకేమీ బాధగాలేదు. రంగస్వామికాదు అందరూ నన్ను 'తాతా' అనే పిలుస్తారిక్కడ.

నన్ను నేను చూసుకున్నానోసారి. నవ్వు వచ్చింది నాకు. తెల్లనిగడ్డం, తెల్లని జుట్టు, ముడుతలు పడిన ముఖం, శిథిలమయిన శరీరం ఇది ఇప్పటి నా శరీర పరిస్థితి. మరి నన్ను 'తాతా' అనిగాక మరేమని పిలుస్తారు. అయినా పదహారేళ్ళకు పయినే జైల్లో గడిపినవారి స్థితి ఇలాగాక మరెలా వుంటుంది.

కానీ నాకీ జయిల్లో గౌరవముంది. ఆదరణవుంది. అందరకూ నాపై జాలి, దయవున్నాయి. బయటి సంఘంలో నాకివి లభించేవో, కావో తెలియదు. కాని ఒకటి చెప్పగలను. ఇపుడు నేను ప్రపంచంలోకి పోయినా గుర్తింపు వుండదు. నన్నసహ్యించుకొనే వారే ఎక్కువగావుంటారు. అవునుమరి నాకు అతిహీనమయిన సర్టిఫికెట్ వుంది.

ఆలోచిస్తూన్న నా మదిలో చటుక్కున పార్వతి రూపం కదిలి మాయమయింది. రాము గుర్తుకు వచ్చాడు.

బాధగా మూల్గింది నా మనస్సు.

పార్వతి నా భార్య. రాము నా కొడుకు. నేను జయిలుకు వచ్చేపుడు వాడికి నిండా రెండేళ్ళులేవు. పార్వతి యెంత

అందంగా వుండేది. పెళ్ళయి నాలుగేళ్ళు అవకముందే జైలుపాలయ్యాను.

క్రొత్తలో జరిగింది తల్చుకొని ఏడ్చేవాణ్ణి. కాని ఇపుడు, ఏడుపు రావటంలేదు. కళ్ళల్లోని నీరు ఇంకిపోయి వుంటుంది.

ఏది ఏమయితేనేం? నా జీవితంలో యిలాంటి ఘోరమయిన మలుపు వుందని కలలోకూడా అనుకోలేదు. ఒక్క సంఘటనతో పండంటి నా జీవితం సర్వనాశనమయింది.

గణ....గణ....మన్న గంటలమోతకు వులిక్కిపడ్డాను. ఆలోచనలు చెల్లాచెదురయ్యాయి.

అందరం చేతిలోనున్న పనిముట్లను పక్కన పెట్టి కొళాయివద్దకు నడిచాము. చేతులు కడుక్కొని 'సెల్'కు నడిచాము.

అది పొడవాటి, వెడల్పాటి పెద్దగది. అదే సెల్. పాతజైలేమో గోడలన్ని పెచ్చులూడివున్నాయి. అందులో మొత్తం పదిహేనుమంది ఖయిదీలు వున్నారు. అందులో నేనూ ఒకణ్ణి. అటువంటి సెల్‌లే ఇంకావున్నాయి.

అందరం సెల్‌లోకి రాగానే కటకటాల తలుపు బంధించారు. ఖయిదీలందరూ తలోమూల గుంపులుగా కూర్చుని మాట్లాడుకోసాగారు. అంతకన్న వారు చేయగలిగిందేవిటి మరి?

నేను మాత్రం ఓ మూలకుపోయి గోడనానుకొని కూర్చుని ఆలోచనల్లో పడ్డాను. నేను ముభావంగా ఓ మూలకు పోవటం గమనించి ఎవరూ నావద్దకు రాలేదు. లేకపోతే చాలామంది నాచుట్టూ చేరేవారే. నా మాటల్లో

ఎంతో విలువుందని వారి నమ్మకం. అవును మరి. నేను చదువుకున్న వాణ్ని.

మళ్ళీ ఆలోచనలొక్కసారి చుట్టుముట్టాయి మేఘాల్లా.

పువ్వుల్లో పయనించాల్సిన నా జీవితం బయటకురాలేని ముళ్ళకంపలో పడి మోడయింది.

ఒకటే బాధ. చేయని నేరానికి శిక్ష ఎందుకు అనుభవించాలి? ఆ నేరం నాపై పడకపోతే నా జీవితం యెంత ఆనందంగా గడిచేదో?

ఆనాడు రఘురాం నన్ను కలవక పోతే ఇలా అయుండేదా?

2

ఆరోజు—

బ్రీఫ్‌కేసుతో టాక్సీదిగి, ఫేర్ చెల్లించి, స్టేషన్‌లోకి నడిచేను.

స్టేషన్‌లో జనం ఎక్కువగానే వున్నారు. టిక్కెట్ తీసుకొని ట్రెయిన్‌కోసం ఎదురుచూస్తూంటే తెల్సింది ట్రెయిన్ పావుగంట లేటని.

బుక్‌స్టాల్ వద్దకువెళ్ళి ఓ పత్రిక కొనుక్కుని దాన్ని చూస్తూ గడిపాను.

గణ....గణ....మని బెల్ కొట్టారు. రైలు భారంగా వచ్చి ఆగింది ప్లాట్‌ఫాంవద్ద. జనం హడావుడి ఎక్కువ అయింది ప్లాట్‌ఫాంపై. ఒకర్నొకరు తోసుకుని పరుగెత్తుతున్నారు ప్రయాణీకులు. నేనూ జనంలోంచి ఫస్టు క్లాసు కంపార్టుమెంటు వయిపు నడకసాగించాను గబగబా.

ఇంతలో ఎవరో నాచేతిలోని పుస్తకాన్ని పడగొట్టేసారు. కోపంగా చూశానతనివైపు.

"అయాం సారి. జనంలో చూసుకోలేదు. ఎక్స్ క్యూజ్ మి" అనేసి జనంలోకి వెళ్ళిపోయాడతను అభిమన్యు డిలా దూసుకొంటూ.

ఇంకే మంటాను 'సారి' అనేసాడు. క్రిందపడ్డ పుస్తకాన్ని ఏరుకుని నడిచాను. కండక్టరు చూపిన కాబిన్ లోకి వెళ్ళి సీటుపై పడేసరికి బ్రహ్మప్రళయం అయింది. కాబిన్ లో మరెవ్వరూలేరు.

నాకు ఇందాక నాచేతిలో పుస్తకాన్ని తుళ్ళగొట్టినతనే గుర్తుకు రాసాగాడు. అతన్నెక్కడో చూశాను.

మనసంతా కేంద్రీకరించి ఆలోచించాను. యస్.... అపుడు గుర్తుకు వచ్చింది.

అతను రఘురాం. నా స్నేహితుడు. డిగ్రీలో కల్సి చదువుకొన్నాము.

అతను నన్ను గుర్తించలేదు. నేనూ చూడగానే గుర్తించలేక పోయాను. అవును మరి. మేము ఒకర్నొకరు చూసుకుని ఏడేళ్ళవుతుంది. చదువు పూర్తయ్యాక విడిపోయాము. తర్వాత నేను ఉద్యోగంలో చేరాకపూర్తిగా మర్చిపోయాను. నాకు ముప్ఫయిరెండో ఏట పెళ్ళయింది పార్వతితో. నాకన్నా పార్వతి ఏడేళ్ళుచిన్న. పెళ్ళయిన రెండేళ్ళకు రాము పుట్టాడు.

అప్పట్లో రఘురాంకు దురలవాట్లు బాగావుండేవి. అంద మయిన ఆడవాళ్ళ వెనక పడేవాడు. తాగుళ్ళేందే ఓక్షణం వుండేవాడు కాదు. నేనూ కొన్నాళ్ళు తాగుడుకు బానిస అయాను. పార్వతి వచ్చాక మాన్పించింది నాచేత. ఆమె సహనం, మంచితనం చూస్తే ఎంతటి దుర్మార్గుడినయినా మంచి మనిషిగా మార్చగలదన్పించేది.

ఎవరో కాబిన్ తలుపు త్రోసుకురావటంతో ఆలోచన ల్లోంచి తేరుకున్నాను. అపుడే బండి కదుల్తోంది.

ఆశ్చర్యపోయాను. ఆ వచ్చినతను అతనే! రఘురాం! నవ్వుతూ చూడసాగాను. అతను నన్ను అపుడే గమ నించి నట్లున్నాడు.

"అబ్బబ్బ! కంపార్టుమెంటులో పడేదాకా అవయవాల మీద ఆశ వదులుకోవాల్సిందేనండీ. మరోసారి 'సారి' అండి. ఇందాక మీ...." అంటూ ఆగి పరీక్షగా చూశాడు నా ముఖంలోకి. అతని భృకుటి ముడివడింది.

"మీరు....మీ పేరు....రామకృష్ణయేనా?" అని ఆగాడు ఇంకా పరీక్షగా చూస్తూనే.

ఫకాలున నవ్వాను గట్టిగా. రైలు వేగాన్ని పుంజు కుంది.

"హార్ని పోల్చుకొన్నావే? నేనే?" అన్నాను నవ్వు తూనే.

రఘు ఆశ్చర్యపోయాడు. చేతిలోని బ్రీఫ్ కేసు పక్కన పెట్టి.

"హార్ని భడవా? మరలా చెప్పవేం?" అంటూ వచ్చి నన్ను ఊపేశాడు ఆనందంతో.

"అయితే నువ్వు ఈ ఊర్లోనే ఉన్నావన్నమాట?" అడిగాను.

"ఉహూ....ఓ నాల్రోజుల క్రితమే వచ్చాను ఈవూరు" అన్నాడు.

"అవునూ ఎంతవరకూ ప్రయాణం?" అన్నాను.

తాపీగా సిగరెట్టు వెల్గించాడు రఘు. నాకోటిచ్చాడు.

"ట్రాన్సఫరయివచ్చా నీవూరు. ఇపుడు ఆఫీస్ పనిమీద

బయలుదేరుతున్నాను. ఇవిగో ఈ పదివేల క్యాష్‌కూడా అందించాలి మా బ్రాంచ్‌కి. మరికొన్ని ముఖ్యమయిన పనులూ వున్నాయనుకో!" అన్నాడు నింపాదిగా. తను వెళ్ళవలసిన వూరు చెప్పాడు.

ఆశ్చర్యపోయాను. నేనూ ఆఫీసు పనిమీదే ఆదేవూరు వెళ్తున్నాను. అయితే నేనాశ్చర్య పోయిందందుకు కాదు. రఘు ఉద్యోగం చేస్తున్నాడంటేనే నా ఆశ్చర్యం! ఎందు కంటె వాడు ఉద్యోగం చేయాల్సిన అవుసరంలేదు. వాడు ధనవంతుడు.

అదే అన్నాను. నవ్వేసాడు. నేను వాడు ఒకేవూరికి ప్రయాణం చేస్తున్నామని తెల్పి ఆనందించాడు.

"రఘూ! అన్నట్లు నీ 'అలవాటు'ను యెంతవరకు జయించావ్? పెళ్ళి అయిందా? పిల్లలెందరు?" అడిగాను కుతూహలంగా.

వాడి ముఖంలో రంగులు మారాయి. ఇబ్బందిగా కది లాడు. తర్వాత గట్టిగా నవ్వేసాడు.

"సారీ! బ్రదర్! ఏమాత్రం జయించలేక పోయాను. పైగా ఎక్కువయ్యాయనిగూడ అనుమానం. ఇక పెళ్ళి మాట. దాని అవుసరం ఇంతవరకు కన్పించలేదు. ఇక ముందు కల్గుతుందనీ అనుకోటంలేదు" అర్థవంతంగా నవ్వుతూ నిర్మోహమాటంగా. నింపాదిగా వాడంటుంటే ఆశ్చర్యపోయాను. నిట్టూర్చానుగూడా.

ప్రతి జీవితానికి ఓతోడు అవసరమని నా అభిప్రాయం పార్వతిని వివాహమాడాక ఆ విషయం మరింత స్పష్టంగా తెల్పింది నాకు.

"ఇంక నీ గురించి చెప్పు" అన్నాడు రఘు.

అంతా చెప్పాను వాడితో. తర్వాత పాత కబుర్లలో పడ్డాము.

మేం దిగవలసిన స్టేషను వచ్చేవరకు మాట్లాడుకుంటూనే వున్నాము. స్టేషన్‌లో దిగి టాక్సీలో బయల్దేరి ఓ పెద్ద హోటల్లో గదులు తీసుకున్నాము. వాడు తను మరోరూం తీసుకుంటానని మొరపెట్టి అలాగే చేసాడు. నేనేమనలేక పోయాను.

ఆరాత్రి విశ్రాంతి తీసుకొని మర్నాడు మామా పనులు చూసుకోవచ్చనుకున్నాము.

ఆరాత్రి రఘురాం ఓ విస్కీబాటిల్తో సోఫాలో చతికిల బడ్డాడు. నేను వాడికి గుడ్‌నైట్ చెప్పి నాగదికి వచ్చేసాను.

అయితే ఆ రాత్రి టైమెంతయిందో తెలీదుగాని హఠాత్తుగా తెలివి వచ్చింది. ముఖంపై ఏదో వత్తిడి వున్నట్లనిపించింది. ఏదో అవస్థలో వున్నట్లనిపించింది. తెలివిలోకి రావటానికి ప్రయత్నించాను. ఒక్కసారిగా నాకు మత్తు ఆవరించింది. గాఢ నిద్రలోకి జారిపొయ్యాను.

3

ఆ మర్నాడు గడిచింది. అయితే ఎలా గడిచింది. ఏమయిందీ పూర్తిగా వివరించలేను. ఎందుకంటే ఆ రోజు నేను మరువలేని రోజు. అది నా జీవితం నాశనమయిన రోజు.

నన్ను. నా స్నేహితుడు రఘురాంను కేవలం పదివేల రూపాయలకోసం ఘోరంగా హత్య చేసినందుకు అరెస్ట్ చేశారు! అప్పటి నా పరిస్థితి ఎలా వుండేదో ఊహించగలరు.

నేనా? నా ప్రాణ స్నేహితుడు....రఘును పదివేల రూపాయలకోసం హత్య చేసానా? ఇది కలా? నిజమా? జైల్లోకి పడ్డాక అది నిజమేనని గ్రహించాను. రఘురాం అతడి రూంలో హత్య చేయబడి వున్నాడు పీక తెగి, గుండెలోను కత్తిపోట్లు వున్నాయి. ఇదెలా జరిగింది?

ఏం జరిగినా నాకు మాత్రం ఘోరం జరిగింది!

నా సూట్ కేసులో నేను పళ్ళు కోసుకునే ఎప్పుడూ నావద్దే వుండే కత్తి నన్ను హంతకుడిని చేసింది. ఆ రాత్రి నే వేసుకున్న పాంటు క్రింద, అంచును ఉన్న రక్తపు మరక నన్ను హంతకుడిని చేసింది. రఘు బ్రీఫ్ కేసు తాళాలపై, హోటల్ వెనుక వాటర్ పైప్‌వద్ద దొరికిన వందరూపాయల నోటుపై అచ్చుగ్రుద్దినట్లు దొరికిన నా వేలి ముద్రలు నన్ను హంతకుడిని చేసాయి.

ఆ రాత్రి రఘురాం తాగుడు మైకంలో తలుపు తీసుకునే పడుక్కున్నాడట.

నేను ముందే ప్లానువేసికొని, అతడ్ని చంపి, డబ్బు దాచేసానా? ఎక్కడో? తర్వాత నా రూంకువచ్చి, మత్తు రుమాలుతో స్పృహ పోగొట్టుకుని, నా గది కిటికీలోంచి హోటల్ గార్డెన్‌లోకి విసిరేసానట. దానిపైగూడా నా వేలి ముద్రలు. ఈ ఆధారాలు చాలవూ నన్ను హంతకుడిని చేయటానికి. ఇదెలా జరిగిందన్నది ఇప్పటికి నాలో ప్రశ్నే.

చెప్పండి. ఇంకొకరయితే పిచ్చివారయేవారు.

నేనూ అయాను. మొత్తుకున్నాను. ఏడ్చాను. అరిచాను. భూమి అంతా నా తలపై కూలినట్లయింది. ప్రపంచంలో అందరూ నాపైబడి చిత్రహింస చేస్తున్నారనిపించింది.

రఘు కేవలం నా స్నేహితుడేనని, నేనంత పాపాత్ము

డిని కానని మొత్తుకున్నాను. గోలపెట్టాను. తల బాదు కున్నాను. చూస్తూ చూస్తూ జీవితం నాశనమవుతోంటే ఎవరు మాత్రం స్తబ్ధుగా వూరుకోగలరు?

అంతే! నేను నిర్దోషిని అని నిరూపించుకోలేక పోయాను. నా రోదన, నా ఆవేదన అరణ్య రోదన మయింది. సముద్రపు ఘోషలో కాకి అరుపు అయింది. హతాశుడినయ్యాను. మతిలేనివాడినయ్యాను. ఇంకా.... నేను వివరించలేని క్షోభకు గురి అయ్యాను.

నా నేరం ఋజువయింది. నాలాటి ప్రమాదకారుడు, దురాశపరుడు మామూలు ప్రజానీకంతో వుండకూడ దన్నారు కోర్టువారు.

ఏం నేరం చేసానని నాకీ శిక్ష? శిక్ష నేనెందుకు అనుభ వించాలి? చెయ్యని నేరానికా నాకు శిక్ష? ఇదంతా ఎవరితో చెప్పుకోను?

పోలీసులపై నా కెన్నడు కోపంలేదు. దొరికిన సాక్ష్యా లనుబట్టి వారి ఉద్యోగధర్మం వారు నెరవేర్చారు.

నామీద, నా బాధచూపి జడ్జిగారు దయచూపారుట నాపై. పద్దెనిమిది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడింది నాకు. ఇదా దయ? ఒక్కసారి మరణశిక్ష వేస్తే ఎంత బావుణ్ను. నరకయాతన పడాలనా ఈ శిక్ష? కుమిలి కుమిలి చావాలనా ఆ శిక్ష?

ఒక్కసారి ప్రపంచంపై, మనుష్యులపై చెప్పలేనంత అసహ్యం, కసి, రోత ఏర్పడ్డాయి. ఎవరూ నాకు మను ష్యుల్లా కన్పించటంలేదు. ప్రపంచం ఒక్కసారి మహా ప్రళయంలో సర్వనాశనమయిపోతే ఎంత బాగుణ్ను అన్పించింది. ఇప్పటికీ అన్పిస్తూనే వుంటుంది. కాని అది జరుగని పని.

పోలీసువారు "ఎంతో" ప్రయత్నించారు డబ్బుకోసం. కాని లేనిదాన్ని నే నెక్కడినుంచి తెచ్చేది? అసలు నేను తీసానా ఆ డబ్బు? ఎలా నిరూపించేది? చివరకు విధిలేక వూరుకున్నారు. ఆసలు హత్య చేసినవారు అన్ని ఆధారాలు వదిలిపెడతారా? అది ఆలోచించరేం?

ఆ రోజు నాకు బాగాగుర్తు.

పార్వతి నన్ను జయిల్లో కల్సుకుంది బాబుతో. అప్పుడు అనుభవించాము అసలయిన చిత్రహింస.

ఆమె చూపుల్లో ఎన్నో ప్రశ్నలు. అనుమానాలు. నన్ను నమ్మలేనట్లున్నాయి ఆ చూపులు. మూగవేదన అనుభవిస్తూ చూసాను.

చివరగా అడిగింది ఏడుస్తూ.

"ఏమండీ! నాతో నిజం చెప్పండి? మనకున్నది చాలదా?...."

తెల్లబోయాను. తల బ్రద్దలయితే బాగుండుననిపించింది.

"నువ్వు నమ్ముతున్నావా...."

ఆమె మాట్లాడలేదు. వెళ్ళిపోయింది తర్వాత.

తర్వాత ఆమె ఎన్నడూ కల్సుకోలేదు. నేను ఏం జరుగుతున్నదీ గమనించే స్థితిలో లేను. తర్వాత నన్ను ఏవేవో ఎన్నో జైళ్ళు మార్చారు.

ఇప్పటికి, ఎప్పటికీ నన్ను బాధించే ప్రశ్న....పార్వతి ఎలా జీవిస్తుంది బాబుతో అనే.

నేనేమీ వున్నవాణ్ణికాదు. ఆమెకూ ఎవరూలేరు దగ్గిర వాళ్ళు. ఒంటరి. ఉద్యోగం చేసేపాటి చదువూలేదు ఆమె వద్ద. ఉన్నదొకటే! అదే....అందం. మరి....ఆ....,

అందాన్ని....అ....నో....ఆ ఆలోచన భరించలేకపోయే వాడిని.

పిచ్చిగా గోడకి తల బాదుకుని ఏడ్చేవాడిని. పారిపోవా లనిపించేది. కాని వీలుండేది కాదు.

ఆరేళ్ళుగా ఈ జైలులో స్థిరపడ్డాను. ఇప్పటికి పదిహే డేళ్ళు కావస్తోంది నా జైలు జీవితం. అతి స్తబ్ధంగా మారిపోయింది నా జీవితం.

ఎప్పుడూ పార్వతి, బాబు రాముల గురించే నా ఆలో చనలు. వాళ్ళసలు బ్రతికున్నారా, లేక క్రూరమృగాల్లాంటి మనుష్యులకు బలయ్యారా అన్న సంశయం గూడా కలి గేది. కాని ఏంచేయను?

చెంపలపై కారుతున్న కన్నీటిని తుడుచుకున్నాను. నీటిపొరకు కళ్ళు మసకలు కమ్మాయి. కళ్ళు మూసు కున్నాను.

4

ఆ మర్నాడు నా మనసు ప్రశాంతమయింది.

ఏ బాంధవ్యాలు బాధించటంలేదు ఇపుడు. ఒకోసారి జరిగినదాన్ని తల్చుకుని బాధపడటం, తర్వాత ఆ భగవం తుడిని మనసులో నింపుకుని ప్రశాంతత తెచ్చుకోవటానికి ప్రయత్నించటం నా కలవాటే.

ఎప్పటిలాగే గడిచిందా రోజుగూడా. మార్పులేని జీవితం ఖయిదీలది!

కాని, ఆ సాయంత్ర ఓ విషయం తెల్సింది.

నాకు కొంత శిక్ష తగ్గిందిట. విడుదల పత్రం రాగానే, అంటే రెండు లేక మూడు నెలల్లో నన్ను విడుదల చేస్తా రట. వార్డెన్ చెప్పాడు.

ఈ విషయం తెల్సి కొందరు పాత ఖయిదీలు, నాతో అయిదు సంవత్సరాలై గడిపినవారు ఎంతో సంతోషించారు. నా కథ వారికి తెల్సు.

కాని, నాకీ విషయం విని పడి పడి నవ్వాలనిపించింది. జుట్టు పీక్కోవాలనిపించింది. మరేదేదో చేయాలనిపించింది. ఏమీ చేయలేకపోయాను. నాకీ విషయం ఆనందం కల్గించిందో, లేదో గాని ఒకవిధమయిన బాధ వేసిందని మాత్రం చెప్పగలను.

విరక్తిగా నవ్వుకున్నాను.

విడుదలయితే ఏంచేయాలి నేను? ఎక్కడకు వెళ్లాలి? ఎలా జీవించాలి? మళ్ళి యువకుడినయిపోయి అన్ని సుఖాలు అనుభవించనా? నా భార్యా బిడ్డలను కనుక్కోగలనా?

లెక్కలేనన్ని ప్రశ్నలు.

అంతంలేని ఆలోచనలు.

ఏ ప్రశ్నకూ సమాధానంలేదు నా దగ్గర.

ఏ ఆలోచనకూ అనకట్ట వేయలేక పోతున్నాను.

కాని పార్వతిని, రామును చూడాలన్న ఆశ ఏ మూలో వుంది.

మనసుకు శాంతి ప్రసాదింపమని భగవంతుణ్ణి ప్రార్థించసాగాను.

5

ఆ వుదయం క్రొత్త ఖయిదీ లెవరో వచ్చారు మా సెల్ కు. ఇపుడు సెల్ లో ఇరవయ్మంది ఉన్నాము ఖయిదీలం.

వారు సెల్ లోకి రాగానే మిగతా ఖయిదీ లందరూ

చుట్టుముట్టారు. నేను ఓ మూల సెల్ గోడ నానుకుని కూర్చుని గమనించసాగాను. అందరు గోలగా మాట్లాడుకొంటున్నారు. క్రొత్తగా వచ్చినవాళ్ళ దగ్గర్నుంచి ఏవేవో వివరాలు రాబట్టుతున్నారు. నాకు చెవుల్లో రొదలా అనిపించసాగింది వారి గోల.

గంట విన్పించేంతవరకూ వారి గోల తగ్గనేలేదు.

తిరిగి సెల్‌లోకి వచ్చింతర్వాతకూడ నేను ఎవరితోనూ మాట్టాడక ఓ మూల కూర్చున్నాను. మళ్ళీ అందరూ ఎవరి గోలలో వారు పడ్డారు.

నా దృష్టి నాలాగే ఓ మూల కూర్చున్న ఓ వ్యక్తిపై పడ్డది. అతను పొద్దున వచ్చిన క్రొత్త ఖయిదీలలోనివాడే. నేను గమనిస్తూనే వున్నాను. అతను వచ్చిందగ్గర్నుంచి తీవ్రంగా ఆలోచిస్తూ శూన్యంలోకి చూస్తూనే వున్నాడు. బహుశా నాలాటి పక్షేనేమో?

ఆలోచిస్తూన్న నాకు హఠాత్తుగా గుండెల్లో నొప్పి వచ్చింది. అంతకుముందోసారిలానే వచ్చింది. నరక యాతన అయింది.

"అబ్బా...." అని నేలమీద మెలికలు తిరిగిపోయాను. ఎవరి గొడవలో వారున్నట్లున్నారు. ఎవరూ రాలేదు. ముందు నాకు నీళ్ళు కావాలి. లేకపోతే ప్రాణం పోయేట్లుంది. అరవబోయాను. నోట మాట రాలేదు. మూగ బాధ.

అలాంటి సమయంలో నా నోటివద్ద తడి తగిలింది. ఆత్రంగా నోరు విప్పాను. అమృతంలా నీరు వచ్చింది. ఆత్రుతగా త్రాగుతూ ఆ పుణ్యాత్ముడెవరా అని చూశాను.

అతనే! నాలాగే ప్రొద్దుట్నించి ఒంటరిగావున్న క్రొత్తగా

వచ్చిన ఖయిదీ.

అతని చేతిలో మంచినీళ్ళ గ్లాసు వుంది. పరీక్షగా చూసానతని ముఖంలోకి.

నిర్మలంగా వున్నాయతని కళ్ళు. ప్రపంచంలోని కరుణ అంతా అతని కళ్ళల్లోనే వుందా అనిపించింది. బాధవల్ల నా కళ్ళలో నీటిపొరలు కమ్మాయి.

అతడిని చూస్తుంటే అప్పుడెప్పుడో "బెన్‌హర్"కు నీళ్ళందించిన మహాపురుషుడు క్రీస్తు గుర్తుకు వచ్చాడు. ప్రతి మనిషిలో దేముడున్నాడు. ఒక్కో పరిస్థితిలో ఒక్కోలా వచ్చి ఆదుకుంటాడు, అనుకున్నాను. కాని అంతలోనే నేను చెయ్యని నేరానికి శిక్ష అనుభవించటం గుర్తుకు వచ్చింది. మరి అపుడు దేవుడేమయ్యాడు? సమాధానం లేదు నావద్ద.

అతను అరచేత్తో గుండెలపై రాస్తూ చూస్తున్నాడు నా ముఖంలోకే. నా తల అతని ఒడిలో వుంది. అతనికి నలభైకి పైనే వుంటుంది వయసు. భారీగా వున్నాడు.

కొద్దిసేపటికి సర్దుకుంది నాకు. చూడసాగా నతని వయిపే.

"ఏమిటి తాతా? అలా చూస్తున్నావు?" చిరునవ్వుతో అన్నాడు.

నెమ్మదిగా లేచి కూర్చుని గోడకు ఆనుకున్నాను.

ఆప్యాయంగా చూసాను అతని వయిపు.

"ఏమీ లేదు బాబూ! దేవుడిలా వచ్చావు. లేకపోతే నరకయాతన అనుభవించి వుండేవాడిని" అన్నాను.

అతను నవ్వాడు సన్నగా.

"తాతా! నేన్చేసిందేముంది? మంచినీళ్ళందించాను

అంతేగా. ఇంకొకరు చూసినా ఇంతే చేసేవారుగా!" అన్నాడు.

"నీ పేరేమిటి బాబూ!" అడిగాను.

"రాజారావు...." క్లుప్తంగా అన్నాడు. అమాయకంగా వుందతని ముఖం.

"నీ నేరం? ఎన్నాళ్ళుంటావు....జయిల్లో?" అడగకూడదనుకుంటూనే అడిగాను.

రాజారావు నా కళ్ళల్లోకి చూసాడు. చిత్రంగా మెరిసాయతని కళ్ళు. తర్వాత నవ్వాడు పకపకా.

"తాతా! చూసావా ప్రపంచం ఎంత విచిత్రమయిందో? అంతకన్నా విచిత్రమయినవాడు మనిషి" అంటూ నవ్వుతూనే వున్నాడు.

నా కతని ధోరణి అర్ధం గాలేదు. అలానే చూసాను.

"అలా అని ఎందుకంటున్నావు బాబూ!?...." అన్నాను.

"ఒకప్పుడు నేను నిజంగా నేరం చేసినా నాకు శిక్ష లేకుండా పోయింది. కాని ఇపుడు చెయ్యని నేరానికి శిక్ష పడింది. చూడు తాతా, ప్రపంచ తీరు?" అన్నాడతను మళ్ళీ నవ్వుతూ.

ఆశ్చర్యపోయాను. నాలాటి పక్షేనన్నమాట. నాకు ఒక్కసారి కుతూహలం కల్గింది, అతనిగూర్చి తెల్సుకోవాలని.

"నీ కభ్యంతరం లేకపోతే వివరంగా చెప్పు బాబూ! నాదీ మోడయిన జీవితమే చేయని నేరానికి. నీకు అభ్యంతరమైతే ఒద్దులే!" అన్నాను.

రాజారావు తల ఎత్తి నా ముఖంలోకి చూసాడు.

అతని ముఖంలో చీకట్లావరించాయి హఠాత్తుగా. వివర్ణ మయింది ముఖం.

తల పంకించాడు నిట్టూర్చి.

"చెప్తాను తాతా! నాకేవిధమయిన అభ్యంతరం లేదు. నువ్వు ఇంకెవరకయినా చెప్తావన్న భయంలేదు. ఒకరికి చెప్పటంవల్ల పాపాల బరువు తగ్గుతుందంటారు" అంటూ జ్ఞాపకం తెచ్చుకుందుకేమో తల పైకెత్తి చూశాడు శూన్యంలోకి.

అతని కళ్ళలో జ్ఞాపకాల నీలినీడలు కదులాడాయి.

6

"నా కపుడు పాతికకు పయినే వుంటుందేమో వయసు. నాకు చెల్లాయి లక్ష్మి తప్ప మరెవ్వరూ లేరు.

చెల్లాయి అంటే నా ప్రాణం. ఆమె క్షణం దూర మయితే విలవిలలాడేవాడిని. ఆమెని రోజూ కాలేజివద్ద దిగవిడిచేవాడిని. అలాంటి నా చెల్లెల్ని, నా ప్రాణాన్ని, దూరం చేసాడా రాస్కెల్!

వాడి పేరు....రఘురాం గాబోలు. నా ముద్దుల చెల్లాయి జీవితాన్ని నాశనం చేసాడు. వాడి వయసు పెద్దదే. కాని చెల్లాయి వాడి వలలో ఎలా పడ్డదో తెలీదు. అది వయసు తప్పేమో!

పెళ్ళి చేసుకొమ్మని కాళ్ళావేళ్ళా పడ్డాను. 'పెళ్ళా....' అని పగలబడి నవ్వాడు. చివరకు ఎన్ని విధాలో ప్రయత్నించాను. రాస్కెల్! నన్ను ప్యూనుచేత గెంటించాడు. కాని లక్ష్మి....నాకు తెలీకుండా తన్ను, తనలో పెరుగుతున్న మరో జీవిని ఆత్మహత్య....ఉహూ....హత్య.... చేసికొంది...."

చెంపలవెంట కారుతోన్న కన్నీటిని తుడుచుకున్నాడతను.

"....అంటే నేను చనిపోయానన్నమాట. శరీరం పోకపోయినా నా ప్రాణం పోయింది. ఎవరి ఆనందకోసమయితే జీవిస్తున్నానో, ఎవరి సుఖంకోసమే బ్రతికి ఉన్నానో ఆ జీవితమే లేదు మరి ప్రపంచంలో. ఈ ఆలోచన పిచ్చివాణ్ణి చేసింది నన్ను. భరించరానిదయింది.

వాణ్ని....ఆ పిశాచిని....ఆ రాక్షసుడిని ఆ క్షణమే నరకాలని వెళ్ళాను. కాని వాడు లేడు. కనుక్కోగా ట్రాన్స్‌ఫరయిపోయినట్టు తెల్సింది. వాణ్ని....ఆ రఘు రాంగాడ్ని నరికి పోగులుపెట్టందే నేను నిద్ర పోలేనని పించింది.

వాడికోసం వేట సాగించాను. అతి కష్టంమీద కనుకున్నాను. నేను వాణ్ని వెతికి పట్టుకునేసరికి వాడేదో వూరికి బయలుదేరాడు. రైల్లో వాడితో ఇంకొకడు కల్సాడు.

వాళ్ళు ఓ స్టేషన్‌లో దిగాక వెంటాడేను. ఇద్దరూ నవ్వుకుంటూ బయల్దేరారు. నాకు వాళ్ళని చూస్తున్నకొద్దీ ఆవేశం ప్రాకసాగింది. ఆ యిద్దరూ స్నేహితులు ఎందరి జీవితాలు నాశనం చేశారో?

ఇద్దరూ ఓ హోటల్లో దిగారు. నాకు వాడి మీదపడి అక్కడికక్కడే చంపాలనుంది. కాని వివేకం హెచ్చరించింది. ఆలోచించాను జాగ్రత్తగా. ఆవేశాన్ని అణ్చుకున్నాను. ప్లాను వేసాను. అదే హోటల్లో నేనూ ఓ గది తీసుకున్నాను...." ఆగి ఊపిరి పీల్చుకుని ప్రారంభించాడు తిరిగి.

ఆరాత్రి....నాకసి తీరేంతవరకూ వాడి పీక నరికాను. గుండెల్లో పొడిచాను. ఇంకా ఏదేదో చేసాను కసితీరక. అదంతా రాక్షస చేష్టలు. అంతా అయాక ఆ రెండోవాడు గుర్తుకు వచ్చాడు. ఇద్దరూ ఒకలాటివారే. వీడికన్న వాడే మరింత దుర్మార్గుడేమో?

రఘురాంగాడి సూట్‌కేస్‌లో డబ్బుంది. ఎక్కడ దొంగిలించేడో వెధవ. అపుడు తట్టింది అమోఘమయిన అయిడియా. పోలీసులు కొంచెం కష్టపడితే నామీదకు తప్పక అనుమానం వస్తుంది. అందుకే ఆలోచించాను. దీనివలన ప్రపంచానికి ఇద్దరు రాక్షసులబెడద తప్పుతుంది. అందుకే ఆ రెండోవాడి మీదకు నేరం పోయేట్టు 'ఆధారాలు' నిలిపాను.

నాకసి తీరింది. కాని మరణించిన నా లక్ష్మి తిరిగిరాదు పిచ్చివాణ్ణయాను. ఎక్కడెక్కడో తిరిగాను...." రాజారావు ఏడవసాగాడు ముఖాన్ని చేతుల్లో కప్పుకుని. కళ్ళ వెంట ధారగా నీరు కారసాగింది.

కాని....కాని....నా తలపై పిడుగులు వర్షించాయి. భూమి అంతా మీదపడ్డట్లయింది. అధఃప్పాతాళంలోకి కూరుకు పోతున్నట్టు అన్పించింది. ఏది అయితే ప్రశ్నగా ఇంతవరకు నిల్చిపోయిందో దానికి సమాధానం ఎదురుగా వుంది. తల తిరగసాగింది.

నా జీవితం ఇలా అవడాన్కి, అందరకూ, అన్నిటికి దూరం అవటాన్కి ఇంతశిక్ష అనుభవించడానికి, అన్నిటికి కారకుడు నా ఎదురుగానే వున్నాడు. ఇంతటికీ కారకుడు రాజారావు. ఈ ఆలోచన భరించరానిదయింది. శరీరాన్ని కంపింప చేస్తోంది. ప్రతినరం బిగుసుకుంది. కళ్ళుమూసు

కున్నాను గట్టిగా.

కాని.... అతని చెల్లెలు లక్ష్మిరూపం దీనంగా కదులాడ సాగింది మనస్సులో. ఆమె ఎలావుంటుందో తెలీదు నాకు. కాని తెలియని ఆమెరూపం నామనస్సులో కదులుతూ ఏదో ఘోష పెడుతోంది. అమాయకంగా రాజారావు ముఖం కన్పించింది.

అశాంతిగా కదిలాను. భగవంతుడా! నాకు ప్రశాంతి కల్గించు-వేడుకున్నాను.

రాజారావు తప్పు ఎంతమాత్రం లేదు. ఆ స్థితిలో ఎవ రయినా అదేచేసి వుండేవారేమో! పూర్తితప్పు రఘు రాంది. కానీ నేనేం చేసానని నాకీశిక్ష....?

కళ్ళుతెరచి చూశాను. అతను శూన్యంలోకి చూస్తూనే వున్నాడు.

"బాబూ! తర్వాత చెప్పు?.... నీ జీవితం ఓ కొలిక్కి వచ్చిందా?" అడిగాను దీర్ఘంగాచూస్తూ.

రాజారావు రెండుక్షణాలు కళ్ళుమూసి తెరిచాడు. అతని పెదవులపై సన్నని చిరునవ్వు. కళ్ళలో ఆనందం నిండి వుంది.

"తాతా నువ్వన్నది నిజమే. రఘురాంను చంపిన తరు వాత పిచ్చివాడినయి తిరుగుతూనే వుండేవాడిని. వాస్తవం తెల్సేదికాదు. అయితే నా జీవితం ఓ తోవన పడుతుందని తిరిగి నేను మనిషినవుతానని కలలో ఊహించలేదు నేను. ఆత్మహత్య చేసుకొని చావాలనిపించేది. నేనెవర్నో నాకే తెలిసేదికాదు.

కాని తాతా!.... నా జీవితం ఊహించని మలుపుతిరిగింది మళ్ళీ. నా జీవితంలో వసంతం తెచ్చింది పార్వతి. ముళ్ళల్లో

పడిన నా జీవితాన్ని పువ్వుల్లోకి లాగింది పార్వతి. నన్ను తిరిగి మనిషిగా మార్చింది. జీవితంపై ఆశను కల్గించింది ఆమె.

పార్వతి దేవత తాతా! ఆమెకూడా నాలాటి ఒంటరి పక్షే. అందుకే భగవంతుడు మమ్మల్ని కలిపాడేమో. దిక్కులేని మేమిద్దరం ఒకరికొకరు దిక్కు చూపుకున్నాము.

ఆమె కన్యకాదు. ఆమెకు రెండేళ్ళ కొడుకు రాము వున్నాడు. మొదట పార్వతి ఒప్పుకోకపోయినా, తర్వాత ఒప్పుకుంది. ఇపుడు ఆమె నా భార్య. రాము నా కొడుకే అనుకున్నాను.

ఆమెగూర్చి నాకు వివరాలు తెలియవు. నేను ఎన్నడూ ఆమె పాత కథ తెల్సుకుందికి ప్రయత్నించలేదు. ఏదే మయితేనేం! మా మనసులను అర్థం చేసుకున్నాము. అది చాలదూ? ఇపుడు ఇద్దరుకొడుకులు నాకు. పెద్దవాడు రాము. రెండోవాడు రవి...." అతను ఆవేశంగా, ఆనందంగా చెప్తూ వున్నాడు ఏదో.

కాని....నో....అబద్ధం....ఆ అరపు నా నోట్లోంచి పెగిలిరాలేదు.

స్థాణువు నయ్యాను. హతాశుడనయ్యాను. ప్రతినరం ఉద్రేకంతో వుబికింది. ఇది కలా? నో....కాదు. పిచ్చి నిజం!

నా భార్య పార్వతి....నా....దేవత....నో....నో కాదు ....కాదు ఇపుడు రాజారావు భార్య. నలభై ఏళ్ళ పార్వతి ముత్తయిదువ రూపం మెరిసి మాయమయింది.

నేను భరించలేను. ఎలా భరించాలి? ఇంతకాలం ఎవరి వయితే చూద్దామన్న ఆశతో బ్రతికానో, వారిపుడు వేరొకరి

సొత్తు. ఎందుకు? ఎందుకు భగవంతుడు నాపై ఇంత కక్ష గట్టాడు? నేనేం పాపం చేసానని!

కళ్ళు మూసుకున్నాను వేదనగా. నాకు ఇపుడు ప్రపంచంలో ఏమీ లేదు. ఎవరకు నేను లేను. అర్థంలేని జీవితం నాది. ఇలా ఎందుకు జరిగింది?

పార్వతి చేసింది తప్పుకాదు. బాబు భవిష్యత్తుకోసం ఆమె చేసిన పని హర్షించదగినదే!

"బాబు, మరి జైలుపాలెలా అయ్యావు!" అన్నాను, బాధను దిగమ్రింగుతూ.

"తాతా! చెప్పాగా! చెయ్యని నేరానికి వచ్చాను. ఓ దొంగతనం నాపైబడింది. బహుశా నా వ్యాపారరీత్యా వున్న శత్రువులు నన్నవమాన పర్చటాన్కి ఇలా చేసి వుండవచ్చు. నా కొడుకులు నన్ను విడిపించగలరు. కాని నేనే ఒకప్పటి నా పాపానికి శిక్షకోసం ఇలా వచ్చేను. నా భార్యా బిడ్డలు నా రాకకు ఎదురు చూస్తున్నారు...." అన్నాడు.

"రెండు నెలలు శిక్షపడింది. కాని తాతా...." అతని ముఖంలో వేదనతో కూడిన చీకట్లు అలుముకున్నాయి. "తాతా! నా జీవితం మళ్ళీ ముళ్ళల్లో పడేట్టుంది. నాశనమయేట్టుంది. ఒకప్పుడు నేన్చేసిన నేరాన్ని ఓ స్నేహితుడి వద్ద బయటపెట్టాను. కాదు....కాదు....అతనే నన్ను మభ్యపెట్టి నాచేత బయటపెట్టించాడు, నీకులాగే చెప్పాను. దాన్ని టేప్‌చేశాడుట. అతని ఉద్యోగమే అదట. నన్ను బ్లాక్ మెయిల్ చేసాడు, ఏభయ్‌వేలిమ్మని. నాకంత స్తోమతలేదు. నేనంత వున్నవాణ్ణిగాదు .... ఏమవుతుందో? నేనీలోపల జైలుకు వచ్చేసాను. అతనేం చేస్తాడో?...."

విని స్థాణువయాను.

7

ఆ వుదయం ఎవరో మరో వ్యక్తిని మా సెల్‌లోనికి నెట్టి తలుపు వేసారు.

చిల్లర దొంగేమో! మా సెల్‌లో అన్ని రకాలవారు వున్నారు. అతను నవ్వుకుంటూ లోనికి వచ్చి అందర్నీ కలయ చూసాడు.

రాజారావును చూడగానే సన్నగా నవ్వాడు వెకిలిగా. కళ్ళు క్రూరంగా వున్నాయి.

రాజారావు త్రుళ్ళిపడ్డాడు. అతనిముఖంలో రంగులు మారాయి. మనిషి వణికాడు.

ఆ వచ్చినతను నవ్వుతూ అందరితో మాట్లాడసాగాడు. చిన్న నేరంపై అతన్ని వారంపాటు జైలుకు పంపారట. అతను అపుడపుడూ రాజారావుపై చూపులు పడేస్తూనే వున్నాడు.

"అతనే తాతా!" భయంగా అన్నాడు రాజారావు.

అతని పేరు జార్జిట. మధ్యాహ్నం రాజారావును కల్పు కుందుకు ప్రయత్నించాడు. కాని అవకాశం ఇవ్వలేదు రాజారావు, జార్జిముఖంలో కోపం స్పష్టంగా గమనించాను.

ఆ మధ్యాహ్నం తల వేడెక్కేట్లు ఆలోచించాను. చివ రకు ఓ నిశ్చయానికొచ్చాను.

నా కిపుడు ప్రపంచంమీద పూర్తిగా విరక్తి కల్గింది. పార్వతి, రాము ఇద్దరూ నా కళ్ళల్లో మెదులుతున్నారు.

ఆ సాయంత్రం మాకు మొక్కలకు గొప్పలు త్రవ్వడా నికి చిన్నచిన్న గునపాలు ఇచ్చారు. రెండడుగులు వుందది. తిరిగి సెల్‌లోకి వచ్చేప్పుడు దాన్ని చొక్కాలో పెట్టి తెచ్చాను. ఇక్కడ పోలీసులకు, అధికారులకు నాపై ఉన్న

జాలి. నమ్మకంవల్ల నాకు ఆటంకం లేకపోయింది. ఇపుడా నమ్మకాన్ని వమ్ముచేయబోతున్నాను.

ఆ రాత్రి....

ఒంటిగంట అయి వుంటుందేమో. అతి కష్టంమీద గడిపాను.

నాకు కొద్ది దూరంలో రాజారావు. అతని మరికొంచెం దూరంలో జార్జి పడుకునున్నారు.

మెల్లగా మాటలు విన్పించాయి కొద్ది సేపటికి.

"రాజారావ్! నువ్వు వప్పుకో నీ కొడుకుల నిక్కడకు తెస్తాను నే విడుదలయాక. నీ కోసమే నేను వచ్చాను జైలుకు. నీ వాళ్ళతో చెప్పు నాకు డబ్బు ఇవ్వాలని. వాళ్ళే ఉన్నది ఊడ్చి ఇస్తారు. లేకపోతే తెల్సుగా....ఆ టేపు.... పోలీసులవద్దకు వెడుతుంది. రికార్డులు అవీ తిరగేస్తారు. నీ బండారం బయల్పడుతుంది. గౌరవంగా బ్రతుకుతున్న నీ కుటుంబం...." జార్జి క్రూరమయిన నవ్వు.

"జార్జి....ప్లీజ్....నా జీవితం నాశనం చేయక....అంత లేదు....పోనీ" రాజారావు ఏడుపుగొంతు.

జార్జి నవ్వేడు సన్నగా వికటంగా.

"నీలాంటి వాళ్ళ సంగతి తెల్సు నాకు. ముందు ఏడుస్తారు. నా వుద్యోగమే అది. నేనంత మూర్ఖుణ్ణనుకోక. నీ నాటకం కట్టిపెట్టు. లేకపోతే, నీ ఆట కట్టించి, మరో బేరం వెతుక్కుంటాను....రేపు సాయంత్రం చెప్పు...." కఠినమయిన జార్జి గొంతు.

అంతే! తర్వాత నిశ్శబ్దం.

మరో గంట వేచి వున్నాను అతి కష్టంమీద.

లేచి నిలబడ్డాను పక్కనవున్న గునపం తీసుకుని నిశ్శబ్దంగా.

జార్జి వద్దకు వెళ్ళి నిలబడ్డాను. సన్నగా వణకసాగాను. నా పార్వతి, రాములు ఆనందంగా గడపాలి. ఏదో శక్తి నా అణువణువు నిండింది. గునపం ఎత్తాను ఆవేశంగా.

"అమ్మో...." జార్జి కేకకు జైలు ప్రతిధ్వనించింది.

ఎక్కడో దబ....దబ....బూట్ల చప్పుడు.

నెత్తురు వరదలై పారుతోంది. ఇంకా గునపాన్నతని గుండెల్లో దింపుతూనే వున్నాను ఉద్రేకంతో. అప్పటికే తోటి ఖైదీలంతా లేచి ద్రుమాన్పడి చూస్తున్నారు నా చర్యను.

పకాలున గట్టిగా నవ్వాను. పిచ్చిగా నవ్వాను. ఒక ప్పుడు చేయని నేరానికి బలవంతంగా జైలుకొచ్చాను. కాని ఇప్పుడో—నిశ్చింతగా ఉరికంబమే ఎక్కగలను. □□□

"రెండు రూపాలు"

స్వామి చిదానందస్వాములవారి వద్దకు ఒక పల్లె వాడు వచ్చి ఇలా అన్నాడు—

పల్లె:— నాకు దేవుణ్ణి చూడాలనివుంది స్వామీ!

చి.స్వా:— భగవంతుడు నీకు రెండు రూపాల్లో కనిపిస్తాడు. ఒకటి సత్యం, రెండు ధర్మం!

పల్లె:— సరే ఈ రెండు "రూపాలు" తీసికొని నాకు భగవంతుణ్ణి చూపెట్టండి.

చి.స్వా:— ? ? ?

—జి. భాస్కరరావు, బెల్లంపల్లి.

స్వార్థానికి సంకెళ్లు!!

కె. బి. యస్. కుమార్

"నాపేరు రమాకాంత్. డిటెక్టివ్ నవలా రచయితని...."
నమస్కారంచేస్తూ అన్నాడతను.

సన్నగా పొడుగ్గా వున్నాడు. వయసు పాతిక-ముప్పైకి మధ్య వుండొచ్చు. తెల్లగా వున్నాడు. ఫ్రెంచి కట్ మీసాలు, హిప్పీ తల. నల్లని పాంట్‌పై పువ్వులున్న తెల్లని షర్టు టక్ చేశాడు. హుందాగా కన్పిస్తాడు.

"....అయాం వెరీసారీ .... నా అడ్వెంచర్స్ మరొకరు వ్రాస్తున్నారు...." అతనివంకే చూస్తూ అన్నాడు డిటెక్టివ్ జలంధర్.

"నో నో. నేనందుకోసం రాలేదు. మీ గురించి పేపర్లలో ఎన్నో సార్లు చదివాను. పరిశోధనల్లో మీరు ప్రదర్శించే నైపుణ్యాన్ని, చాకచక్యాన్ని అపనలో ప్రతి నెలా చదువుతోన్నాను. మీరు నా అభిమాన డిటెక్టివ్."

డిటెక్టివ్ జలంధర్ చిన్నగా మందహాసం చేశారు.

"....నా కోసం మీరో రిస్క్ తీసుకోవాలి. అందుకే మీకోసం చాలా దూరం నుండి వచ్చాను."

"చెప్పండి."

నుదుటికి పట్టిన చెమటల్ని జేబు రుమాలుతో తుడుచుకొని ప్రారంభించాడు.

"నేను షమాబాద్ పిమెంటు వర్క్స్‌లో పనిచేస్తోన్నాను. నెలకి ఎనిమిది పందలు జీతం వస్తుంది. అదే ఫ్యాక్టరీలో "వైదేహి" అనే అమ్మాయి స్టెనోగా పని చేస్తోంది. నాకంటే రెండు సంవత్సరాలు జూనియర్. మేమిద్దరం ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనికూడ తీర్మానించుకున్నాం. వర్ణాంతర వివాహమైనా మా తల్లిదండ్రులు కూడ అభ్యంతరం పెట్టలేదు. మంచిరోజు చూసుకొని ముహూర్తం పెట్టుకోవాలనుకున్నాం.

కాని, మూడు రోజుల క్రితం వైదేహి చిత్రంగా చనిపోయింది. చూసేవాళ్ళకి ఆత్మహత్యలా అన్పిస్తుంది. కాని నాకెందుకో నమ్మ బుద్ధికాలేదు. ఈ కేసులో మీరు పరిశోధించి హంతకుడెవరో నిరూపించగలరనే ఆశతో యింత దూరం వచ్చాను" కాస్త ఆగాడు రమాకాంత్.

"షమాబాద్ కర్నాటక అనుకుంటాను."

"అవును. దయచేసి దూరమనుకోకండి. మీ పట్ల అజ్ఞాతంగా నేను పెంచుకున్న అభిమానం నన్నింత దూరం లాక్కొచ్చింది. డిటెక్టివ్ రచయితనని పరిచయం చేసుకోవటం నా బడాయిని చాటుకోవటం కాదు. ఎన్నో డిటెక్టివ్ నవలలు రాశాను. అవి నా వూహలకి ప్రతీకలు. కాని నిజ జీవితంలోనే అలాంటివి ఎదురైనప్పుడు ఏదీ

తోచలేదు. కల్పనకీ వాస్తవానికీ ఎంతో వ్యత్యాసముంది. నాకీ విషయంలో సాయం చెయ్యగలరనే ఆశిస్తాను...." అభ్యర్థనాపూర్వకంగా అన్నాడు రమాకాంత్.

"వైదేహిని గురించిన వివరాలు చెప్పండి" రెడ్‌విల్స్ వెల్గించాడు జలంధర్, రమాకాంత్ ఎదుట సిగరెట్ పెట్టె వుంచుతూ.

రమాకాంత్ కళ్ళు మెరిశాయి. "చాల థాంక్స్ సార్! చాల దూరమని రెఫ్యూజ్ చేస్తారేమోననుకున్నాను...." అన్నాడు, ఉత్సాహంగా సిగరెట్ అందుకుంటూ.

"వైదేహి ఎన్నాళ్ళుగా పరిచయం మీకు?"

"రెండేళ్ళయింది. అంతకు రెండేళ్ళకి ముందే నేను 'వాడి' బ్రాంచ్ నుండి షహబాదుకి బదిలీ అయ్యాను. రెండు సంవత్సరాలు ఆమెని బాగా స్టడీ చేశాను. ఆమె అన్నివిధాలా నాకు తగిన యువతి అని నిర్ణయించుకున్నాకే ఆమెని పరిచయం చేసుకున్నాను. ఆమెకూడ నా పరిచయాన్ని సహృదయంగా స్వీకరించింది. ఒకరి భావాలు మరొకరికి నచ్చాయి. అందుకే ఈ నిర్ణయానికొచ్చాం."

"ఆమె కెవరేనా వున్నారా?"

"తండ్రి లేడు. తల్లి సుధేష్ణాదేవి. ఎంతో మంచిది. ఆమెకి కులమత భేదాలుల్లేవు. అందరి ఆమోదమూ లభించింది. కాని వెధవ విధి మమ్మల్నిలా దూరం చేసింది. అందుకే అంటారేమో, దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వడని...." భారంగా నిట్టూర్చాడు రమాకాంత్.

"ఆమె ఎలా చనిపోయిందో చెప్పగలరా?"

"వారంక్రితం నాకు జ్వరం వచ్చింది. ఆఫీసుకి సెలవు పెట్టి పడుకున్నాను. వైదేహి ప్రతిరోజూ వచ్చి పలక

రించి వెళ్ళేది. ఆమె చనిపోయేరోజున్నే నేను కొ_త్త తెప్పరిల్లాను.

సాయంత్రం ఇలా వాళ్ళింటికి వెళ్ళాను. వెళ్ళేసరికే వైదేహి మరణించివుంది. సుధేష్ణాదేవి పిచ్చిపట్టిన దానిలా అయిపోయారు. ఇరుగుపొరుగులవల్ల తెల్సింది, ఆమె విషం మ్రింగిందని. టిక్ ట్వెంటీ సీసా ఖాళీగా వుంది!

ఆ రోజు వుదయం నన్ను పలకరించాటానికి వచ్చి నప్పుడు 'బగ్స్' బాధ ఎక్కువగా వుందని, డాల్ఫ్ గాని, టిక్ ట్వెంటీకాని తీసుకుపోవాలని నాతోకూడ చెప్పింది.

ఆ రోజు మధ్యాహ్నం భోజనానంతరం మందు స్ప్రే చేసిందని యిరుగుపొరుగు వాళ్ళు చెప్పారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని కూడ తెలీని అమాయకురాలు కాదు వైదేహి. మా పెళ్ళికి ఏ అడ్డంకాలూ లేవు. అందరూ ఒప్పుకున్నారు. మరి ఆమె చనిపోవటానికి.... అయ్‌మీన్ సూయిసైడ్ చేసుకోటానికి కారణమేమిటి?"

"ఆమె కెవరేనా శత్రువులున్నారా!...."

"అక్కడికే వస్తున్నాను. ఆమె ఆత్మహత్య చేసుకో లేదనుకుందాం. అలాంటప్పుడు మరెవరో ఆమెను చంపి వుండాలి. అలాంటవకాశం మరెవరికుంటుంది? ఆమె, లేదా ఆమెని నాకంటే ముందెవరేనా ప్రేమించివుంటే ఆ వ్య_క్తి హత్యచేసి వుండొచ్చనుకోవచ్చు. కాని ఆమె ఎవర్నీ ప్రేమించలేదు. ప్రేమ అనే పదానికి అర్థం తొలి సారిగా మా స్నేహంలో మేమే తెల్సుకున్నాం...."

"....ఆల్‌రైట్ మిస్టర్ రమాకాంత్! రేపే బయలుదేరి షహబాదు వస్తాను...."

"సార్! క్షమించండి. ఇందులో మూడో హస్తం వుందనే నా అనుమానం. అందుకే మీతో నేను రావటం లేదు. అంతేకాదు. మీరు డిటెక్టివ్‌లని అనుమానం రాకుండా "డాక్టర్ అంబేద్కర్" అనే పేరుతో రండి. సికింద్రాబాద్ టు గుంటకల్ ఎక్స్‌ప్రెస్ ఉదయం ఏడు—ఏడున్నర మధ్యకాలంలో గుంటకల్ చేరుతుంది. ఓ గంటకల్లా మద్రాస్ టు బొంబే మెయిల్ ప్లాట్‌ఫామ్ నెంబర్ టూ మీదికొస్తుంది. మీకోసం ఓ ఫస్ట్‌క్లాస్ కంపార్ట్‌మెంట్ ఎదురు చూస్తూంటుంది. చూసే వాళ్ళకి ఓ డాక్టర్‌గా మీరు కన్పిస్తే చాలు."

"మొత్తానికి డిటెక్టివ్ రచయిత నన్పించుకున్నారు" ప్రశంసాపూర్వకంగా అన్నాడు డిటెక్టివ్ జలంధర్.

పేలవంగా నవ్వాడు రమాకాంత్.

2

మద్రాస్ టు బొంబే మెయిల్ 'వాడి' స్టేషన్‌లో ఆగింది.

వాడిపోయిన ముఖంతో క్రిందకి దిగాడు డాక్టర్ అంబేద్కర్.

అతనికి దాదాపు నలభై అయిదేళ్ళుంటాయి. గోధుమ రంగు తల వెంట్రుకలు. గులాబివర్ణపు దేహఛాయ. వయసుని తెలిపే ముడుతలు పడ్డ ముఖం. రిమ్‌లెస్ కళ్ళజోడు. పిల్లిగెడ్డం. నోట్లో వెలుగుతోన్న పైపు. బ్రౌన్‌కలర్ సూటు. చేతిలో వంకీకర్ర. కుడికాలు బెణికితే మనిషి ఎలా నడుస్తాడో అలా నడుస్తాడు.

చూసే ప్రతివాడికీ అతనిపై పరిచయం లేకుండానే సదభిప్రాయమూ, గౌరవభావమూ కలిగించేలావుంది అతని ఆకారం.

క్యాంటీన్ వద్దకెళ్ళి కాఫీ త్రాగాడు. జేబులోంచి రెడ్ విల్స్ తీసి పైపులో అంతకుముందే వెల్గించబడి అంత్య దశకొచ్చిన సిగరెట్ ని పారేసి కొత్త సిగరెట్ ని అమర్చు కొని వెల్గించుకున్నాడు అంబేద్కర్.

నెమ్మదిగా నడుస్తోన్న డాక్టర్ అంబేద్కర్ కాళ్ళు అప్రయత్నంగా ఓ చోట ఆగిపోయాయి. దగ్గరగా వెళ్ళి చూశాడు.

అక్కడో పెద్ద ఫ్రేమ్‌లో దాదాపు పాతికపైగా ఫొటోలు అతికించబడి వున్నాయి. అవన్నీ మూడు భాగాలుగా విభజించబడి ఒక్కొక్కదాని పైభాగంలో 'దొంగలు', 'పిక్ పాకెటర్స్', 'అనుమానితులు' అని యింగ్లీషులో వ్రాయబడి వుంది.

వాటన్నిటినీ ఒక్కసారి శ్రద్ధగా పరిశీలించాడు డాక్టర్ అంబేద్కర్. అక్కడినుండి నేరుగా బుక్‌స్టాల్‌వైపు నడిచాడు.

మెయిల్ 'వాడి' స్టేషన్‌లో దాదాపు అరగంటసేపు ఆగుతుంది. మద్రాస్ టు వాడి కంపార్ట్‌మెంట్‌ని వాడి స్టేషన్‌లో మరో లైనుపై వదిలేసి మిగిలిన నాలుగైదు కంపార్టుమెంట్సునీ మిగత ట్రెయినుకి అతికించటానికి అదే లైనుపై వెనక్కి వస్తోంది. అతికించిన తర్వాత కోల్ యింజన్ విడిపోతుంది. ఆ తర్వాత కదుల్తుంది మెయిల్.

పెర్రీ మాసన్ రచించిన ఓ యింగ్లీష్ డిటెక్టివ్ నవలతోపాటు అక్కడే సీతాఫలాలు అమ్ముతోన్న ఓ ముసలావిడ దగ్గరికెళ్ళి రెండుపళ్ళు కొన్నాడు డాక్టర్ అంబేద్కర్. తన కంపార్టుమెంటు ఎక్కి పండ్లు తింటూ కూర్చున్నాడు.

అయిదు నిమిషాలు గడిచాక ట్రెయిన్ కదిలింది. మరో అయిదు నిమిషాల్లో అతను పండ్లు తినటం పూర్త యింది. చేతులు కడుక్కోటానికని లావెట్రీ దగ్గరికెళ్ళి తలుపు తెరిచాడు. అంతే....

స్తంభించిపోయాడు డాక్టర్ అంబేద్కర్!!!

ఎదురుగా....

ఓ వ్యక్తి చచ్చి చట్టలా పడున్నాడు! అతని గుండెల్లో పిడివరకూ దిగిన కత్తి!! అప్పుడప్పుడే చంపబడ్డట్టుంది- గుండెలోంచి యింకా చుక్కలు చుక్కలుగా కారుతోనే వుంది రక్తం!!

'అతనెవరు? ఎప్పుడొచ్చాడిక్కడికి? ఎవరు చంపారు? ఎందుకు?? తనసేదైనా చెయ్యటానికొచ్చాడా? అలా అయితే అతన్ని చంపిన వాడు తనను కలవాలి, ఎందుకు కలవ లేదు? అయితే....' ఆలోచిస్తోనే శవంవేపు మరోసారి చూశాడు డాక్టర్ అంబేద్కర్.

అతడు-యువకుడు! నీలంరంగు టెరికాట్ ప్యాంట్ మీద ఎర్రని టెరిలిన్ స్లాక్ ధరించాడు. కాస్త నల్లగా వున్నాడు. చేతికి రిస్టువాచీ. కాళ్ళకి ట్రాట్ చెప్పులు. రక్తంతో తడిసిపోవటంతో అంగీ మరింత ఎర్రబడి శరీ రానికి అతుక్కుపోయింది.

కోటుజేబులో గ్లోవ్స్ తీశాడు డాక్టర్. చేతులకి తొడు క్కుని శవం ప్యాంటు జేబులు తడిమాడు. ఏదో కాగితం దొరికింది. జేబులో పెట్టుకున్నాడు.

జేబులోంచి సిగార్ లైటర్ తీసి శవానికి కాస్త దూరంలో పెట్టి ఓ చిన్న బటన్ నొక్కాడు. తర్వాత లైటర్ జేబులో వేసుకొని గ్లోవ్స్ తీసి చేత్తో పట్టుకొని తలుపుదగ్గరికొచ్చి బయటకు చూశాడు.

షహాబాద్ స్టేషన్....ఓ నిమషంలో ట్రెయిన్ ఆగేంత దూరంలో వుంది!!!....గ్లోవ్స్ జేబులోకి దూర్చాడు.

'తనిప్పుడేం చేయటానికీ లేదు. ఇక్కడ ఏం చెయ్యటానికి ప్రయత్నించినా తను ఫలానా అని తెల్సిపోతుంది. అలాగని చూస్తూచూస్తూ శవాన్ని గాలికొదలలేదు. ఏం చెయ్యాలి?....ఏం చెయ్యాలి?!'

ఆలోచనల్లో వుండగానే స్టేషన్ వచ్చేసింది.

తన కంపార్ట్‌మెంట్ కాస్త వెనక భాగాన వుండటంతో ప్లాట్‌ఫాంకి చాలా వెనుకగా వుండిపోయాడు అంబేద్కర్. అయినా ఆలస్యం చెయ్యలేదతను. సూట్‌కేస్ చేతబట్టుకొని వెంటనే దిగాడు.

కుంటుతోన్నా దాదాపు పరిగెత్తినంత వేగంగా నడిచాడు. నేరుగా 'స్టేషన్ మాస్టర్' అనే బోర్డు తగిలించబడి వున్న గదిలోకి దారి తీశాడు. రెండు నిమిషాల తర్వాత బయటికొచ్చాడు.

3

"హలో మిస్టర్ రమాకాంత్!" గట్టిగా అంటూ చేయి వూపాడు డాక్టర్ అంబేద్కర్.

అతని దగ్గరగా వచ్చి అతన్ని నమ్మలేనట్లుగా చూశాడు. రమాకాంత్. "ఆప్....!!?"

"....జీహాఁ....మై డాక్టర్ అంబేద్కర్ హూఁ...."

"ఓహో...." ఆనందం పట్టలేక 'షేక్'హ్యాండిచ్చాడు రమాకాంత్.

ఇద్దరూ బయటపడ్డారు.

"మిమ్మల్ని గుర్తేపట్టలేకపోయాను. ఆకారమూ వేషభాషలే కాకుండా కంఠధ్వని కూడా మారిపోయింది!!!"

నమ్మలేనట్టు చూశాడు రమాకాంత్ అతని వేపు.

"దిసీస్ నథింగ్ బట్ మేకప్! యిక కంఠస్వరంలో మార్పంటావా! ఆ మాత్రం లేకపోతే ఈ వృత్తిలో ఎందుకూ పనికి రాము...." అన్నాడు అంబేద్కార్ చిరు నవ్వుతో.

"పదండి. కాలనీ బస్సు అదే. నేరుగా మన యింటి దగ్గరికి తీసుకువెడుతుంది...." స్టేషన్ కాంపౌండులో ఆగివున్న బస్సులో డాక్టరుతోపాటు ప్రవేశించాడు రమాకాంత్.

వారి సంభాషణ యింగ్లీష్, హిందీ భాషలో సాగు తోంది.

కాసేపయ్యాక బస్ బయలుదేరింది.

షహబాద్ సిటీకాదు. టవున్ అనవచ్చు. చిన్నచిన్న మట్టిరోడ్లతో చాలా భాగం పడిపోవటానికి సిద్ధంగావున్న చిన్నయిండ్లతో చూడటానికది ఓ పెద్ద పల్లెలా కన్పి స్తుంది. అక్కడ భూమిలో రాతిపొరలు ఎక్కువవుండటం మూలాన యిండ్లపై పెంకులకు మారుగా రాతి పలకలు పేర్చబడివున్నాయి.

"వండర్‌ఫుల్! షహబాదు అంటే ఏదో పల్లెటూరను కున్నాను. వూరు చూస్తే అలా వున్నా కాలనీ మాత్రం హైదరాబాదుని గుర్తుకి తెస్తోంది సుమా!" ఆశ్చర్యంగా అన్నాడు అంబేద్కార్.

"ఇక్కడ సిమెంట్ ఫ్యాక్టరీ, వాళ్ళు కట్టించిన ఈ కాలనీ వున్నందుకే మేం వుండగలుగుతున్నాం...."

"యస్....యస్....అర్థమౌతోంది. వూరికి దాదాపు సంబంధం లేనట్టుగా యిక్కడే ఎ. సి. సినిమా, దేవా

లయం, మసీదు, చక్కని సిమెంటురోడ్డు, మార్కెట్టు, చూడటానికిదో ప్రత్యేకమైన నగరంలా వుంది" అన్నాడు అంబేద్కర్.

రమాకాంత్ వుంటోన్న యిల్లు....అప్‌స్టెయిర్స్ లేక పోయినా ఓ చిన్న బంగళాలా కన్పిస్తుంది. ఇంటిముందు గళ్ళ తడకలతో కట్టిన కాంపౌండ్. లోపల రకరకాల పూల, పండ్ల మొక్కలు. నిలువెత్తున పెరిగిన బొప్పాయి, అరటిచెట్లు. చూడటానికదో చిన్న తోటలా కన్పిస్తుంది.

అతన్ని లోపలకి తీసుకుపోయాడు రమాకాంత్. తల్లి దండ్రులకి ఓ స్నేహితుడిగానే పరిచయం చేశాడు. స్నానం, టిఫిన్, కాఫీ ముగించాక తన గదిలోనికి తీసుకు వెళ్ళాడు.

ఆ గదిలో రకరకాల పుస్తకాలు, తెల్ల పేపర్లు, పిరా బుడ్లు, సరైనచోట్ల అమర్చబడి వున్నాయి. సీలింగ్ ఫ్యాన్ తిరుగుతోంది. గదిలో ఓ మూల మంచం, దాని ప్రక్కగా కుర్చీలు, టేబులు, టీపాయ్ వున్నాయ్.

"పూర్తిగా అలసిపోయారు. నా స్వార్థంకోసం మిమ్మల్ని ఈరోజునుండే మొదలెట్టమని అడగన్నేను. రేపుదయంనుండి ప్రారంభించవచ్చు పరిశోధన. ఈ రోజు పూర్తిగా రెస్ట్ తీసుకోండి.

ఆ ర్యాక్‌లో పుస్తకాలున్నాయ్. నేను రాసినవికూడ అందులోనే వున్నాయ్. బోర్‌కొడితే చదువుకోండి. మీ కోసం పర్మిషన్ తీసుకొని వచ్చాను. ఇంకా ఓ అరగంట వుంది డ్యూటీ. మీకేం కావాల్సి వచ్చినా మా పేరెంట్స్ వున్నారు. ఇది మీ యిల్లనుకోండి...." చెప్పేసి వెళ్ళి పోయాడు రమాకాంత్.

అలసటగా మంచంపై నడుం వాల్చాడు డాక్టర్ అంబేద్కర్.

4

"అమ్మాయ్ వైదేహీ!" గట్టిగా పిలిచాడు డాక్టర్.

"ఎవరూ....?" అంటూ వచ్చిందో నడి వయస్కురాలు.

"మీరు వైదేహి మదర్ అనుకుంటాను."

"అవును. మీరు...."

"నన్ను అంబేద్కర్ అంటారు. రమాకాంత్ నా శిష్యుడు. అప్పుడప్పుడూ నాకు వుత్తరాలు వ్రాస్తుంటాడు. వాటిలో మీ అమ్మాయిని గురించి వ్రాసేవాడు. బొంబే వెడుతూ వాణ్నోసారి చూసిపోదామని వచ్చానమ్మా! ఇంటి కొస్తే ఆఫీసుకెళ్ళాడని తెల్సింది. అందుకని ఇలా వచ్చాను. పెళ్ళికి రాగలనో లేనో. ఓసారి అమ్మాయిని చూసిపోదామని...."

"లోపలికి రండి...." ఆమె కంఠం రుద్ధమైంది. కళ్ళలో నీళ్ళు తిరిగాయ్.

"అమ్మాయేదమ్మా?"

"అమ్మాయి చనిపోయి యివ్వాల్టికి నాలుగో రోజు బాబూ!" దుఃఖంతో ఆమె కంఠం పూడుకుపోయింది.

"అయ్యయ్యో! అదేమిటమ్మా! పదిరోజుల క్రితమైతే జాబు వ్రాశాడు, త్వరలో వాళ్ళిద్దరికీ వివాహం కాబోతున్నట్టు....అంతలోనే ఈ ఘోరం ఏమిటి?"

"అదంతా నా ప్రారబ్ధం నాయనా! వున్న ఒక్క పిల్ల పెళ్ళి కళ్ళతో చూసే అదృష్టం నాకు దక్కకుండా చేశాడా భగవంతుడు."

"చనిపోవటానికి కారణమేమిటమ్మా....? మీరుకాని, రమాకాంత్ తల్లిదండ్రులుగాని ఈ పెళ్ళికి అభ్యంతర...."

"ఏ తల్లి అయినా తన కూతురు సుఖపడాలనే కోరుకుంటుంది అంబేద్కర్‌గారూ! రమాకాంత్‌ని చేసుకుంటానంది. వాళ్ళ కులంవేరు-మన కులంవేరు ఎలా వీలవుతుంది అన్నాను. కాని చేసుకుంటే అతన్నే చేసుకుంటానని భీష్మించుకూర్చుంది. సరేనన్నాను.నాకు నా కూతురు సుఖం ముఖ్యం. అంతా సంతోషించారు. ఆఖరుకి దాని కోరికా, నా కోరికా తీరకముందే మృత్యుదేవత దాన్ని కబళించింది. నన్ను శోకసాగరంలో ముంచి అది వెళ్ళిపోయింది...."

"మీ అమ్మాయిని ఎవరేనా బెదిరించటంకాని, దేనికైనా మీ అమ్మాయి భయపడటంకాని, కొన్ని రోజులుగా ముభావంగా వుండటంకాని జరిగిందా?"

"....అవును అంబేద్కర్‌గారూ! దాదాపు నెల రోజుల నుండీ వైదేహి ఏదో పోగొట్టుకున్నదానిలా మజ్జుగా కన్పించేది. కారణం అడిగితే చెప్పిందికాదు. మీరు వూహించింది నిజం....ఆమె ముఖంలో కాస్త ఆశ్చర్యం గోచరించింది."

"ఈ అబ్బాయి మీకు తెల్సా?" కోటు జేబులోంచి ఓ చిన్నసైజు ఫొటో తీశాడు అంబేద్కర్.

"తెలీకపోవటం ఏమిటి? ఇతను మా కాలనీలోనే వుంటోన్నాడు. 'వాడి' సిమ్మెంటు ఫ్యాక్టరీలో పనిచేస్తోన్నాడు.... పేరు రమణ."

"ప్రతిరోజూ వస్తూ పోతూ వుంటాడా?"

"అవును, వాళ్ళన్నయ్యా యిక్కడి ఎ. పి. పి. ఫ్యాక్ట

రీలో పనిచేస్తోన్నాడు. అతనేమో అక్కడ. ఇంకా పెళ్ళి కాలేదు. క్వార్టర్స్ యిస్తామన్నారు. కాని అతనికి వంట రాదు. అందుకని యిక్కడకే వస్తూ పోతూ వుంటాడు. సీజన్ టికెట్ తీసుకున్నాడు."

"ఈ అబ్బాయికీ మీ అమ్మాయికీ...."

"ఓ అన్నా చెల్లెలి మధ్యవుండే అనుబంధం వుంది. వైదేహి అంటే ప్రాణం యిస్తాడా అబ్బాయి."

"థాంక్స్. మరొక్కమాట...."

"అడగండి...."

"మీ అమ్మాయి గది ఒక్కసారి చూడనిస్తారా నన్ను....?!"

"అంబేద్కర్‌గారూ! మీరు...." ఆశ్చర్యపోయింది సుధేష్ణాదేవి.

"నేనెవర్నో మీకు త్వరలోనే తెలుస్తుంది. నాపై మీకు అనుమానం లేకపోతే మీ అమ్మాయిగది చూపండి" ఆశ్చర్యంనుండి తేరుకోకముందే అప్రయత్నంగా ఓ గది కేసి వ్రేలుపెట్టి చూపించింది సుధేష్ణాదేవి.

5

సాయంత్రం వరకూ ఎ.పి.పి. కాలనీ అంతా తిరిగాడు డాక్టర్ అంబేద్కర్. అతని గుండెలపై బరువు దించేసి నట్టుగా ఫీలయ్యాడు. అయిపోయింది. ఇంకో అనుమానం మాత్రమే వుందతనికి. అది కాస్తా తీరిపోతే తను హంత కుణ్ణి కనుక్కున్నట్టే—

ఆలోచిస్తోనే దూరంగా రమాకాంత్ దాదాపు పరిగెడు తోన్నంత వేగంగా రావటం గమనించాడు. తనని చూడ గానే ఒక్క ఉదుటున దగ్గరికి వచ్చిపడ్డాడు రమాకాంత్.

"సార్....సార్! నన్నెవరో బెదిరిస్తోన్నాడు. తరుము

తోన్నాడు. ఏమార్చి యిలా వచ్చాను. పదండి. త్వరగా యింటికి పోదాం...."

"ఏమిటి? ఏమైంది? ఎవరతను? నిన్నెందుకు వెంబడించాడు? నిన్ను బెదిరించాల్సిన అవసరం అతని కెందుకు వస్తుంది??"

"ఏమో! నాకు అయోమయంగావుంది. ముందింటికి వెడదాం పదండి....??"

ఇద్దరూ కల్సి యిల్లుచేరారు.

"....ఇప్పుడు చెప్పు రమాకాంత్! అసలు జరిగిందేమిటి?" సౌమ్యంగా అన్నాడు డాక్టర్ అంబేద్కర్.

"నేను.... నేను ఎవర్నో హత్యచేశానట, ఒప్పుకోమని ఒకటే వేధిస్తున్నాడు...." ముఖానికి పట్టిన చెమటల్ని తుడుచుకున్నాడు రమాకాంత్.

"అంతేకదా! ఒప్పుకుంటే పోలా??"

"ఎందుకొప్పుకోవాలి??"

"హత్య చేసింది నువ్వే కాబట్టి!!!" గంభీరంగా పలికింది డాక్టర్ కంఠం.

"ఏమిటి మీరంటున్నది?"

"యింకా అర్థంకాలేదా?"

అయోమయంగా డాక్టర్ కేసి చూస్తోన్నాడు రమాకాంత్.

"మిష్టర్ రమాకాంత్! బుకాయించి లాభంలేదు. నిన్ను అరెస్ట్ చెయ్యాల్సి వస్తోంది. తప్పించుకోజూడకు ..." జేబులోంచి రివాల్వర్ తీశాడు డాక్టర్ అంబేద్కర్.

యింతలో రమాకాంత్‌ని బెదిరించిన వ్యక్తి అక్కడికి రానే వచ్చాడు. అతని చేతిలో మరో పిస్తోలుంది!!

"ఎవరు మీరు? చెయ్యని నేరానికి ఎందుకు నన్ను అనుమానిస్తోన్నారు?" కోపంగా చూశాడు రమాకాంత్.

"ఋజువు చేస్తాను. డిటెక్టివ్ జలంధర్ని నేను. డాక్టర్ అంబేద్కర్ నా అసిస్టెంట్ శ్రీనివాస్!!!"

"ఆఁ....??"

"ఎస్ మిస్టర్ రమాకాంత్....నువ్వు నా దగ్గరికొచ్చి నా సహాయం కోరావు. మారువేషంలో నువ్వు సూచించిన పేరుతో శ్రీనివాస్‌ని పంపించాను. నువ్వు నాతో చెప్పిన వివరాలు చెప్పి నువ్వటు వెళ్ళగానే యిటు వచ్చిన శ్రీనివాస్‌ని పంపాను నీ వెనకే. అతను నిన్ను చూసి వచ్చి వేషం మార్చుకున్నాడు నిన్ను గుర్తించటంకోసం.

"నేను నిన్ను ఫాలో చేశాను. అయితే నువ్వు 'వాడి' సిమెంట్ ఫ్యాక్టరీ కెందు కెళ్ళావో నాకర్థం కాలేదు. కొత్త వాణ్నని నాకు ప్రవేశం లభించలేదు. నేనెవర్నో చెప్పి క్షణంలో లోపలికి రాగలను. కాని నీ వాళ్ళెవరో పైవాళ్ళెవరో నాకు తెలీదు. తెల్సుకునేంత వ్యవధి లేదుకూడ....

"ఎంతోసేపు ఎదురు చూశాను. నువ్వు రాలేదు. షహాబాదు కొచ్చి మీ యింటి ప్రాంతాల్లోనే తిరగసాగాను...."

"ఆ తర్వాత నేను చెబుతాను...." డాక్టర్ వేషాన్ని తొలగిస్తూ అన్నాడు శ్రీనివాస్. "వాడి స్టేషన్‌లో నువ్వు రమణని చంపావ్! అది నేను చూసి ఈ వూరి స్టేషన్‌లో స్టేషన్ మాస్టరుకి చెప్పాను. ఆ కంపార్టుమెంటుని సీల్ చెయ్యమనీ, గుల్బర్గ స్టేషన్‌లో క్రయింబ్రాంచ్ యిన్స్పెక్టర్‌కి ఈ విషయం ఫోనుద్వారా తెలియపరచి శవాన్ని అప్పగించమనీ....

"ఉదయమే వూళ్ళోకి వెళ్ళి ఓ స్టూడియోలో నిన్న రాత్రి శవాన్ని నేను తీసిన ఫొటోని డెవలప్ చేయించాను. దాన్ని రమణగా వైదేహి తల్లి గుర్తించారు.

"వైదేహి గది వెదికాను. ఆమె తన డైరీలో రమణ చెప్పిన విషయాలు వ్రాసుకుంది.

"యిక్కడికి రాకముందు నువ్వు 'వాడి' ఏ.పి.పి. ఫ్యాక్టరీలో పనిచేశావు. అక్కడ ఓ అమ్మాయిని యిలాగే ప్రేమించి ఆమె శీలాన్ని హరించావు. వున్నట్టుండి రాగిణి మాయమయ్యేసరికి అక్కడ ఎంక్వయరీ బయలుదేరింది. అక్కణ్ణుంచి యిక్కడికి బదిలీ చేయించుకున్నావు.

"ఎర్రగా బుర్రగా వున్నావని, కథలు వ్రాస్తావని అమాయకురాలు వైదేహి నీపై తన మనసు పారేసుకుంది. ఆమెనీ వంచించాలని చూశావు.

"రమణ వైదేహిని చెల్లెలితో సమంగా చూస్తున్నాడు. నువ్వక్కడ వుండగా రాగిణితో నీ ప్రేమ కలాపాలు స్వయంగా చూశాడు. వైదేహికూడ అలా బలి అయిపో తుందని భయపడ్డాడు. మొదట వైదేహి నమ్మలేదు. కాని నెలక్రితమే ఆమెలోకూడ అనుమానం కల్గింది.

"ఆ విషయం నీకు తెల్సింది. రమణని బెదిరించావు. ఆ విషయం రమణ, వైదేహితో చెప్పాడు. నువ్వంటే నిరసన కల్గిందామెకి.

"రమణపై పగబట్టావు నువ్వు. అతను డిటెక్టివ్ సాయం కోరవచ్చుననే భయంతో ఆతన్ని చంపావు. నువ్వో సారి రాసిన బెదిరింపు వుత్తరం రమణజేబులో చూశాన్నేను. రాత్రి నీ కథలు తీసి చదివాను. చూస్తూండగా నీ చేతి రాత గల ఓ స్క్రిప్టు నా కంటబడింది. దాన్ని చూస్తే రమణకి వ్రాసిన వుత్తరంలో అక్షరాలు మార్చటానికి నువ్వెంత శ్రమ పడ్డావో బోధపడింది.

"రాత్రే బాస్ నన్ను కలిశారు. ఆయనకి విషయాలన్నీ

విపులీకరించాను. అందుకే బాస్ నిన్ను బెదిరిస్తోన్నట్టుగా తరిమారు. నువ్వు అనవసరంగా భయపడి నిన్ను నువ్వే పట్టిచ్చుకోవడానికి ఒక విధంగా కారణమయ్యావ్. వైదేహినెలా చంపావ్ చెప్పు...." గద్దించాడు శ్రీనివాస్.

"....నాపై వైదేహికి అనుమానం బలపడింది. అన్ని ఏర్పాట్లూ అయ్యాక నన్ను చేసుకోనంది వైదేహి. నాకు జ్వరం వచ్చినట్లు నటించి సెలవుపెట్టాను.

నాకు దక్కని వైదేహి ఎవరికీ దక్కకూడదని పథకం వేశాను. ఆపిల్స్ తెచ్చి యిస్తూండేది ఆమె. చనిపోయే రోజు నల్లులబాధ ఎక్కువైందని, టిక్ట్వెంటీ కావాలని చెప్పటంతో నా పథకానికి రూపం కల్పించుకున్నాను.

"ఆమె ఆఫీసుకి వెళ్ళగానే నేను ఆపిల్స్ కొన్నాను. నేనూ ఓ నల్లులమందు బాటిల్ కొని సిరంజితో ఆపిల్‌లోకి మందు ఎక్కించాను. ఆ పండుని బలవంతంగా ఆమెకిచ్చి చంపాను. వైదేహి మరణించింది.

"రమణ మిమ్మల్ని కాని, మరే డిటెక్టివ్‌ని కాని కల్సి నా విషయం చెబుతాదేమోననే భయంతో, ఈ నేరం నా మీదికి రాకూడదనే స్వార్థంతో నేనే ముందు మిమ్మల్ని కల్సి వైదేహి మరణించిందని తెలియజేశాను. హంతకుడు మరెవరో నన్నట్టుగా నమ్మించాను. అయినా...."

నేరస్థుడిగా వంచిన తల నెమ్మదిగా ఎత్తుతూ జలంధర్ వేపు చూశాడు రమాకాంత్.

"స్వార్థానికి సంకెళ్ళు తప్పవు రమాకాంత్! నువ్వు డిటెక్టివ్ నవలిస్టువి. కంచే చేనుమేసినట్లుంది నువ్వు చేసిన పని...." గంభీరంగా అన్నాడు డిటెక్టివ్ జలంధర్.

రమాకాంత్ తల వాడిపోయిన తోటకూర కాడలా క్రిందకి వాలిపోయింది!!!

□□□

తండ్రీ కొడుకుల అనుబంధం!

యస్. గీతారాణి

పోలీస్ వెంకటస్వామి తన ఇంటి అరుగుమీద కూర్చొని బీడీ త్రాగుతున్నాడు.

తెల్లటి గ్లాస్కో పంచె, దానిమీద తెల్లటి షర్ట్ వేసుకొన్నాడు.

ముఖంలో అక్కడక్కడ పడ్డ ముడతలు. కొద్దిగా నెరపిన జుత్తు అతని వయసు నలభై వుండవచ్చని చెప్పక చెప్తున్నాయి.

వెంకటస్వామి తనవృత్తిని అపురూపంగా చూసుకొంటాడు. ఆ వృత్తి తనపాలిట ప్రత్యక్ష దైవమని భావిస్తాడతను.

న్యాయానికి ఎంతో విలువనిస్తాడు. లంచాలు పుచ్చుకోవడమంటే వెంకటస్వామికి కోటి నాగులు చుట్టుకొన్నట్లు అనిపిస్తుంది.

హత్యలు చేసేవాళ్ళంటే అతనికి చెప్పలేనంత అసహ్యం.

వెంకటస్వామిని చూస్తే చాలా మందికి అభిమానం, గౌరవం, వున్నాయి. నీతి, నిజాయితికి మారు పేరు వెంకటస్వామి అని ఎంతో మంది అతని ముందూ, వెనుక అంటుంటారు.

వాళ్ళ మాటల్ని విన్నప్పుడల్లా ఆ పేరే తనకు శాశ్వతంగా నిలిచిపోతే చాలను కొంటాడతను.

వెంకటస్వామి చుట్ట పూర్తిగా కాల్చటమయ్యాక, ఇంట్లోపలకి వెళ్ళిపోదామని లేవబోయాడు.

అంతట్లో ఒక కోయవాడు వచ్చాడు అక్కడికి.

వెంకటస్వామిని చూసి, "దండాలు బాబయ్యా" అని అన్నాడు వినయంగా.

అతను అలవాటు ప్రకారంగా ప్రతి నమస్కారం చేసేసాడు.

"తమరి సేతిని సూపించుకోండి బాబయ్యా. జరిగింది జరిగినట్టు, జరగబోయేది జరిగేటట్టు సెప్తాను."

కొండవాడు, వెంకటస్వామికి కొద్దిదూరంలో కూర్చుంటూ అన్నాడు.

"నాకు ఏముందయ్యా చెప్పటానికి, నా జాతకం నాకు తెల్సులే" వెంకటస్వామి చిద్విలాసం చిందించాడు.

"అలా అనకు స్వామి, నీ రేఖలు నీకెట్టా తెలుస్తాది."

"నారేఖ నాకే తెలియనప్పుడు, నా రేఖ నీకెలా తెలుస్తుంది?"

"మాకు తెలియనిది లేదు స్వామీ. నా మాట నిజమో కాదో మీకే తెలుస్తాది. మీ సేతిని సూపించుకోండి బాబయ్యా."

"ఏం తీసుకొంటావు?"

వెంకటస్వామి వాడిని తొందరగా వదిలించుకొంటే మంచిదనుకొంటూ అలా అడిగాడు.

"నా మాటలు నిజమైతే మీరేమిచ్చినా పుచ్చుకొంటాను. అబద్ధమైతే వట్టిచేతులతో ఎల్లిపోతాను."

వెంకటస్వామి తన కుడిచేతిని కోయవాడికి అందించాడు.

కోయవాడు అతని చేతిని పది నిముషాలు పరీక్షగా చూసాడు.

అలా చూస్తున్న వాడి కనుబొమ్మలు ముడిపడ్డాయి.
వాడిముఖభావాలు గమనిస్తున్న వెంకటస్వామి—
'ఎలావుంది నా చేతిరేఖ?' అని ప్రశ్నించాడు.
అతడి గొంతులో ఆతృత తొంగిచూస్తోంది.

"బాబయ్యా! వున్నమాట చెప్తే కోపం తెచ్చుకోరుగా" అని అడిగాడు.

"ఉన్నది చెప్తేనే కదయ్యా మీ జోస్యాన్ని నమ్మేది" వెంకటస్వామి మందహాసం చేస్తూ అన్నాడు.

"బాబయ్యా తమరు...."

"ఆఁ నేనూ?"

"తమరు .ఆ క్రిష్ణ భగవానులవారి జనమ తలాన్ని సూస్తారు."

వెంకటస్వామి పెద్దగా నవ్వాడు.

"నేను పోలీసునయ్యా బాబూ, రోజూ జైలు చూస్తూనే వుంటాను" అని మరోసారి నవ్వాడు.

"నేను తమరు తమ వృత్తితో సూస్తారని చెప్పటం లేదు బాబయ్యా!"

"మరీ?"

వెంకటస్వామి ముఖం అదోలా పెట్టేసాడు.

అతనిలో శరీరమంతటా ఆవేశం జరజరా ప్రాకే స్తున్నది.

"మీరు ఒక తప్పుచేసి జైలు కెళతారు. ఆ తప్పు ఏటంటే...." ఇంకా కోయవాడు తన మాటల్ని పూర్తి చేయలేదు.

వెంకటస్వామి వాడిమీదకు తారాజువ్వలా లేచాడు.

"వెధవా! నన్ను గురించి ఇలా చెప్పటానికి నీకు ఎన్ని గుండెలు వుండాలిరా, నేను ఎవడి ననుకొంటు న్నావురా! నీతికి, నిజాయితీకి ఆ ప్తుడనైన పోలీస్ వెంకట స్వామిని. జైల్లో వున్న దొంగ వెధవల్ని చూసి అసహ్య పడతానే. అలాంటిది నాకు జైలు కెళతానని జోస్యం చెప్తావురా?"

వెంకటస్వామి పెద్దగా గొంతు చించుకు అరవటంతో ఇంట్లో వున్న అతని కొడుకు శివం ఖంగారుగ బయటకి వచ్చాడు.

అతనేకాదు, ఇంకా ఆ చుట్టుప్రక్కల ఇళ్ళవాళ్ళు కొందరు అక్కడకు వచ్చారు.

"ఏమైంది నాన్నగారూ!"

శివం, తండ్రి ఆవేశానికి ఆశ్చర్యపోతూ ప్రశ్నించాడు.

కొడుకును చూడగానే వెంకటస్వామి మరింతగా రెచ్చి పోయాడు.

"చూడరా శివం, వీడు ఎలా పేలుతున్నాడో? నేను ఏదో తప్పు చేస్తానట. తప్పుచేసి జైలుకు వెళతానట. నువ్వే చెప్పు కలలోనైనా నేను తప్పు చేస్తానా?"

అలా అంటూనే అతను మళ్ళీ కోయవాడిమీదకు వెళ్ళ బోయాడు.

శివం చప్పున తండ్రిని పట్టి ఆపి, "నాన్నగారూ! ఎంతో శాంతమూర్తులైన మీరు అనవసరమైన ఆవేశానికి గురి కావటం మంచిది కాదు" అని, కొండవాడివైపు తిరి గాడు. "ఒరేయ్! నువ్వు ఇక్కడనుంచి వెళ్ళిపో" గద మాయించాడు.

"ఎల్లిపోతాను బాబూ, ఎల్లిపోతాను. కొండదేవర మాలో కొలువుంటాడు. మా మాటలు అచ్చరాల సత్త మౌద్ది."

కోయవాడు సణుగుతున్నట్లు అంటూ అక్కడనుంచి వెళ్ళిపోయాడు.

"వెంకటస్వామిగారూ! జాతకాలను నమ్మమని ఎవరు చెప్పారు? ఆ వెధవలు నోటికి వచ్చినట్లు వాగేస్తారు. నాకు ఒక కొండ వెధవ ముప్ఫైయో ఏట చస్తానని చెప్పాడు. ముప్ఫైకి మరో ముప్ఫై కలిసాయి. ఇంకా పిడిరాయిలా వున్నాను" ఒక ముసలాయన ఈసడింపు పద్ధతిలో అన్నాడు.

"అవును నాన్నా! అన్నీ తెల్సిన నువ్వు పిచ్చి సెంటి మెంట్ పాటిస్తే ఎలా? వాళ్ళు కడుపు నింపుకొందుకు ఏదో ఒకటి చెప్తారు. వాళ్ళ మాటల్ని విశ్వసించటం మనది తప్పు. మీరు తప్పు చెయ్యటమంటే భూమ్యాకాశాలు తల్ల క్రిందులయిపోవటమే. అసలు మీరు వాడి మాటల్ని మనసులో ఎందుకు పెట్టుకొన్నారు? మీరు బాపూ బాటలో నడిచేవారని మీకు తెలుసుగా!" శివం తండ్రివైపు ఆప్యా యతగా చూస్తూ అన్నాడు.

కొడుకు కళ్ళలో మెరుస్తున్న ఆప్యాయతని చూస్తున్న వెంకటస్వామి గుండెలు చల్లబడ్డాయి.

మరేం మాట్లాడకుండా మౌనంగా లోపలకి నడిచాడు.

2

శివం కాళ్ళూ, చేతులూ కడుక్కొని, క్యారియర్ విప్పి, తనకు, తండ్రికి, రెండు కంచాలలో వడ్డించాడు.

ముద్ద కలిపి ప్రేమగా తండ్రి నోటికి అందించాడు.

వెంకటస్వామి కళ్ళు చెమర్చాయి కొడుకు ఆప్యాయతకు.

ఆ తండ్రీ, కొడుకుల అనురాగానికి ఎందరో ఎంతగానో అబ్బుర పడతారు.

కొడుకులుగల తండ్రులు వుంటే శివంలాంటి కొడుకు వుండాలి అని అనుకొంటే, పుడితే వెంకటస్వామిలాంటి వాడి కడుపున పుట్టాలి అని కుర్రాళ్ళు అనుకొంటారు.

ఆ తండ్రీ కొడుకుల అనురాగం అటువంటిది.

శివం తండ్రి కన్నులలో తళ, తళా మెరస్తున్న తడిని చూసి, కలవర పడిపోయాడు.

"ఎందుకు కంట తడిపెట్టుకొంటున్నారు నాన్నా" అని ప్రశ్నించాడు ఆందోళనగా.

వెంకటస్వామి కళ్లు తుడుచుకొన్నాడు.

"ఏంలేదురా శివం. నీ ఆప్యాయత చూస్తుంటే నా కళ్లు చమర్చాయి. నేను దైవాన్ని కోరుకొనేది ఏమైనావుంటే అది నీ ఒడిలో తృప్తిగా కన్ను ముయ్యాలనే."

"నాన్నా!" శివం ఆ మాటల్ని వినలేనివాడిలా బాధగా పిలిచాడు.

"ఏం మాటలు నాన్న ఇవి. ఇలా మాట్లాడి నా మనసు

నొప్పించకండి. నా కళ్ళ ఎదురుగా మీరు ఏమైనా అయితే నేను భరించలేను. ముందుగా నేనే మీ ఒడిలో క...."

వెంకటస్వామి చప్పున కొడుకు నోటిమీద తన చేతిని వుంచాడు.

"వద్దు శివం! ఇలా మాట్లాడకు."

"పోనీ నాన్నా! మీ వుద్యోగ విషయాలు ఏమైనా చెప్పండి. ఈ మధ్య విజృంభిస్తున్న ఎక్స్‌పార్టీని పట్టుకొనేందుకు మీ డిపార్ట్‌మెంట్ చాలా తీవ్రప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆ ప్రయత్నం ఎంతవరకూ ఫలించింది?"

"శివం, ఈసారి ఎక్స్‌పార్టీ దొరికిపోవటం ఖాయంరా."

"ఎలా? ఏదైనా కొత్త పథకం వేసారా?"

"అవును. నీకు ప్రసాదరావుగారు తెలుసుకదా?"

"ఆయన్ని తెలియనివాళ్లు చాలా తక్కువ."

"ఆ ప్రసాదరావుగారు ఒక పేట్ దగ్గర కొన్ని వజ్రాలు కొన్నారట. వాటి ఖరీదు ఐదు లక్షలట. ఆ వజ్రాలతో తన భార్యకు ఒక నెక్లెస్ చేయించాలని చూస్తున్నారు. ఎక్స్‌పార్టీకి ఆయన దగ్గర వజ్రాలు వున్న సంగతి ఎలా తెలిసిందో కాని, ఆయనకి లెటర్ వ్రాసారట."

"ఏమని?" శివం ఆశ్చర్యంగా అడిగాడు.

ఈ నెల ఇరవై అయిదో తారీఖున రాత్రి ఆయనింట్లో వజ్రాలు అపహరిస్తామని. ఎంతమంది పోలీసులని కాపలా పెట్టుకొన్నా తమ పనిని నిర్విఘ్నంగా కొనసాగిస్తామని వ్రాసారట. ప్రసాదరావుగారు ఇనస్పెక్టర్‌గార్కి చూపించారు. ఇనస్పెక్టర్‌గారు చాలా చక్కటి ప్లాను చెప్పారు."

"ఏమిటా ప్లాన్!"

"ఇరవై అయిదో తారీకు రాత్రి ప్రసాదరావుగారి బంగళా వెనుక మా పోలీసులు నలుగురు ముష్టి వాళ్ళ వేషాలలో వుంటారు. ఇనస్పెక్టర్‌గారు మమ్మల్ని బంగళా ముందున్న చెట్ల వారపొంచి వుండమన్నారు.

"ఎక్స్‌పార్టీ వజ్రాల దొంగతనానికి బంగళా ముందు నుంచి వస్తేః మాకు దొరికిపోతారు. వెనుకవైపునుంచి వస్తే ముష్టివాళ్ళ వేషాలలో వున్న మా పోలీసులకి దొరికిపోతారు.

ఒకవేళ ముందున్న మమ్మల్ని. వెనకవున్న మా వాళ్ళని మోసంచేసి. ప్రసాదరావు గదిలోకి ప్రవేశిస్తేః ఆ గదిలో నాలుగు గోడలకు కెమరాస్ అమర్చబడి వుంటాయి. వాటి చుట్టూ పూలు పెట్టేస్తాం కెమెరాలు కనిపించకుండా. కెమేరా మూడేసి నిముషాలకి ఒకసారి క్లిక్‌మంటుంటుంది. దొంగ లోపలకి ప్రవేశించిన దగ్గరనుంచి, వెళ్ళేదాకా ఫోటోస్ కెమెరాలో వుంటాయి. చిటికెలమీద వాడిని పట్టెయ్యవచ్చు.

ఇంకొకటి ఏమంటే, అసలైన వజ్రాలు ఫ్లవర్‌వాజ్‌లో వుంటాయి. నకిలీ వజ్రాలు బీరువాలో వుంటాయి." వివరించాడు వెంకటస్వామి.

"అబ్బా! గొప్ప ప్లానే వేశారే మీ ఇనస్పెక్టర్‌గారు."

"ఆయన గొప్ప మేధావిమరి! దొంగవృత్తి నీచమైనది. ఆ వృత్తిని చేపట్టినవారి పట్ల మేము చాలా కఠినంగా ప్రవర్తిస్తాం. ఒకరిని చంపే హక్కు. ఒకరిని దోపిడీ చేసే హక్కు ఎవ్వరికీ లేదు. ఈ రెండూ చేసేవార్ని వదిలి వెయ్యటం దేశానికే ముప్పు!"

వెంకటస్వామి వుద్రిక్తంగా అన్నాడు.

"అవును నాన్నా! తప్పు చేసిన వాడు శిక్ష అనుభవించి

తీరాలి. దోషుల్ని శిక్షించకపోతే దేశం అల్లకల్లోలమై పోతుంది" శివం తండ్రిని సమర్థించాడు.

శివం ఏనాడూ తండ్రితో వాదించడు. అందుకే కొడుకంటే వెంకటస్వామికి ప్రాణం.

3

శివం టాక్సీ ఎక్కి, తను వెళ్ళవలసిన ఎడ్రస్ చెప్పాడు.

అరగంట ప్రయాణం చేసిన తరువాత టాక్సీ ఒక బంగళాముందు ఆగింది.

శివం మీటరుచార్జి చెల్లించి, బంగళా లోపలికి ప్రవేశించి, కాలింగ్ బజర్ నొక్కాడు.

ఐదు నిమిషాలకు తలుపు తెరుచుకొన్నది.

తలుపు తీసిన వ్యక్తిని చూసి, శివం చిన్నగా నవ్వాడు.

"హలో శివం. బాస్ నీ కోసమే ఎదురు చూస్తున్నారు. ఇంత లేట్ చేసావేం?" ఆ వ్యక్తి శివం లోపలకు రాగానే తలుపు మూసేస్తూ అన్నాడు.

"తొందరగా రావాలనే అనుకొన్నా అయింది కాదు" శివం ఆ వ్యక్తితో నడుస్తూ చెప్పాడు.

ఇద్దరూ హాలు దాటి ఒక విశాలమైన గదిలోకి ప్రవేశించారు.

ఆ గదిలో బాస్, ఇంకా కొందరు వ్యక్తులు కుర్చీలలో ఆసీనులై వున్నారు.

శివం, బాస్‌ని చూసి, విష్‌చేసి, మిగతావాళ్ళని చిరునవ్వుతో పలుకరించి, ఖాళీగా వున్న కుర్చీలో కూర్చున్నాడు.

తలుపు తెరిచిన వ్యక్తి అందరికీ విస్కీ అందించాడు.

అంతా విస్కీ గొంతులో పోసుకొన్నాక శివం వంక చూసారు.

శివం తను తాగిన గ్లాసు బల్లపై పెట్టి, రుమాలుతో పెదవులు తుడుచుకున్నాడు.

"శివం! మీ నాన్న తమ ప్లాన్ చెప్పాడా?" బాస్ ఆత్రంగా ప్రశ్నించాడు.

"బాస్! పోలీసులు చాలా జాగ్రత్తలు తీసుకొన్నారు."

"ఏమిటా జాగ్రత్తలు?"

శివం టేబిల్‌పై వున్న సిగరెట్ ప్యాకట్ అందుకొని, అందులోంచి ఒక సిగరెట్ తీసి, వెలిగించుకున్నాడు.

"బాస్! ప్రసాదరావు బంగళాముందు మా నాన్న, మరి కొందరు పోలీసులు, చెట్లవార మనకోసం దాగి వుంటారు. బంగళా వెనుక భాగాన నలుగురు పోలీసులు మఫ్టి వాళ్ళ వేషాలలో కాపు కాస్తుంటారు. మనం ముందునుంచి వెళితే మా నాన్నవాళ్ళకి దొరికిపోతాం. వెనుకనుంచి వెళితే మఫ్టి వాళ్ళ వేషాలలో వున్న పోలీసులకి దొరికిపోతాం.

అంతేకాదు. ఎలాగో ఒకలాగే ప్రసాదరావు గదిలోకి ప్రవేశించినా ఆ గదిలో నాలుగుగోడలకు కెమెరాలు అమర్చబడి వుంటాయి. ఆ కెమెరాలు మూడేసి నిముషాలకు ఒకసారి క్లిక్‌మంటూంటాయి. అంటే మనం లోపలకి ప్రవేశించిన దగ్గర నుంచి బయటికి వెళ్ళేదాకా కెమెరా పని చెయ్యటం అందులో మనం ప్రింట్ అవటం జరుగుతుంది. ఆ ఫోటోల ద్వారా పోలీసులు మనను ఈజీగా పట్టేస్తారు."

శివం మాటలు విని అంతా ముఖాలు వ్రేలాడేశారు.

"శివం! అయితే మనం ఆ వజ్రాలు సంపాదించలే

మంటావా?" బాస్ నిరుత్సాహంగా అడిగాడు.

"ఎందుకు సంపాదించలేం?" శివం నవ్వుతూ అన్నాడు.

"ఎలా సంపాదిస్తాం?"

"చెప్తాను. మనవాళ్ళలో ఒకరికి ముష్టివాడి వేషాన్ని వేయిద్దాం. వాడు రేపటినుంచి ప్రసాదరావు బంగళా వెనుకనున్న చెట్టుక్రింద తన నివాసాన్ని ఏర్పరచుకోవాలి. సరిగ్గా ఇరవయి అయిదో తారీకున పోలీసులు ముష్టివాళ్ళ వేషాలతో ప్రసాదరావు బంగళా వెనుక వుంటారు.

మనవాడు వాళ్ళతో మాటలు కలిపి,. తోటి బిక్షగాళ్ళకు ఇచ్చినట్టే తనదగ్గర వున్న రసం అన్నంలోకి ఇస్తాడు. ఆ రసంలో మత్తుమందు కలపాలి. మనవాళ్ళు ఇద్దరు అక్కడకి కొద్దిదూరంలో వున్న కిల్లీకొట్టు దగ్గర నిలబడి ఇదంతా గమనిస్తుండాలి. పోలీసులు మనవాడు ఇచ్చిన రసం తాగి, నిద్రలోకి జారిపోతారు. అప్పుడు నేను ప్రసాదరావుగారి గదిలోకి ప్రవేశిస్తాను."

శివం చెప్పటం ఆపి, మరో సిగరెట్ వెలిగించుకొన్నాడు.

"శివం, ఇప్పటివరకు నీ ప్లాను అద్భుతంగా వుంది. మరి, ప్రసాదరావు గదిలో కెమెరాల సంగతి ఏమిటి? నువ్వేగాని గదిలోకి ప్రవేశిస్తే, నీ ఫోటోలు మీ నాన్న చూస్తే... బాప్రే!" ఒక వ్యక్తి భయపడుతున్నవాడిలా అన్నాడు.

శివం పగలబడి నవ్వాడు.

అలా నవ్వుతున్నవాడు టక్కన నవ్వుని ఆపేసాడు.

"మై డియర్ శ్యామ్, ఈ శివం ఏ ప్లాన్ వేసినా చాలా

తెలివిగా వేస్తాడు. ప్రసాదరావు గదిలోకి నేను నా రూపంతో ప్రవేశించను. ఒక ఎలుగుబంటి రూపంతో ప్రవేశిస్తాను. బీరువా తీసి శ్రమపడనక్కరలేదు. ఫ్లవర్ వాజ్‌లో వజ్రాలు వుంటాయి. అవి తీసుకొని వచ్చెయ్యటమే!" శివం చెప్పటం పూర్తిచేసి అందర్నీ చూశాడు.

అంతా వుత్సాహంగా చప్పట్లుకొట్టారు.

"ఎక్సలెంట్ శివం. నీ తెలివికి నా జోహార్లు అర్పిస్తున్నాను" బాస్ ఆనందంగా అన్నాడు.

శివం మృదువుగా నవ్వి, ఊరుకొన్నాడు.

4

ప్రసాదరావు తెల, తెల వారుతుండగా నిద్రలేచాడు. తల ఎందుకో దిమ్ముగా అనిపించింది.

ఆయన మంచం దిగగానే ముందు ఫ్లవర్‌వాజ్ దగ్గరకి నడచి, ఫ్లవర్‌వాజ్ చూసాడు.

వజ్రాలకి బదులు, రాళ్లు కనిపించాయి అందులో.

ఆయన క్రిందకు వంపాడు.

గులకరాళ్లు క్రింద పడ్డాయి.

ప్రసాదరావు గుండె క్షణం ఆగి, తిరిగి పనిచెయ్యటం మొదలుపెట్టింది.

గుండెలు బాదుకొంటూ, భార్యని లేపాడు.

"శాంతా! వజ్రాలు కనిపించటంలేదు."

అని చెప్పేసి, బయటికివచ్చి, హాల్లో పడుకొన్న నౌకర్లని లేపి, వజ్రాలు పోయాయని చెప్పి, బయటవున్న పోలీసులని పిలుచుకురమ్మన్నాడు.

నౌకర్లకు కూడా మత్తు వదిలింది. బంగళా ముందున్న పోలీసుల దగ్గరకి పరుగునవెళ్ళి వజ్రాలు పోయిన సంగతి చెప్పారు.

వెంకటస్వామి తదితరులంతా ఆ వార్తవిని అమితాశ్చర్యాన్ని పొందారు.

వెంకటస్వామి ఒక పోలీసుతో వెనుకవున్న వాళ్ళని పిలుచుకురమ్మని చెప్పి, ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్‌చేసి, విషయమంతా చెప్పాడు.

ప్రసాదరావు పోలీసులని చూసి, "మీరంతా ఏంచేస్తున్నారయ్యా దొంగ లోపలకి ప్రవేశిస్తుంటే" అని అడిగాడు.

ఆయనకి వాళ్ళమీద చెప్పలేనంత కోపంగావుంది.

ఒకటాః రెండాః ఐదులక్షల రూపాయలు విలువచేసే వజ్రాలు పోయాయంటే ఆయనకి మతిపోతున్నట్లుగా వుంది.

ఆయన భార్య ఏడుస్తూ ఓమూల కూర్చుంది.

వెనుకవున్న పోలీసులు బంగళా లోపలకి వచ్చారు.

వెంకటస్వామి వాళ్ళ అవతారాలు చూసి, రాత్రంతా హాయిగా నిద్రపోయారని గ్రహించాడు.

తాము ఎవ్వరూ రెప్ప వెయ్యకుండా శివరాత్రి జాగరం చేసినట్లు మేల్కొన్నారు. ముందునుంచి ఎవ్వరూ ప్రవేశించలేదు. వెనుకవున్న వాళ్లు నిద్రపోయివుంటారు అటునుంచే ప్రవేశించి వుండాలి.

వెంకటస్వామి ఆ నలుగుర్ని గుర్రుగా చూసాడే కాని ఏం ప్రశ్నించలేదు.

ప్రశ్నించే హక్కు అతనికి లేదు.

పదినిముషాల తరువాత ఇన్‌స్పెక్టర్, ప్రసాదరావు బంగళాకు వచ్చాడు.

అతను వచ్చాక అంతా మేడమీదకు వెళ్ళారు.

ఇన్‌స్పెక్టర్, ప్రసాదరావు చేత బీరువా తెరిపించాడు. అందులో నకిలీ వజ్రాలు ఎలా వున్నవి అలాగే వున్నాయి.

పోలీసు లందర్ని మింగేసేలా చూస్తూ, "మీరంతా నిద్రపోతున్నారా?" ప్రశ్నించాడు తీవ్రస్వరాన.

"సార్! మేమంతా బంగళా ముందు ఇంతవరకూ కళ్ళలో వత్తులు వేసుకు కాపుకాసాం. ముందునుంచి ఎవ్వరు రాలేదు."

వెంకటస్వామి వినయంగా చెప్పాడు.

ఒక పోలీస్ నసుగుతూ "సార్! బంగళా వెనుకవున్న మనవాళ్ల నేను వజ్రాలు పోయాయని చెప్పటానికి వెళ్ళే సరికి నిద్రలో వున్నారు. నేనే వెళ్ళి లేపాను" అని చెప్పాడు.

"ఉద్యోగ ధర్మం నిర్వర్తించటం మానేసి నిద్రపోతున్నారా? మీలాంటివాళ్ల వుండబట్టే చాలామంది మనల్ని తక్కువ అంచనా వేస్తున్నారు. నిద్రపోవద్దని చెప్తే. నిద్రపోతున్నారా?"

ఇన్‌స్పెక్టర్ నిప్పులు చెరిగే కళ్ళతో ఆ నలుగుర్ని చూస్తూ అన్నాడు.

ఆ నలుగురూ వణికిపోయారు.

"సార్! మా అంత మేముగా నిద్రపోలేదు. రాత్రి మాతోపాటు ఒక ముష్టివాడు వున్నాడు. మేమూ వాడి జాతి వాళ్ళమే అనుకొని, తన దగ్గరవున్న రసాన్ని మాకు ఇచ్చాడు. మేము తీసుకోపోదుం కాని దూరంగా కిల్లీకొట్టు దగ్గర ఇద్దరు వ్యక్తులు నిలబడి మమ్మల్నే గమనిస్తున్నారు. మేం వాళ్ల ఎక్సైజు ముఠాకు చెందిన వాళ్ళేమోనని అను

మాన పడ్డాం. వాళ్ళు మమ్మల్ని అనుమానించకుండా వుండేందుకు ఆ రసం తీసుకొని, మామూలుగా అన్నంలో కలుపుకు తిన్నాం. అది తిన్న ఐదునిముషాలకే మాకు తెలివి తప్పిపోయింది. ఆ ముష్టివాడు ఎక్స్ పార్టీ మనిషే!"

ఇనస్పెక్టర్ చిరాగ్గా చూసాడు వాళ్ళవంక.

అతనికి ఒకప్రక్క చాలా ఆశ్చర్యంనా వున్నది.

ఎక్స్‌పార్టీ యింత సులభంగా ఎలా రాగలిగింది?

ముష్టివాళ్ళ వేషాలలోవున్న తమ పోలీసులని తెలివి తప్పించి, లోపలకి ప్రవేశించారంటే, ఆ దొంగలకు ముష్టి వాళ్ళవేషంలో వున్నది పోలీసులే అని స్పష్టంగా తెలుసన్న మాట.

ఎంతో రహస్యంగా తను ఈ ఏర్పాటు చేశాడు. ఈ దెబ్బతో ఆ ముఠాని పట్టెయ్యవచ్చని అనుకొన్నాడు.

ఎంతో పటిష్టంగా వేసిన తన ప్లాను ఆ ముఠా ఎలా తెల్సుకొన్నది?

ఇది తెల్సుకొన్నా ఫొటోల దగ్గర మాత్రం దొరికి పోవాలి అనుకొన్నాడు.

"ప్రసాదరావుగారూ! మీ వజ్రాలను అపహరించిన ఆ దొంగలను త్వరలో పట్టియిస్తాను" అని చెప్పాడు.

ఆ తరువాత ఒక పోలీస్ చేత గోడకున్న కెమెరాలు తీయించి, పోలీస్ స్టేషన్‌కు నడిచాడు.

5

ఇనస్పెక్టర్ ఫోటోలు చూస్తూనే అంతెత్తున అదిరి పడ్డాడు.

అతని ముఖంలో అంతులేని ఆశ్చర్యం కనిపిస్తున్నది.

ఒక ఫోటోలో ఎలుగుబంటి కిటికీలోంచి దిగుతున్నట్లు వుంది.

మరొక ఫోటోలో ఎలుగుబంటి ఫ్లవర్‌వాజ్‌లో వజ్రాలుతీసి, రాళ్ళు వేస్తున్నట్లుగావుంది.

ఇంకొక ఫోటోలో ఎలుగుబంటి తిరిగి వెళ్ళిపోతున్నట్లుగా వుంది.

ఇన్‌స్పెక్టర్ కళ్ళు నులుపుకొని ఫోటోలను చూసాడు.

ఒక ఎలుగుబంటి దొంగతనం చెయ్యటమా?

ఇది ఎక్కడైనా? ఎప్పుడైనా? జరిగిందా?

అసంభవం ఒక జంతువు దొంగతనానికి రావటం.

ఫోటోలు సంభవమనిపిస్తున్నాయి.

తను ఏర్పాటు చేసిన కెమెరా మనిషిని జంతువుగా ఫోటో తియ్యదుగా!

ఏది కనిపిస్తే దాన్ని తనలో ఇముడ్చుకొంటుంది.

అంటే, ఎలుగుబంటి వజ్రాలు దొంగిలించినట్లేగా.

ఇంతవరకూ తను మనుషులు దొంగతనాలు చెయ్యటమే చూసాడు.

కాని.... మైగాడ్....

ఇనస్పెక్టర్ మరోసారి ఫోటోలు చూసాడు.

మూడవ ఫోటో జాగ్రత్తగా చూసిన అతను ఒకటి గుర్తించాడు.

ఎలుగుబంటి కిటికీ ఎక్కుతుండగా పాదం కనిపించింది. అది నల్లగాలేదు తెల్లగావుంది.

అది గుర్తించగానే ఇనస్పెక్టర్ మెదడు చురుగ్గా పని చేయసాగింది.

ఎక్స్‌పార్టీకి తను ప్లాను పూర్తిగా తెలిసివుండాలి.

అందుకే ముష్టివాళ్ళ వేషాలలోవున్న తమ పోలీసులని తెలివి తప్పించారు.

ప్రసాదరావు గదిలో కెమెరాలు వుంటాయని తెలిసే ఒక జంతుచర్మాన్ని కప్పుకొని లోపలకి ప్రవేశించారు.

ఆ తరువాత వజ్రాలు తియ్యటం పెద్దకష్టం కాదు.

ఎక్స్‌పార్టీకి తమ ప్లాను ఎలా తెల్సింది?

ఇనస్పెక్టర్ తన ఎదురుగా నిలిచివున్న పోలీసులందరి వంక నిప్పులు చెరిగే కళ్ళతో చూశాడు.

పోలీసులంతా ఒకరి మొహాలు ఒకరు చూసుకొన్నారు.

"మన ప్లాను ప్రసాదరావుకు అతని భార్యకు తెలుసు. ఆ ఇద్దరూ తమ సొమ్మును తామే అవహరించరు. ఇక మిగిలింది మీరే. మీలో ఎవరో ఎక్స్‌పార్టీకి సహాయం చేస్తుండాలి."

"సార్! ఎన్నో ఏళ్ళుగా మీ దగ్గర పని చేస్తున్నాం, ఎప్పుడైనా మా వృత్తి ధర్మాన్ని తప్పామా?" ఒక పోలీస్ మెల్లగా అన్నాడు.

ఇనస్పెక్టర్ రెండు క్షణాలు మౌనం వహించి, "మీలో ఎవరైనా తెలివితక్కువగా మనప్లాన్స్ యిళ్ళలో చెప్పి వుండాలి. మీ యిళ్ళలో ఏ వ్యక్తి అయినా ఆ ఎక్స్‌పార్టీ ముఠాలో వ్యక్తి అయివుండాలి. అందుకే ఎక్స్‌పార్టీ చాలా తెలివిగా తప్పించుకొన్నారు. చెప్పండి మీలో ఎవరు మన ప్లాన్స్ ఇంట్లో చెప్పారు?" అని ప్రశ్నించాడు.

"మమ్మల్ని నమ్మండి సార్! మేం ఇంట్లో మన ప్లాన్స్ చెప్పడం లేదు" అంతా ఒకేసారి అన్నారు.

వెంకటస్వామి మాత్రం అతి మెల్లగా పెదవులు కదిపాడే కాని అందరిలా ధైర్యంగా, గట్టిగా అనలేకపోయాడు.

కారణం తను తన కొడుకుతో ప్రతీ విషయాన్ని పూస గ్రుచ్చినట్లు చెప్పాడు.

అంతరాత్మ పీక ఎంత గట్టిగా నొక్కి వేసినా, ఎదురుగా బాపూజీ ఫోటో అతని గుండెల్ని మండిస్తున్నది.

ఎందరో ఆ చోటులో నిలబడి అసత్యమాడుతుంటే వారివంక అసహ్యంగా చూసే తను, ఈరోజు అదే చోట నిలబడి అందంగా అబద్ధమాడేస్తున్నాడు అని ఎంతగానో కృంగిపోయాడు.

ఇనస్పెక్టర్ అందర్నీ పొమ్మని ఆలోచనలో పడి పోయాడు.

పోలీస్ స్టేషన్‌లోనుంచి బయటపడ్డ వెంకటస్వామి అప్పుడు తనని తను ప్రశ్నించుకొన్నాడు.

తన శివం ఎక్స్ పార్టీతో చెయ్యి కలిపాడా? అని.

ఆ వూహే అతన్ని నిలువెల్లా దహించివేసినట్లు అనిపించింది.

ఛ! ఛ! తన కొడుకు దొంగా? తను ఈ మాట ఎలా అనగలిగాడు!

ఆ ధైర్యమే వుంటే ఇనస్పెక్టర్ ముందు తను కొడుక్కి అన్నీ చెప్తున్నట్లు ఎందుకు చెప్పలేకపోయాడు.

అంతా అంత ధైర్యంగా మేం ఇంట్లో చెప్పలేదని చెప్పారు.

తను అలా ఎందుకు చెప్పలేకపోయాడు?

ఇనస్పెక్టర్ ఆలోచన కరెక్ట్!

తమ ప్లాన్స్ తెల్సుకొనే వాళ్ళు తెలివిగా దొంగతనాలు చేస్తున్నారు.

తన కొడుకు....

శ్రీరామచంద్రుడి లాంటి శివం....

వూరిలో అందరి తలలో నాలుక వంటి శివం....

మణి పూసలాంటి శివం....

ఒక దొంగా?

వెంకటస్వామి తల గిర్రున తిరిగిపోయింది. అలా అయివుండదని, ఇంకేదో జరిగివుండాలని మళ్ళీ తనకుతనే నచ్చచెప్పుకున్నాడు.

ఎలా ఇంటికి వచ్చాడో ఆ దేవుడికే తెలియాలి.

శివం తండ్రిని చూడగానే.

"అలా వున్నావేం నాన్నా" అని ప్రశ్నించాడు కలవరంగా.

ఎందుకో ఈసారి వెంకటస్వామి సూటిగా కొడుకు ముఖంలోకి చూడలేకపోయాడు.

తనే ఏదో తప్పుచేసినట్లు తలవంచేసుకొని, "ఏం లేదురా శివం. తల నొప్పిగా వుంది అంతే!"

అనేసి లోపలికి వెళ్ళిపోయాడు.

శివం చాలా గాబరా పడిపోయాడు.

డాక్టర్‌ని పిలుచుకు వస్తానని అన్నాడు. కాని వెంకటస్వామి ఈ మాత్రానికి డాక్టరెందుకులే, అనేసి ముసుగు తన్నేశాడు.

6

శివం తండ్రితో చెప్పి, బయటకి నడిచాడు.

వెంకటస్వామి కొడుకును బయటకి వెళ్ళనిచ్చి, తనూ అతని వెనుక నడిచాడు.

శివం ఒక టాక్సీ ఎక్కుతుంటే తనూ మరో టాక్సీ ఎక్కి, శివం టాక్సీని ఫాలో చెయ్యమని చెప్పాడు.

శివం ఎక్కిన టాక్సీ ఒక బంగళాముందు ఆగింది.

వెంకటస్వామి తన టాక్సీని బంగళాకి కొద్ది దూరంలో ఆపించి, డ్రైవర్‌కు డబ్బిచ్చివేసి, క్రిందకు దిగాడు.

శివం బంగళా గేటు తెరచుకొని వచ్చేసరికి తోటలో బాస్, మరికొందరు కూర్చొని విస్కీ తాగుతున్నారు.

శివం వాళ్ళనందర్నీ చూసి నవ్వుతూ విష్‌చేసి, ఓ కుర్చీలో కూర్చున్నాడు.

వెంకటస్వామి వెనుకవైపువున్న గోడగెంతి మొక్కల చాటునుంచి ముందుకు వచ్చి, శివం వాళ్ళ మాటల్ని విన సాగాడు.

"శివం ఈసారి మన టెటర్ భార్గవరావుమీదకు."

"మీ ఇష్టం మీరు ఎవ్వరిమీదకు పంపినా, మా నాన్న వుండగా మన పనులకు ఎలాంటి ఆటంకం కలగదు. ఆయన నాకు అన్నీ చెప్పేస్తాడు. మనం అతి సులువుగా మన పనిని చేసుకోవచ్చు."

"ఇలా మనం మరొక్క నాలుగు దొంగతనాలు చెప్పి చేస్తే, పోలీస్ డిపార్ట్‌మెంట్ కూడా మనని చూసి గడ, గడ లాడుతుంది. ఇంక ప్రజలా పిడికిట్లో ప్రాణాలు పెట్టుకు కూర్చుంటారు" బాస్ నవ్వుతూ అన్నాడు.

శివం, మిగిలిన వాళ్ళు పెద్దగా నవ్వారు.

శివం ఎనిమిదివరకూ మాట్లాడి ఇంటికి బయలుదేరాడు.

7

ఇంటి తలుపులు దగ్గరగా వేసి వున్నాయి.

శివం మెల్లగా తలుపులుతోసి, లోపలికి వచ్చాడు.

గదంతా చీకటిగా వుంది.

"నాన్నా! చీకటిలో ఏం చేస్తున్నావు?"

శివం అలా అంటూనే స్విచ్ వేసి. ఎదురుగా రివాల్వర్‌తో నిలచివున్న తండ్రిని చూసి శిలాప్రతిమలా నిలచిపోయాడు.

తండ్రిని ఆ తీరులో చూస్తుంటే, తన గురించి తండ్రికి నిజం తెలిసిపోయిందని గ్రహించాడతను.

ఆ క్షణాన తండ్రికి కోయవాడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి.

అతడి ముఖంనిండా స్వేదబిందువులు అలుముకున్నాయి. శరీరమంతా ఎండుటాకులా కంపించిపోయింది.

"నా....న్నా!"

అతను అతి కష్టంమీద గొంతు పెగల్చుకొని పిలిచాడు.

ఆ పిలుపు తండ్రి చేతిలో రివాల్వర్‌ని జారవిడిచేలా చేస్తుందనుకొన్నాడు. కాని వెంకటస్వామి చేతిలోని రివాల్వర్ క్రింద పడలేదు,

"శివం! నువ్వు నా కొడుకువి. నేను నీ తండ్రిని. నీ వృత్తి చాలా నీచమైనది. నా వృత్తి చాలా పవిత్రమైనది. ఇద్దరం ఇంతవరకు వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ వస్తున్నాం. అయితే నీ వృత్తి ప్రజలను దోచుకునేది. ప్రజలలో అశాంతి, అలజడి రేపేది. నా వృత్తి ఆ రెండూ ప్రజలనుంచి దూరం చేసేది.

నువ్వూ నాలాగే భారత భూమికి మేలుని చేసేవాడివి అవుతావని మురిసిపోయాను. కాని, ఆ భారత భూమికి పట్టిన చీడపురుగు వనుకోలేదు. నీలాంటి చీడపురుగు నా మాతృగడ్డపై వుండటం భారత పౌరుడిగానే కాదు,బాధ్యతగల పోలీస్ వుద్యోగిగా సహించలేను. నీ వృత్తికోసం నువ్వు ప్రాణాలు ఇవ్వటానికి కూడా సిద్ధంగా వుంటావు.

ఆ వృత్తికోసం కన్నతండ్రినికూడా చిత్తుగా వంచిస్తూ వస్తున్నావు. నువ్వు....నిన్ను బ్రతకనివ్వను.

నువ్వు పోలీసులకి దొరికితే, నీ పేరు పేపర్లోకి ఎక్కితే, వూరంతా పోలీస్ వెంకటస్వామి కొడుకు ఒక దొంగ అని నా ముఖంమీద అంటారు. అది....అది విని భరించలేను నేను. నువ్వు దొంగ అనే నిజాన్ని ఒక్క నాకే తెలియాలి. శ్రీరామచంద్రుడిలాంటి కొడుకుని చంపు కొన్న వెంకటస్వామి నీచుడు అని లోకం అనుకున్నా, అది విని భరించగలను" వెంకటస్వామి ట్రిగ్గర్‌మీద వేలు వుంచాడు.

"నాన్నా!"

శివం భయంగా ఒక అడుగు ముందుకు వేశాడు.

మరో అడుగు వెయ్యబోతుండగా రివాల్వర్‌లోంచి రిలీజ్ అయిన బులెట్, సర్రున శివం నుదిటిలోకి జొర బడింది. శివం గావుకేక వేసి నేలమీదకు ఒరిగిపోయేడు.

అతని కేక విని ప్రక్క ఇంటిలో వాళ్లు వెంకటస్వామి ఇంట్లోకి పరుగెత్తుకు వచ్చారు, ఏం జరిగిందో అని అను కొంటూ.

రివాల్వర్‌తో నిలిచివున్న వెంకటస్వామిని, రక్తపు మడుగులో పడివున్న శవాన్ని చూసి కెవ్వున అరిచారు అంతా.

ఒకరు పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేసారు.

ఐదునిముషాలలో ఆ వీధిలో జనమంతా వెంకటస్వామి ఇంటిముందు మూగారు.

ప్రతి ఒక్కరూ శివం శవాన్ని చూసి, వెంకటస్వామిని దూషించటం మొదలుపెట్టారు.

వజ్రంలాంటి కుర్రవాడిని చంపటానికి చేతులు ఎలా వచ్చాయో అని.

అంతా తిడుతూవుంటే వెంకటస్వామి పెదవి విప్పి మాట్లాడలేదు. అతనికి కళ్ళవెంట ఒక్క కన్నీటిబొట్టు కూడా రాలేదు.

కొడుకు శవాన్ని చూస్తుంటే ఆ రోజు కోయవాడు చెప్పిన మాటలు గుర్తుకు వస్తున్నాయి.

తన కొడుకే తనని జైలుకి పంపిస్తున్నాడు. ఇదే చెప్పాలనుకొన్నాడు కాబోలు ఆ కోయవాడు. కాని తను వాడికి ఆ అవకాశం ఇవ్వలేదు.

ఇన్‌స్పెక్టర్, వెంకటస్వామి ఇంటికి రాగానే అతన్ని చూసి—"శివాన్ని ఎలా చంపగలిగానయ్యా! మణిపూస లాంటి కుర్రాడు" అని అన్నాడు అయోమయంగా.

ఆయనకీ తెల్సు ఆ తండ్రీ, కొడుకుల బంధం. మొదట ఆయన ఎవరో టెలిఫోన్‌లో వెంకటస్వామి, శివాన్ని హత్యచేసాడు అని చెప్తే నమ్మలేకపోయాడు.

అయితే శివం శవాన్ని చూసాక నమ్మకుండా వుండ లేకపోయాడు.

వెంకటస్వామి ఇన్‌స్పెక్టర్ ప్రశ్నకు సమాధానం ఇవ్వ కుండా, జేబులోంచి ఒక ఎడ్రస్ కార్డుతీసి, ఇన్‌స్పెక్టర్ చేతికి ఇచ్చాడు.

"సార్! ఈ ఎడ్రస్‌గల ఇంట్లో రేపు వుదయం ఎనిమిదిన్నరకు ఎక్స్‌పార్టీ అంతా సమావేశమౌతుంది. పట్టుకోండి."

అని తన చేతుల్ని ఇన్‌స్పెక్టర్ ముందు వుంచాడు వెంకటస్వామి బేడీలకోసం. □□□

వ్యసనాలకు బానిసలు!

సంపత్

"సర్!" అంటూ యిన్‌స్పెక్టర్ జీన్‌పాల్‌కి రిసీవర్‌ని అందించాడు, సార్జంట్ గ్రాహం.

రిసీవర్ అందుకొని విన్నాడు జీన్‌పాల్.

"ఓహ్!" ఆయన ముఖంలో విసుగు ప్రస్ఫుటించింది.

"డ్యూటీకి వచ్చానో లేదో....అప్పుడే శవం!" కాప్ తీసుకొని గ్రాహంతో అడ్రస్సుచెప్పి బయటికి నడిచాడు.

గ్రాహం అంబులెన్స్, డాక్టర్‌కి ఫోన్‌చేసి ఇన్‌స్పెక్టర్‌ని అనుసరించాడు.

పావుగంట తరువాత లండన్ నగరంలోని ఒక సందు లోకి తిరిగింది పోలీస్‌కార్. ఆ వీధిలో ఓ యింటి ముందు జనం గుంపుగా కూడి వుండటంతో "అక్కడే అయ్యుం టుంది పోనివ్!" అన్నాడు పాల్.

సైరన్ మోగించుకుంటూ వస్తున్న కార్‌ని చూసి ఇంటి

ముందు గుంపుకూడిన ప్రజలు తప్పుకొని దారి యిచ్చారు. అతని వెనకే వచ్చి ఆగాయి అంబులెన్స్, డాక్టరు కారు.

కారు దిగి ఆ భవంతిని పరిశీలించాడు పాల్. పాత కాలంనాటి రాతిభవనం అది. రీసెంట్‌గా బాగుచేయించి రంగులు వేశారు కాబోలు తళతళలాడుతోంది.

గుమ్మం తలుపు తెరుచుకొని యాభై ఏళ్ళ వృద్ధురాలు బయటకి వచ్చింది. ఇన్‌స్పెక్టర్ పాల్‌ని చూడగానే ఆమె ముఖంలో రిలీఫ్ కన్పించింది.

"కమిన్ యిన్‌స్పెక్టర్!" అంటూ లోనికి దారితీసింది.

వృద్ధురాలి వెంట నడిచాడు యిన్‌స్పెక్టర్ పాల్.

భవంతి లోపల పెద్ద హాలు ఉంది. చుట్టూ గదులున్నాయి. చల్లగా ఉంది లోపల ఒకమూల పై అంతస్థుకి పోవడానికి చెక్కమెట్లున్నాయి.

నేలమీద తక్కువరకం తివాచీ పరిచి ఉంది. అంతా పరికిస్తూ వృద్ధురాలి వెంట చెక్కమెట్లు ఎక్కసాగాడు పాల్.

"నా పేరు కాథరిన్ మైన్స్ యిన్‌స్పెక్టర్! అయిదారు నెలల క్రితం ఓ గదిని రెంట్‌కి తీసుకున్నాడు జాన్ బుచర్ట్. అతనితో పాటే అప్పుడప్పుడూ వచ్చేవాడితనుకూడా. ఏమయిందో ఏమో ఈరోజు బుచర్ట్ కన్పించలేదు. ఇతను మాత్రం హత్యచేయబడి ఉన్నాడు."

ఇన్‌స్పెక్టన్ పాల్‌కి కాథరిన్ మైన్స్ మంచి వాగుడు కాయ అని అర్థం అయింది. ఇటువంటి వారిద్వారా తమ కుపయోగించే సమాచారం రాబట్టటం కష్టం. ఎందుకంటె వాళ్ళు పరిశీలించే అంశాలు చాలా తక్కువ.

చెక్కమెట్లు ఎక్కి నాలుగు గదులు దాటి అయిదో

గది ముందు ఆగిందామె. ఆ గది తలుపులు తెరిచి ఉన్నాయ్. లోపల ఎవరూ లేరు.

"ఈ రోజు ఎనిమిది గంటలయినా బుచర్ట్ క్రిందకి రాకపోవటంతో ఇంకా నిద్రపోతున్నాడేమో లేపుదామని వెళ్లాను. కాని బెడ్‌రూంలో...." ఆగిపోయింది కాథరిన్.

తల పంకిస్తూ లోనికి అడుగుపెట్టాడు పాల్.

బెడ్‌రూంలో సింగిల్ బెడ్ అది. దానిమీద వెల్లకిలా పడివున్నాడొక వ్యక్తి. అతని కళ్లు కొద్దిగా మూసుకుపోయి వున్నాయి. గొంతు ఎర్రగా కమిలిపోయివుంది. నాలిక కొద్దిగా బయటకు వచ్చింది.

"ఇండియన్?" అన్నాడు పాల్ శవాన్ని చూపి ఆశ్చర్యపోయి.

డాక్టర్, ఫింగర్‌ప్రింట్ ఎక్స్‌పర్ట్, ఇతరులు తమ తమ పనులను ప్రారంభించారు.

ఆ గదులు గాలించినా ఆధారాలు దొరకలేదు. బాత్ రూం భవనం వెనుకగా వుంది. దానికున్న గ్లాస్‌లెస్ కిటికీద్వారా ఎవరయినా గొట్టం పట్టుకుని పైకి వచ్చే అవకాశం వుంది.

"కమాన్. క్రిందకి రండి. విషయాలు చెబుదురుగాని" అంటూ క్రిందకి దారితీశాడు పాల్.

హాలు మధ్యలో రెండు పాత సోఫాలున్నాయి. వాటిలో ఆశీనులయ్యారు యిద్దరు.

ముందుగా కాథరిన్ మైన్స్ గురించి వివరాలడిగాడు ఇన్‌స్పెక్టర్ పాల్.

కాథరిన్ భర్త సెకెండ్ వరల్డ్ వార్‌లో చనిపోయాడు. ఆర్మిలో పనిచేస్తూ. ఆమెకు నా అన్న వాళ్ళెవరూ లేరు.

పిల్లలూలేరు. ఒంటరిది. ఉన్న ఒక్క యింటినీ బాగు చేయించి రెంట్ కిస్తుంటుంది. ఆ ఆదాయంతోనే ఆమె బ్రతుకును వెళ్ళదీస్తోంది.

"ఆ గది ప్రక్కగదుల్లో ఎవరుంటున్నారు?" ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్ పాల్.

"ఎడమవైపు దానిలో మిస్ రోజీనా వుంటోంది. బెల్మెట్ కంపెనీలో సెక్రటరీగా పనిచేస్తోందావిడ. కుడి వైపున దానిలో మిస్టర్ రిచ్‌మండ్ వుంటున్నాడు. ఇది వరకు రెండు, మూడు వుద్యోగాలు చేశాడు. ప్రస్తుతం ఖాళీ."

"వాళ్ళు యిక్కడకువచ్చి ఎంతకాలం అవుతుంది?"

"ఇద్దరూ దాదాపుగా రెండు నెలలవుతోంది వచ్చి."

"జాన్ బుచర్ట్ ఎక్కడినుంచి వచ్చాడు?"

"తెలియదు యిన్‌స్పెక్టర్. ఏదో వుద్యోగమని చేరినప్పుడు చెప్పాడు. కంపెనీ పేరుకూడా ఏదో చెప్పాడు. మనిషి మాత్రం మంచివాడే. అయితే ఇతరులతో ఎక్కువగా కలిసేవాడు కాడు."

"మిస్ రోజీనాతోగాని, రిచ్‌మండ్‌తోగాని పరిచయం వుందా?"

"లేదు.ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడ్డని చెప్పాగా?"

ఇంతలో డాక్టరు వచ్చాడక్కడికి. హత్య రాత్రి సుమారు పన్నెండు గంటల ప్రాంతంలో జరిగిందని తెలిపాడు.

"రాత్రి ఎవరెవరు వచ్చారు?" అడిగాడు పాల్.

"మామూలుగానే బుచర్ట్, ఆ యిండియన్ యిక్కడికి వచ్చారు. అంతకుముందు కూడా చాలామార్లు రావటం

వల్ల నేను పట్టించుకోలేదు. అసలా యిండియన్ కూడా ఎవరో నాకు తెలియదు. రాత్రిళ్లు నాకు నిద్రపట్టదు. అందు వల్ల స్లీపింగ్ పిల్స్ వేసుకుంటాను" చెప్పింది కాథరిన్.

2

మృత్యుడయిన యిండియన్ గురించి వివరాలుగాని, అతని ఐడెంటిటీ తెలిపే ఆధారాలు కానీ లభించలేదు ఇన్‌స్పెక్టర్ పాల్‌కి.

పోస్టుమార్టం రిపోర్టులో హతుడికి LSD లాంటి మత్తు పదార్థాల అలవాటు వుందని, అతనా స్థితిలో వుండగానే ఎవరో ఇనుపతీగను గొంతుకి బిగించి చంపేరని తెలియ చేయబడింది.

ఇన్‌స్పెక్టర్ పాల్ ఆ చుట్టుప్రక్కల ఎంక్వయిరీ చేశాడు. రోజీనాను, రిచ్‌మండ్‌నూ, ఇంకా యితరులను కలుసుకున్నా ఆధారాలేమీ కన్పించలేదు.

బుచర్ట్ గురించి తరువాత ఆలోచించ వచ్చునుకాని మరణించింది భారతీయుడు గనుక మైగ్రేట్ అయితే మైగ్రేషన్ డిపార్టుమెంట్‌లోగాని, లేక ఎవరయినా కన్పిం చడంలేదని తెలిపితేగాని తెలుస్తుందని భావించాడు పాల్.

అలాగే లండన్‌లోని యిండియన్ ఎంబసీలో పనిచేసే 'రాజన్' అనే అధికారి కన్పించడంలేదని కేస్ రిజిష్ట రయిందని తెలుసుకొని ఆశ్చర్యపోయాడు.

వాళ్లు చెప్పిన వివరాలలో హతుడి పోలికలు కనుపిం చాయి.

క్షణాలమీద హతుణ్ణి గుర్తుపట్టటానికి ఏర్పాట్లు జరిగాయి.

ఆ మరణించినది 'రాజన్' అని తేలింది.

మిస్టర్ రాజన్ యింటి అడ్రసు తెలుసుకుని, మిసెస్ రాజన్‌ను కలుసుకున్నాడు యిన్‌స్పెక్టర్ జీన్‌పాల్.

దుఃఖంనుంచి ఆమె యింకా తేరుకోనట్లే కన్పించింది. పిల్లలిద్దరూ ఆమె చుట్టూచేరి అల్లరి చేస్తున్నారు.

పాల్‌ని చూడగానే పిల్లల్ని లోనికి పంపేసిందావిడ. అంత పెద్ద యింటిలో ఆమె, ఆ పిల్లలు తప్ప మరొకరు వున్నట్లు తోచలేదు పాల్‌కి. ఆమెవంక పరీక్షగా చూశాడు.

కమలా రాజన్‌కి ముప్పైఅయిదేళ్లుంటాయేమో! మంచి పుష్టికరమయిన శరీరం. సంసార పక్షమయిన స్త్రీ. చీర కట్టి వుంది. ఆమెలో భారతీయత వుట్టిపడుతోంది.

"మిమ్మల్ని ఈ దశలో బాధపెడుతున్నందుకు క్షమించాలి!" తనెవరో తెలుపుకున్న తరువాత వుపోద్ఘాతంగా అన్నాడు పాల్.

"అడగండి!" అందామె దుఃఖాన్ని దిగమింగుతూ.

"మిస్టర్ రాజన్ ఎటువంటివారు?" అడిగాడు మొదటి ప్రశ్నగా.

"అంటే?" అర్థంగాక ప్రశ్నించింది కమల.

"ఐ మీన్....ఆయన ప్రవర్తన ఎటువంటిది? శత్రువు లెవరయినా వున్నారా? అదీగాక చనిపోయేముందు LSD లాంటి మత్తుపదార్థమేదో సేవించి వున్నారని తెలిపింది. ఎంతకాలనుంచి ఆయనకా అలవాటయింది? ఇంకేమి అలవాట్లున్నాయి. ఆయన ప్రవర్తన-ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన మనస్తత్వం, జీవన విధానమూ కావాలి."

శరపరంపరగా అడిగిన ఆయన ప్రశ్నలను కాస్సేపు మననం చేసుకుంటూ వుండిపోయింది కమల.

"మీరు మరోలా భావించవద్దు. మిస్టర్ రాజన్ విష

యాలు తెలియడంవల్ల నా పరిశోధన మరింత తేలికవుతుంది" అన్నాడు పాల్.

"నిజం చెప్పాలంటే ఆయన మాకేమీ లోటుచేయలేదు. అయితే ఆయనకు LSD అలవాటుందని మాత్రం నాకూ కొద్దిరోజుల క్రితమే తెల్సింది. అది ఎలా అలవాటయిందో, ఎవరు చేశారో తెలియదు. మానమని పదే పదే చెప్పి విసిగిపోయాను. ఈ విషయంలో నన్ను తిట్టారు కూడా.

ఇక ఆయన గురించి చెప్పాలంటే మంచివారు. ఇతరుల పనిని కూడా తనమీద వేసుకుని చేసే వుపకార బుద్ధి కలవారు. అటువంటివారికి శత్రువులుంటారంటే నేను నమ్మలేను. ఒకవేళ ఏదన్నా డిప్లమేటిక్ కాసెస్‌వల్ల ఆయన్ని హత్యచేశారేమో!" అంది కమల.

"ఆయనకు ఇతర అలవాట్లేమయినా వున్నాయా?"

ఆ ప్రశ్నలోని అంతరార్థం గ్రహించింది కమల.

"ఆయన మత్తుపదార్థాలకి లోనయ్యారేగాని ఇతర చెడు అలవాట్లకి లోనుకాలేదు" అంది దృఢంగా.

తలపంకించాడు పాల్. "ఆయన్ని కలుసుకోవటానికి ఎవరెవరు వస్తుంటారు?"

"ఎక్కువగా ఎంబసీ సిబ్బందే వస్తుంటారు."

"ఐ. సీ! జాన్ బుచర్ట్ అనే పేరుగల వ్యక్తిని చూశారా? లేక ఆ పేరు విన్నారా?"

ఆమె ఆలోచించి అంది. "ఎప్పుడూ వినలేదు."

"మీ యింటికి ఇండియన్స్ కాక మరెవ్వరూ రారా?"

"ఎందుకు రారు?" అంటూ కొంతమంది బ్రిటిష్ వ్యక్తుల పేర్లను, వారితో తమకుగల పరిచయాన్ని కూడా వివరించింది.

"ఈమధ్య మీవారు చిరాగ్గా ఉండటంగాని, కసురుకోవటంగాని చేసేవారా?"

"లేదు. ఎంతో బాగా వుండేవారు."

"ఆయన్ని ఆ రోజు అంటే చివరి రోజున కలుసుకోవటానికి ఎవరెవరు వచ్చారు? ఆయన ప్రవర్తన ఎలా వుంది? దయచేసి బాగా గుర్తు చేసుకొని చెప్పండి" అన్నాడు పాల్.

మూడు నిమిషాలపాటు తీవ్రాలోచనలో మునిగిపోయిందామె.

"ఆ రోజు మామూలుగానే వున్నారు. ఏదో పనిమీద ఇండియా వెళుతున్నానని నాలుగయిదు రోజుల్లో వచ్చేస్తానని అన్నారు. వెంట చిన్న సూట్‌కేస్‌లో బట్టలు, పాస్‌పోర్టు మాత్రం పెట్టుకు వెళ్ళారు. వారం రోజులయినా రాకపోయేసరికి కాల్‌గారికి ఫోన్ చేశాను. ఆయనసలు ఇండియా వెళ్ళలేదని, పదిరోజులు సెలవుపెట్టారని తెలిపి ఆశ్చర్యపోయాను. ఆ తరువాత...." ఆగిపోయిందామె.

"సారీ మేడమ్! అవసరం అయితే మళ్ళీ కలుసుకుంటాను" అని అక్కడినుంచి బయలుదేరాడు పాల్.

దోవలోనే రాజన్ మిత్రుడు బుచర్డ్ పనిచేసే ఆఫీసు వుందని జ్ఞాపకం వచ్చింది. వెంటనే కారుని అటు మళ్ళించాడు.

అది పండ్లను డిస్ట్రిబ్యూట్‌చేసే సంస్థ. అక్కడ ఎంక్వయిరీ చేయగా బుచర్ట్ వారంరోజులనుంచి ఆఫీసుకి రావటం లేదని పాల్‌కి తెలిసింది. ఉద్యోగం కూడా మానేసి వుండవచ్చుని చెప్పాడు మేనేజర్.

కాథరిన్ మైన్స్ చెప్పిందానినిబట్టి బుచర్ట్ అంత

కలివిడి మనిషి కాకపోయినా అతనికి స్నేహితులెవరయినా ఉన్నారేమోనని, అతనికోసం ఎవరయినా వచ్చేవారేమోనని ఎంక్వయిరీ చేశాడు పాల్.

"మీరెవరు? ఇదంతా ఎందుకడుగుతున్నారు?" అనుమానంగా అడిగాడు మేనేజర్. పాల్ తన ఐడెంటిటీని చూపించగానే తక్షణం వివరాలు బయటికి వచ్చాయి.

జాన్ బుచర్ట్‌కి చెప్పుకోతగ్గ ఫ్రెండ్సెవరూ లేరు. అయితే ఈమధ్య తరుచుగా ఒక ఇండియన్ అతనికోసం వచ్చేవాడు. ఆ ఇండియన్ పోలికలు రాజన్‌తో సరిపోవటంతో జేబులోనుంచి రాజన్ ఫోటో తీసి చూపించాడు పాల్.

బుచర్ట్‌ని కలుసుకోవటానికి వచ్చేది అతనే అన్నాడు మేనేజర్.

మరికొన్ని వివరాలు తెలుసుకొని అక్కడినుంచి బయలుదేరాడు పాల్.

అయితే మరో రెండురోజుల అనంతరం జాన్ బుచర్ట్ ఆచూకీ లభించింది. ప్రాణాలతోగాదు, శవంగా.

అతన్ని కూడా ఎవరో గొంతు నులిమి చంపేశారు. హత్య జరిగేముందు అతను కూడా LSD మత్తులో వున్నాడు. అతని శవం బయల్పడింది లండన్ శివార్లలో ఉన్న ఓ చవకరకం లాడ్జి గదిలో.

పాల్ అనుమానం బుచర్టే, రాజన్‌ని చంపివుంటాడని. ఇప్పుడు బుచర్ట్ చంపబడటంతో అతని అంచనా తలక్రిందులైంది.

3

ఇన్‌స్పెక్టర్ పాల్ కేసంతా ఒకసారి నెమరువేసుకున్నాడా రోజు.

మిస్టర్ రాజన్‌కి, జాన్ బుచర్ట్‌కి స్నేహం వుంది. రాజన్ తరచుగా బుచర్ట్‌ని కలిసేవాడు. అతని రూంకికూడా వెళ్ళే అలవాటు వుంది. ఓ రోజు ఇండియాకు వెళుతున్నానని చెప్పి ఎక్కడికో పోయాడు. వారం రోజుల తరువాత బుచర్ట్ రూంలో హత్య చేయబడ్డాడు. బుచర్ట్ కూడా తరువాత చంపబడ్డాడు.

ఇక అనుమానాలు—

రాజన్‌కి, బుచర్ట్‌కి స్నేహం ఎలా కుదిరింది? ఇండియాకు వెళుతున్నానని అబద్ధం చెప్పి రాజన్ ఎక్కడికి పోయాడు? వారం రోజులపాటు అతడేమేమి చేశాడు, ఎక్కడెక్కడ తిరిగాడు? అతని బట్టలు, పాస్‌పోర్టు ఏమయ్యాయి?

తానింత కాలం బుచర్టే ఈ హత్య చేసివుండాలని అనుకుంటున్నాడు. ఇప్పుడు బుచర్ట్‌కూడా మరణించటంతో వేరే మూడో వ్యక్తి ప్రమేయం వుందని తేలుతోంది. ఆ వ్యక్తి ఎవరు?

ఆ సందేహాల ద్వారా అతనికి కన్పించిన ఆశాకిరణం ఒక్కటే—రాజన్‌ని, బుచర్ట్‌ని బాగా ఎరిగినవాళ్ళే ఈ హత్యలు చేసివుండొచ్చు. అంటే రాజన్‌కి, బుచర్ట్‌కి ఉమ్మడిగా బాగా పరిచయం అయిన మరొకడుండాలి.

రాజన్‌కి, బుచర్ట్‌కి LSD అలవాటుందన్న విషయం జ్ఞప్తికి వచ్చింది ఇన్‌స్పెక్టర్ పాల్‌కి. దానితో ఆలోచనలు మరో దోవ పట్టాయి.

ఒకవేళ బుచర్ట్ రహస్యంగా మత్తుమందు ఏజంటుగా పని చేస్తున్నాడా? అతని దగ్గరకు రాజన్ అందుకోసమే వచ్చేవాడా? అయినా వాళ్ళిద్దర్నీ హత్య చేయాల్సిన అవ

సరం ఎవరికి ఉంది?

పత్రికలలో రాజన్ కేసు ఎక్కటంతో ఆగకుండా, బుచర్ట్ మరణానికి, రాజన్ హత్యకి సంబంధించి వుందని తెలియటంతో మరింత ప్రాధాన్యం వచ్చింది.

చివరకు ఒక నిర్ణయానికి వచ్చాడు పాల్.

మిస్టర్ రాజన్ భారతీయుడు గనుక అతన్ని చంపటానికి యెక్కువగా భారతీయులకే అవకాశాలున్నాయ్. అతని హత్యకు, బుచర్ట్ హత్యకు సంబంధం లేక పోవచ్చు. లేదా యిద్దరూ కలిపి ఏదో వెధవ పని చేసుండవచ్చు.

తాను ముందుకు ప్రొసీడ్ కావాలంటె ఎంబసీలో పని చేసే ప్రతివారిని వాచ్ చేయాలి.

వెంటనే నగర పోలీస్ కమీషనర్ (క్రైమ్స్ వింగ్)ని కలుసుకుని తన అనుమానాలు చెప్పాడు పాల్.

తానేం చేయదల్చుకున్నది కూడా చెప్పాడు.

ఆయనకి జీన్‌పాల్ సామర్థ్యం తెలుసు. అతని పథకాలకి తన ఆమోదం తెలిపాడు.

వెంటనే మెరికల్లాంటి మనుషులు పంపబడ్డారు. ఎంబసీలో ప్రతి భారతీయుడిమీద నిఘా వేయబడింది.

ఈలోపుగా బుచర్ట్ ఫొటో ఒకటి సంపాదించి, ఎంబసీలో పని చేసే ప్రతి ఒక్కరిని కలుసుకున్నాడు పాల్.

కాని వారెవ్వరూ అతన్ని తామింతకుముందు చూడలేదని, రాజన్ కోసం కూడా రావటం ఎప్పుడూ జరగలేదని తెలిపారు.

అయితే ఎంబసీలో పనిచేసే భారతీయులమీద ఎటు

వంటి బాడ్ రిమార్క్ రాకపోవటంతో ఇన్‌స్పెక్టర్ పాల్ పరిశోధన మళ్ళీ మొదటికి వచ్చింది.

బుచర్ట్‌మీద ఏమయినా కేస్‌లున్నాయేమోనని అతను చేసిన ఎంక్వయిరీ కూడా బెడిసికొట్టింది.

బుచర్ట్ పేరు యింతవరకు పోలీసుల రికార్డులలోకి ఎక్కటం అతని మరణంతోనే ప్రారంభం అయింది.

4

ఇన్‌స్పెక్టర్ పాల్ మళ్ళీ మిసెస్ రాజన్‌ని కలుసుకున్నాడు.

ఇలా మాటి మాటికి తను రావటం ఆమెకు యిష్టం లేదని కూడా అతను గ్రహించాడు. భర్త పోయిన దుఃఖంలోనుంచి ఆమె యిప్పుడిప్పుడే కోలుకుంటూంది. అయినా ఒక ప్రముఖ అధికారి భార్యగా, ఒక విదేశస్తురాలిగా తన భావాన్ని బయటపెట్టలేదు. పాల్ అడిగిన ప్రశ్నలకు మర్యాదగానే జవాబు యిచ్చింది.

చివరగా అంది. "మీ సందేహాలన్నీ తీరాయనుకుంటాను. మరో వారం రోజులలో ఇండియా వెళ్ళిపోతున్నాను. నే నిక్కడ ఉండవలసిన అవసరం ఉందా?"

"లేదు. అయినా అంతగా అవసరం అయితే పిలిపిస్తాము గదా!" అన్నాడు జీన్‌పాల్.

ఆ సాయంత్రం మిస్టర్ రాజన్ తరుచుగా వెళుతుండే లెర్నర్స్ క్లబ్‌కి వెళ్ళాడు.

అది చాలా ప్రఖ్యాతి చెందిన క్లబ్. ప్రముఖ వ్యక్తులు ఎందరో అందులో సభ్యులు. దానిమీద యింతవరకు ఎటువంటి రిమార్క్ రాలేదు. పైగా అక్కడ వినోదానికంటె విజ్ఞానానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని వినివున్నాడు పాల్.

అక్కడ పాల్ పరిశోధన ఫలితంగా రాజన్‌ని సాయంత్రంపూట తరుచుగా ఒక బ్రిటిష్ వ్యక్తి కలుసు కుంటుండేవాడని. వారిద్దరు తరుచుగా 'బులవెర్ట్' బార్‌కి వెళుతుండే వారని తెలిసింది. రాజన్‌ని కలుసుకోవటానికి వచ్చే వ్యక్తి పోలికలు, బుచర్ట్ పోలికలతో సరిపోయాయి.

ఇన్‌స్పెక్టర్ పాల్ వెంటనే బులవెర్ట్‌బార్‌కి బయలు దేరాడు. అది అంత ఫేమస్ కాదు. అక్కడికి వెళ్ళి వాకబు చేశాడు పాల్.

రాజన్, బుచర్ట్‌ల ఫొటోలు గుర్తుపట్టారు అక్కడ పని చేసే మనుషులు. అంతేగాదు, వారితో మరో భారతీయుడు కూడా ఈమధ్యే తరుచుగా కలుస్తుండటం వాళ్ళు చెప్పారు.

ఆ మూడవ వ్యక్తి పోలికలు గుర్తుపెట్టుకున్నాడు పాల్. అతను ఎప్పుడూ ఒంటరిగానే బార్‌కి వచ్చేవాడని. బుచర్ట్ రాజన్‌లు రాగానే కాస్సేపు కబుర్లు చెప్పుకొని, ముగ్గురూ వెళ్ళిపోయేవారని తెలిసింది.

"అమ్మయ్య!" అనుకున్నాడు పాల్. కొంచం ఆధారం లభించింది. ఇక తాను అల్లుకుపోగలడు.

వెంటనే ఇండియన్ హై కమిషనర్‌ని కలుసుకుని ఆయన అనుమతిపొంది అక్కడి భారతీయుల ఫొటోలు పట్టుకుపోయాడు. అయితే ఆ మూడో వ్యక్తి వారిలో లేడు.

పాల్ నిరుత్సాహం చెందలేదు.

5

కాలింగ్‌బెల్ చప్పుడు విని డ్రాయింగ్ రూంలో కూర్చొని లేస్ అల్లుతున్న నలభై అయిదేళ్ళ 'మార్తా' లేచి వెళ్ళి తలుపు తెరిచింది. గుమ్మంలో నీరసంగా, నిరుత్సా

హంగా నిలబడి ఉన్న వ్యక్తిని చూడగానే ఆమె కళ్ళు ఆశ్చర్యంతో విప్పారాయి.

"అప్పుడే వచ్చావేమిటి? వాట్ హేపెన్డ్ డార్లింగ్!" అంది లోనికినడుస్తూ.

అతను నిరుత్సాహంగా వచ్చి ఓ సోఫాలో కూలబడ్డాడు. అతనివంక విచిత్రంగా చూసింది మార్తా. లేస్‌ని అవతల బెట్టి లేచి అతనిప్రక్క కూర్చొని "ఎందుకలా ఉన్నావ్. ఏమయింది డార్లింగ్!" ప్రేమగా అతని చేయిమీద చేయి వేస్తూ ప్రశ్నించింది ఆమె.

దీర్ఘమయిన నిట్టూర్పు విడిచి కోటుజేబులోనుంచి ఒక పొడుగాటి నీలంరంగు కవర్ తీసి ఆమె చేతిలో వుంచాడు అతను.

కవర్ పైన నీట్‌గా టైప్‌చేయబడి వుందతని పేరు. "కల్నర్ నెల్సన్ స్మిత్. హెడ్ ఆఫ్ ఇంటలిజన్స్ వింగ్. మిలిటరీ లైబ్రరీ లండన్."

కవరు లోపల ఖరీదయిన పలుచటి పేపరుమీద అతి నీట్‌గా టైప్ చేయబడి ఉన్నాయి అక్షరాలు. వాటి సారాంశం యిది — కల్నర్ నెల్సన్ స్మిత్ ఉద్యోగంలో నుంచి సస్పెండ్ చేయబడ్డాడు. దానికి కారణం ఇంటలిజెన్స్ సెక్షన్‌లో ముఖ్యమయిన ఒక ఫైలు కన్పించక పోవటము. దానికి బాధ్యత స్మిత్‌దే కనుక అతను సస్పెండ్ చేయబడ్డాడు.

"వాటీస్ దిస్?" ఆశ్చర్యంగా అడిగింది మార్తా, చదివి.

"డార్లింగ్! ఎందుకిలా జరిగింది? ఎన్నడూ లేనిది ఏమిటిది? ఆ ఫైలులో ఏముంది? నాతో చెప్పవచ్చా?" ఆప్యాయంగా అడిగిందామె.

"హుం!" గట్టిగా నిట్టూర్చాడు స్మిత్.

భర్త వాలకం గమనించి కప్‌బోర్డ్‌లో నుంచి బ్రాందీ, ఒక గ్లాసు తెచ్చి, గ్లాసులో కొద్దిగాపోసి అతనికి యిచ్చింది. ఒక్క గుక్కలో మొత్తం తాగేశాడు స్మిత్. మరో గ్లాసు తాగిన తరువాతగాని అతను తేరుకోలేదు.

"వాట్ హేపెండ్ డార్లింగ్. ప్లీజ్ టెల్ మి!"

"ప్చ్! ఇదంతా నా భద్రతా రాహిత్యంవల్ల జరిగింది. ఇది పోవటానికి కారణం నేనే. ఇప్పుడాలోచిస్తుంటే నా కంతా గుర్తుకొస్తూంది. ఎవరు తీశారో వూహించగల్గుతున్నాను" అన్నాడు స్మిత్.

"దీనిని గురించి ఎక్స్‌ప్లనేషన్ యివ్వకపోయావా?"

ఏదో చెప్పబోయాడు నెల్సన్ స్మిత్. కాలింగ్ బెల్ మోగటంతో యిద్దరూ తలదిప్పి చూశారు గుమ్మంవంక.

మార్తా లేచి వెళ్ళి తలుపు తెరిచింది.

గుమ్మం దగ్గర నలభై ఏళ్ళ దృఢమయిన వ్యక్తి నిలబడి ఉన్నాడు.

"మిసెస్ స్మిత్?" అన్నాడతను.

"యస్" అంది మార్తా.

"మిస్టర్ స్మిత్ వున్నారా?" అన్నాడతను.

"ప్లీజ్ కమిన్!" లోనికి దారితీసిం దామె.

కల్నర్‌స్మిత్ వ్యాకుల వదనంతో ఆగంతకుని వైపు చూశాడు.

"కల్నర్ స్మిత్! ఐయామ్ ఫ్రం ఇన్‌వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్. మీరు నాకు హెల్ప్ చేస్తారనుకుంటా!" అన్నాడు ఆగంతకుడు తన ఐడెంటిటీ చూపించి.

స్మిత్ ముఖంలో విచారరేఖలు తొలిగిపోయాయి.

"ష్యూర్! కమిన్. నా ప్రైవేట్ రూంలో మాట్లాడుకుందాం!" అంటూ ప్రక్కనే ఉన్న ఒక గదిలోకి దారి తీశాడు స్మిత్.

మూసుకుపోయిన తలుపుల వంక చూస్తుండిపోయింది మిసెస్ స్మిత్.

ఒక సోఫాలో కూర్చుని డ్రింక్స్ సేవిస్తూ మాట్లాడుకో సాగారు స్మిత్, ఆగంతకుడు.

స్మిత్ మొదట మొదలుపెట్టాడు. "మిస్టర్ లామర్ ఈ ఫైలు పోవటానికి నేనే కారణం అని అంగీకరిస్తున్నాను. అంతేగాదు దానిని ఎవరు దొంగిలించారో కూడా ఇప్పు డిప్పుడే అర్థం అవుతూంది."

"వాట్?" అదిరిపడ్డాడు లామర్. "దొంగతనమా? మిలి టరీ లైబ్రరీలోనా! ఆర్ యూ జోకింగ్?"

"నో! నో! మీకు జరిగింది పూర్తిగా చెబుతాను వినండి" అంటూ చెప్పటం మొదలుపెట్టాడు కల్నర్ స్మిత్.

"నాకున్న ఫ్రెండ్స్ చాలా కొద్దిమంది. వారిలో యిండి యన్ ఎంబసీలో పనిచేసే మిస్టర్ రాజన్ ఒకడు."

"రాజన్....ఈ పేరు ఎక్కడో విన్నట్లుందే!" అన్నాడు లామర్.

"యస్. అతనీమధ్యే హత్యచేయబడ్డాడు. ఈ విషయం పేపర్లలో చదివే వుంటారు. మా ఇద్దరికీ ఇండియాలోనే పరిచయం అయింది. రాజన్ ఇక్కడికి రావటంతో అది మరింత దృఢతరం అయింది. రాజన్ నాకోసం తరుచుగా మిలిటరీ లైబ్రరీకి వచ్చేవాడు. ఇతరులను ఎవరినీ లోనికి రానివ్వరని మీకు తెలుసు. అందుకే అతి ముఖ్యమయిన ఫ్రెండ్స్‌కి మాత్రమే నేను 'పాస్'లు యిచ్చాను. రాజన్‌కి కూడా అలానే యిచ్చాను.

రాజన్ హత్యచేయబడటానికి ముందురోజు కాబోలు అతను నాకోసం వచ్చాడని తెలిసింది. నా సెక్రటరీ ఆ రోజు లీవ్ పెట్టింది.

నేను నా గదినుంచి రాజన్‌కోసం విజిటర్స్ రూంలోకి వచ్చాను. అయితే అతను కన్పించలేదు. రెండు నిమిషాలు చూసి రాజన్ తొందరలో వెళ్ళిపోయి వుంటాడని భావించి నా రూంకి చేరుకున్నాను.

మరో రెండు నిమిషాల తరువాత నాకోసం మరెవరో వచ్చారని తెలిసి విజిటర్స్ రూంలోకి వచ్చాను. మరొక ఫ్రెండ్ నాకు కన్పించాడు. నేనే అతన్ని పిలిపించానని అతను చెప్పగా విని ఆశ్చర్యపోయాను. దీని గురించి రిపోర్టు కూడా చేయాలన్పించలేదు. అతనితో ఏవో నాలుగు మాటలాడి పంపేశాను. దీన్ని గురించే ఆలోచిస్తూ నా గదిని చేరుకున్నాను. తరువాత ఆసంగతే మరిచిపోయాను.

తరువాత రాజన్ నాకు కన్పించలేదు. ఈలోగా అతను హత్యచేయబడ్డాడని తెలిసి నిర్ఘాంతపోయాను. బహుశా రాజనే నా గదిలోకి ప్రవేశించడానికి యింత చేసివుంటాడని యిప్పుడనుకుంటున్నాను.

ఆ ఫైలు పోయినట్లు నా కివాల్టివరకూ తెలియదు. అవన్నీ నా సెక్రటరీ మిస్ లిల్లీ చూసుకుంటుంది. ఆ రోజు ఆ ఫైలుతో అవసరం వచ్చి నేనే చూసి బల్లమీద పెట్టేశాను. లిల్లీనే వాటిని సర్దేసింది." చెప్పాడు నెల్సన్‌స్మిత్.

"ఆ ఫైలులో ఏముందో రాజన్‌కి తెలుసా? తెలిసే ఈ పనికి పూనుకున్నాడా? తెలిస్తే ఎలా తెలిసివుంటుంది?" ప్రశ్నించాడు లామర్.

ఒకే పాయింట్ చుట్టూ తికమకగా ప్రశ్నలడిగాడని

గ్రహించాడు నెల్సన్‌స్మిత్.

"తెలియదు." అన్నాడు క్లుప్తంగా.

"మీకూ రాజన్‌కి ఇండియాలో పరిచయం అయిందని చెప్పారు. ఎలా పరిచయం? రాజన్ ఇక్కడికి వచ్చాక మీ రెక్కడ పనిచేస్తున్నది తెలిపి పరిచయాన్ని వృద్ధిచేసు కున్నాడా? లేక అంతకుముందేనా?"

"లేదు. రాజన్, నేనూ మామూలుగా మంచి స్నేహి తులమే. ఇండియాలో నేను పనిచేసినపుడు రాజన్‌కూడా నాతోపాటు వేటకి వచ్చేవాడు. జాతి, మతం, దేశం వేరయినా మేమిద్దరం ప్రాణస్నేహితులమయ్యాము. ఆ రోజుల్లో యిండియన్స్ అంతా బ్రిటిష్‌వారంటే మండిపడు తున్నా మా స్నేహం వృద్ధిపొందింది. ఆ తరువాతకూడా మా యిద్దరి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగాయి" చెప్పాడు స్మిత్.

"రాజన్‌కి ఆ ఫైలు ఎందుకో వూహించగలరా?"

"ఊహించలేను."

"ఇండియా ప్రభుత్వం రాజన్‌ని పంపివుండొచ్చుగా?"

"యూ మీన్—రాజన్ గూఢాచారా?" తెల్లబోతూ అన్నాడు స్మిత్. తల వూపాడు లామర్.

"నో! నో! ఇండియా అలా ఎన్నటికీ చేయదు. రాజన్ అందుకి ఒప్పుకోడు."

నవ్వాడు లామర్. "ఎసీ హా! ఏ విషయమూ ఖచ్చి తంగా తెలియనిదే ఒక నిర్ధారణకి రావటం మంచిదిగాదు. దీనికి రాజన్‌తో సంబంధం ఉందన్నారు గనుక మీ మాటను నమ్ముతున్నాను. అతని గురించి కూడా ఆరాతీస్తాను."

"ఒకవేళ రాజన్ ఆ ఫైలుకోసమే హత్యచేయబడ్డా

దేమో!" అన్నాడు స్మిత్.

"మే బి!" అని మరికొన్ని వివరాలు రాబట్టుకొని వెళ్ళి పోయాడు లామర్.

గదిలోనుంచి బయటికి వచ్చిన భర్త మరింత క్రుంగి పోవటం చూసి చకితురాలయింది మార్తా.

6

ఫోన్ మ్రోగింది.

"హల్లో బులవెర్ట్ బార్. మేనేజర్ స్టూవర్ట్ స్పీకింగ్!" అన్నాడతను, రిసీవరు అందుకొని.

"హల్లో స్టూవర్ట్. ఐయామ్ జేమ్స్. గోల్డెన్ బ్రాండ్ బ్రాందీ ఉందా?" అన్నాడు జేమ్స్ హూసన్.

"లేదు సర్!"

"ఆల్ రైట్. ఈ రాత్రికి వేరేచోట చూసుకుంటాను" అని ఫోన్ పెట్టేశాడు అతను.

స్టూవర్ట్ కూడా ఫోన్ పెట్టేసి వాల్ క్లాక్ వంక చూశాడు. పదిగంటల పదినిముషాలయింది.

అసిస్టెంట్ మానేజర్‌తో చెప్పి, బయటకు వచ్చాడు.

బయట పార్కింగ్ లాట్‌లో రెండు-మూడు కార్లు ఆగి వున్నాయి. ఒక కారువైపు నడిచాడు. చలిగాలి విపరీతంగా కొట్టటంతో కాలర్ పైకి లాక్కున్నాడు.

ఒక కారు ఎక్కి స్టార్ట్ చేశాడు. తననెవరయినా అనుసరిస్తున్నారేమోనని పరిశీలించాడు. గాని ఎవరూ అతని దృష్టిపథంలోకి రాలేదు.

"తీగలాగితే డొంకంతా కదులుతుంది. ఈ పరిస్థితులలో ఏదన్నా ఆధారం దొరికితే మొత్తం రవాణానే స్మాష్ చేసి పారేస్తారు" గొణుక్కున్నాడు స్టూవర్ట్.

పావుగంట అనంతరం ఒక చిన్న బంగళాలోకి తిరిగింది కారు. దానిని ప్రక్కనే ఉన్న గ్యారేజిలో ఉంచి తాళం వేశాడు.

లోపలికి పోగానే ఎదురయింది అతని భార్య రూత్.

"డియర్, నేను క్లబ్‌కి పోతున్నాను. కారు కావాలి" అని చెప్పి, సమాధానం కోసం ఎదురుచూడకుండా తాళాలు తీసుకుని వెళ్ళిపోయిందామె.

ఆమె వంక కోపంగా చూపి తన గదిలోకి నడిచాడు తాపీగా భోజనం ముగించి, పడకగదిలోకి చేరాడు. లైటు వెల్గించి కాస్సేపు ఏదో నవల చదువుతూ వుండిపోయాడు.

7

ఆ ఏజంటు ఉత్సాహంతో గ్లాస్‌విండో ముందు కూర్చున్నాడు. బైనాక్యులర్స్ చేతిలోకి తీసుకొని ముందు కనిపిస్తున్న భవంతివైపు చూడసాగాడు దీక్షగా.

రాత్రి పన్నెండున్నర ప్రాంతాలలో ఆ వీధి మొగలో ఒక టాక్సీకాబ్ నిశ్శబ్దంగా వచ్చి ఆగింది.

ఆ వీధంతా నిర్మానుష్యంగా ఉండడంవల్ల అందులో నుంచి దిగిన మనిషిని ఎవరూ గమనించి ఉండక పోవచ్చేమో!

అతను దిగగానే టాక్సీని పంపించేశాడు. అటూ ఇటూ చూసి నడవసాగాడు. అతను వేసుకొన్నది రబ్బరు బూట్లు కావటంవల్ల శబ్దం రావటం లేదు.

ఏజంట్ SY 4 చూస్తున్న భవంతి గేటు ముందాగి, మరలా మరోసారి చుట్టూ పరికించాడు. ఎవరూ లేరని నిర్ధారించుకొని మెయిన్ గేట్‌కి ఉన్న చిన్న డోర్ తెరుచుకొని లోనికి ప్రవేశించాడు.

ఆ సమయంలో ఆ భవంతిలో చాలా గదులలో లైట్లు వెలిగే వున్నాయి.

గుమ్మం దగ్గర నిలబడి కాలింగ్ బెల్ నొక్కాడు. రెండు నిముషాలనంతరం ఎవరో తలుపు తెరిచి అతనిని లోనికి తీసుకుపోయారు.

ఇక్కడ బైనాక్యులర్స్ ద్వారా యిదంతా గమనిస్తున్న SY 4 చటుక్కున లేచి గ్లాస్ విండో కర్టెన్స్ లాగేశాడు. లైటు వెల్గించి, తలుపులు బంధించబడి ఉన్నాయని నిర్ధారించుకుని, మంచం క్రిందనుంచి ఒక పెద్ద సూట్ కేస్‌ను బయటకి లాగాడు.

సూట్ కేస్ తెరవగానే లోపల అదొక వైర్‌లెస్ ట్రాన్స్ మిషన్ మిషన్‌లా ఉంది. లోపల టేపింగ్ సౌకర్యంకూడా ఉంది.

గబగబా ఏవేవో స్విచెస్ నొక్కి ఇయర్ ఫోన్ చెవికి తగిలించుకున్నాడు అతను.

అది బ్యాటరీతో పనిచేసేది కాబోలు కరెంట్ కనెక్షన్ కూడా యివ్వలేదతను.

ఇయర్ ఫోన్‌లో మాటలు విన్పించసాగాయి ఎక్కడి నుంచో. అంతేగాదు-ఆ వైర్‌లెస్ ట్రాన్స్‌మిషన్ టేపులు కూడా నిశ్శబ్దంగా తిరుగుతూ తమ పనిని ప్రారంభించాయి.

ఆ మాటలు వింటున్నకొద్దీ SY 4 ముఖంలో ఆశ్చర్యాందోళనలు చోటు చేసుకోసాగాయి.

ఇరవై నిముషాలనంతరం మాటలు ఆగిపోయాయి.

8

ఇరవై అయిదు నిముషాలనంతరం జేమ్స్‌మాసన్, స్టూవర్ట్‌లు బయటటికి రావడం కన్పించింది కిటికీలోగుండా SY 4 కి.

స్టూవర్ట్ చుట్టు పక్కల పరికించాడు. తమనెవరూ వాచ్ చేయటం లేదని దృఢపరుచుకున్నాడు.

ఆ బంగళాకు ఎదురుగా 'కాసినో' అన్న నియాన్ లైట్లు వెలుగుతున్నాయి. బాగా చీప్ హోటల్ అది. దాని వెనుక భాగం కావటం వల్ల అంత గందరగోళంగాలేదు. లాడ్జి సెక్షన్‌లో అన్నిచోట్ల లైట్లు వెలుగుతున్నాయి.

జేమ్స్‌మాసన్. స్టూవర్ట్‌లు మౌనంగా సందు చివరకు నడిచారు. అక్కడ టాక్సీ ఒకటి ఎక్కి ఒక క్లబ్‌లో దిగారు. అక్కడొక అరగంట పాటు గడిపారు ఉల్లాసంగా కాబరే చూస్తూ.

ఒకటిన్నర ప్రాంతంలో బయటికి వచ్చి ఆ హోటల్‌కి సంబంధించిన ఒక కారులో బయలుదేరారు.

అరగంట అనంతరం సముద్రతీరంలో హార్బర్ ప్రక్కన ఆగింది కారు. ఒక భవనం నీడలో కారునాపాడు స్టూవర్ట్. రెండు నిమిషాలు ఆగి యిద్దరు క్రిందకు దిగారు.

ఆ భవనాల మధ్యగా, దిగుమతి అయిన ఇనుపపట్టాలు, టార్పాలిన్స్ కప్పిన వస్తువుల మధ్యగా ప్రయాణం సాగించారిద్దరు.

ఇరవై నిముషాలనంతరం సముద్రంలోకి బయలుదేరిందో మోటారుబోట్. దానిమీద కస్టమ్స్ ఫ్లాగ్ చీకటిలో ఎగురుతోంది. సముద్రంలో అక్కడక్కడ ఆగివున్న స్టీమర్లనుంచి లైట్లు కన్పిస్తున్నాయి.

గాలి రివ్వున వీస్తోంది. పదిహేను నిమిషాల పాటు ప్రయాణించి సముద్రంలో దూరంగా ఆగిఉన్న ఒక స్టీమరుని సమీపించింది మోటారుబోటు.

టైమ్ చూసుకున్నాడు జేమ్స్. కొన్ని సెకన్ల తరువాత

ఆ స్టీమరునుంచి సిగ్నల్‌గా ఒక లైటు వెల్గింది. జేమ్స్ కూడా లైటు వెల్గించి, ఆర్పి సిగ్నల్ ఇచ్చాడు.

అయిదు నిమిషాల తరువాత స్టీమరులోనుంచి సముద్రంలోకి ఎవరో దిగటం కన్పించింది అస్పష్టంగా.

మరో అయిదునిమిషాల తరువాత ఒకవ్యక్తి మోటారు బోటులోకి ఈదుకుంటూ వచ్చి ప్రవేశించాడు. అతను స్విమ్మింగ్ డ్రస్ ధరించాడు.

"హలో మిస్టర్ వాన్!" పలకరించాడు స్టూవర్ట్.

"ఓహ్! షటప్. యునో వాట్ హాపెన్డ్?" గదమాయించాడతను.

"ఏమయింది కెప్టెన్?" ఆశ్చర్యపోయాడు.

జేమ్స్‌కూడా అతనివంకే చూస్తున్నాడు విభ్రమంగా.

"నువ్విచ్చిన ఫైలు, నేను కోరిన ఫైలు ఒకటిగాదు!"

"వాట్?" అదిరిపడ్డారు జేమ్స్, స్టూవర్ట్‌లు.

"యస్. అది మాకు కావాల్సింది కాదని నాకు మెసేజ్ అందింది. దానిని మా వాళ్ళు పరీక్షించారు. ఈ ఫైలు వేరే!" చెప్పాడు కెప్టెన్ వాన్.

"కాని-ఎలా ఇది సంభవం?"

"ఏమో నాకు తెలియదు. ఆ రాజన్‌గాడే మనల్ని మోసం చేసుండాలి" అన్నాడు వాన్.

"నో నో! అతను నమ్మకస్తుడు. అతను మీరు చెప్పిన నెంబరుగల ఫైలే తెచ్చిచ్చాడు నాకు. మీకు అందిన ఇన్‌ఫర్‌మేషన్ తప్పయివుంటుంది" అన్నాడు స్టూవర్ట్.

"నాన్‌సెన్స్! అది చాలా రిలయబుల్ సోర్స్ నుంచి వచ్చిన ఇన్‌ఫర్‌మేషన్. మేము రెండవ ప్రపంచయుద్ధానికి సంబంధించిన నెంబర్ 81 ఫైలు తెమ్మన్నాము. కాని ఎందుకు పనికిరాని నెంబర్ 18 ఫైలు తెచ్చాడు రాజన్."

"ఓహ్! పొరపాటున 81 నెంబర్ ఫైలు తేబోయి 18వ నెంబరు ఫైలు తెచ్చి ఉంటాడు రాజన్. ఇప్పుడర్థం అవుతోంది."

"అతను ఎందుకు పొరబడతాడు?" అన్నాడు జేమ్స్.

"ఇప్పుడేమి చేసేటట్లు?" అన్నాడు వాన్.

"యస్. రాజన్‌నికూడా చంపేశాము."

ఇంకా ఏదో అనబోతున్నాడు స్టూవర్ట్.

దూరంనుంచి మోటారుబోట్ల శబ్దం విన్పించింది. మరుక్షణమే ఫ్లడ్ లైట్స్ కాంతితో ఆ ప్రదేశం అంతా పట్టపగలులా తయారయింది.

"మైగాడ్! మనల్ని ట్రేసేచేశారు" కంగారుగా అన్నాడు కెప్టెన్ వాన్. చటుక్కున నీళ్ళలో దూకి స్టీమర్ వైపు ఈదుకుంటూ పోయాడు.

"మోసం. దగా! ఇది ఆ స్కాట్‌లాండ్‌యార్డ్ పనే అయివుంటుంది. ఆవులిస్తే పేగులు లెక్క పెట్టగలరు వాళ్ళు. నేనే మోసపోయాను. మనమీద మామూలు పోలీసుల నిఘానే ఉందనుకున్నాను. ఇందులోకి స్కాట్ లాండ్ యార్డ్ ప్రవేశించిందని తెలిస్తే...." గుండెలు బాదుకుంటున్నాడు స్టూవర్ట్.

జేమ్స్ మాసన్ నిలువెల్లా ఒణికిపోతున్నాడు. గాభరాతో కాళ్ళు, చేతులు ఆడటంలేదు. చుట్టూ కమ్ముకున్న మోటారు బోట్లు దగ్గరయ్యాయి.

9

తరువాత కార్యక్రమం అంతా చకచకా, మెకానికల్‌గా జరిగిపోయింది. ఆ షిప్‌ని వశపరుచుకున్నారు, జేమ్స్‌ని, వాన్‌ని, స్టూవర్ట్‌నే కాక మరికొంతమంది ముఖ్యమైన వ్యక్తులను కస్టడీలోకి తీసుకున్నారు.

జేమ్స్. స్టూవర్ట్ ద్వారా అనేక విషయాలు బయట పడ్డాయి.

మిస్టర్ జేమ్స్ మాసన్ బ్రిటిష్ షిప్పింగ్ కార్పొరేషన్‌లో కస్టమ్స్ అధికారిగా పనిచేస్తున్నాడు. అతనికి, జర్మన్ కెప్టెన్ అయిన వాన్‌తో పరిచయం అయి, వృద్ధి పొందింది. జేమ్స్‌కి LSD అలవాటుందని తెలిపి అతనికి కొంత యిచ్చి అతన్ని వలలో వేసుకున్నాడు. అతన్ని అసభ్య మయిన భంగిమలలో రహస్యంగా ఫొటోలు తీసి హెచ్చరించాడు కూడా.

జేమ్స్ ద్వారా బులవెర్ట్ బార్ మేనేజర్ 'స్టూవర్ట్' ఒక మత్తు పదార్థాల ఏజంటని తెలుసుకుని, స్టూవర్ట్‌కి తక్కువ ధరలకు మత్తు పదార్థాలు సప్లయిచేసి అతన్నికూడా తన దారికి మళ్ళించుకున్నాడు.

అతని బార్‌కి వచ్చే వ్యక్తులలో రాజన్ గురించి తెలుసుకున్నాడు కెప్టెన్ వాన్. చివరకు తన పథకం అంతా స్టూవర్ట్‌తో చెప్పాడు వివరంగా. డబ్బుకు లొంగే స్టూవర్ట్ దానికి ఆమోదించాడు కూడా.

తన మనుషులలో ఒకనికి భారతీయునిలా మేకప్‌చేసి బుచర్ట్, రాజన్‌లకు పరిచయం కల్పించాడు. అతనొక మత్తు పదార్థాల ఏజంటని నమ్మించాడు.

బుచర్ట్, రాజన్‌లకు కూడా ఆ అలవాటుండటం వల్ల సులభంగా అతని వలలో చిక్కుకుపోయారు. చివరకు ఒక నాటకమాడించి రాజన్‌ద్వారా ఆ ఫైలుని దొంగిలింప చేశాడు స్టూవర్ట్.

పోలీసులు రంగంలోకి దిగుతారని తెలిపి రాజన్‌ని, బుచర్ట్‌ని మట్టు పెట్టేశాడు. ఈ సంగతి వెంటనే బయటికి

వస్తుందని తెలుసు. పోలీసులను తికమక పెట్టటానికి రాజన్‌ని ఇంట్లో ముందే ఇండియా వెళుతున్నానని చెప్పి రమ్మని, అతన్ని అజ్ఞాతంలోకి తీసుకుపోయాడు.

ఒకవేళ అతని గురించి బయటపడినా పోలీసులు 'ఆ భారతీయుడి' కోసం వెదుకుతారని తెలుసు. తాను రాజన్ నుంచి తీసుకున్న ఫైలుని వాన్‌కి అందచేశాడు దానిని తనవారిచేత పరీక్షింపచేయగా అది తాము కోరుకుంటున్న ఫైలు కాదని తెలియటంతో మళ్ళీ జేమ్స్‌ని కాంటాక్ట్ చేశాడు కెప్టెన్ వాన్. జేమ్స్, స్టూవర్ట్‌ని కలియడంవల్ల అసలు సంగతి గ్రహించారు పోలీసులు.

అయితే ఫైలు తారుమారెలా అయినది. ఎవరికీ అర్థం కాని విషయం.

దీనికి సమాధానం చెప్పింది కల్నన్‌నెల్సన్ స్మిత్ సెక్రటరీ లిల్లీ. ఆ రోజు తన బాయ్ ఫ్రెండ్‌తో వచ్చిన గొడవలవల్ల చికాకుగా వుంది లిల్లీ.

ఫైల్సన్నీ అన్యమనస్కంగానే సర్దేసింది. చివరగా నెంబరు 18 ఫైలునితీసి తలక్రిందులుగా సైడ్‌న చూడటం వల్ల 81 గా పొరపాటుపడి అలానే 80 ప్రక్క వుంచేసింది. దాని యివతల ఫైలుని గనుక పరికిస్తే అసలు విషయం బోధపడి వుండేదే. కాని అలా జరగలేదు.

రాజన్ కూడా కంగారులో 78, 79, 80 అనుకుంటూ మధ్యలోనుంచి చూడటంవల్ల 80 ప్రక్క ఫైలుని తీసుకుపోయాడు.

మొత్తానికి లిల్లీ పొరపాటువల్ల ఫైలు ప్రమాదం తప్పించుకోవడమే కాక, 'మాయమయిన ఫైలు' కూడా సురక్షితంగానే దొరికింది. □□□

మూడో నేత్రం

సుజనశ్రీ

ఎయిర్ కండిషన్డ్ రూమ్ తలుపు నెట్టుకుని లోపలకు వచ్చింది స్టెనో కమ్ సెక్రటరీ మాధురి.

"ఫోనోగ్రామ్ సార్!" అంటూ టెలిఫోను ద్వారా వచ్చిన టెలిగ్రామ్ మెస్సేజ్‌ని ప్రసాద్ ముందుంచింది.

ప్రసాద్ అండ్ కంపెనీ మేనేజింగ్ పార్టనర్ ప్రసాద్ ఆ టెలిగ్రామ్‌ని ఆత్రంగా అందుకుని చదివాడు.

"ఇదంతా విచిత్రంగా ఉందే?" నిట్టూరుస్తూ అన్నాడు ప్రసాద్.

ప్రసాద్ కుమారుడు రవికాంత్ "ఏమయింది డాడీ?" అని అడిగాడు.

ఫోనోగ్రామ్‌ని రవికాంత్‌కి అందించాడు ప్రసాద్.

మరో ప్రక్కగా కూర్చున్న ఇంకో పార్టనర్ సూర్యా రావు నిదానంగా అన్నాడు. "ఏమిటి? ఈ టెండరుగూడ మనకు రాకుండా పోయిందా?"

తండ్రీ కొడుకులిద్దరూ అవునన్నట్టుగా ఒక్కసారే తలూపారు.

"అంత మాత్రానికే ఇంత బెంబేలు పడితే ఎలాగ? ఇది వరలో మనకు ఎన్ని టెండర్లు తప్పిపోలేదు."

"ఈ టెండరు అన్నిటిలా కాదు. టెండరు వేసిన డిపార్టు మెంటులో పనులన్నీ మనం చేసినవే! ఆ డిపార్టుమెంటులో మనకు మంచి స్థానం, స్టాండర్డ్ ఉంది. ఒక్కోసారి మన రేట్లు ఎక్కువగా ఉన్నా, మనం పని బాగా చేస్తామని, మనకే ఆ టెండర్లను ఇచ్చేవారు అందులోని అధికారులు! అటువంటిది ఇప్పుడు ఆ పనులన్నీ మరో కంపెనీకి పోతున్నాయంటే మరి మనకు బాధేకదూ?" ప్రసాద్ ముఖంలో విచారం కనిపిస్తోంది.

"అంతేకాదు! ఇప్పుడు టెండరు కాజేసుకుపోయిన కంపెనీ చాలా కొత్తది. నిన్నకాక మొన్న వెలిసింది. అందులోని ఇంజనీర్లు అట్టే అనుభవంలేనివారుగూడా! అలాంటి కంపెనీకి టెండర్లన్నీ ఇస్తున్నారు మనల్ని కాదని!" రవికాంత్ గూడ తండ్రి అభిప్రాయాన్ని బలపరి చాడు.

"నువ్వు చెప్పింది నిజమే! కాదనను! ఇప్పుడు అధి కారులుగూడ మారారు. డిపార్టుమెంట్ రూల్స్ ప్రకారం 'లోయస్ట్' అతి తక్కువ రేట్లు పెట్టిన టెండర్‌నే ఎన్ను కుంటున్నారు. కంపెనీ స్టాండర్ట్ కలదా లేదా వాళ్ళకు విచా రించే పని లేదు" సూర్యారావు కారణాలు కనిపెట్టటానికి యత్నించాడు.

"మనం పెట్టిన టెండర్లు ఇప్పటికి మూడు నిరాకరింప బడినై. ఇది నాలుగోది. ఇప్పుడు సూర్యారావు అన్నట్టుగా

డిపార్టుమెంటు అధికారులు అతి తక్కువ రేట్లుగల టెండర్లనే అంగీకరిస్తున్నారు. ఆ విషయం నాకు అనుభవపూర్వకంగా, మూడు టెండర్లు రిజక్టు అయినాక తెలిసివచ్చింది.

అందుకే ఈ దఫా రేట్లు తగ్గించి వేశాను. మన లాభం తాలూకు మార్జిన్ చాలా తగ్గింది అందువల్ల! మనకు అట్టే లాభం రాకపోయినా సరే! ఈ టెండరు మనకు వచ్చి తీరాలి అనే పంతంతో అలా చేశాను.

అంతేకాదు. ఇలా పెట్టిన టెండరల్లా నిరాకరింపబడుతూంటే, కొద్ది కాలంలోనే మన ఇంజనీర్లకు పనిలేకుండా పోతుంది. కంపెనీ మూతపడే ప్రమాదంగూడ ఉంది. అందుకే అలా అది తక్కువ రేట్లు పెట్టాను టెండర్లో. అయినా ఇదికూడా మనకు రాలేదు" ప్రసాద్ విచారంగా చెప్పుకు పోతున్నాడు.

"ఒకవేళ మన టెండరులోని రేట్లను మన కంపెనీలో పనిచేసే వారే రహస్యంగా సంగ్రహించి, వేరే కంపెనీకి అమ్ముకుంటున్నారేమో!" రవికాంత్ అన్నాడు అనుమానంగా.

"నీ వనేదేమిటి? మన ఆఫీసులోనే ఎక్కడో లీక్ ఉన్నదంటావా? నేనొప్పుకోను! మన స్టాఫ్ అంతా చాలా కాలం నుంచీ పనిచేస్తున్నవాళ్ళు! మంచి నమ్మకస్తులు!" సూర్యారావు అభ్యంతరం చెప్పాడు.

"ముందు వచ్చిన చెవులకన్నా, వెనుకవచ్చిన కొమ్ములే వాడి అంటారు! నువ్వు చెప్పిన పాయింటూ ఆలోచించ దగ్గదే! నీ అనుమానం ఎవరిమీదనైనా ఉంటే చెప్పు!" ప్రసాద్ తన కొడుకుని ప్రోత్సహించాడు.

"నే చెప్పొచ్చేదేమిటంటే, విజ్ఞానం పెరుగుతూన్నకొద్దీ

నేరాల స్వరూపాలు మారిపోతున్నయ్! కనుక మన ఆఫీసు లోనే ఎవరికో పెడసరపు బుద్ధి పుట్టి ఉంటుంది. ఆ ద్రోహి ఎవరో కనిబెట్టాలి! అది ఎంత త్వరగా జరిగితే, మన కంపెనీకి పట్టిన శని అంత త్వరగా వదులుతుంది" రవి కాంత్ ఆవేశంగా అన్నాడు.

"అయితే మనం టెండర్లను ఎలా పెట్టేదీ ఒకసారి సమీక్షిద్దాం! టెండర్ ఫారాలు రాంగానే వాటిని మన సైట్ ఇంజనీర్స్‌తో ప్రతి అయిటమ్ మీదా చర్చిస్తాం. ఇంజనీర్లు ప్రతి అయిటమ్‌కూ కావలసిన లేబర్ ఖర్చు, కావలసిన సామగ్రి ఖర్చూ అంచెనా వేస్తారు. ఆ ఖర్చుమీద మన కంపెనీ కయ్యే మెయింటెనెన్సూ, పెట్టుబడిమీద వడ్డీ, లాభశాతం కలుపుకుని మనం ముగ్గురమే ఒక రేటుని నిర్ణయిస్తాం. ఆ రేట్లునే టెండర్‌ఫారాల్లో నింపుతాం...." అంటూ ప్రసాద్ కొడుకువంక చూశాడు.

"ఆ రేట్లను మీరే స్వయంగా వేస్తారా, లేక టైపిస్ట్‌కో, పర్సనల్ సెక్రటరీకో డిక్టేట్ చేస్తారా?"

"వేరేవాళ్ళకు డిక్టేట్ చేయడం అంటూ జరుగదు. మన పార్ట్‌నర్స్ మధ్యనే ఉంటుంది. ఆ ఫైలుని అతి రహస్యంగా, బీరువాలో ఉంచి డబల్ లాక్ వేస్తాం. సీల్డు కవర్లో మనలో ఒకరిద్వారా, దాన్ని ప్రభుత్వ డిపార్టుమెంటుకు అందజేస్తున్నాం!"

"మన ఆఫీసు స్టాఫ్‌లో ఎవరూ ఆ బీరువాని తెరవరా?" సూర్యారావు మళ్ళీ ప్రశ్నించాడు.

"లేదు! లోగడ మన అకౌంటెంట్ లెడ్జర్స్‌కోసంవచ్చే వాడు. ఇప్పుడా లెడ్జర్స్‌కి వేరే బీరువా వచ్చింది. అతడికి ఈ బీరువాతో పనిలేదు."

"ఎకౌంటెంట్ అంటే ఎవరూ? ఆ వర్ధనరావే గదూ? పాతకాలం ముసలాయన! పంచెకట్టి, బెల్టు వేసుకుంటాడు. తాతలనాటి కోటు, తలకు పాగా! ఆయనే కదూ!" సూర్యారావు అడిగాడు.

"అవును? ఆయనే! ఈ కంపెనీలో మొదట క్లర్క్‌గా చేరి, కష్టపడి పనిచేసి సర్వీసుమీద ఆ స్థానాన్ని చేరుకున్నాడు. అతడీపని చెయ్యడు!" ప్రసాద్ తన అభిప్రాయాన్ని వ్యక్తంచేశాడు.

"అతడు కాకపోతే మరొక అల్లయ్య, ఈ నేరం ఎలా జరుగుతున్నదో చెప్పలేను కానీ, మన స్టాఫ్‌లోనే ఎవరో ద్రోహివున్నాడు. వాడెవడో చెప్పేందుకు నేనేం డిటెక్టివ్‌ని కాను. కానీ ఇక ఇప్పుడు డిటెక్షన్ పనికి దిగుతాను. ఆ ద్రోహి ఆట కట్టిస్తాను" రవికాంత్ ఆవేశంగా అన్నాడు.

2

లంచ్ ముగించుకుని ఆఫీస్‌స్టాఫ్ ఒక్కరొక్కరే తిరిగి తమ సీట్లోకి వస్తున్నారు.

ప్రసాద్, సూర్యారావులు ఏదో పనిమీద బయటకు వెళ్ళారు. రవికాంత్ ఒక్కడే వున్నాడు ఆఫీసులో.

అతడికి బాగా గుర్తుంది. తన చిన్నతనంలో తండ్రి బాగా లాభాలు సంపాదించటం, తనకు వయసువచ్చి కంపెనీ వ్యవహారాలు చూసుకునే స్థితికి వచ్చేసరికి పరిస్థితులు బాగా మారిపోయాయి.

తమ కంపెనీతో పోటీ కంపెనీలు చాలా వెలిసినయ్. తమ కంపెనీ నిజాయితీ తెలిసిన ఆఫీసర్లు రిటైర్లు అయినారు. కొత్తఆఫీసర్లకు తక్కువరేట్లు పెట్టిన కంపెనీకి టెండర్ యివ్వడం మాత్రమే తెలుసు. ఆ కంపెనీ సరిగా

పని నిర్వహిస్తుందా లేదా అన్నది అక్కర్లేదు.

రవికాంత్ సిగరెట్‌ని యాష్‌ట్రేలో పడేసి, కుర్చీ లోంచి లేచాడు. ఆఫీసంతా ఒకసారి కలయదిరిగాడు. కిటికీలన్నిటినీ పరీక్షగా చూశాడు- మామూలుగా ప్రవేశ ద్వారంగుండా కాకుండా, ఎవరైనా కిటికీలగుండా, దొంగ తనంగా ప్రవేశిస్తున్నారేమో అనే అనుమానంతో.

హాల్లో ప్రవేశించాడు రవికాంత్. గుమాస్తాలు లేచి నిలబడ్డారు.

"చినబాబుగారేదో ఆఫీసంతా పరిశోధిస్తున్నట్టున్నారు!" నవ్వుతూ అన్నాడు వర్ధనరావు.

అతడ్ని తన చిన్నతనంనుంచి ఎరిగివున్నాడు రవికాంత్ చిన్నపిల్లాడుగా వున్నప్పుడు, అప్పుడప్పుడు ఆఫీసుకు వచ్చేవాడు తను. ఎయిర్‌కండిషన్డ్ రూమ్. ఆఫీసు ముందు లాన్, వెనుక స్టోర్సు ఇవన్నీ ఆనందంగా కలయదిరిగే వాడు.

వర్ధనరావు తనను ఆదరంగా చూసేవాడు. అడిగిన ప్రశ్నలన్నిటికీ ఓపిగ్గా సమాధానం చెప్పి, సందేహాలు తీర్చేవాడు. ఇప్పుడాయన వృద్ధుడైపోయాడు. యాభై పడి దాటుతోంది. ముఖాన ముడతలు వచ్చినయ్. అలసట అతడి ముఖంలో కనిపిస్తోంది.

వాచ్‌మన్‌ని పిలిపించాడు రవికాంత్.

"ఏం రామయ్యా! సాయంకాలంపూట, తలుపులన్నీ సరిగా మూస్తున్నావా లేదా?"

"వేస్తున్నాను దొరా! కిటికీ తలుపులు సైతం మూసి లోపల గడియలు బాగా వేశానో, లేదో గూడా తనిఖీ చేస్తున్నాను చిన్నదొరా!"

"మళ్ళీ తెల్లవారంగానే తలుపులు తెరిచేది నువ్వేనా?"

"అవునండీ! తలుపులు తెరచి ఆఫీసులో ప్రవేశించే మొట్టమొదటి మనిషిని నేనే! అన్ని గదులూ శుభ్రంగా ఊడ్చి శుభ్రం చేస్తాను."

"అదిసరే! నీవు తలుపులు తెరిచేటప్పుడు సరిగా గమనించావా? క్రితం వారంలో ఒక తలుపు ఎవరో లోపల్నుంచే తీసివుండాలి." రవికాంత్ దబాయించి అడిగాడు.

"అవును దొరా! ఇప్పుడు గుర్తు వస్తున్నది. క్రితం సోమవారమే అనుకుంటాను. తలుపులు తీస్తున్నాను. ఒక కిటికీ తలుపు గొళ్ళెం తీసివుంది. మొదట తాళం తీసింది నేను. నా కంటె ముందుగా ఎవరూ ప్రవేశించే అవకాశం లేదు. మరి ఆ గొళ్ళేన్ని ఎవరు తీశారో అర్థంకాలేదు. బహుశా శనివారం రాత్రి నేనే ఆ గొళ్ళెం వేయటం మర్చిపోయానేమో అని సరిపెట్టుకున్నాను."

"ఆదివారం ఆఫీసుకు ఎవరన్నా వచ్చారా?"

"లేదుబాబూ? ఎవరూ రాలేదు!"

"సరే! ఇకనన్నా జాగ్రత్తగావుండు. ఎప్పుడైనా మళ్ళీ ఇలాంటి సంఘటన జరిగితే నాకు వెంటనే తెలియజేయ్!"

"అలాగే దొరా! అది సరేగానీండీ! కిటికీ తలుపు తెరిచి వుండాలని మీరెలా పసిగట్టారు దొరా!"

"చచ్చిపోయిన మీ నాన్న కలలో కనబడి చెప్పాడు! బుద్ధిలేకపోతే సరి! వెళ్లు! ఇకనుంచన్నా డ్యూటీ సరిగా చేయ్!" వాచ్‌మెన్ని కసిరి పంపించేడు రవికాంత్!

వాచ్‌మెన్ చెప్పినదాంతో రవికాంత్‌కి తన అభిప్రాయం ఇంకా బలపడింది.

తాము టెండర్ రేట్లు నిర్ణయించుకున్న విషయాన్ని

ఎవరో అజ్ఞాతవ్యక్తి ఆరాతీస్తున్నాడు. ఆ రేట్లను సంగ్రహించి రహస్యంగా అవతల మరో కంపెనీకి అమ్ముకుంటున్నాడు. ఆ కంపెనీ వాళ్ళు తమ రేట్లను అంతకన్న తగ్గించిపెట్టి, ఆ టెండర్‌ని తన్నుకుపోతున్నారు.

త్వరలోనే మరోపెద్ద టెండరు పంపాల్సివుంది. ఆ ద్రోహి ఎవడో ఆ టెండర్ వివరాలకోసం మరోసారి తప్పకుండా వస్తాడు. తను అప్రమత్తతతో వలపన్ని ఎటువంటి పరిస్థితిలోనూ అతడు తప్పించుకునే అవకాశం లేకుండా జాగ్రత్తపడాలి! అయితే ఎలాగ?

ఆ బీరువాలో విలువగలవికానీ, క్యాష్‌గానీ వుండదు. అతిముఖ్యమైన ఫైళ్ళు మాత్రమే ఉంటయ్. వాడు లోపలకు జొరబడి తనకు కావలసిన సమాచారాన్ని సేకరించుకుని, మళ్ళీ ఫైళ్ళు యధాతధంగా వుంచేస్తున్నాడు.

అతడెవరోగానీ, దొంగమాత్రంకాడు. నిజంగా దొంగ అయితే ఫైళ్ళను ఎత్తుకుపోయేవాడే గదా! కనుక ఆగంతకుడు తమ ఆఫీసులోనివాడే అయివుండాలి. ఆఫీసు నలుమూలలూ తెలిసినవాడయి వుండాలి. ఏ కాగితం ఏ బీరువాలో, ఏ అరలో వుంటుందో క్షుణ్ణంగా తెలిసివుండాలి వాడికి.

తన ఈ అనుమానాల్ని విని సూర్యారావు అదోలా నవ్వాడు. డిటెక్టివ్ పుస్తకాలు అతిగా చదివి మనసు పాడుచేసుకోవద్దన్నాడు.

కానీ తను చదివేది 'అపరాధ పరిశోధన' మాత్రమే! డిటెక్టివ్ సాహిత్యం కేవలం ఉబుసుపోకకు రైలు ప్రయాణంలోనో, బస్ ప్రయాణంలోనో చదివేందుకే కాదు. నిత్యజీవితంలో అనుక్షణం ఎదురయ్యే ప్రమాదాల్ని

ఎదుర్కొనేందుకూ నేరస్థుల ఆచూకీ తీసేందుకు బాగా పనికి వస్తుంది.

ఆఫీసు స్టాఫ్‌లో ఆరుగురు గుమాస్తాలూ, ఇద్దరు టైపిస్టులూ, ఒక ఎకౌంటెంట్, నలుగురు ఆఫీసు బాయ్స్ వున్నారు. ఒక్క ఎకౌంటెంట్ మినహా మిగతావారు ఈ మధ్య చేరినవారే! దాదాపు ఏడెనిమిదేళ్ళ సర్వీసు వుంటుంది వారందరికీ!

అయినా వారంతా నమ్మకస్థులే! ఎవర్నీ అనుమానించేందుకు ఆస్కారం లేదు. కానీ ఆ పదమూడు మంది లోనే అనుమానితుడు ఒకడు వుండితీరాలి. అతడెవరు?

ఇప్పటికి నాలుగు టెండర్లు చేజారిపోయాయి. అంటే ఆ వెధవ నాలుగుసార్లన్నా దొంగతనంగా ప్రవేశించి వుండాలి. మళ్ళీ టెండరు వుంది గనుక ఈసారీ వస్తాడు.

వాడికి సమాచారం అందకుండా జాగ్రత్తపడే బదులు, వాడ్ని లోపలకు రానిచ్చి, రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవాలి. దాంతో ఈ సమాచార సంగ్రహాన్ని శాశ్వతంగా అంతం చేయాలి అనుకున్నాడు రవికాంత్.

రవికాంత్ ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ గోడ గడియారం ఠంగు ఠంగున నాలుగు గంటలు కొట్టింది. ఉలిక్కిపడి ఆ గడియారం వంక చూశాడు. అది చాలా పాతకాలం నాటిది. దానివంకే కొద్దిసేపు చూస్తూండి పోయాడు.

అతడి పెదవులమీద చిఱునవ్వు వెలిసింది. గది నాలుగు మూలలా పరికించి చూశాడు. బీరువాకి ఎదురుగా గోడకు తగిలించి ఉంది గడియారం. పావుగంట స్లోగా తిరుగుతోంది.

రవికాంత్ కాలింగ్‌బెల్ నొక్కాడు. ఆఫీస్‌బాయ్ లోపలకు వచ్చాడు.

"గడియారం రిపేర్‌కి ఇవ్వాలి. ఇది పాతమోడల్-దీన్ని రిపేరు చేయగలవాళ్ళు ఈ సిటీలో ఒక్కరే ఉన్నారు. రేపు మధ్యాహ్నం వాళ్ళను రమ్మని చెబుతాను. నా సంతకం గల చీటీని చూపించిన వ్యక్తికి ఈ గడియారాన్ని అప్పజెప్పండి."

"అలాగే సార్!" బోయ్ తలూపాడు.

ఆదేసమయంలో సూర్యారావు లోపలకు వచ్చాడు.

"మిస్టర్ రవికాంత్! మేం ప్రభుత్వ ఆఫీసుకి తిరిగి టెండర్ల సమాచారం తెలుసుకుని వచ్చాం. నీ అనుమానాలు నిజమే! కనుక నేను ఏం నిర్ణయానికి వచ్చానంటే, మనం వెంటనే ఒక డిటెక్టివ్‌ని కాపలా పెట్టడం మంచిది."

రవికాంత్ గర్వంగా నవ్వాడు. "నేనూ అదే ఆలోచిస్తున్నాను. ఆ పని నాకు వదిలి మీరు నిశ్చింతగా ఉండండి."

3

బీరువా తెరచాడు రవికాంత్. మరో పెద్ద టెండర్‌కి సంబంధించిన ఫారాల్ని తీశాడు.

అందులో అయిటమ్స్ పైకి చదువుతూ, ఇంజనీర్లు పంపిన అభిప్రాయాల్ని వెల్లడించసాగాడు, రూమ్‌లో అటూ ఇటూ కలయ దిరుగుతూ.

మిగతా ఇద్దరు భాగస్తులూ, ప్రసాద్, సూర్యారావులు ఆలకిస్తూ కూర్చున్నారు.

రవికాంత్ దొంగచాటుగా చూస్తూన్నాడు హాల్లోకి.

ఒక్క వర్ధనరావు మినహా అందరూ ఎవరి పనుల్లో వారు నిమగ్నులైనారు. వర్ధనరావు ఓరకంట పార్టనర్స్ రూమ్ లోకే చూస్తున్నాడు. ఒకవైపు లెడ్జర్ రాస్తూనే ఒక కన్నూ, ఒక చెవ్వూ ఇటే ఉంచాడు.

ఆ రోజు పార్టనర్స్ ముగ్గురూ, ప్రసాద్, సూర్యారావు, రవికాంత్ కలిపి టెండర్‌ని పూర్తిచేశారు.

దాన్ని భద్రంగా ఒక పెద్ద కవర్లో ఉంచాడు రవికాంత్. అందరూ చూస్తుండంగానే బీరువా తెరచి, టెండర్ కవర్ని పై అరలో భద్రపరిచాడు. బీరువా తాళంవేసి, తాళం చెవుల్ని తన కోటు జేబులో వేసుకున్నాడు.

అంతలో గడియారాల రిపేరర్ గోడ గడియారాన్ని బాగుచేసి తెచ్చాడు.

ఆఫీస్ బాయ్స్ సాయంతో గోడ గడియారాన్ని బీరువాకు సరిగా ఎదురుగా గోడకు బిగించాడు రిపేరర్.

మర్నాడు ఆఫీసు కాగితాలు చూసుకుంటూ పొద్దుపోయే దాకా ఆఫీసులోనే ఉండిపోయాడు రవికాంత్. మిగతా పార్టనర్స్ ప్రసాద్, సూర్యారావు వెళ్ళిపోయారు. మిగతా స్టాఫ్ గుమాస్తాలూ, టైపిస్టులూ వెళ్ళారు. చివరగా వర్ధనరావు ఆఫీసు వదిలాడు.

వాచ్‌మేన్ రామయ్య రెండుసార్లు లోపలకు వచ్చి చూపి వెళ్ళాడు. చిన్న పార్టనర్ లేస్తే, తలుపులు మూద్దామని.

రాత్రి తొమ్మిది గంటలకు రవికాంత్ కుర్చీలోంచి లేచాడు. చేతిలో చిన్న సంచీలో ఏదో వేసుకుని బయటకు నడిచాడు,

"ఆ సంచి నేను తీసుకు వస్తాను? ఇటు ఇవ్వండి

సార్!" రామయ్య వినయంగా అడిగాడు.

"వద్దులేరా! అయినా ఆ సంచీ అట్టే బరువుగూడ లేదులే!" రవికాంత్ వెళ్ళి కారులో కూర్చుని స్టార్ట్ చేశాడు.

4

మరునాడుదయం రవికాంత్ అందరికన్న ముందుగానే వచ్చాడు ఆఫీసుకి.

వాచ్ మెన్ రామయ్య చుట్ట కాలుస్తూ గదులు ఊడుస్తున్నాడు. ఎన్నడూ ఈ వేళకు రాని చిన్నదొరను చూసి ఉలిక్కిపడి, చుట్ట అవతల పారేశాడు.

"ఏంరా? ఊడ్చేటప్పుడుగూడ నోట్లో ఆ వెధవ చుట్ట ఉండాలా ఏం?" కసురుకున్నాడు రవికాంత్.

"లేదు బాబయ్యా!" తడబడ్డాడు రామయ్య.

"ఇప్పుడే కాదు! ఆఫీసు మూసినప్పట్నుంచి నీ కిదే పని గదరా? నిన్న రాత్రి ఎయిర్ కండిషన్డ్ రూమ్‌లోగూడ చుట్ట కాల్చలేదురా నీవు?" గద్దించి అడిగాడు రమాకాంత్.

రామయ్య అవాక్కయిపోయాడు. నిన్నరాత్రి చిన్నబాబు వెళ్ళిపోయాక, తను ఎయిర్ కండిషన్డ్ రూమ్‌లోకి వెళ్ళాడు.

వెళ్ళి రివాల్వింగ్ ఛైర్లో కూర్చున్నాడు. ఠీవిగా చుట్ట వెలిగించాడు. తనే ఆ కంపెనీకి అధిపతిలాగ భావించుకున్నాడు.

అయితే ఇదంతా చినబాబు కెలా తెలిసిందబ్బా! ఆయన కేం దివ్యదృష్టి లేదు కదా?

"సూపినట్టే సెబుతున్నారు? నన్నే బురిడీ కొట్టించాలని చూస్తున్నారా చిన్నదొరా!" బుకాయించాడు రామయ్య.

"నాతో అబద్ధమాడకు! నీతో బాటుగా వాచ్ అండ్ వార్డ్ సుబ్బయ్యగూడ కలిశాడు గదూ? నీ చుట్టకు తన సిగరెట్ వెలిగించుకోలేదూ?"

రామయ్య డంగ్ అయిపోయాడు. "మీకేం దివ్యదృష్టి వచ్చిందా చినబాబూ!"

"మాట మార్చి నన్ను మధ్యపెట్టాలనుకోకు. మీరు సిగరెట్లే తాగుతారో, చుట్టలే కాలుస్తారో? ఎయిర్‌కండిషన్డ్ రూమ్‌లో త్రాగకండి! మీ ఏడుపు ఏదో బయట ఏడవండి."

విసవిసా లోపలకు నడిచాడు రవికాంత్.

రామయ్య, సుబ్బయ్య అతడివంకే చూస్తూ నిలబడి పోయారు.

"నా చిన్నప్పుడు బళ్ళో, నేను ఏదో చిలిపి పని చేయటం, మేష్టరు కళ్ళబడడం జరిగేది. దెబ్బలు తిన్నాక, తీరిగ్గా ఆలోచించేవాడ్ని, మేష్టారికి తల వెనుక గూడ ఇంకో రెండు కళ్లు ఉన్నాయేమో అని! ఇప్పుడీ చినబాబుకి ఒళ్ళంతా కళ్లు ఉన్నాయల్లే ఉంది. లేకపోతే ఆయన ఇంటికి వెళ్ళిపోయాక మనం చేసిన అకతాయి పని ఎలా కనిబెడతాడు?"

"ఎక్కడన్నా దివ్యదృష్టితో చూడడం నేర్చుకున్నాడేమో! లేకపోతే చినబాబు ఇంటికెళ్ళిపోయాక మనం ఏం చేశామో ఆయనకెలా తెలుస్తుంది? దూరంనుంచి ఏ కిటికీ లోంచో చూశాడా అని సరిపెట్టుకోనుగూడ వీల్లేదు. ఎందుకనంటే అన్ని కిటికీల తలుపులు మూసేసి ఉండె! ఇదేదో మొత్తానికి మాయలాగే ఉంది!"

సుబ్బయ్య, రామయ్య చర్చించుకుంటూ మెయిన్‌గేటు వేపు వెళ్లారు.

రవికాంత్ ఆఫీసంతా ఒకసారి పరికించి వచ్చాడు. అన్ని తలుపులూ, కిటికీలూ లోపలవైపు గడియలు వేసి ఉన్నాయి.

5

మరో రెండు రోజులు గడిచింది.

రాత్రిళ్ళు ప్రొద్దుపోయేదాకా రవికాంత్ ఆఫీసులో ఉంటున్నాడు. అందరూ వెళ్ళిపోయాక, తలుపులు, కిటికీలు అన్నీ జాగ్రత్తగా మూసి గొళ్ళెం వేయబడినవో, లేవో రూఢి చేసుకుని మరీ బయలుదేరేవాడు.

టెండర్ ఉన్న కవరు ఇంకా బీరువాలోనే ఉంది. దాన్ని పంపటానికి ఇంకా రెండు మూడు రోజుల వ్యవధి ఉంది.

"హల్లో రవీ! ఏమిటి విశేషం? పగలల్లా ఎక్కడెక్కడో తిరిగివస్తున్నావ్! సాయంత్రవేళ వచ్చి ఆఫీసులో కూర్చుంటున్నావ్! ఏమిటీ సంగతి?" సూర్యారావు అడిగాడు రవికాంత్‌ని.

"పగలల్లా కూర్చుంటే అందమైన అమ్మాయిలు చందాలకోసం వస్తారని భయంవేసి!" రవికాంత్ నవ్వుతూ అన్నాడు.

సూర్యారావు ఆశ్చర్యపోయాడు. నిన్న ఉదయం తను ఆఫీసురూమ్‌లో అడుగు పెట్టంగానే కాలేజీ గర్ల్స్ బిలబిలమంటూ వచ్చారు. టి. బి. కాంపెయిన్‌కోసం తపాలా బిళ్ళలు రెడ్‌క్రాస్ సొసైటీ జారీ చేసినవి కొనిపించారు.

అయితే ఆ సమయంలో తన గదిలో వేరే ఎవరూ లేరు. ఈ విషయం మరెవరికీ తెలియదు.

"అవునూ! ఈ విషయం ఎవరికీ తెలియదనుకుంటు

న్నానే! నీదాకా ఎలా వచ్చిందబ్బా!" సూర్యారావు తన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

"అదంతా ఇంద్రజాలం లే!" చిలిపిగా నవ్వాడు రవి కాంత్.

శనివారం వచ్చింది. రవికాంత్ ఆఫీసు పనిమీద సిటీ వదలి వెళ్లాల్సి వచ్చింది. అతడు త్వరగా తన పని ముగించుకుని సోమవారం ఉదయానికల్లా తిరిగి వచ్చాడు.

అప్పటికింకా పూర్తిగా తెల్లారలేదు. అంత వేకువనే వచ్చిన చిన్న పార్టనర్‌ని చూసి రామయ్య, సుబ్బయ్య ఆశ్చర్యపడ్డారు.

రవికాంత్ తన కుర్చీలో కూర్చున్నాడు.

"రామయ్యా! ఇప్పుడే ఊరినుంచి హడావిడిగా వస్తు న్నాను. ఫ్లాస్కు తీసుకెళ్ళి కాఫీ పట్రా! అలాగే ఈ రోజు ఇంగ్లీష్ పేపరుగూడ తీసుకురా! సుబ్బయ్యను గేట్లో జాగ్రత్తగా ఉండమను నీవు తిరిగి వచ్చేవరకు!"

"అలాగే సార్!" అంటూ రామయ్య ఫ్లాస్కు తీసుకుని బయటకు వెళ్ళాడు.

అక్కడికి దగ్గరలో ఎక్కడా మంచి హోటలు లేదు. వాడు తిరిగి రావటానికి ఎంత లేదన్నా అరగంట పడు తుంది.

వాడు వెళ్ళంగానే, హాలు ప్రవేశద్వారాన్ని మూసి లోపల గడియపెట్టాడు రవికాంత్. తను చేసేది ఎవరూ గమనించకూడదనే అంతటి పెందలకడే వచ్చాడు అతడు.

మరో అరగంట దాటాక, రవికాంత్ తన కుర్చీలో కూర్చుని రామయ్య తెచ్చిన బ్రూ కాఫీ త్రాగుతున్నాడు.

ఏవో కాగితాలు సైపు చేసుకున్నాడు. ఆ కాగితాలతో బాటు ఏదో చిన్న ప్యాకెట్‌ని జిప్ బ్యాగ్‌లో పెట్టుకుని బయటకు నడిచాడు రవికాంత్.

"నే నివాళ కొంచెం ఆలస్యంగా వస్తాను ఆఫీసుకి. సూర్యారావుని నేను వచ్చేదాకా ఉండమని చెప్పు!" రామయ్యతో చెప్పి అక్కడ్నుంచి ఇంటిముఖం పట్టాడు రవికాంత్.

"ఈ డబ్బున్నవాళ్ళకు సరిగా నిద్ర పట్టదనుకుంటారా? కాకపోతే ఊరు సరిగా తెల్లారకముందే ఎవరు రమ్మన్నా రీయన్న! నేనే గనుక ఈ కంపెనీకి అధికారిని అయి ఉంటే, లేదా ఆయన కొడుకునైనా అయిఉంటే, సూర్యుడు పైకొచ్చేదాకా ఛస్తే పడకమీదనుంచి లేవకపోదును" అన్నాడు రవికాంత్ వెళ్ళినవేపే చూస్తూ.

"అవునవును! అదీ నిజమే!" సుబ్బయ్య వంత పాడాడు.

6

ఆ రోజు పార్టనర్స్‌లో అందరికన్నా ముందుగా ప్రసాద్ ఆఫీసుకొచ్చాడు. మనిషి రుసరుసలాడుతున్నాడు.

"వర్ధనరావు ఎక్కడ?" బాయ్‌ని అడిగాడు.

"బ్యాంక్‌కి వెళ్లారండీ చెక్కు మార్చుకొచ్చేందుకు!" బోయ్ చెప్పాడు వినయంగా.

"వచ్చిన వెంటనే నా దగ్గరకు రమ్మను! తెలిసిందా?" ప్రసాద్ నొక్కి చెప్పాడు.

మరికొంత సేపటికి సూర్యారావూ, రవికాంత్ వచ్చారు.

అంతలో వర్ధనరావు బ్యాంక్ నుండి వచ్చాడు. బోయ్ అతడ్ని పార్టనర్స్ రూమ్‌లోకి పిలుచుకొచ్చాడు వెంటనే వుండి.

"ఏమయ్యా! ఎక్కడికెళ్ళావ్ ఇంతసేపు!" పులిలా గర్జించాడు ప్రసాద్.

ఆతడికోపం చూసి, వర్ధనరావు వణికిపోయాడు. తన ముప్ఫయ్యేళ్ళ సర్వీసులో ప్రసాద్ అంత కోపంగా ఎన్నడూ మాట్లాడలేదు.

"బ్యాంక్‌లో కొంచెం ఆలస్యం అయింది సార్!" గొణిగాడు వర్ధనరావు.

"బోయ్! కర్టెన్లు క్రిందకు దించు! గదిలోకి ఎవర్నీ రానీయకు నేను చెప్పేదాకా! నీవు గదిబయటే కాపలా వుండు."

అద్దాలగోడలు గనుక, రూమ్‌లో ప్రయివేసి కావాలనుకున్నప్పుడు క్రిందకు దించే కర్టెన్లు అరేంజ్ చేయబడి వున్నాయ్.

"అలా ఆ కుర్చీలో కూర్చో! నీతో ఒక విషయం గురించి మాట్లాడాలి!" ప్రసాద్ మళ్ళీ అన్నాడు వర్ధనరావు వంకచూస్తూ.

"కుర్చీలోనా? వద్దులెండి సార్! అలా నిల్చుంటాను" అతివినయం ప్రదర్శించాడు వర్ధనరావు.

"అలా వణికివణికి నేలమీద పడిపోతావ్? ఫర్వాలేదులే అలా ఆ కుర్చీలో కూర్చో!" ప్రసాద్ ఆజ్ఞాపించాడు.

కుర్చీలో ఒదిగి కూర్చున్నాడు వర్ధనరావు. అతడికీ నూతన పరిణామం ఎందుకొచ్చిందో అర్థం అవటంలేదు.

"రవీ! సోమవారం ప్రొద్దున్నే వేకువనే వచ్చి నీవు చేసిన పనేమిటో?" ప్రసాద్ అడిగాడు.

"మనం కాంట్రాక్టులకోసం టెండరు తయారుచేసి బీరువాలో భద్రపరుస్తున్నాం ప్రతిదఫా. ఈ టెండరులోని

రేట్లను ఎవరో రహస్యంగా సంగ్రహించి మన ప్రత్యర్థులయిన మరో కంపెనీకి అమ్ముతున్నారు. ఆ కంపెనీ ఈ సమాచారాన్ని ఆధారం చేసుకుని, మనకన్న ఇంకా తక్కువ రేట్లుపెట్టి మనకు రావల్సిన ఆ కాంట్రాక్టులను వాళ్ళు తన్నుకుపోతున్నారు."

"ఇదంతా మనం లోగడ చాలా రోజుల్నుంచి తర్జన భర్జన పడుతున్నదేగదా? ఇది పాత విషయమే! నీవు కనిబెట్టిన కొత్త విషయం ఏమిటి?" ప్రసాద్ అసహనంగా అడిగాడు.

"అదే! వస్తున్నాను ఆ విషయానికి! ఆ దొంగ ఎవరో సాక్ష్యాలతో సహా కనిబెట్టాను" గర్వంగా అన్నాడు రవికాంత్, చిరునవ్వుతో వర్ధనరావు ముఖంలోకి చూస్తూ.

వర్ధనరావు ముఖం పాలిపోయింది. కత్తివేటు వేసినా అతడి ముఖంలో నెత్తురుచుక్క దొరికేట్టులేదు.

"మిస్టర్ రవీ! నీవు నిన్న ఊళ్ళోలేవు. ఆ సమయంలో నేను దొంగను పట్టుకున్నాను. అంతే నీ పరిశోధనకన్న ముందే నేను దొంగను దొరికించుకున్నాను. మన టెండరు కాగితాల్ని ఆదివారంనాడు, ఆఫీసులో ఎవరూ లేనపుడు ఆ దొంగ తప్పకుండా సంగ్రహిస్తాడని ఊహించాను. అలానే ఆ దొంగ నాకు తారసపడ్డాడు.

నేను మన రూమ్‌లోకి ప్రవేశించాను. ఆ సమయంలో ఆఫీసులో ఎవరూలేరు. అపుడే మన రూమ్‌లోంచి వస్తూ కనిపించాడు వర్ధనరావు. నన్ను చూడగానే వలవల ఏడ్చేశాడు. తన బుద్ధి పెడదారి పట్టిందనీ, అందుకే ఇన్నాళ్ళూ కంపెనీ ఉప్పుతిని బతికిన తను, ఆ కంపెనీకే ద్రోహం తలపెట్టే స్థితికి వచ్చానని బ్రతిమాలుతూ చెప్పుకున్నాడు.

ఈ విషయం వెంటనే మీ నాన్నకు తెలియజేశాను" సూర్యారావు గర్వంగా చెప్పాడు.

"ఏమిటీ? వర్ధనరావా ఈ ద్రోహానికి ఒప్పుకున్నది?" రవికాంత్ ఆశ్చర్యంగా చూశాడు.

"అవును! అతడే తన తప్పుని ఒప్పుకున్నాడు గూడా!" సూర్యారావు వొత్తిపలికాడు.

"అవునండీ! నాదే తప్పు! ఇందుకు మీరే శిక్షవిధించినా నేను శిరసావహిస్తాను" నత్తిగా పలికాడు వర్ధనరావు తడబడుతూ.

"నేను నమ్మను! ఇది పచ్చి అబద్ధం! అసలుదొంగ వర్ధనరావు కాదు! అందుకు తగిన సాక్ష్యాలు నా దగ్గర ఉన్నయ్!" రవికాంత్ బల్లగుద్ది పలికాడు.

"తనే ఈ నేరం చేసినట్టుగా స్వయంగానే ఒప్పుకుంటున్నాడు గదా? ఇంకా నీ అభ్యంతరం ఏమిటి?" ప్రసాద్ చిరాకుగా చూశాడు రవివంక.

"మిస్టర్ వర్ధనరావ్! ఈ పని నీవు చేయలేదని ఘంటాపధంగా చెప్పగలను! ఏదీ? నా కళ్ళల్లోకి చూపి కాదను చూద్దాం."

వర్ధనరావు రవి ముఖంలోకి చూపి మళ్ళీ తల దించుకున్నాడు.

"ఆగంతకు డెవరోగానీ మన ఆఫీసులో వ్యక్తికాదు. కట్టుదిట్టంగా తలుపులు మూపి తాళాలు వేసివున్న ఆఫీసులోకి బయటి వ్యక్తి ఎలా జొరబడ్డాడో అర్థం కావటం లేదు" అంటూ రవికాంత్ తన జేబులోంచి ఫోటోలుతీసి బల్లమీద పెట్టాడు.

ప్రసాద్, సూర్యారావు లిద్దరూ చెరొక ఫోటో ఏరుకున్నారు ఆత్రంగా.

భయంతో, అవమానంతో వర్ధనరావు కంపించి పోయాడు. అతడి ముఖంలో ప్రేతకళ తాండవ మాడుతోంది.

"కాంట్రాక్టు తాలూకు టెండరు బీరువాలో భద్ర పరిచాను అందరూ చూసేలా। మనం అప్రమత్తతగా ఉన్నప్పుడు ఆగంతకుడు వాటికోసం వస్తాడని తెలుసు. అందుకే బీరువా చుట్టూ మంచి రక్షణ ఏర్పాటుచేశాను.

అక్కడకు ఎవరూ వచ్చినా, వారు ఫోటో తీయబడ తారు। నేను చేసిన ఈ ఏర్పాటువలన ఆగంతకుడు బీరువా తెరుస్తూండగానే ఫోటోలో పడ్డాడు" రవికాంత్ చెప్పుకు పోతున్నాడు.

"ఆశ్చర్యంగా ఉందే। నీవు చేసిన పని అద్భుతంగా ఉంది. మా కెవరికీ ఇంతటి దూరపు ఆలోచన రానేలేదు" ప్రసాద్ మెచ్చుకున్నాడు రవికాంత్‌ని.

"అది బాగానే ఉంది. ఇంతకీ ఇతడెవరు?" సూర్యారావు ఆత్రంగా అడిగాడు.

"ఈ ఫోటోలోని వ్యక్తి వర్ధనరావు కాదనేది నిర్ధా రణగా తేలిపోయింది గదా। ఇకపోతే ఈ వ్యక్తిని బాగా గమనించండి. అతడి ముఖంలో వర్ధనరావు పోలికలు బాగా కనుపిస్తున్నయ్. వర్ధనరావు ప్రాయంలో ఉంటే ఎలాగుండేవాడో ఇతగాడు అలానే ఉన్నాడు. అంటే ఫోటోలోని వ్యక్తి వర్ధనరావుకి తమ్ముడో, కుమారుడో అయి ఉండాలి!" రవికాంత్ మరో ఆశ్చర్యకరమైన విషయాన్ని వెల్లడించాడు.

"వాడు ఎవరనేది మనకు అనవసరం। ఈ ఫోటోని పోలీసులకు అందచేస్తే, వాళ్ళే అన్నివైపులా గాలించి ఆ దొంగ వెధవని లాక్కురాగలరు। ఇంతకీ ఈ ఫోటోల తతంగం ఎలా కనిపెట్టావ్ నీవు?" ప్రసాద్ అడిగాడు.

"ఈ గడియారం గోడమీద బీరువాకు ఎదురుగా తగిలించబడింది. కనుక అందులో అదృశ్యంగా మూడో నేత్రాన్ని అమరిస్తే, మనం ఎవరమూ ఇక్కడ లేని సమయంలో జరిగే నేరాల్ని, పనివాళ్ళ తప్పుల్ని కనిపెట్ట వచ్చనుకున్నాను. మరో ఫోటోగ్రాఫర్ వద్దకెళ్ళి, ప్రతి అయిదు నిముషాలకూ ఒక ఫోటోతీసే ఆటోమేటిక్ కెమేరాని తీసుకున్నాను. ఆ కెమేరాని ఈ గడియారంలో, బయటకు కనుపించకుండా, అమర్చేలా చేశాను.

ఈ ఫోటోల్లో మన వాచ్‌మెన్ నాన్నగారి కుర్చీలో కూర్చుని చుట్ట తాగటం, సూర్యారావుగారు కాలేజీ ఆడ పిల్లలకు చందాలివ్వటం మొదలైన సంఘటనలు గూడ పట్టుబడినై. చివరకు టెంటరులోని మేటర్‌ని సంగ్ర హించే ఆగంతకుడు కూడా పడ్డాడు ఇందులో।

మొదటి ఫోటో చూడండి। ఆగంతకుడు బీరువా తెరుస్తున్నాడు. రెండో దాంట్లో వెనక్కు తిరిగి చూస్తు న్నాడు. మూడో దాంట్లో బీరువా తెరిచాడు. నాలుగో దాంట్లో టెండర్‌ని బయటకుతీశాడు. అయిదో దాంట్లో రేట్లు వ్రాసుకుంటున్నాడు. అంతా సినిమాలో రీలులాగ వచ్చినయ్।"

"మార్వెలస్। మొత్తానికి నీవే డిటెక్టివ్ అనిపించు కున్నావ్। వర్ధనరావు దొంగ కాకపోయినా, తనే దొంగనని ఎందుకు ఒప్పుకున్నట్టు?" సూర్యారావు అడిగాడు.

"మిస్టర్ వర్ధనరావు। ఈ నేరం నీవు చేయలేదు. కానీ అనవసరంగా నేరాన్ని నీమీద వేసుకుంటున్నావ్। మాకు నీ మాటల్లో నమ్మకం కలగటంలేదు. మా కంపెనీకి మొదటి నుంచీ విధేయుడుగా ఉన్నావ్ నీవు। కనుక నీవీ పని చేయ లేవు। ఆగంతకుడు నీకు ఆప్తుడయి ఉండాలి. అతడ్ని

తప్పించేందుకే నీపై నేరాన్ని నీమీదకు వేసుకున్నావ్!"

వర్ధనరావు తన ముఖాన్ని అరచేతుల్లో దాచుకుని భోరున ఏడ్చాడు చిన్నపిల్లాడిలా.

"అవును బాబూ! ఆ వ్యక్తి నా కొడుకే!" గద్గద స్వరంలో అన్నాడు.

"తల్లిలేని బిడ్డ అని వాడ్ని గారాబంగా పెంచాను. దాంతో వాడు జులాయి వెధవగా తయారయాడు. చిల్లర మల్లర దొంగతనాలు చేశాడు. రెండుసార్లు జైలునుంచి విడిపించుకువచ్చాను. వాడి చెడునడవడిని మార్చుకోమని బ్రతిమాలాను. వాడు కొన్నాళ్ళు బుద్ధిగా ఉన్నాడు.

కానీ కొద్ది రోజుల్నుంచీ వాడి దగ్గర మళ్ళీ డబ్బు కనిపించసాగింది. జల్సాగా ఖర్చుచేయసాగాడు విలాసాలకు. ఆ డబ్బు ఎక్కడిదని అడిగితే చెప్పలేదు. అది అక్రమాల ద్వారా సంపాదించినది అని నాకు తెలుసు! చివరకు మౌనంగానే ఉండి, వాడు చేస్తున్న పనిని కనిబెట్టాను.

రాత్రిళ్ళు, నా జేబులోంచి ఆఫీసు తాళాలు సంగ్రహించేవాడు. మెయిన్‌గేటు కాకుండా, ఆఫీసు వెనుకనుంచి ఎమర్జన్సీ ద్వారంగుండా లోపలకు ప్రవేశించేవాడు. క్రితంలో బీరువా డూప్లికేట్ చెవి నా దగ్గరా ఉంది.

గత కొద్ది రోజులుగా మీరీ విషయాన్ని గురించే చర్చించటాన్ని గమనించాను. అంటే త్వరలోనే మా వాడి ఆటకట్టు అన్నమాట. నా కుమారుడ్ని హెచ్చరించాను ఇకనైనా ఈ పనులు మానమని. కావలసినంత డబ్బిస్తాను, ఎక్కడికైనా వెళ్ళిపొమ్మని బ్రతిమాలాను.

మొన్న రాత్రి నన్ను నిద్రపోనిచ్చి, వాడు తాళాలు తీసుకుని వచ్చాడు. నేను సగంలో నిద్రలేచి చూస్తే, వాడు లేడు. వాడు ఎక్కడికి వెడతాడో నాకు తెలుసు.

నేనూ అర్ధరాత్రివేళ ఆఫీసుకు వచ్చాను. నా కొడుకు తనకు కావలసిన సమాచారాన్ని సంగ్రహించి బీరువా మూసేసి ఇవతలకు వచ్చాడు. నేను వాడ్ని వారించాను. ప్రతిమాలాను. తిట్టాను. ఆఖరికి పోలీసులకు పట్టిస్తానని బెదిరించాను. వాడు నన్ను కొట్టి తప్పించుకుపోయాడు.

"నేను తేరుకుని బయటకు వస్తూండగా సూర్యారావు గారు ఎదురైనారు. నేను ఆఫీసులో దొంగతనానికి వచ్చే నని అనుమానించారు. విధిలేక నేను నేరాన్ని నామీద వేసుకున్నాను. ఈ పని జరిగిన తర్వాత, మళ్ళి నా కుమారుడు ఇంటికి రాలేదు. ఎటువెళ్ళిపోయాడో ఏమో!" వర్ధనరావు తన విషాదగాథను ముగించాడు.

అందరూ సానుభూతితో అతడివంక చూశారు.

"వర్ధనరావ్! ఊరుకో! వృద్ధాప్యంలో విన్నాదుకోవలసిన కొడుకు ఈ విధంగా తయారవటంతో నీవు ఎంతగా కుమిలిపోతున్నావో మేం ఊహించుకోగలం!" వర్ధనరావు భుజం తడుతూ ఓదార్చాడు సూర్యారావు.

"జరిగినదేదో జరిగిపోయింది. మన కాంట్రాక్టు టెండర్లకు పట్టిన గ్రహణం వదిలింది. ఇకనుంచి మా జాగ్రత్తలో మేముంటాం! నీవు యధావిధిగా నీ డ్యూటీ చేసుకో! నీ విధేయతను మేం శంకించడం లేదు!" ప్రసాద్‌గారు వర్ధనరావుని క్షమించేశా.

"ఈ సంఘటనలో పెద్ద పొరబాటు జరగకుండా ఆపగలిగావ్ రవీ! అందుకు నిన్ను మేమంతా అభినందించాలి! నీ ఫోటోగ్రాఫ్‌లే లేకపోతే వర్ధనరావు దోషి అయ్యేవాడు" రవిని అభినందించాడు సూర్యారావు.

"మాటలలో పడి ఇవాళే టెండర్ ఆఖరు తేదీ అని మరువకండి!" ప్రసాద్ మాటలకు అందరూ మళ్ళీ కార్యనిర్వహణలోకి మరలారు. □□□

కొత్త కళ్ళు?

అజీజ్

హరనాధ్ కొద్ది నిమిషాల్లో కొత్తకళ్లు తెరవబోతున్నాడు!

అతని మంచంచుట్టూ నిల్చున్న వాళ్ళంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నారు ఆ దృశ్యాన్ని. డాక్టర్ దామోదరన్, హరనాధ్ కళ్ళకి కట్టివున్న బేండేజ్ విప్పుతున్నాడు జాగ్రత్తగా!

అందరి కళ్ళూ క్యూరియస్‌గా చూస్తున్నాయతనివైపు. గదిలో సూది పడితే వినిపించే నిశ్శబ్దం! హరనాధ్ పక్కనే అతని భార్య పూర్ణిమ నిల్చునుంది. ఆమె కళ్ళలో జీరాడుతున్న ఆరాటం! భర్త మళ్ళీ ఈ లోకాన్ని చూడగలడా? అన్న మీమాంస!

ఈ ఆపరేషన్ పట్ల ఆమె పూర్తి నమ్మకంతో ఉంది. భర్త దృష్టి మళ్ళీ తిరిగిరావాలని కోటి దేవుళ్ళకి మొక్కుకుంది ఇన్నాళ్ళూ.

హరనాథ్ కాళ్ళవైపు కొద్ది దూరంలో, ఇద్దరు నరుల్ని నిల్చుని చూస్తున్నారు ఊపిరి బిగబట్టి! మంచంమీద, దిళ్ళకి వీపానించి కూర్చున్నాడు హరనాథ్.

అతని మొహంలో వింత తేజస్సు ద్యోతకమౌతోందీ రోజు. విధివశాత్తూ తారపిల్లిన అంధత్వంతో, కొన్నాళ్ళు అంధకార బంధురమైన అతని బ్రతుకు, ఆపరేషన్ ద్వారా కొత్త కళ్ళు సమకూర్చేక మొగ్గలు తొడిగి, ఇప్పుడు వికసించబోతోంది.

కొద్ది క్షణాల్లో తను మళ్ళీ ఈ లోకపు రంగుల హరివిల్లుని వీక్షించబోతున్నాడు! తన కమర్చబడ్డ ఈ కొత్త కళ్లు ఏ పుణ్యాత్ముడివో? ఈజన్మాంతం అతనికి ఋణపడుండాలి! నేత్రదానాన్ని మించిన శ్రేష్టమైన దానం మరొక టుండబోదని, హరనాథ్‌కు ఆ క్షణంలో స్ఫురించింది.

డాక్టర్ దామోదరన్ ఆప్తొమాలజీలో ఆరితేరిన ఘటికుడు. అతని హస్తవాసంతో అనేకులు అంధత్వం నించి విముక్తులై ఇప్పుడు నవజీవనం గడుపుతున్నారు. హరనాథ్‌కు ఆపరేషన్ చేసి, కొత్త కళ్లు అమర్చింది అతనే!

బేండేజ్ పూర్తిగా విప్పి, రెండు కళ్ళమీదా అద్ది ఉన్న దూది తీసి, "మిష్టర్ హరనాథ్! నెమ్మదిగా కళ్లు తెరవండి" అన్నాడు నవ్వుతూ.

హరనాథ్ కనురెప్పలు కొద్దిగా కదిలేయి. నెమ్మదిగా తెరిచేడు. అంతే!

కెవ్వుమంటూ రెండు చేతుల్తో కళ్లు మూసుకున్నాడు. ఊహించని ఆ సంఘటనతో అందరూ ఒకరి మొహాలొకరు చూసుకున్నారు.

డాక్టర్ చటుక్కున హరనాథ్ చేతులు పట్టుకుని—
"వాటార్ యూ డూయింగ్ మిస్టర్ హరనాథ్? మీ కళ్ళింకా పచ్చిగా ఉన్నాయి. వాటినలా నలపడం ప్రమాదం!" అన్నాడు చేతులు వెనక్కి లాగుతూ.

"దేనికలా భయపడుతున్నారు? కళ్ళు తెరిచి, కనిపించే వన్నీ నాకు వివరించండి. అప్పుడే నా ఆపరేషన్ రిజల్ట్ నాకు తెలిసేది," అన్నాడు డాక్టర్ ఆందోళనగా.

ఈసారి ప్రయత్నంమీద కళ్ళు తెరిచేడు హరనాథ్. అంతక్రితం అతని మొహంలో పొడసూపిన భయోత్పాతం ఇప్పుడు కొద్ది కొద్దిగా మాయమవసాగింది. దాని స్థానే ఆనందపు వెల్లువ సంతరించుకుంది. ఆ మార్పు చూసిన దామోదరన్ మనసిప్పుడు స్థిమిత పడింది.

"మీకేవే వస్తువులు కనిపిస్తున్నాయో కాస్త వివరించండి" అన్నాడు తేలిగ్గా నిట్టూరుస్తూ.

"నా ముందు, తెరిచి ఉన్న కిటికీ కనిపిస్తోంది డాక్టర్!" అన్నాడు హరనాథ్ తన్మయత్వంతో.

"ఇంకా?"

"కిటికీ అవతల, పచ్చనిచెట్టు రెమ్మలు గాలికి ఊగుతున్నాయి."

"వెరీ గుడ్! ఇప్పుడు మీ కుడివైపు చూడండి" అన్నాడు డాక్టర్ నవ్వుతూ.

హరనాథ్ మెల్లిగా తలతిప్పి, మంచం పక్కకి చూసేడు. అక్కడ నిల్చున్న తన భార్యని పోల్చుకున్నాడు. అతని హృదయం పులకించింది, కలువని చూసిన జాబిల్లిలా!

"నిన్ను చూడగలుగుతున్నాను పూర్ణిమా!" అన్నాడు

ఆనందాతిరేకంతో.

"భగవంతుడు దయామయుడండీ!" అంటూ భర్త చేతులందుకుంది పూర్ణిమ చెమ్మగిల్లిన కళ్ళతో.

"మీ ఋణం జన్మ జన్మలకూ తీర్చుకోలేను డాక్టర్!" అన్నాడు హరనాధ్, డాక్టర్ దామోదరన్‌వైపు కృతజ్ఞతగా చూస్తూ.

"మేము నిమిత్తమాత్రులం మిస్టర్ హరనాధ్! పైవాడు తలుచుకుంటే, రాతిని కూడా నాతిని చెయ్య గలడు. ఇదంతా అతని లీలే అనుకుని, అతనికి అంజలులు ఘటించాలి. అంతే!" అంటూ లేచి, నర్సులకు సైగచేసి బైటికి నడిచేడు డాక్టర్.

పూర్ణిమ అక్కడే కూర్చుని, హరనాధ్‌తో కబుర్లు చెబుతూ గడిపి, అతను కోరిన వస్తువుల లిస్ట్ రాసుకుని, సాయంత్రం విజిటింగ్ టైంలో మళ్ళీ వస్తానని చెప్పి వెళ్ళిపోయింది.

వాళ్ళలా వెళ్ళగానే, దిండు వెనక్కివాలి. కళ్ళు మూసు కున్నాడు హరనాధ్. అతని మస్తిష్కంలో అంతవరకూ అణిగివున్న అలలు ఉప్పెన ఎగసింది మళ్ళీ ఉవ్వెత్తున.

2

అప్పుడే గదిలోకి వచ్చింది నర్సు.

"సిస్టర్! దామోదరన్‌గారెక్కడున్నారు?" అడిగా డామెని, హరనాధ్.

"పక్కవార్డ్‌లో రౌండ్ జేస్తున్నారు. పిలవమంటారా?"

హరనాధ్ తలూపేడు!

ఆమె వెళ్ళగానే తిరిగి వెనక్కి వాలి కళ్ళు మూసు కున్నాడు.

ఆర్నెల్లక్రితం దురదృష్టవశాత్తూ అతనికి స్మాల్‌పాక్స్ సోకి, ఆ మహమ్మారి కళ్ళల్లోనూ మొలకెత్తి అంధత్వం సిద్ధించింది.

మూడు తరాలు కూర్చుని తినగలిగే ఆస్థితో నిశ్చింతగా జీవిస్తున్న తనకి ఇంత ఘోరమైన లోటు దాపురించిందే అని తల్లడిల్లిపోయేడతను. ఈ రోజు మళ్ళీ అతని జీవితంలో రంగుల హరివిల్లు విరిసింది!

డాక్టర్ రాకతో హరనాధ్ ఆలోచనలు చెదిరిపోయేయి. "వాట్ హేపెండ్ మిస్టర్ హరనాధ్?" అడిగేడు దామోదరన్ ఆందోళనగా.

"నథింగ్ డాక్టర్! మీతో ఓ ముఖ్యవిషయం చర్చించాలి. ప్లీజ్, కూర్చోండి" అన్నాడు హరనాధ్ గంభీరంగా.

డాక్టర్ స్టూలు జరుపుకుని అతని పక్కన కూర్చున్నాడు.

"నా కమర్చిన కళ్ళని నేత్రదానం చేసిన వ్యక్తి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలనుకుంటున్నాను డాక్టర్!"

"ఎందుకు? అతనికి కృతజ్ఞతలు తెల్పుకుందామనా? నా కతని వివరాలు తెలీదు. రికార్డ్ చూస్తే తెలుస్తుంది. మొత్తానికి కళ్ళు, కొద్దిరోజుల క్రితమే మరణించిన ఓ వ్యక్తి శవంనుండి సేకరించబడ్డాయి.

ఈ కళ్ళను నేత్రదానం చేసిన ఆ వ్యక్తి ఇప్పుడీ లోకంలో లేడు. అతని పేరూ, వివరాలు తెలుసుకుని ఏంచేస్తారు? ఇప్పుడివి మీవి! ఆజన్మాంతం మిమ్మల్ని అంటిపెట్టుకునేవుంటాయి. లేనిపోని ఆలోచనలతో మనసు పాడుజేసుకోకుండా నిశ్చితంగా ఉండండి."

"ఆల్ రైట్! మీవల్ల తెలియకున్నా, నేనే అతని వివరాలు కనుక్కుంటాను. మీ హాస్పిటల్లోనే కాదు, అతని వివరాలు పోలీస్ రికార్డ్లోనూ పొందుపరిచి ఉంటాయి!"

డాక్టర్ ఉలిక్కిపడి, "పోలీస్ రికార్డ్లోనా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"ఔను! ఎందుకంటే, అతను సామాన్యమైన చావు చావలేదు డాక్టర్! హత్య చెయ్యబడ్డాడు!!"

"మీకెలా తెలుసు?" అడిగేడు దామోదరన్ దిగ్భ్రాంతితో.

హరనాథ్ నిర్లిప్తంగా నవ్వి-"మీరు నా కట్లు విప్పేక, మొదటిసారి కళ్ళు తెరిచి, భయంతో గావుకేక పెట్టి కళ్ళు మూసుకున్నాను, గుర్తుందా డాక్టర్?"

"ఔను! అడగడం మార్చాను, ఎందుకలా జేశారు?"

"నేను కళ్ళు తెరవగానే ఓ భయంకరమైన దృశ్యం కనిపించింది డాక్టర్! ఓ స్త్రీ నా వైపు పిస్తోలు గురిపెట్టి నిల్చునుంది. ఆమె తన కళ్ళకి నల్ల కళ్ళజోడు పెట్టుకునుంది. ఆ కళ్ళజోడు ఫ్రేం గిన్నెల్లా వంగి ఆమె కళ్ళను కప్పేస్తూ గుర్తించకుండా చేస్తోంది. నేనామె జుత్తుకూడా స్పష్టంగా చూసేను. భుజాలవరకూ కత్తిరించుకున్న రాగి రంగు జుత్తు! ఆమె చేతిలోవున్న పిస్తోలు గొట్టంనుంచి చిన్న మెరుపురవ్వ ఇవతలికి వచ్చింది. అంతే! భయంతో గావుకేకపెట్టి కళ్ళు మూసుకున్నాను."

డాక్టర్ నివ్వెరబోతూ అతని వైపు చూసేడు. "ఇది నమ్మశక్యం కాని విషయం! మీరేదో చూపి, ఇంకేదో ఊహించుకునుంటారు.

బైట మబ్బులు కమ్మివున్నాయి గనక, గదిలో సూర్య

రశ్మికూడా లేదప్పుడు. అటువంటి వెలుతుర్లో. చాలా రోజుల తరవాత మొదటిసారి కళ్ళు తెరిచిన మీకు...."

"నో డాక్టర్! నేను చూపింది నూరుపాళ్ళూ నిజం! అబద్ధమాడే అవసరం నా కేమిటి?"

"నేనలా అనడంలేదు. సరే, ఓ నిర్ణయానికి వచ్చే ముందు, కొన్ని ముఖ్యవిషయాలని పరిశీలిద్దాం. మీరు కళ్ళు తెరిచినప్పుడు మీ కాళ్ళవైపు కాస్త ఎడంగా ఓ నర్సు నిల్చునుంది. అప్పుడామె చేతిలో ఏదో ఇన్‌స్ట్రుమెంట్ కూడా వున్నట్టు జ్ఞాపకం. ఆ దృశ్యమే మీకు మరోలా కనిపించి వుండవచ్చుగా?"

"కాదు డాక్టర్! ఆమె నర్సుకాదు. నర్సు తలమీద తెల్లని క్యాప్‌వుంది. నేను చూపిన స్త్రీ జుత్తు భుజాలవరకూ కత్తిరించివుంది. అప్పుడా నర్సు గదిలో ఏ వైపు నిల్చొం దన్నారు?"

"మంచానికి ఎడంవైపు. అదుగో అక్కడ" చూపేడు డాక్టర్.

"కాని, ఆ స్త్రీ సరిగ్గా నా కెదురుగా ఆరడుగుల దూరంలో నిల్చింది డాక్టర్!"

నిట్టూర్చేడు దామోదరన్. "మిస్టర్ హరనాథ్! మీ వాదం నిజమే అయితే, మెడికల్ హిస్టరీలోనే ఇదొక విచిత్రమైప సంఘటనని చెప్పవచ్చు."

"ఔను డాక్టర్! ఈ నేత్రదానుడు చివరిసారి చూపిన అదృశ్యమే నాకప్పుడు కనిపించి ఉంటుంది!"

"నాకు నమ్మశక్యం కావడంలేదు! ఎందుకంటే, మానవ శరీరంలో కళ్ళు, ఎదుటి దృశ్యాలను గ్రహించి, ఆ దృశ్య స్వరూపాలని మెదడుకు అందజేసే సాధనాల వంటివి. ఈ

ప్రిన్సిపుల్ మీదే కెమెరా సృష్టించబడింది!

ఉదాహరణకి ఓ కెమెరాని తీసుకుందాం. మనం కెమెరా స్విచ్ వత్తినప్పుడు 'క్లిక్' మనే శబ్దం వినిపిస్తుంది. ఆ శబ్దం వినిపించిందంటే, ఆ లెన్సు వెనక అమర్చి ఉన్న కవాటాలు తెరుచుకున్నాయన్నమాట. వాటిని మన కను రెప్పలనుకుందాం.

స్విచ్ వత్తిన మరుక్షణం లెన్సు, బైటి దృశ్యాన్ని ఆ కవాటాలగుండా కెమెరాలోపలుండే ఫిల్ముకు జేరవేస్తుంది. ఫిల్ము ఆ దృశ్యాన్ని వెంటనే తనలో శాశ్వతంగా ఇముడ్చుకుంటుంది!

సరిగ్గా ఇదే రీతిన మన కళ్ళు, బైటి దృశ్యాన్ని మెదడుకు జేరవేస్తాయి. మెదడు వెంటనే ఆ దృశ్యాన్ని గ్రహించి, ఫోటో ఫిల్ములాగే తనలో ఇముడ్చుకుంటుంది.

అందుకే మనం ఎప్పుడో చిన్ననాడు చూసిన ఒక దృశ్యాన్ని ఇప్పటికీ, కోరుకున్నప్పుడల్లా మస్తిష్కపు తెర మీద చూసుకోగలుగుతున్నాం!"

"నిజమే! ఒప్పుకుంటాను. కాని, మనం చూసే ఒక దృశ్యం కళ్ళద్వారా మెదడుకు జేరడానికి ఎంతో కొంత వ్యవధి పడుతుందికదా డాక్టర్?"

"ఔను. సుమారు అరక్షణం పట్టవచ్చు. అంతే!"

హరనాధ్ మొహంలో విజయోత్సాహం వెల్లివిరిసింది. "ఐతే, హతుడు చూసిన ఆ చివరిదృశ్యం, అతని మెదడుకు చేరకముందే, అతని ప్రాణాలు పోయి ఉండవచ్చుకదా? అప్పుడా దృశ్యం ఈ కళ్ళల్లోనే నిలిచి ఉండవచ్చుకదా? నేను కళ్ళు తెరిచిన మరుక్షణం ఆ దృశ్యం నా మెదడుకు చేరి ఉండవచ్చుకదా? ఏమంటారు!"

డాక్టర్ పలకలేదు. తీవ్రాలోచనల్లో మునిగిపోయేడు.

"ఇప్పుడే ఏమీ చెప్పలేను. నిపుణులతో చర్చించాలి. అప్పుడే నా నిర్ణయం వెల్లడి చేస్తాను. ముందు రికార్డ్స్ చెక్ చేసి ఆ వ్యక్తి వివరాలు కనుక్కోవాలి. ఉండండి. ఇప్పుడే వస్తాను" అంటూ లేచి బైటికి నడిచేడు డాక్టర్.

హరనాథ్ దిండు వెనక్కి వాలి కళ్ళు మూసుకున్నాడు.

గంట తరవాత తిరిగి వచ్చేడు డాక్టర్ దామోదరన్.

"మిస్టర్ హరనాథ్! మీరు చెప్పింది అక్షరాలా నిజం! కొద్ది రోజుల క్రితం పోలీసులు ఆ వ్యక్తి శవాన్ని ఇక్కడికి తెచ్చేరుట పోస్ట్‌మార్టం కోసం!

పిస్తోలు గుండు సరిగ్గా అతని గుండెలో దిగడంవల్ల వెంటనే ప్రాణం పోయినట్టు తేల్చబడింది. పోస్ట్‌మార్టం తరవాత అతని శవాన్ని గుర్తు తెలియని శవాల గదిలో భద్రపర్చేరుట. వారం రోజులైనా ఎవ్వరూ శవాన్ని స్వాధీన పర్చుకోకపోవడంతో, శవం కళ్ళు మంచిస్థితిలో ఉన్న కారణంగా, అధికార్లు వాటిని తీసి భద్రపర్చేరుట.

తరవాత శవాన్ని పోలీసుల కప్పగించేరుట. పోలీసుల కథనం ప్రకారం ఆ శవం, ఓ హోటల్ గదిలో కనుగొనబడిందిట. అతను ఎక్కడివాడో. ఎక్కణ్నించి వచ్చేడో ఎంతకీ తెలియలేదుట.

అతని జేబులో దొరికిన పర్సుద్వారా అతని పేరు గజేంద్రని మాత్రం తెలిసింది. రికార్డులో అదేపేరు రాయబడింది!" అన్నాడు డాక్టర్ విస్తుపోతూ.

"అతన్ని ఎవ్వరు చంపేరో పోలీసులు కనుక్కున్నారా? ఏ హోటల్ గదిలో అతని శవం దొరికింది?"

"ఆ విషయాలేవీ నాకు తెలీవు. ఆ శవాన్ని పోస్ట్‌మార్టం

జేయించిన ఇన్‌స్పెక్టర్ని కనుక్కుంటే ఏమైనా తెలియ వచ్చు!"

"ఆ ఇన్‌స్పెక్టర్ పేరు మీ రికార్డులో ఉందా డాక్టర్?"

"ఉంది. ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి! క్రయింబ్రాంచ్ ఇన్వెస్టి గేటర్!"

"థాంక్యూ డాక్టర్! ఆ ఇన్‌స్పెక్టర్‌తో నాకు పరిచయం ఉంది. నేనే అతన్ని కలుసుకుని మాట్లాడతాను. ఎప్పుడు డిశ్చార్జ్ చేస్తున్నారు నన్ను?"

"బహుశా, వారం పట్టవచ్చు!"

3

"ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డిగారున్నారా?"

"ఉన్నారు!"

"ఆయన్ని కలుసుకోవాలి."

"మీ పేరు?"

"హరనాథ్! దండమూడి హరనాథ్!"

"వెయిట్ ప్లీజ్!" అంటూ లోనికెళ్లాడు సార్జంట్ డేవిడ్.

రెండు నిమిషాల తరవాత తిరిగివచ్చి, "వెళ్ళండి!" అన్నాడు లోనికి దారి చూపిస్తూ.

హరనాథ్ స్ప్రింగ్ డోర్స్ తోసుకుని అడుగుపెట్టేడు ఆఫీసులో. "గుడ్ మార్నింగ్ ఇన్‌స్పెక్టర్!"

"వెరీ గుడ్ మార్నింగ్ మిస్టర్ హరనాథ్! చాలా రోజుల తరవాత కనిపించేరు....అరె! అదేమిటి? స్మాల్ పాక్స్ వచ్చాయా?" అన్నాడు ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి ఆశ్చర్యంగా.

హరనాథ్ తలూపుతూ కుర్చీలో చతికిలబడి, తనకి

మశూచి సోకడం, కళ్ళు పోవడం, హాస్పిటల్లో ఆపరేషన్ జేసి కొత్త కళ్ళు అమర్చడం మొదలైన విషయాలు వివరించి, మొదటిసారి తను కొత్త కళ్ళు తెరవగానే, కనిపించిన దృశ్యాన్ని పూసగుచ్చినట్టు చెప్పేడతనికి.

అంతా విన్న ఇన్స్పెక్టర్, ఆశ్చర్యంతో తల మున్కలయ్యేడు.

"అతని పేరు గజేంద్రన్! హోటల్ ద్వారకాలోని మూడో అంతస్థులో రూం నెంబర్ ఎనభై మూడులో అతని శవం దొరికింది మాకు.

.32 కాలిబర్ పిస్తోలుతో కాల్చి చంపబడ్డాడు. గుండు సరిగ్గా గుండెలో దిగడంవల్ల వెంటనే ప్రాణంపోయింది. ఆ కేసు నేనే టేకప్ జేస్తున్నాను.

ఆ గదిలో కేవలం ఒక్క సూట్కేస్ మాత్రం దొరికింది మాకు. అందులో అతని బట్టలూ, నిత్యావసర వస్తువులూ తప్ప అతని ఆచూకీ తెల్పే పత్రాలేవీ లేవు.

ఆ కేసులో ఇంతవరకూ ఎవర్నీ అరెస్ట్ జెయ్యడం జరగలేదు. మీరు చెప్పిన విషయాలు, క్రిమినల్ హిస్టరీలో ఇదివర కెన్నడూ కనీ వినీ ఎరగనివి! ఐనా, మీరు చెప్పిన పోలికలుగల స్త్రీకోసం వేట ప్రారంభిస్తాం. ఏ పుట్టలో ఏ పాముందో మరి?

ఆమె పోలికలు మరోసారి స్పష్టంగా వివరించండి" అంటూ పెన్సిల్, నోట్బుక్ అందుకున్నాడు రాజారెడ్డి.

"ఆమె హైట్ సుమారు ఐదడుగుల నాలుగంగుళా లుంటుంది. గుండ్రని భుజాలు. నిండైన ఒళ్ళు. ఆకర్ష ణీయమైన మొహం. కళ్ళకి నల్లద్దాలు బిగించిన వెడల్పాటి కప్ గాగుల్స్ పెట్టుకుంది. భుజాలవరకూ కత్తిరించిన

రాగివర్ణం జుత్తు. ఆంగ్లోయిండియన్స్ వేసుకునే తెల్లని పూలుగల ఎరుపురంగు స్కర్ట్ వేసుకుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆమె ఆంగ్లోయిండియనే అని నా అనుమానం!" అన్నాడు హరనాధ్.

ఇన్స్పెక్టర్ ఆ వివరాలన్నీ నోట్ జేసుకుని, "ఆల్ రైట్! ఈ క్షణంనించీ ఈమెకోసం గాలించడం ప్రారంభిస్తాను. మీరు నిశ్చింతగా ఉండండి" అన్నాడు.

హరనాధ్ సెలవు తీసుకుని బైలుదేరాడు.

4

మూడు రోజులు గడిచేయి.

ఇన్స్పెక్టర్నించి ఎటువంటి సమాచారమూ లేదు. ఉండబట్టలేక రెండు మూడు సార్లు ఫోన్‌జేసి అడిగేడు హరనాధ్! ప్రయత్నాలు కొనసాగుతున్నాయని జవాబు వచ్చింది.

హరనాధ్‌లో ఓపిక నశిస్తోంది. ఎవ్వరి కళ్ళతోనైతే తనీ లోకాన్ని మళ్ళీ చూడగలుగుతున్నాడో, ఎవ్వరి కళ్ళు తన జీవితాన్ని మళ్ళీ కాంతిమయం జేసేయో. ఆ వ్యక్తి దారుణంగా చంపబడ్డాడు.

అతన్ని చంపిన హంతకి ఇంకా చట్టానికి పట్టుబడలేదు. ఉరికంబం ఎక్కలేదు. తనకు మహోపకారం జేసిన ఆ వ్యక్తికి తను చిత్తశుద్ధితో కుసుమాంజలులు ఘటించి, కృతజ్ఞతలు తెల్పుకోవాలంటే, ఉన్న మార్గమల్లా ఒక్కటే!

చట్టంద్వారా ఆ హంతకికి మరణశిక్ష అమలు జరిపించాలి. అప్పుడే అతని ఆత్మకు శాంతి. తన అంతరాత్మకు తృప్తి!

గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చునే బదులు, కారేసు కుని నగరమంతా సర్వేజేస్తూ ఆమెకోసం దేనికి వెతక్కూడదు? తన అదృష్టం బావుంటే ఆమె ఎక్కడో ఓ చోట కనిపించకపోదా?

ఈ ఆలోచనరాగానే, వేట ప్రారంభించేడు హరనాధ్. మద్రాసు సిటీ మ్యాప్ వెంటబెట్టుకుని, కార్లో వీధులూ, సందులూ, గొందులూ, బీచ్‌లూ, హోటళ్లూ, సినిమా హాళ్లూ, షాపింగ్ సెంటర్లూ ఒకటేమిటి, ఏదీ వదల కుండా తిరగసాగేడు.

ఎట్టకేలకి అతని ప్రయత్నం ఫలించింది!

ఓ రోజు సాయంత్రం, ఇంకా చీకటి పడకముందే బైలుదేరి ఓ లేడీస్ సూపర్ బజార్ భవనం ముందు కారాపి, భవనంలోకి వచ్చేపోయే ఆడవాళ్ళని చూస్తూ కూర్చున్నాడు.

సరిగ్గా ఆ పోలికలుగల ఓ ఆంగ్లోఇండియన్ స్త్రీ ఏవో పేకెట్లు పట్టుకుని యివతలికి వస్తూ కనిపించింది.

చిత్రం ఏమిటంటే, ఆమె కళ్ళకు ఇప్పుడవే కప్ గాగుల్స్ ఉన్నాయి! ఆమెని చూడగానే హరనాధ్‌కు ఊపిరి ఆగిపోయినట్టు తోచింది క్షణంపాటు. కాస్త పరీక్షగా చూసేడు. అదే ఒడ్డు. అదే పొడుగు. ఆమే!

ఎక్సైట్‌మెంట్‌తో అతని గుండె దడదడ కొట్టుకో సాగింది. ఆమె పేకెట్లు మోసుకెళ్ళి, రోడ్డుపక్క పార్క్ చేసి వున్న ఓ నీలిరంగు ఫియట్ కారు దగ్గిర ఆగింది. కిటికీలోంచి బ్యాక్‌సీట్లో పాకెట్లు పెట్టి, ఫ్రంట్‌డోర్ తెరిచి స్టీరింగ్ ముందు కూర్చుంది.

మరుక్షణం కారు స్టార్టయి బైలుదేరింది.

హరనాధ్ ఆమెకి పదిగజాలు వెనక ఫాలో అవసాగేడు.

ఆ కారు కొన్ని రోడ్స్ కట్ చేసి, మౌంట్ రోడ్ చౌరస్తాలో వున్న ఓ బుక్ షాప్ ముందాగింది. హరనాధ్ కారాపి చూడసాగేడు. ఆమె దిగి వడివడిగా బుక్ షాప్ లో కెళ్ళింది.

అరగంట ఓపిగ్గా కాచుకున్నాడు హరనాధ్.

ఆమె తిరిగి రాలేదు!

ఆరాటం ఆపుకోలేక కారు దిగి బుక్ షాప్ లోకి నడిచేడు ఆమె కనిపించింది! ఓ బుక్ షెల్ఫ్ ముందు నిల్చుని ఏదో మేగ్జిన్ తిరగేస్తోంది.

హరనాధ్ మెల్లిగా ఆమె పక్కకెళ్ళి నిల్చున్నాడు. షెల్ఫ్ లో ఉన్న బుక్స్ చూస్తున్నట్టు నటిస్తూ, ఓరగా ఆమెని పరిశీలించసాగేడు.

ఆమె చటుక్కున తలెత్తి, అతనివైపు చూసి, పత్రిక రేక్ లోకి విసిరి, వడి వడిగా బైటి కెళ్ళిపోయింది. తనని చూడగానే ఆమె ఉలిక్కిపడ్డట్టు గమనించేడు హరనాధ్.

తనూ గబగబా బైటికెళ్ళి తన కార్లో కూర్చున్నాడు. మరుక్షణం ఆ నీలిరంగు ఫియట్ స్టార్టయి, ఈసారి ఫుల్ స్పీడ్ తో దూసుకుపోసాగింది. హరనాధ్ కూడా అదే స్పీడ్ లో వెంబడించేడు.

పది నిమిషాల తరవాత కారు బజుల్లా రోడ్లోకి తిరిగి మాంబళం వీధిలో ప్రవేశించింది. వీధిగుండా కొద్దిదూరం వెళ్ళి ఓ డాబా ఇంటి గేట్లోకి దూరింది.

హరనాధ్ ఆ ఇంటికి కొద్దిదూరంలో కారాపి దిగేడు. పాంటు జేబుల్లో చేతులు పెట్టుకుని చకచక ఇంటివైపు అడుగులు వేసేడు. అప్పటికే ఆ స్త్రీ కారుదిగి ఇంట్లో కెళ్ళిపోయింది.

ఇంటి తలుపులు మూసివున్నాయి, బైట ఎవ్వరూ లేరు. గేటుగుండా కంపౌండ్‌లోకి ప్రవేశించేడు హరనాధ్. ఆమెనెలాగైనా కలుసుకుని, మాయమాటలతో అసలు విషయం రాబట్టాలి.

గుమ్మానికి కాలింగ్ బెల్ బటన్ బిగించివుంది. మెల్లెక్కి సంకోచించకుండా వత్తేడు దాన్ని. రెండు నిమిషాల తరవాత తెరుచుకుంది తలుపు.

అతన్ని చూడగానే ఉలిక్కిపడి, "ఏం కావాలి?" అందామె.

"ఎక్స్‌క్యూజ్‌మీ! నా పేరు హరనాధ్. ప్రైవేట్ డిటెక్టివ్‌ని. ఓ కేసు సందర్భంలో మీతో మాట్లాడి, వివరాలు సేకరించాలి, నాతో సహకరిస్తారని ఆశిస్తున్నాను" అన్నాడు తడుముకోకుండా.

ఆమె కాసేపు తటపటాయించినట్టు కనిపించింది. తరవాత ఏమనుకుందో ఏమో, "కమిన్!" అంటూ గుమ్మానికి అడ్డం తొలిగింది.

లోన అడుగు పెట్టేడు హరనాధ్. అతన్ని డ్రాయింగ్ రూంలోకి తీసికెళ్ళి సోఫా చూపించిందామె. ఇద్దరూ కూర్చున్నాక ప్రారంభించేడు హరనాధ్.

"మీ పేరు తెలుసుకోవచ్చా?"

"స్వీట్ ఎలైస్!" అందామె కళ్ళజోడు సవరించుకుంటూ.

"బహుశా. మీకు జ్ఞాపకం ఉండి ఉంటుంది. కొద్దిరోజుల క్రితం, నగరంలోని ద్వారకా హోటల్ గదిలో గజేంద్రన్ అనే వ్యక్తి శవాన్ని పోలీసులు కనుగొన్నారు. ఎవ్వరో అతన్ని పిస్తోలుతో కాల్చి చంపేరు" అంటూ

ఆమె ముఖకవళికల్ని పరీక్షగా చూసేడు హరనాథ్.

ఆ ప్రస్తావనతో ఆమె మొహం వివర్ణమైంది.

సందేహంలేదు. హంతకి ఎవ్వరో కాదు. ఆమే! హతుడు ఆమెకేమౌతాడు? బోయ్ ఫ్రెండా? భర్తా?

చుట్టూ కలయజూసేడు. "మీ శ్రీవారెక్కడున్నారు? ఆయనేం జేస్తుంటారు?" అడిగేడు.

ఆ ప్రశ్నతో ఆమె మొహం కుంచించుకుపోయింది.

"ఆయన, ఈ మధ్యే పోయారు!" అంది విచారంగా.

ఆ జవాబు హరనాధ్ అనుమానాన్ని మరింత పటిష్టం జేసింది, ఇక వృధా కాలయాపన అనవసరం. సోఫా లోంచి లేచి నిల్చున్నాడు.

"ఆ హత్యకు మీరుపయోగించిన రివాల్వర్ ఎక్కడ దాచారు?" అడిగేడు ఆమెని ఓరగా చూస్తూ.

"ఇదుగో, ఇక్కడ!" అన్న కంఠం విని అదిరిపడి తలుపువైపు చూసేడు.

హరనాధ్ నోరు ఆశ్చర్యంతో తెరుచుకుంది.

తలుపుమధ్య ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డీ, సార్జంట్ డేవిడ్ నిల్చున్నారు! ఇన్‌స్పెక్టర్ చేతిలో నిగనిగ మెరుస్తోన్న పిస్తోలు!!

"ఇన్‌స్పెక్టర్! సమయానికి వచ్చారు. గజేంద్రన్ని చంపింది ఈమే!" అన్నాడు ఎవరెస్ట్ నధిరోహించినంత ఆనందంగా.

పకపక నవ్వుతూ సోఫాలోంచి లేచిందామె.

"చూడు మిస్టర్! వాళ్ళకి ఫోన్‌చేసి పిలిపించింది నేనే! సూపర్ బజార్నించి నీవు నన్ను వెంబడించడం, సైడ్ మిర్రర్‌లోంచి చూసేను. పోలీసులకు ఫోన్‌చెయ్యాలనే

ఉద్దేశంతోనే, ఆ బుక్ షాప్‌లోకి దూరేను.

నా వెనకే నీవూ లోనికి రావడంతో నా అనుమానం దృఢపడింది. నీవు నా కారు వెనకే తిన్నగా ఇంటివరకూ వస్తావని ఊహించి, పోలీసులకి నా ఇంటి చిరునామాకూడా తెల్పాను.

నీవనుకుంటున్నట్టు నా భర్త హత్యజెయ్యబడలేదు. ఆయన పైలెట్ ఆఫీసర్! ఈ మధ్యే ఓ ప్లేన్ దుర్ఘటనలో మరణించేడు.

ఇన్‌స్పెక్టర్! ఆ మహానుభావుణ్ణి పోలీస్ కస్టడీకి బదులు ఏదైనా పిచ్చాసుపత్రికి తీసికెళ్ళడం మంచిది!"

దిగ్భ్రాంతితో తల మున్కలౌతున్న హరనాధ్ రెక్క పుచ్చుకుని బైటికి తీసికెళ్ళాడు సార్జంట్ దేవిడ్. బైటి కెళ్ళగానే ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి అతని మీద విరుచుకు పడ్డాడు.

"మిస్టర్ హరనాధ్! దోషిని వెదికి పట్టుకునే బాధ్యత మాది! మీరిలా ఎవళ్ళనిబడితే వాళ్ళని వెంబడిస్తూ మర్యాదస్తుల ఇళ్ళల్లో ప్రవేశించి గొడవచేశారంటే జైలుపాలవుతారు జాగ్రత్త!

మొదటిసారి గనకా, నాకు తెలిసినవారు గనకా, వార్నింగ్ యిచ్చి వదిలేస్తున్నాను. మళ్ళీ ఇటువంటి పిచ్చి పనులు జెయ్యకండి. వెళ్ళండి."

హరనాధ్ చిన్నబోయిన మొహంతో ఇన్‌స్పెక్టర్‌కు క్షమాపణ జెప్పుకుని, కారెక్కి బైలుదేరాడు.

5

"మనింటికి సరిగ్గా నాలుగో ఇంట్లో కొత్తగా ఓ జడ్జీ గారు దిగేరు చూడండీ, వాళ్ళమ్మాయికి సీమంతం జరుపు

తున్నారుట. పేరంటానికి పిల్చేరు. వెళ్ళిరానా?" అడిగింది హరనాధ్ భార్య పూర్ణిమ. వెండిపళ్ళెంలో పూలూ, పళ్ళూ సర్దుతూ.

హరనాధ్ తలూపేడు.

భార్య వెళ్ళిపోయాక, సోఫాలోంచి లేచి, గదిలో పచార్లు చెయ్యసాగేడు.

అంతలో టీపాయ్‌మీద టెలిఫోన్ మోగింది.

ఇన్‌స్పెక్టర్ రాజారెడ్డి కాబోలనుకుంటూ చటుక్కున రిసీవర్ అందుకుని, "హరినాధ్ హియర్!" అన్నాడు.

"శ్రీమతి పూర్ణిమగారున్నారా?" అని వినిపించేసరికి హరనాధ్ ఉత్సాహం కాస్త నీరుగారిపోయింది.

"ఇప్పుడే బైటికెళ్ళింది. నేనామె భర్తని మీరెవరు?"

"గుడీవినింగ్ సార్! నేను జనతా ఆప్టికల్ షాప్‌నించి మాట్లాడుతున్నాను. నాలుగురోజుల క్రితం పూర్ణిమగారు ఓ నల్లద్దాల కప్‌గాగుల్స్ తెచ్చిచ్చేరు మా షాప్‌లో!

దానికి బ్లాక్ గ్లాసెస్ తీసి, లైట్‌బ్లూకలర్ గ్లాసులు వెయ్యమనీ, ఈ రోజు వచ్చి తీసికెళ్తాననీ చెప్పేరు. ఆవిడ కళ్ళజోడు సిద్ధంగావుంది. అదే గుర్తుజెయ్యడానికి ఫోన్ జేశాను!"

హరనాధ్ బుర్ర గిరగిర తిరగసాగింది. "అలాగే! సరే! ఆమె రాగానే చెబుతాను. థాంక్స్!" అంటూ రిసీవర్ క్రెడిల్ చేసేడు.

పూర్ణిమ....నల్లద్దాల కప్‌గాగుల్స్....నల్లద్దాలకి బదులు లైట్‌బ్లూకలర్ గ్లాసులు....హరనాధ్ బుర్రలో తళుక్కుమంది ఓ ఆలోచన.

గబగబ భార్యవస్తువులుండే బీరువాని సమీపించేడు.

పిడి తిప్పి లాగిచూసేడు. తన తాళంచెవుల గుత్తి అందుకుని ప్రయత్నించేడు. అరగంట కష్టపడ్డాక తెరుచుకుంది లాక్.

చకచక వెతికేడు బీరువా అరలు. అనుమానమే నిజమైంది. చిట్టచివరి అరలో, చీర మడతల కింద కనిపించేయి రాగి వర్ణం విగ్గూ, .32 కాలిబర్ పిస్తోలు!

వాటిని చూడగానే హరనాథ్ కళ్ళలో క్షణంపాటు చీకట్లు కమ్ముకున్నాయి. పిస్తోలు అందుకుని విరిచిచూసేడు. ఛేంబర్లోంచి ఓ గుండు మాయం! ఐదు గుళ్ళే ఉన్నాయి.

తన నేత్రదాతని చంపింది తన భార్యేనా? తన పిస్తోలుతోనా? హరనాథ్ కళ్ళల్లో నింగీనేలా తల కిందులౌతూ కనిపిస్తున్నాయి. నిల్చోలేకపోయాడు. సోఫాలో కూలిపోయేడు. అది కలా నిజమా? నమ్మాలా వద్దా? అన్న సందిగ్ధత!

ఆ వ్యక్తికీ, పూర్ణిమకీ ఏమిటి సంబంధం? మారువేషంలో వెళ్ళి అతన్ని దేనికి చంపింది? జవాబు అందని ప్రశ్నలు!

ఎవ్వరో గదివైపు వస్తున్న అడుగుల సవ్వడితో అతని ఆలోచనలకి బ్రేకులుపడ్డాయి. తలెత్తి చూసేడు.

పూర్ణిమ!

ఆమెని చూడగానే సముద్ర కెరటంలా ఉవ్వొంగిన ఉద్రేకాన్ని, బలవంతంగా తొక్కిపెడుతూ సోఫాలోంచి లేచి నిల్చున్నాడు హరనాథ్!

విగ్గూ పిస్తోలూ ఇప్పుడతని పాంటుజేబుల్లో ఉన్నాయి. అడుగులో అడుగు వేసుకుంటూ బాల్కనీ వైపు నడిచేడు.

పళ్ళాన్ని టేబిల్‌మీద పెట్టి, "అలా ఉన్నారేమిటండీ?" అంటూ భర్తని సమీపించింది పూర్ణిమ. హరనాథ్ పలకలేదు.

బాల్కనీగుండా బైటి దృశ్యం చూస్తూ, "గజేంద్రన్ తెలుసా నీకు?" అడిగేడు చాలా నింపాదిగా.

"గజేంద్రనా?'' పూర్ణిమ మొహంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు.

"ఔను! ద్వారకా హోటల్లో, రూం నెంబర్ 83లో బస చేశాడు. ఆ గజేంద్రన్!" అన్నాడు కటువుగా.

అతని ఉగ్రరూపం చూడగానే ఆమె మొహంమీద స్వేదబిందువులు పేరుకోసాగేయి. "గగ్....గజేంద్రన్.... ఎవ్వరో నాకేం తెలుసండీ?" అంది తడబడుతూ.

"పూర్ణిమా! ఎంత ప్రయత్నించినా ఇక దాచి లాభం లేదు. నాకంతా తెలిసిపోయింది. నీ నేరాన్ని ఋజువు చేసే సాక్ష్యాధారాలు ఇవిగో. నా వద్ద సిద్ధంగా వున్నాయి" అంటూ జేబులోంచి విగ్గూ, పిస్తోలు తీసేడు బైటికి.

వాటిని చూడగానే పూర్ణిమ స్థాణువై పోయింది!

"ఈ పిస్తోలు ఛేంబర్లో ఓ గుండు లేదు. గజేంద్రన్ శవంలో దొరికిన పిస్తోలు గుండు పోలీసుల దగ్గిర భద్రంగా ఉంది. దాన్నీ, ఈ పిస్తోలు పినియన్నీ — నిపుణులచేత పరీక్ష చేయిస్తే, గజేంద్రన్ మరణానికి కారణమైన బుల్లెట్ ఈ పిస్తోలునించే కాల్చబడిందని తేలిపోతుంది. చెప్పు. మారువేషంలో అతన్ని నీవే చంపావుకదూ?"

చేతుల్లో ముఖం కప్పుకుని వెక్కి వెక్కి ఏడవసాగింది పూర్ణిమ. హరనాధ్ ఆమెని ఓదార్చలేదు.

కాసేపు ఏడ్చి, పైటతో కళ్ళు తుడుచుకుంటూ తలెత్తింది పూర్ణిమ.

"ఔను! ఆ నీచుణ్ని చంపింది నేనే. చదువుకునే రోజుల్లో తెలిసీ తెలియని వయసులో వాడు అల్లిన ప్రేమ వలయంలో ఇరుక్కున్నాను. అనుభవం లేని అజ్ఞానం

వల్ల. సమాజపు కట్టుబాట్లని అధిగమించి సంచరించేను. నమ్మించి మోసం చేసేడు. ఆట వస్తువులా ఆడుకుని వంచన చేసేడు. వాడు చేసిన నైచ్యానికి తట్టుకోలేక ప్రాణాలు త్యజించాలని బావిలో దూకేను. నా తప్పిదానికి శిక్ష అనుభవించమని కొన ఊపిరిలో కాపాడేరు నన్ను.

ఆ తరవాత కొద్ది సంవత్సరాలకి నా వివాహం మీతో జరిగింది. గతాన్ని విస్మరించి, మిమ్మల్ని ఆరాధిస్తూ నవ జీవితాన్ని గడుపుతున్న నా బ్రతుకులో విషబిందువులా మళ్ళీ దాపురించేడు గజేంద్రన్!

గత రెండు నెలలనించీ నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడు. అలనాడు వాడు రహస్యంగా తీయించిన ఫోటోలు. ఆనాటి నా మలిన జీవితాన్ని ఋజువుచేసే ఫోటోలు చూపి. పెద్ద మొత్తంలో డబ్బు గుంజసాగేడు.

డబ్బివ్వకుంటే వాటిని మీ కప్పగిస్తానని బెదిరించేడు. దాంతో విసుగెత్తి, శాశ్వతంగా వాడి పీడ విరగడ చేసుకుందామని....మారువేషంలో ....వాణ్ని హత్యచేశాను...."

హరనాధ్ పలకలేదు. మౌనంగా టెలిఫోన్‌వైపు అడుగులు వేసేడు. అతనిలో దృఢచిత్తం వ్యక్తమౌతోంది. నెంబర్ రింగ్‌చేసి రిసీవర్ అందుకున్నాడు.

"రాజారెడ్డిగారా? ఆఁ, నేనండీ హరనాధ్‌ని, సాధ్యమైనంత త్వరగా నా ఇంటికి బైలుదేరి రండి. చాలా ముఖ్య విషయం....ఫోన్‌లో చెప్పమంటారా....నో! చెప్పలేను. చెప్పే ఓపికా, సత్తువా ఇప్పుడు నాలో లేవు....మీ కోసం ఎదురు చూస్తుంటాను...." అంటూ రిసీవర్ దించి, భార్య వైపు చూసేడు హరనాధ్.

పూర్ణిమ చేతుల్లో ముఖం కప్పుకుని వెక్కి-వెక్కి ఏడుస్తోంది, పసిపిల్లలా! □□□

(గతసంచిక తరువాయి)

"నిన్న ఆ ఇంటికి వెళ్ళాను. ఎవరో ఒకావిడ వచ్చి తలుపు తీసింది. సరస్వతిగారిక్కడున్నారాండీ అనడిగాను. ఆపేరుగల వాళ్ళెవ్వరూ ఇంట్లో లేరందావిడ. క్రితంరోజు సాయంత్రం సరస్వతి ఆ ఇంట్లోకి వెళ్ళడం చూశానంటే ఆవిడ నవ్వేసి "—ఓహ్—సంగీతం మేస్టరు సరస్వతి గారా....ఆవిడ మా అమ్మాయికి సంగీతం నేర్పడానికి వస్తుంది. ఆవిడ ఇల్లిదికాదు. ఎక్కడో నాకు తెలియదు ... అనేసింది...."

దొర భృకుటి ముడతలు పడింది. సరస్వతి ఈ ఊళ్ళోనే ఉందా? తను ప్రాణాలు తీస్తాదని తెలిసీ ఆమె ధైర్యంగా ఇక్కడికెలా రాగలిగింది? లేక ఒకవేళ అసలామె ఈ ఊర్నించి వెళ్ళకుండా—మొదట్నించీ ఇక్కడే రహస్య జీవనం గడుపుతోందా?

అదే నిజమైతే పదిహేను సంవత్సరాలపాటు తనకు దొరక్కుండా ఈ ఊళ్ళో మసలగలిగిందంటే అది తన సమర్ధతకే సవాల్!

"చెంచయ్యా — సంపాదించిన వివరాలు చాలవు. ఇంకా సంపాదించు. ఈలోగా నేను కూడా ఫీల్డులోకి దిగుతాను. బంగారయ్య తెలుసునో తెలియదో—ఆమె మనక్కావలసిన మనిషని. నేనాయనతో మాట్లాడాలి. సరస్వతి నిజంగా అక్కడుంటే—ఆమెను నాకు అప్పగించమని అడుగుతాను. ఒప్పుకుని తీర్తాడని నమ్మకం. ఏ విషయమూ తేలేదాకా మోహనరావుని చంపవద్దు. కానీ ప్లాను మాత్రం వేసుకో...." అన్నాడు దొర. అతని కళ్ళు కొద్దిగా ఎర్రబడ్డాయి.

13

"కొత్తగా ఎవరినో పర్సనల్ అసిస్టెంటుని వేసుకున్నారుట...."

"అవునోయ్-పిల్ల వజ్రంలా ఉంటుంది. వజ్రాల పరీక్షలో అరితేరిన మనిషి. మనిషి వజ్రంలాగే కొరుకుబడదు...."

దొర నవ్వి-"వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి...." అన్నాడు.

"వజ్రంలాంటి మాటన్నావ్...." అని మెచ్చుకున్నాడు బంగారయ్య.

"మీ ప్రతి మాటలోనూ వజ్రమే వస్తోంది. వ్యాపారం జోరుమీదున్నట్లుంది...."

"ఈ పిల్ల వచ్చేక నిజంగానే వ్యాపారం జోరుగా ఉంది. క్షణాలమీద వజ్రాలు విలువ కట్టేస్తుంది. ఇన్నేళ్ళుగా వ్యాపారం చేస్తున్నా నాకే రాలేదా తెలివితేటలు."

"బంగారయ్యగారు?-నేనోసారి ఆ పిల్లని చూడాలి...."

"ఆమె ఎవర్నీ చూడ్డానికి ఒప్పుకోదు...."

"ఎవరి సంగతో వేరు. నేను దొరని...."

"అవుననుకో-కానీ ఆమె కూడా వజ్ర...." నవిగాడు బంగారయ్య.

"బంగారయ్యగారూ-ఆమె మీవద్ద పనిలోచేరి ఎంత కాలమైంది?"

"మూడు నెలలు...."

"అంటే ఆమెతో మీకు మూడు నెలల పరిచయముంది-అంతేగా?-మరి మీరు నన్నెంతకాలంగా ఎరుగుదురు?"

"మాటలెందుకు-ఆమెను రహస్యంగా చూడ్డానికేర్పాటు చేస్తాను...."

"రహస్యం సంగతటుంచండి. నేను వెతుకుతున్న సరస్వతీ, మీ దగ్గరున్న సరస్వతీ ఒక్కరే అయితే ఆమెను మీరు నాకు అప్పగించాల్సి ఉంటుంది కూడా...." అన్నాడు దొర.

బంగారయ్య తెల్లబోయి—"సరస్వతికోసం నువ్వు వెతుకుతున్నావా-ఎందుకు?" అన్నాడు.

"ఆమెకోసం ఇప్పుడుకాదు, పదిహేనేళ్ళుగా వెతుకుతున్నాను. ఆమె విలువ మీకు తెలియదు. నాకు తెలుసు. వజ్రం లాంటిదే ఆమె. అయితే మామూలు వజ్రంకాదు.

చెప్పుకోండి చూద్దాం?

1. ఒక సాక్షి కోర్టుకు రాకుండా, అదే సాక్ష్యాన్ని ఒక కాగితంపై వ్రాసి ఇన్‌స్పెక్టర్‌తో పంపిస్తే చెల్లుతుందా?

2. మాట్లాడలేని 'మూగ' సాక్షిని కోర్టులో ప్రవేశ పెట్టవచ్చువా?

3. ఒకే కేసుకు సంబంధించిన ఇద్దరు ముద్దాయిల గురించి చెప్పడానికి ఒకే సాక్షిని కోర్టులో ప్రవేశ పెట్టవచ్చునా?

4. ఒక హతునితోపాటు ఒక కుక్క కూడా చంప బడింది. అయితే ఆ కుక్కనుకూడా 'పోస్టుమార్టం చేస్తారా'

5. స్టెన్‌గన్, రివాల్వర్‌ల యొక్క బుల్లెట్స్ స్పీడింగ్ సమానంగా ఉంటుందా?

—కె. చందర్‌రావ్.

—): o :(—

జవాబులు

1. చెల్లదు.
2. మాట్లాడలేకున్నా, వ్రాయటం వస్తే చాలును.
3. ప్రవేశ పెట్టవచ్చును.
4. చేయరు.
5. ఉండదు.

కోహినూరు వజ్రంకంటె విలువైనది. ఆమెను మీరు నా కప్పగించి తీరాలి...."

"అప్పగించకపోతే....?"

"నా పేరు దొర. నన్నీ ప్రశ్న అడగడం కేవలం మీ తెలివితక్కువతనాన్ని తెలియజేస్తుంది" అన్నాడు దొర. అతని కళ్ళు కొద్దిగా ఎర్రబడ్డాయి.

దొర పూర్తిపేరు అప్పన్న దొర. ఒకటో నెంబరు ఖూనీకోర్. అసలు మోహన్రావ్‌ను చంపడానికి దొరని నియమించింది బంగారయ్యే.

బంగారయ్య నవ్వాడు-"కాదని నేననలేదోయ్. కానీ ఒకళ్ళ కప్పగించడానికి సరస్వతి నా స్వంతమనిషి కాదు. కొన్ని టైముల్లో నా ఇంట్లో ఉంటుంది. అంతే-నువ్వు దొరవి కాబట్టి నీ వీలు చూసుకుని ఆమెను తీసుకుపో. కాదన్నదెవ్వరు?"

"అలారండి దారికి—" అన్నాడు దొర-"సరస్వతిని నేను తీసుకుపోతాను. ఆమె గురించి మీరేవిధమైన కంప్లయింటూ యివ్వకూడదు. మీ ఇంటికి మరి రాక పోయినా పట్టించుకోకూడదు. ఏమీ తెలియనట్లూరు కోవాలి...."

బంగారయ్య అయిష్టంగానే తలూపాడు.

"ఇంతకీ ఏయే టయిముల్లో వస్తుంది సరస్వతి?"

బంగారయ్య వాచీ చూసుకుని-"ఇంకో పదినిముషాల్లో వస్తుంది. టైము విషయంలో చాలా పంక్చుయల్‌గా ఉంటుందామె...." అన్నాడు.

"అయితే ఆమెను కలుసుకునే వెడతాను...." అన్నాడు దొర.

"హోమ్ డెలివరీ"

1. మీరు 'హోమ్ డెలివరీ' సభ్యులుగా చేరితే, నెలనెలా పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5-25 లకే మీ ఇంటిదగ్గర అందజేయబడతాయి.

2. 'హోమ్ డెలివరీ' సభ్యత్వము పొందటానికి మీరు రు. 5/- లు పంపవలసి వుంటుంది. పైకం మనియార్డరు ద్వారాగాని, పోస్టలు స్టాంపులుగాని పంపవచ్చును. సొమ్ము చేరగానే మీకు సభ్యత్వము కార్డు అందుతుంది.

3. సభ్యులకు పత్రిక మరియు సప్లిమెంట్ రెండూ కలిపి రు. 5-25 (అన్నిఖర్చులతో)లకే ప్రతినెలా వి.పి. ద్వారాగాని, మా ఏజెంట్ ద్వారాగాని పంపుతాము. మీ ఇంటిదగ్గరే డబ్బు చెల్లించి కాపీలు పొందవచ్చు.

4. కాపీలు మీకు నెలనెలా రెగ్యులర్‌గా పంపబడతాయి. ఏ నెలలోనైనా మీరు కాపీలు తీసుకోకపోతే, వి. పి. తిరిగొస్తే మీ సభ్యత్వము రద్దవుతుంది.

5. మీ చిరునామా మారితే వెంటనే తెలియజేయాలి.

6. సభ్యులకు ఏవైనా పాతకాపీలు కావలిస్తే వాటిని అసలు ధరకే వి. పి. ద్వారా పంపగలము. ఎక్కువ కాపీలు తీసుకుంటే కొంత కన్సెషన్ కూడా లభిస్తుంది.

7. నెలనెలా వి. పి. తీసుకోవటం కష్టమనుకునే వారు, ఏడాది పైకము రు. 60/-లు ముందుగా పంపితే వారికి కాపీలు 'రికార్డెడ్ డెలివరీ'లో పంపగలము. కాపీలు మీకు గ్యారంటీగా చేరుతాయి. ఖర్చులుకూడా కొంత తగ్గుతాయి.

నేడే మీరు సభ్యులుగా చేరండి!

"ఇక్కడేమీ...." అని బంగారయ్య నసుగుతూంటే.

"అఘాయిత్యాలు జరుగవు...." అని దొర హామీ ఇచ్చాడు.

సరిగ్గా పది నిమిషాల్లో సరస్వతి ఆ హాల్లో అడుగు పెట్టింది. ఆమె ఎవరివంకా చూడడంలేదు. తలవంచుకుని నెమ్మదిగా తన గదిలోకి వెడుతోంది.

"మిస్ సరస్వతీ...." అన్నాడు బంగారయ్య.

ఆమె వెనుదిరిగింది. ఈ పర్యాయం తల కాస్త పైకి ఎత్తింది. దొర ఆమెను కుతూహలంగా చూశాడు. చూపిన కళ్ళు తిప్పుకోలేకపోయాడు.

అది తనకు సుపరిచితమైన ముఖమే అనడంలో సందేహంలేదు. కానీ ఇప్పుడా ముఖంలో ఒకనాటి అమాయకత్వం లేదు. రాచకళ ఉట్టిపడుతోంది. నడకలో గొప్ప హుందాతనం కనబడుతోంది. అసలామె కదలికలోనే ఒక ఠీవి తెలుస్తోంది.

"ఒకసారి ఇలా వస్తావా?"-అన్నాడు బంగారయ్య.

సరస్వతి అడుగుల వేగం పెంచుతూ ఒక క్షణం మాత్రమే దొరను చూపింది. ఆ కళ్ళలో ఏవిధమైన భావమూ వ్యక్తంకాలేదు. దొరకు మాత్రం ఆ చూపులు ఏదోలా అనిపించాయి.

"ఈయన పేరు దొర. నీ పరిచయం కోరుతున్నాడు ...." అన్నాడు బంగారయ్య.

సరస్వతి తలదించుకుని-"ఈయన నాకు తెలుసు...." అంది.

సరస్వతి అలా అంటుందని దొర ఊహించలేదు___
"బంగారయ్యగారూ-ఒక్క అయిదునిముషాలు మమ్మల్ని

అపరాధ పరిశోధన పోటీ-111 [ఫలితాలు]

అక్టోబరు'77 నెల 'అపరాధ పరిశోధన పోటీ-111కి సరియైన సమాధానాలు :

1. బన్సీలాల్.
2. అపవాదు.
3. జిమ్మీ కార్టర్.
4. ప్రాణదానము.
5. జూదం.

పై జవాబుల ప్రకారం ఒకే ఒక్కరు ఆల్ కరెక్టుగా పంపారు. వీరికి జనవరి '78 నెల నుండి ఒక ఏడాదిపాటు "అపరాధ పరిశోధన" మాసపత్రిక/సప్లిమెంట్ ఉచితంగా పంపగలము.

బహుమతి పొందిన విజేత :

శ్రీ ఎస్. ఉపేంద్రనాథ్,
(బి. కాం.)
తండ్రి పేరు—గంగాధర్,
(క్లాత్ మర్చంట్)
పెద్ద బజారు,
మెదక్—502 110.

దర్శీ ఏకాంతంగా మాట్లాడుకోనిస్తారా?"—అన్నాడు.

"సరస్వతి కభ్యంతరం లేకపోతే...." అంటూ నసి గాడు బంగారయ్య.

"లేదు. మీరు వెళ్ళండి...." అంది సరస్వతి.

బంగారయ్య సందేహిస్తూనే అక్కణ్నించి కదిలాడు.

"నేను బాగా గుర్తున్నట్లున్నానే?"—అన్నాడు దొర.

"నిన్ను మరిచిపోతానా?"—అంది సరస్వతి.

దొర ఆశ్చర్యంగా ఆమెవైపు చూసి—"నీ మాటల్లో చాలా మార్పు కనబడుతోంది. నేనంటే భయంగాలేదా?" —అన్నాడు.

"భయమెందుకు?"—అంది ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ సరస్వతి.

"ఇలా ఏకాంతంగా నేను నీ దగ్గరుంటే...."

"బాగుంది. నేనే నీతో ఏకాంతంగా మాట్లాడాలను కుంటున్నాను. ఎలాగా అనుకుంటూండగా నీ చెంచయ్య నన్ను చూడ్డం జరిగింది. సరేలే-వాడెలాగూ నీకు కబురు చేరవేస్తాడు-నువ్వే నాకోసం వస్తావు-అని ఆగిపోయాను."

దొర తెల్లబోయాడు. సరస్వతి ఒకనాటి అమాయక యువతియేనా? ఎంతతెలివిగా—నిర్లక్ష్యంగా మాట్లాడు తోంది?

"అయితే చెంచయ్య నిన్ను చూపినట్లు నీకు తెలుసన్న మాట...."

"అన్నీ తెలుసు నాకు...." చాలా నిర్లక్ష్యంగా అంది సరస్వతి.

"అయితే ఇక నువ్వు మిగలవు...." వికటంగా అన్నాడు దొర.

అపరాధ పరిశోధన పోటీ-113

ఈ క్రింద కొన్ని ప్రశ్నలు, వాటి పక్కనే జవాబులు కూడా ఉన్నవి. మీరు సరియైనదని వూహించిన జవాబును, నెంబరు వారీగా ఒక (పోస్టుకార్డు సైజు) తెల్లకాగితంపై వ్రాసి, దానితో 75 పైసలు విలువగల పోస్టలు స్టాంపులు జతపరిచి పంపండి. ఆల్ కరక్టుగా పంపినవారికి ఒక్కొక్కరికి ఒక ఏడాదిపాటు పత్రిక లేదా సప్లిమెంట్ ఉచితంగా పంపుతాము.

దీనిలో ఎవరైనను పాల్గొనవచ్చును. ఒక్కొక్కరు మూడు కూపన్లకు మించి పంపరాదు. ప్రతి కూపనుకీ 75 పైసల పోస్టలు స్టాంపులు జతపరచాలి. స్టాంపులు వేటికీ అతికించకూడదు. ప్రతి కూపను వెను మీ పూర్తి చిరునామా, హో౦. డె. సభ్యులైతే వారి నెంబరుకూడా స్పష్టంగా వ్రాయాలి.

మీ కూపనులు 30-12-'77 తేదీలోగా మాకు చేరాలి. ఫలితాలు ఫిబ్రవరి '78 నెల సంచికలో ప్రకటిస్తాము.*

1. శ్రీమతి ఇందిరాగాంధీకి యీ రాష్ట్ర పర్యటనలో చుక్కెదురైంది__? (తమిళనాడు, కర్ణాటక.)

2. మనిషికి 'కూడు-గుడ్డ' తర్వాత కావల్సింది__? (తోడు-నీడ, వినోదం-విజ్ఞానం.)

3. దీనితో మనం ఇంటిదగ్గరే సినిమా చూడవచ్చును__? (టెలివిజన్, హోమ్ సినీప్రొజెక్టర్.)

4. గత కొన్ని నెలలుగా దేశంలో ఇవి ఎక్కువయ్యాయి__? (దోపిడీలు, ఖూనీలు.)

5. వీరు అమాయకులతో స్నేహం చేస్తారు__? (కపటి, సన్యాసి.)

"అదే-ఆ విషయంలో తొందరపడి నీ ప్రాణాలమీదకు తెచ్చుకుంటావేమోనని భయపడి నేను నిన్ను ఏకాంతంలో కలుసుకుని మాట్లాడాలనుకున్నాను...." అంది సరస్వతి.

దొర మళ్ళీ తెల్లబోయాడు. సరస్వతి నేదో మొండి ధైర్యం ఆవహించింది. తన ప్రతి మాటనీ తిప్పికొడుతోంది. అందుక్కారణం ఏదో ఉంది. అదేమిటో తెలుసుకోవాలి.

"ఏమిటి నువ్వు నాతో మాట్లాడాలనుకుంటున్నది?"

"నీకు నేనో కొత్త బాధ్యత తగిలించాను...." ఈసారి నవ్వింది సరస్వతి.

"ఏమిటది?"

"నువ్వు నన్ను రక్షించుకోవాలి. నాకే ప్రమాదమూ రాకుండా, నన్నెవ్వరూ ఎత్తుకుపోకుండా, ఎవ్వరూ నన్ను చంపకుండా-నువ్వు నన్ను వేయికళ్ళతో కాపాడాలి. అదీ నీ బాధ్యత...."

కంగారుపడ్డాడు దొర-"బహుశా అది నీ కల. ఇలలో జరిగేది అందుకు వ్యతిరేకంగా ఉంటుంది...."

"ఉంటే—వెంటనే జైలుకు పోతావ్?"—నిబ్బరంగా అంది సరస్వతి.

"ఆఁ—" అన్నాడు దొర. అతనికి కోపంవచ్చింది. అతని కళ్ళు కొద్దిగా ఎర్రబడ్డాయి.

"అనవసరంగా కోపం తెచ్చుకోకు. నేను పోలీస్ స్టేషన్లో రక్షణకోరాను. దొర అనబడే అతను నన్ను హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాడనీ-ఎప్పుడైనా నాకేదైనా ప్రమాదం జరిగితే అందుకు దొరే కారణమవుతాడనీ కాగితంమీద వ్రాసి వచ్చాను. ప్రతిరోజూ ఒక టైములో

నవంబరు '77 బ్యాలెట్ ఫలితాలు

గత నెల నిర్వహించబడిన బ్యాలెట్‌లో ఈ క్రింది రచనలు ఉత్తమంగా నిర్ణయించబడ్డాయి.

1. పెంపుడు కొడుకు (ఉత్తమ నవల)

రచన : గీతారాణి.

2. గుప్తనిధి (ఉత్తమ కథ)

రచన : కురుమద్దాలి విజయలక్ష్మి.

3. చిక్కు ప్రశ్న? (ఉత్తమ హాస్య రచన)

రచన : సి. కె. నాయుడు.

ఉత్తమ నవలకు రు. 200/-లు, ఉత్తమ కథకు రు. 116/-లు, ఉత్తమ హాస్యరచనకు రు. 20/-లు బహుమతి త్వరలో ఆయా రచయిత(త్రు)లకు అందజేయబడుతుంది.

పై మూడు ఉత్తమ రచనలను సరిగా ఎన్నిక చేసిన యీ క్రింది పాఠకులకు ఒక్కొక్కరికి మూడు నెలల చొప్పున "సప్లిమెంట్" ఉచితంగా పంపబడుతుంది.

1. ఎస్. పద్మావతి, విజయవాడ. 2. మాధురిలలిత, రాజమండ్రి. 3. కె. నాగభూషణ, దేవనహళ్ళి.

నేను పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి రిజిస్టర్లో సంతకంచేసి వస్తూం టాను. ఏరోజు నేను సంతకానికి వెళ్ళలేదో ఆరోజు పోలీసులు వచ్చి నిన్ను పట్టుకుపోతారు. ఇదీ పరిస్థితి"— అంది సరస్వతి.

దొరకు కళ్ళు తిరిగినట్లయింది. సరస్వతి ఇంత దారుణ మైన పథకం వేస్తుందని అనుకోలేదు. అందుకే ఆమె అంత ధైర్యంగా తనతో మాట్లాడుతోంది. ఈ సరస్వతి సామాన్యురాలుకాదు. గుండెలు తీసిన బంటు.

ఒక్క క్షణం ఆగి—"ఇంతకాలం ఎక్కడున్నావ్?"- అన్నాడు.

"అది నీ కనవసరం...."

"పోనీ నీకు ధైర్యంగా ఆశ్రయమూ, రక్షణా ఏర్పాటు చేసిన ఆ పోలీసాఫీసరు పేరు చెప్పగలవా?"

"తెలుసుకుని మాత్రం ఏంచేయగలవ్? ఆయన ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు...." అంది సరస్వతి.

ఇన్‌స్పెక్టర్ ఈశ్వరరావు పేరు వినగానే దొర గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. ఆయన తనకేమాత్రమూ కొరుకుబడని మనిషి. ఉద్యోగ నిర్వహణలో ప్రాణాల్ని తృణప్రాయంగా చూడగలిగిన వ్యక్తి. బంధుప్రీతి, అధి కార దాహం, అవినీతి, లంచగొండితనం ఏకోశానాలేని వ్యక్తి. నేరస్థుల కాయన సింహ స్వప్నం. దొరకు కూడా!

దొర నేరస్థుడని ఈశ్వరరావుకు తెలుసు. అతన్ని పట్టు టాని కాయన శతవిధాల ప్రయత్నిస్తున్నాడు. కానీ తనకు కొరుకుపడని ఈశ్వరరావంటే దొరకు భయమే. సాధ్యమైనంత వరకూ అతని జూరిస్‌డిక్షన్‌లోకి వెళ్ళ

"జీవిత చందా"

(ప్రత్యేక బోనస్ రు. 30/—లు)

1. 'జీవిత చందా'కు మీరు చేయవలసిందల్లా, రు. 250/-లు (సుమారు ఆరున్నర సంవత్సరాల చందా) ఒకేసారిగాని, లేదా, 12 వాయిదాలలోగాని పంపటమే.

2. డబ్బు మాకు చేరినతర్వాత నెలనుండి మొదలు పెట్టి మీకు "అపరాధ పరిశోధన" పత్రిక లేదా "సప్లిమెంట్"ను మీ జీవితకాలమంతా అందజేస్తాము.

3. మీరు 'జీవిత చందా' ఒకేసారి కట్టలేనివారైతే, 12 నెలసరి వాయిదాలలోకూడా చెల్లించవచ్చును. మొదటి నెల రు. 30/-లు, ఆ తర్వాత వరుసగా 11 నెలలు రు. 20/-లు చొప్పున పంపాలి.

4. మీ పైకం మొదటి వాయిదా చేరగానే మీరు కోరుకున్న రు. 30/-లు విలువగల అపరాధ పరిశోధన/సప్లిమెంట్ పాత కాపీలు ప్రత్యేక బహుమతిగా 'రిజిస్టర్డ్ డెలివరీ' లో పంపగలము. ఈ ప్రత్యేక అవకాశము 30-1-'78 వరకు మాత్రమే వుంటుంది.

5. వాయిదా పైకం ప్రతి నెలా 20 వ తేదీ లోపు పంపాలి. వాయిదాలు సక్రమంగా పంపకపోయినా, మధ్యలో నిలిపినా, సభ్యత్వము రద్దుచేసి అంతవరకు పంపిన డబ్బుకు వచ్చేంతవరకు పత్రికలు పంపబడును.

మీరు ఒక్కసారి ఖర్చుపెట్టండి! మీ జీవిత కాలమంతా మీకు "అపన" తోడుగా వుంటుంది!!

కుండా ఉండడానికి ప్రయత్నిస్తాడు.

సరస్వతి కీ ఆయువుపట్టు తెలిపిందన్నమాట. వెళ్ళవలసిన చోటుకే వెళ్ళి—పట్టవలసినవాడినే పట్టింది. ఆమెకు సంబంధించినంతవరకూ తను కోరలు తీసిన పాము.

"ప్రస్తుతానికి మనం మాట్లాడుకోవలసిన దింకేమీ లేదనుకుంటాను...." అంది సరస్వతి

"ఏమీ లేదు...." అన్నాడు దొర నిస్సహాయంగా.

"అయితే చూడు....ఈవేళ సాయంత్రం నేను కార్నివాలా వీధికి వెడుతున్నాను. అక్కడ జనమాట్టే మంచివాళ్ళు కారంటారు. కానీ అవసరమైన పనుండి వెడుతున్నాను. నువ్వే నాకు ధైర్యం. మీవాళ్ళ కెవరికైనా చెప్పు...." అని సరస్వతి అక్కణ్నించి నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

"ఎలాంటి అమాయకురాలు సరస్వతీ-ఇప్పుడిలా మారి

డిసెంబరు '77 బ్యాలెట్

ఈ నెల ప్రచురించబడిన రచనలలో, మీకు అత్యుత్తమంగా భావించిన వాటి పేర్లు యీ క్రింద వ్రాసి, యీ నెల 10వ తేదీలోపల మాకు చేరేటట్లు పంపండి.

1. ఉత్తమ నవల ( )
2. ఉత్తమ కథ ( )
3. ఉత్తమ హాస్య రచన ( )

చిరునామా : ....

....

ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ

ఈ నెల "అపరాధ పరిశోధన" ముఖచిత్రాలను పరిశీలించండి. రెండు ముఖచిత్రాలకు సంబంధం వుండేట్లుగా చక్కని వ్యాఖ్యలను ఒక్క మాటలోగాని, చిన్న వాక్యంలోగాని ఓ పోస్టుకార్డు సైజు తెల్ల కాగితంపై వ్రాసి ఈ నెల 10వ తేదీలోపల మాకు చేరేట్లు పంపండి.

ఇదే విధంగా "సప్లిమెంట్" ముఖచిత్రాలకు కూడా మీ వ్యాఖ్యలు పంపవచ్చును. రెండు పత్రికల వ్యాఖ్యలు వేరువేరు తెల్లకాగితాలపై వ్రాసి పంపాలి. హోం. డె. సభ్యులు తమ నెంబరును స్పష్టంగా వ్రాయాలి. ఇతరులు తమవ్యాఖ్యలతో 30 పైసల స్టాంపులు జతపర్చి పంపాలి.

అత్యుత్తమమైన వ్యాఖ్యలు పంపిన ఇద్దరు పాఠకులకు ఒక్కొక్కరికి రు. 20/-లు బహుమతి పంపుతాము. ఫలితాలు వచ్చే సంచికలో చూడండి. ★

గత నెల పోటీ ఫలితాలు

(1) నవంబరు '77 నెల "అపరాధ పరిశోధన" మాసపత్రిక ముఖచిత్రాలకు బహుమతి పొందినవ్యాఖ్య:

పరుగెత్తు ప్రాణం కోసం!

ప్రాణాలొడ్డు దేశం కోసం!!

పంపినవారు: శ్రీ ఏ. పి. పుల్లయ్య, అసిస్టెంట్, ఫైనాన్స్ డిపార్టుమెంట్, సెక్రటరియేట్, హైద్రాబాదు-22.

(2) సప్లిమెంటుకు బహుమతి పొందిన వ్యాఖ్య:

దెయ్యమంటే పరార్!

కయ్యమంటే తయార్!!

పంపినవారు: శ్రీ కె. సాయికృష్ణ, 6-2-16, ఛానల్ స్ట్రీట్, పెద్దాపురం-533 437.

పోయిందంటే నేను నమ్మలేకపోతున్నాను...." అనుకున్నాడు దొర.

14

"అన్నయ్యా-సరస్వతి ఇంకా బ్రతికుండే అవకాశముందంటావా?" అన్నాడు మోహనరావు.

ఉలిక్కిపడిన జగన్నాధం "ఆ సందేహమెందుకొచ్చిందిరా నీకు?" అన్నాడు.

"నేనొకామెను చూశాను. ఆమెపేరు సరస్వతి. బంగారయ్య దగ్గర పర్సనల్ అసిస్టెంటుగా ఉంటోంది. వజ్రాల నాణ్యం చెప్పడంలో ఆరితేరినదట. ఆమె నీరోజే చూశాను. సరస్వతి పోలికలు బాగా వున్నాయామెలో...."

జగన్నాధం ఆశ్చర్యంగా తమ్ముడివంక చూపి "అంత బాగా గుర్తుందా సరస్వతి నీకు?" అన్నాడు.

"బాగుంది-మనింట్లో ఆమె ఫోటో వున్నదిగదా...." అన్నాడు మోహనరావు.

"ఉందిలే కానీ సరస్వతి బ్రతికుందని నమ్మగలవా? ప్రాజ్ఞుడిగా వున్నప్పుడే అన్నీ చూశావు. ఇంక నీకు చెప్పవలసింది వేరే ఏముంది?" అన్నాడు జగన్నాధం.

"కానీ నా కళ్ళతో చూసిన నిజం...." మోహనరావు ఇంకా ఏదో అనబోతుండగా—

"విరోధులు మనమీద రకరకాల వ్యూహాలు పన్నుతారు. ప్రస్తుతం మనం ప్రమాదంలో వున్నాం. కాస్త డోస్ తగ్గించి మసులుతూండు...." అని వెళ్ళిపోయాడు జగన్నాధం.

అన్నగారు తననలా అనడంలో ఎంతవరకూ సబబున్న

ఈ నెలలో....

కథలు (మాసపత్రిక)

2. నన్ను చంపేయండి—యం. జి. యం.
31. తప్పు చేయను—వసుంధర.
47. దుష్టుడి సావాసం—యస్. యస్. శాస్త్రి.
72. స్వార్థానికి సంకెళ్ళు—కె. బి. యస్. కుమార్.
89. తండ్రీ కొడుకుల అనుబంధం—యస్. గీతారాణి.
112. వ్యసనాలకు బానిస—సంపత్.
138. మూడో నేత్రం—సుజనశ్రీ.
161. కొత్త కళ్ళు—అజీజ్.
182. నరాంతకులు (సీరియల్)—వసుంధర.

నవలలు (సప్లిమెంట్)

3. పతనం—వసుంధర.
53. షో కేసుల్లో శవాలు—పోలవరపు ఆనందరావు.
108. అదృశ్య దీవి—అజీజ్.
146. మృత్యుతాండవం—కె. బి. యస్. కుమార్.
193. శాన్యోరా (సీరియల్)—ముద్దా సురేష్.

ఇవికాక—అపరాధ పరిశోధన పోటీ, ముఖచిత్ర వ్యాఖ్యల పోటీ, జోక్సు, చెప్పుకోండి చూద్దాం, క్రైమ్‌లో తమాషాలు, మరెన్నో ఆకర్షణలు!!!

దన్న విషయం ఆలోచిస్తున్నాడు మోహనరావు. అతని కళ్ళముందు కొన్ని సంవత్సరాల క్రితం తను సాక్షిగా జరిగిన సంఘటన మెరుస్తోంది.

అప్పుడు తన వయసు సుమారు పధ్నాలుగేళ్ళు.

గదిలో మంచంమీద బాధభరించలేక అరుస్తున్న సరస్వతి వయసుకూడా పదహారేళ్ళుంటుందేమో. ఆమె బాధేమిటో తనకర్థం కావడంలేదు. కానీ బాధ భరించడం తనకు చాలా కష్టంగా వుందనీ ఆ బాధనుంచి తనను రక్షించమనీ ఆమె అరుస్తోంది.

ఆ గదిలో ఇంటిల్లిపాదీ వున్నారు. అందరూ సరస్వతిని వింతగా చూస్తున్నారు. రాధ తన పక్కనే నిలబడివుంది. "ఏమిటన్నయ్యా" అనడిగింది కూడా తనని. అప్పుడది బాగా చిన్నపిల్ల. ఆరేళ్ళుంటుంది కాబోలు వయసు.

అన్నయ్య జగన్నాధం అందరివంకా చూపి "నేనో నిర్ణయానికి వచ్చాను...." అన్నాడు.

అందరూ అతనివంక చూశారు. సరస్వతి కూడా బాధను నొక్కిపట్టుకుని "మీ నిర్ణయమేమిటో నాకు తెలియదు. నన్ను చంపేయండి...." అంది.

"అదే నా నిర్ణయం...." అన్నాడు జగన్నాధం.

"ఏమిట్రా నువ్వనేది?" అన్నాడు రాఘవరావు.

(సశేషం)

Edited and Published by S. DAMODAR REDDY, (phone: 36959) 3-4-554 Narayanaguda- Hyderabad-500029, and Printed at Kranti Press, Madras-600001.

Blank Page

Regd.no: H/HD-48